TIGHT BINDING BOOK

TEXT LIGHT WITHIN THE BOOK ONLY

UNIVERSAL
LIBRARY
OU_204162
UNIVERSAL
LIBRARY

OUP—881—5-8-74—15,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T894.811 Accession No. T28824

Author NITT నమోశివారు.

Title లిరు నాయ్ పెను టి. 1950

This book should be returned on or before the date last marked below.

శ్రీమతే రామానుజాయనమః.

భగవన్నిష్ఠాతత్పరాచార్యసూనస కటాక్షలబ్ధ దివ్యజ్ఞానములగల

నమ్మాళ్వార్లు ప్రసాదించిన

తిరువాయ్మొళి.

అపారకరుణాసాగరులైన పెరియవాచ్చాన్పిళ్ళై మొదలగు

పూర్వాచార్యులు ప్రసాదించిన వ్యాఖ్యానాదుల ననుసరించి

తర్క-తీర్థులైన శ్రీమాన్, శిఙ్గప్పెరుమాళ్ కోవిల్

మాడభూషి రామానుజాచార్యులవారిచే

రచియింపబడిన

ప్రతిపద టీకా తాత్పర్య సహితము.

శ్రీతిరుమల-తిరుపతి దేవస్థానముల కమిటీ అధ్యక్షులగు

శ్రీమాన్ కె. వేంకటస్వామినాయుడు బి.ఏ., బి.ఎల్., యమ్.యల్.సి.

గారి ప్రోత్సహముతో

శ్రీవేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయములో పండితులుగానుండు

శ్రీమాన్ టి. ఏ. కృష్ణమాచార్యులు శిరోమణిగారిచే

పరిశోధింపబడి

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములకమిషనరు

శ్రీమాన్ సి. అన్నారావు బి. ఏ. గారిచే

ప్రకటింపబడినది.

తిరుపతియందరి

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన ముద్రాలయందు ముద్రింపబడినది

1950

Post Graduate Library
College of Arts & Commerce, O. U.

సూచన.

‡‡ ఈ సజ్కేతము, అ - వ, అవృత్తిసేవింపందగిన పాఠురములను చూపించును.

* ఈ సజ్కేతము, అధ్యాపకులు సేవాకాలమందు నిలువతగిన స్థానమును చూపించును.

( ) ఈ సజ్కేతముయొక్క మధ్యయందు వ్రాసినయర్థము కొన్ని మాట్ల ముందుచెప్పినయర్థమునకు వివరణముగా నుండును; కొన్నిచోట్ల పూర్వోత్తరపదార్థసన్దర్భపూరణార్థమై యుండును.

ఈ గ్రన్థము కావలసినవారు, తిరుమల-తిరుపతి దేవస్థానం కచ్చేరివద్దను, దేవస్థాన ధర్మ నత్రమునందు, దేవాలయములందు నిర్మింపబడిన బుక్‌స్టాలు యందును క్రయమునకు పొందవచ్చును.



పయనన్తాగిలుమ్ పాఙ్గలరాగిలుమ్,
శెయల్ నన్తాగ త్తిరు మ్తప్పుమిరుళ్ వీక్,
కుయిల్ నిన్తాక్ పొ ళిల్ శూ ళ్ కురుగూర్ నమ్బి,
మయల్ గిన్ఱే యిన్ఱొళ్ ళుఙ్గిన్ ఱాయే.

శ్రీ:

శ్రీపద్మావతీసమేత శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రీమతే శఠగోపాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః

"ఉపోద్ఘాతము"

శ్రీవేంకటాద్రినిలయః కమలాకాముకః పుమాన్ ।
అభంగురవిభూతిర్నః తరంగయతు మంగళమ్॥
యస్య సారస్వతం స్రోతో వకుళామోదవాసితం ।
శ్రుతీనాం విశ్రమాయాలం శఠారిం తముపాస్మహే ॥

"తొణ్డరడ్డిముతు" "భక్తామృతమ్" అని ప్రసిద్ధిచెందిన శ్రీమచ్ఛఠగోప దివ్యసూరీశ్వరుల వాఙ్మయ మగు నీ "తిరువాయ్‌మొళి" (శ్రీసూక్తిసుధ) భగవన్నిష్ఠైతుక దివ్యకృపాకటాక్ష మథితంబగు శ్రీ జగదాభరణుల దివ్యహృదయమను దుగ్ధార్ణవమునుండి భగవదనుభవ పరీవాహరూపముగ నావిర్భవించినది. ఈ దివ్యప్రబన్ధము ద్రావిడభాషయందేగాక సమస్తవాఙ్మయప్రపంచమునందును నిస్సమాభ్యధికమగు గ్రంథరాజము.

ప్రపన్నజనకూటస్థులగు శ్రీనమ్మాళ్వారులు ప్రసాదించిన నాలుగుదివ్యప్రబంధములును నిత్యనిర్దుష్టములై, అపౌరుషేయములై, స్వతఃప్రమాణభూతములగు ఋగ్యజుస్సామాథర్వణములను సంస్కృతవేదములవలె సర్వోత్కృష్టములై విరాజిల్లుచున్నవి. అందు నూరు పాశురములతో నొప్పారు 'తిరువిరుత్తము' ఋగ్వేదసమమనియు, ఏఁడుపాశురములతో నలంకృతమగు 'తిరువాశిరియము' యజుర్వేదసమమనియు, ఎనుబదిరెండు పాశురములతోసమ్పన్నంబగు "పెరియతిరువన్దాది' అథర్వణవేదసమమనియు, వెయ్యినూటరెండుపాశురములతో విశిష్టమై సకలప్రబన్ధమూర్ధన్యంబై విరాజిల్లు 'తిరువాయ్‌మొళి' సామవేదసదృశం బనియును బాహ్యాభ్యన్తరనిమిత్తములఁబరామర్శించి సహృదయతల్లజ్జులగు **నాచార్యవర్యులు** ఉపపాదించియున్నారు.

"వేదానాం సామవేదోఽస్మి" అనునట్లు సంస్కృతవేదములలో భగవత్తాదాత్మ్యప్రపన్నమైన సామవేద మొలుల భగవన్ముఖోల్లాసకరమై సర్వలక్షణసమేతమై సర్వశ్రేష్ఠమై యలరారుచున్నదో; అట్లే ద్రావిడవేదచతుష్టయమున నీ తిరువాయ్‌మొళి భగవదత్యన్తముఖోల్లాసకరమై విగతసమానాధిక నిరుపాధిక నైభవోపేతమై విలసిల్లుచున్నది.

సంస్కృతవేదములకు శిక్షావ్యాకరణాదులవలె నీ ద్రావిడవేదములకును ఆఱుద్దుఱ్ఱుఆయతిరుమంగై యాళ్వార్లు సాదించిన "(౧) పెరియతిరుమొళి (౨) తిరుకురున్దాణ్డకము (౩) తిరునెడున్దాణ్డకము (౪) తిరువెళుకూత్తిరుక్కై (౫) శిఱియతిరుమడల్ (౬) పెరియతిరుమడల్" అను ఆఱంగములును నమరియున్నవి. మఱియు సంస్కృతవేదములకు మీమాంసాన్యాయ పురాణాదులవలె నీ ద్రావిడవేదములకును తక్కిన యెనమండ్రాళ్వారులు గృపజేసిన దివ్యప్రబన్ధములు ఉపాంగములుగానున్నవి. "ఏతత్సామ గాయన్నాస్తే" అని సామవేదమొలుల సంగీతప్రధానమై శ్రవణసుభగమై పరమభోగ్యముగనున్నదో; అటులనే "పణ్ణార్ పాడల్" "పణ్బుడై వేదమ్" "ఇశై యొడుంపణ్ణిల్ పాడవల్లారవర్ కేశవ" తమరే" అని ఈ తిరుమొళియు దివ్యగానప్రధానమై సర్వప్రాణిహృదయంగమమై పరమశ్రావ్యమై పరమభోగ్యముగ భాసిలుచున్నది. "ఋచస్సామరసః" అనునట్లు ఋగ్వేదము గానరసవిశేషములచేతను "హోవ్ హోవ్ హోవ్" మొదలగు స్తోభములచేతను సామవేదముగనెట్లు విస్తరింపఁబడినదో; అటులనే తిరువిరుత్తము "ఇశైక్కూట్టి" అనురీతిగ దివ్యగానరసవిశేషక్రమములఁజేర్చగా "అమర్శువై యాయిరమ్" అనునట్లు వేయి పాశురములుగల తిరువాయ్‌మొళి దివ్యప్రబన్ధముగా విస్తృతమయ్యెను.

"వేదరూపమిదం కృతమ్" "ద్రామిడీం బ్రహ్మసంహితామ్" "ద్రావిడవేదసూక్తైః" "వేతమ్ తమిళ్ శెయ్‌త మూఱ్" అనునట్లు ఆళ్వారుల ద్రావిడ దివ్యప్రబన్ధములు సంస్కృతవేదములతోడను తదుపబృంహణములతోడను సమానములై యుండుటచే నావేదములకు ఉదాత్తానుదాత్త స్వరితప్రచయ స్వరములు, పదక్రమజటాఘనాదులు, ప్రశ్నాష్టకములును, తదుపబృంహణములకు — అంశ పర్వనిక్-ంచాదిభేదములు పదవాక్యపాదవృత్తకాండాధ్యాయాదులును నుండునట్లు; వీనికిని ఎళ్ తు (హ్రస్వదీర్ఘాద్యుచ్చారములు) అశై (అవ్యయములు) కీర్

(గణములు) పన్దమ్ (బంధములు) అడి (పాదవిశేషములు) తొడై (పాద సందర్భ విశేషములు) నిలై (పేర్ నిలై మొదలగునవి) ఓశై (శెప్పలోశై మొదలగునవి) తళై (వేరొన్తాశిరియ తళై మొదలగునవి) ఇనమ్ (తాళిశై మొదలగుఛన్దస్సులు) యాప్పు (ప్రబన్ధరూపముగనుండుట) పా (వెణ్బా ఆశిరి యప్పా మొదలగు వృత్తవిశేషములు) పణ్ (నాటమొదలగు రాగములు) ఇశై (నిషాదాదిసప్తస్వరములు) తాళమ్ (జంపె గజకర్ణము మొదలగు తాళములు) పత్తు (దశకము) నూఱు (శతకము) ఆయిరమ్ (సహస్రకము) మొదలగు సర్వాలంకారములును గలవు.

ఈతిరువాయ్మొళి జీవపరభేదములను, జీవులకు పరస్పరభేదములను, జీవ ప్రకృతిభేదమును, ప్రకృతీశ్వరభేదమును, ఆత్మ నిత్యత్వాదులను, దేహనిత్యత్వ మును, సర్వేశ్వరుని సర్వశరీరిత్వ – సర్వాన్తర్యామిత్వ – సర్వనియన్తృత్వాదులను సౌలభ్య – సౌశీల్య – స్వామిత్వ – వాత్సల్య – కారుణ్య – జ్ఞానాద్యాదులను, సర్వసమత్వ – సర్వ విభూతి యోగాదులను విశదీకరించుటయేగాక కర్మజ్ఞాన భక్తిప్రపత్త్యాది యోగములను గూడ నిరూపించుటచే శ్రీమద్భగవద్గీతతో సమానమైయున్నది. "అమ్బుకవక్ వణక్కు– ఙ్ఞాలత్తవనెఱివళిన్ఱు" "పణ్డై పరమక్ పణిత్త పణివళైయే" ఇత్యాద్యనేక శ్రీసూక్తులయందు ఆళ్వార్లు భగవద్గీతను ప్రశంసించియున్నారు.

మఱియు నీతిరువాయ్మొళియందు తిరుమన్త్రార్థము, చరమశ్లోకార్థము, తత్త్రయము, అర్థపఞ్చకము, మొదలగు సకలార్థములును విశదీకరింపఁబడి యున్నవి. ఐనను 'ద్వయ' మను మన్త్రరత్నార్థమును ప్రధానముగ వివరించుట చేత నీ ప్రబన్ధమునకు 'దీర్ఘశరణాగతి' అని పేరుప్రతిష్ఠలు గలిగినవి.

"వేదవేద్యో పరే పుంసి" అనునట్లు పరాత్పరుఁడగు శ్రీమన్నారా యణుఁడు శ్రీదశరథచక్రవర్తికి కుమారుఁడై యవతరించినప్పుడు తద్వైభవప్రతి పాదకముగు ప్రౌఢగమ్భీర వేదశాస్త్రము లలితలలిత రమణీయ మధుమయ వచన రచనాత్మకంబగు శ్రీమద్రామాయణ రూపముగా నవతరించినట్లు; ఆసర్వేశ్వ రుఁడు సర్వదేశ సర్వకాలసర్వావస్థలయందును సకల ప్రాణులకును నందుబాటులో నుండి సంరక్షించుటకై అర్చారూప దివ్యమఙ్గళవిగ్రహ విశిష్టుఁడై యవతరించఁ

గన్నే, ఆ వేదముగూడ భక్తామృతమగు నీ తిరువాయ్‌మొళి స్వరూపమున నవతరించెనని సమ్ప్రదాయనిష్ణాతులు అభివర్ణించుచున్నారు.

ఈ దివ్యప్రబన్ధము నిఖిలవేదాన్తార్థముల నెటుల కరబదరీసమ మొనరించుచున్నదో; అటులనే సకల శృంగారరస విలాసములను గూడ నిరూపించుచున్నది. వేదాన్తగ్రంథములలో నెటుల నియ్యది తలమానికమై వెలయుచున్నదో; అటులనే సకల శృంగార కావ్యములయందును నత్యున్నతస్థానమును బొందియున్నది. ఆక్రమమును శ్రీమాన్ ప్రపన్నవిద్వాన్ T. D. రామస్వామినాయుడుగారు తమ "అక ప్పొరుళుం — అరుళిచ్చెయలుం" అను గ్రన్థమున బాగుగా నిరూపించియున్నారు.

ఇట్టి అతివిలక్షణ దివ్యప్రబన్ధమును ప్రసాదించిన శ్రీశఠగోపదివ్యసూరీశ్వరుల వైభవము వర్ణనాతీతము. వీరి వాచానుగోచరమగు దివ్యమహిమను బరికించి యనేకవిధములుగ ప్రామాణికులు ఉల్లేఖించుచున్నారు. సంస్కృత వేదోద్ధరణమునకై సాక్షాత్తుగ శ్రీమన్నారాయణుడే శ్రీవ్యాసమహర్షి స్వరూపమున నవతరించినట్లు; ద్రావిడవేదోద్ధరణమునకై ఆ సర్వేశ్వరుడే ఈ ఆళ్వార్ల రూపమున నవతరించెనని కొందఱు వర్ణించుచున్నారు. "సేనేశోఽవతరిష్యతి" అని ప్రమాణవచనమున్నందున శ్రీమద్విష్వక్సేనులే వీరని మఱికొందఱు అభిప్రాయపడుచున్నారు. ఇట్లే లోకోజ్జీవనార్థమవతరించిన నిత్యసూరులలో నొకరనియు, "కృష్ణోర్" అనునటుల భగవన్నియమనానుసారము లోకోజ్జీవిష్ణులై యవతరించిన ముక్తులలో నొకరనియు, శ్వేతద్వీపవాసులలో నొకరై యుందురనియు, జన్మాన్తరసహస్రసంచిత సకలసుకృతపరిపాకఫలముగ బద్ధులలోనే యొకరిట్లవతరించి రనియును బహుముఖముల వితర్కించుచున్నారు. భగవన్నిర్హేతుకదాయమాన దివ్యకటాక్ష పరీవాహపరిపూరితులగుటచే దివ్యజ్ఞాన వైరాగ్య భక్తి యుక్తులగు మహానుభావులు వీరనుట నిర్వివాదాంశము.

వీరి జన్మదేశకాలాది చరిత్రాంశములును, సకలేతరవిలక్షణవైభవాదులును, వీరి దివ్యప్రబంధముల ప్రకర్షాదులును సమ్ప్రదాయానుసారముగ శ్రీమద్రామానుజులసమకాలికులగు శ్రీగరుడవాహనపండితులచే నిరచితమగు శ్రీదివ్యసూరిచరిత్రమునందును, శ్రీ "నమ్బిళ్ళై" స్వామివారిశిష్యరత్నమగు శ్రీపిన్బళగియ పెరుమాళ్ జీయరు సాదించిన గురుపరంపరాప్రభావమునందును "ఆణ్ప్పిళ్ళై కందాడై యప్పన్" సాదించిన "పెరియతిరుముడియడైవు" నందును, శ్రీమణవాళ

మహామునులు ప్రసాదించిన "ఉపదేశరత్నమాల" యందును, శ్రీమదనన్తాచార్య కృతమగు ప్రపన్నామృతమునందును, ఇంకను అనేక విధములగు గురుపరమ్పరా గ్రన్థముల యందును విశిష్టక్రమముతో నిరూపింపఁబడియున్నవి.

శ్రీ పిళ్ళైలోకాచార్యులవారి యనుజవర్యులగు శ్రీమదళగియమణవాళ పెరుమాళ్ నాయనార్లు "ఆచార్యహృదయ" మను గ్రంథరత్నమునందు శ్రీ ఆళ్వార్లవైభవమును వారిదివ్యప్రబంధవైభవమును నత్యద్భుతముగ బహు భంగుల నభివర్ణించి యున్నారు. అది యొక అపూర్వగ్రంథరత్నము. దానికదియే సాటి. అది యట్లుండనిండు.

ఆళ్వారులు అనుగ్రహించిన దివ్యప్రబంధములలో నీ తిరువాయ్మొళి పరమోత్కృష్టమైయున్నది. ఇందు శ్రీఆళ్వార్ల కరుణార్ద్ర దివ్యహృదయము ప్రత్యక్షరమునను ప్రతిఫలించుచున్నది. శ్రీవైష్ణవలోకము ఈప్రబంధమును పరమపావనముగను సర్వాగుహ్యతమముగను నాదరించుచున్నది. నాలాయిర దివ్యప్రబన్ధములలో నితరప్రబంధములు తిరువీధులయం దుత్సవసమయములతో పారాయణము జేయబడుచున్నవి. ఈ తిరువాయ్మొళి మాత్రము అట్లుగాక దేవాలయముల యందు భగవత్సన్నిధానమున ప్రతినియతదేశకాలములయందే సేవింపఁబడుచున్నది. దీనిచే నీగ్రంథప్రాశస్త్యము ప్రస్ఫుటమగుచున్నది.

ఆళ్వారులీ ప్రబంధమున తమ భగవదనుభవప్రకారముల ననేకభంగుల ప్రకటించియున్నారు. కర్మజ్ఞానసాధ్యమై భగవత్ప్రాప్తికి సాధనమైన ఉపాసకుల భక్తికంటెను, సర్వేశ్వరుని యాచించి కైంకర్యార్థము ప్రపన్నులు పొందెడు భక్తి కంటెను, వీరిభక్తి పరమవిలక్షణమై యున్నది. సర్వేశ్వరుఁడు తన నిర్హేతుక కృపా కటాక్ష సర్వస్వమును వీరిపై ప్రసరింపఁజేసి, తన సంశ్లేషవిశ్లేషములచే వీరి పరభక్తి పరజ్ఞానాదులను వృద్ధి నొందించుచుండెను. ఆ యనుభవానందరసపరీవాహమే ఈ కమనీయ దివ్యమంగళప్రబంధము. సంశ్లేషమనఁగా-ప్రత్యక్షసమానాకారమగు మానసానుభవము. విశ్లేషమనఁగా—బాహ్యానుభవము లభింపనందునఁగలతఁ జెందిన యంతఃకరణమునకు శైథిల్యావస్థ.

ఇట్లు కలతఁజెందు నవస్థలలో నాళ్వార్లు నాయికావస్థను బొందుచున్నారు. నాయికావస్థయందు వీరికి మూఁడవస్థలుగలవు. (౧) తోళీమార్ (సఖి) అవస్థ

(అ) తాయ్‌మార్ (జనని) అవస్థ (3) మకళ్ (నాయిక) అవస్థ - అని. ఇచ్చట ప్రణవమునందలి అకారవాచ్యుఁడైన యీశ్వరునకును మకారవాచ్యుఁడైన చేతనునకును నుండు అనన్యార్హసంబంధజ్ఞానమే, వానితో వీనిని జేర్చుచున్నదిగాన నళగాఁజెప్పబడుచున్నది. ఇట్లే " స్వతంత్రించుట స్వరూపవిరుద్ధ " మని యుపదేశించెడి "నమఃపద"ప్రతిపాద్యమైన ఉపాయాఖ్యవసాయజ్ఞానమే తల్లిగా నిరూపింపఁబడుచున్నది. "పుంసాం దృష్టిచిత్తాపహారిణం" అనునట్లు పురుషులదృష్టిచిత్తాదుల నపహరించు పురుషోత్తముని దివ్యమంగళకమనీయవిగ్రహ దివ్యసౌందర్యము ఆళ్వార్లకు స్త్రీత్వభావననుగలుగఁజేయుటచేతను,"అనన్యార్హత్వ-అనన్యభోగ్యత్వ అనన్య శరణ్యత్వము" లను పతివ్రతకుండు ఆకారత్రయమును వీరికి స్వభావసిద్ధముగ నుండుటచేతను, వీరికి నాయికావస్థ సంప్రతిపన్నమే. ఇంక నిచ్చట సందేశహారకములగు పకులెన్వి యనఁగా-కర్మజ్ఞానములను పక్షద్వయమునుచేబరికర్మితులగు నాచార్యవర్యులే. ఇట్టి స్వాపదేశార్థము లన్నియును భగవద్విషయవ్యాఖ్యానాదులయందు దెలిసికొననగును. ఇట్లీ గ్రంథము నవరసభరితమై భక్తి శృంగారవైచిత్ర్యముల విధవిధములుగ నిరూపించుచు పరమభోగ్యముగానున్నది.

" వీడుమిన్ ముప్పు " అను తిరువాయ్‌మొళిలో సంసారుల యాతనలఁజూచి వారల గరుణించి వారికుపదేశమును జేయుచున్నారు. " కిళరొళియిళమై " " ఒరివిల్ కాలం " మొదలగు తిరువాయ్‌మొళులలో సర్వేశ్వరుని సర్వభూతహితతమత్వమును నిరూపించి, అతని దివ్యపాదారవిందములయందుజేయు నిరంతరకైంకర్యమే యుజ్జీవనహేతువని పరమప్రీతితో నుపదేశించుచున్నారు. "సోపాధికబంధువుల నందఱిని సవాసనముగఁబరిత్యజించి, నిరుపాధికబంధువగు శ్రీయఃపతినే భజింపుఁడు" అని యందఱిని ప్రార్థించుచున్నారు.

వీరిలోకానుభవము, వీరిదివ్యజ్ఞానము, వీరిబోధనాశక్తి, వీరివర్ణనానైపుణ్యము, వీరియార్తి, భగవద్భక్తి, మొదలగు వీనినెల్లగమనించితిమేని వీరు నిస్సమాభ్యధిక కవితల్లజులనుటలో సందియమావంతయునులేదు. వీరిశిష్యతల్లజులగు శ్రీ మధురకవులు"కణ్ణినుణ్‌శిఱుత్తాంబు"అను దివ్యప్రబంధమున వీరి వైభవముల నభివర్ణించుచు సదాచార్యనిష్ఠను నిర్వహించిరి. ద్రావిడ కవిచక్రవర్తియగు శ్రీకంబనాట్టాళ్వాన్లుగూడ వీరి ప్రభావమునకు ముగ్ధులై వీరికి శిష్యులగుటమాత్రమే గాక " శ్రీశఠగోపసందాది " అను గ్రంథమును రచించి గురుదక్షిణగా వీరికి

సమర్పించిరి. వారొక పాశురమున "ఆళ్వారులపాశురములలో నొకపాదమునకు సరిగాదు నిఖిలసాహిత్యవాఙ్మయము" అని యభినుతించియున్నారు.

భగవంతుని యవతారవిశేషములగు పర, వ్యూహ, విభవ, అన్తర్యామి స్వరూపములు, కాలదేశవిప్రకర్షాదులవలన పరమదుర్లభములై యుండుటచే, ఆశ్రయణసాకర్యాపాదకములగు సౌలభ్యాదికల్యాణగుణగణములతో సంపన్నం బగు నర్చావతారమే ప్రపత్తికాలంబనమై విలసిల్లుచున్నది. కనుకనే ప్రపన్నజన మార్గదర్శకులగు శ్రీశఠగోపమునిపుంగవులును దివ్యదేశములయందు విరాజిల్లు నర్చావతారములయందే ప్రపత్తినొనరించిరి. అందుననను శ్రీవేంకటాచలము నందు వేంచేసియుండు మన "తిరువేంగడముడైయాన్ల" యందే వీరికి నిరవధికభక్తి ప్రకర్షమున్నది. ఏలనఁ ననఁగాఁ: దీర్ఘశరణాగతిరూపమగు నీ తిరువాయ్మొళియందు తిరువేంగడముడైయాన్ల విషయమున రెండుదశకములను సాదించుటయేగాక "ఉలకముణ్డపెరువాయా" అనుదశకమున "అకలకిల్లేఁ" అనుపాశురమున సాంగోపాంగముగ శరణాగతినొనర్చి, "ఒళివిల్కాలమెల్లాం" అనుదశకమున సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును నిరవధిక కైంకర్యరూపమగు పరమపురుషార్థమునుప్రార్థించిరి. వీరికినత్యన్తరంగభక్తులగు శ్రీభగవద్రామానుజాచార్యులును మన తిరువేంగడముడైయాన్ల దివ్యసన్నిధియందే వేదార్థసంగ్రహమును ఉపన్యసించుటయేగాక శ్రీభాష్యమంగళశ్లోకమునను "బ్రహ్మణిశ్రీనివాసే" అని వీరి పరతత్వమును నిష్కర్షించి, వీరిదివ్యపాదారవిన్దములయందే శరణాగతిని జేసిరి. కాఁబట్టి మన తిరువేంగడముడైయాన్ల వైభవప్రతిపాదకమగు నీ "తిరువాయ్మొళి" దివ్యప్రబంధమును ప్రచురింపవలసిన బాధ్యత ఈ దేవస్థాన నిర్వాహకులపై నున్నది.

ఇట్టి పరమభోగ్యమగు నీ దివ్యమహాప్రబంధము సకలశ్రీవైష్ణవులకును అవశ్యానుసంధేయమైయుండుటచే నాసేతుహిమాచలము నిఖిలభక్తజనులును తమతమ లిపులలో నీ గ్రంథరత్నమును పదిలపఱచుకొని సేవించుచు అమన్దానన్దము ననుభవించుచు తరించుచున్నారు. తెలుఁగువారికిని తెనుఁగులిపిలో నీ గ్రంథము లభించుచున్నది. భగద్విభ్యాతులును అగర్భశ్రీమంతులునగు "శ్రీవెంగల్వ నాయకరు" మహాశయులు భగవద్విషయము నంతటిని తెలుఁగులిపియందు అతివిలక్షణముగ ముద్రింపించి భక్తలోకమునకు మహోపకారమొనరించిరి. ఇట్లు

"శ్రీకరాళపాటి ఆళవందారయ్య" మొదలగువారును నీ తిరువాయ్‌మొళి మూలగ్రంథమును, భగద్విషయమును గూడ తెనుఁగులిపిలో నచ్చొత్తించి తెలుఁగు వారికందఱికిని మహోపకారకులైరి.

కాని అవి యన్నియును ద్రావిడభాషలోనున్నవి. ఆంధ్ర టీకాతాత్పర్య ములతో నున్నచో నీగ్రంథము అందఱికినినందుబాటులో నుండి పరమోత్తారక మగునుగదా ! వీనినెల్ల మోచించి తత్కాలమున దుర్లభమైయుండు ఒకానొక ప్రాచీన శ్రీకోశప్రతిని ఆధారముగ బెట్టుకొని శ్రీ శ్రీనివాసవిద్యాస్థానపండితుల సాహాయ్యమున నీ గ్రంథమును సర్వాంగసుందరముగ ముద్రింపగలిగితిమి.

శ్రీసూక్తిసుధాసారసంగ్రహము శ్రీవేంకటేశ్వర సంస్కృతకలాశాలలో న్యాయోపాధ్యాయులగు శ్రీ. ఉ. వే. మహావిద్వాన్—దర్శనసార్వభౌమ—శ్రీ సుదర్శనాచార్యస్వామివారిచే "ఈడుముప్పత్తాఱాయిఱప్పడి" వ్యాఖ్యానము నుండి సంకలితమైనది.

ఈ గ్రంథరత్నము ఆంధ్రదేశమున కొక అమూల్యాభరణము. కలియుగ ప్రత్యక్షదైవతమగు శ్రీ శ్రీనివాసభగవానుని దివ్యకృపాకటాక్షతరంగిత మీ దివ్య ప్రబంధము. కనుక భాగవతోత్తము లెల్లఱును ఈ గ్రంథమును స్వీకరించి, సేవించి, అధిగతపరమార్థులై, శ్రీసమ్మధుర్ల యనుగ్రహమునకును, వారి కుపాస్యదైవతమును, శ్రీమదఖలాండకోటి బ్రహ్మాండ నాయకుఁడును, ఆశ్రితజన కల్పమహీరుహ తల్లజమును, "శ్రీ అలర్‌మేల్‌మంగై" దివ్యమహిషీసమలం కృత దివ్యవక్షఃస్థలుఁడును నగు శ్రీ తిరువేంగడముడైయాన్ల నిరవద్యహృద్య దివ్య కృపాకటాక్షమునకును పాత్రులగుదురు గాక.

ఈ గ్రంథముద్రణమున సహకరించిన వారెల్లఱకును కమిటీవారి ధన్య వాదములు.

ఆళ్వార్, ఎమ్బెరుమానార్, జీయర్, తిరువడిగళే శరణమ్.

ఇట్లు

తిరుపతి.
16—10—50.

కె. వెంకటస్వామినాయుఁడు.
తిరుమల తిరుపతి దేవస్థానముల కమిటి ప్రెసిడెంటు.

శ్రీ శ్రీనివాసపరబ్రహ్మణే నమః

శ్రీమతే వకుళభూషణభాస్కరాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమతే రమ్యజామాతృమునీంద్రాయ నమః

"శ్రీసూక్తిసుధా (తిరువాయ్ మొళి) సారసంగ్రహము"

(''ఈడుముప్పత్తాఱాయిరప్పడి'' అను వ్యాఖ్యానమునుండి సంకలితము)

యద్ధ్రోణహార్ద మపహాన్తి తమాంసి పుంసాం
నారాయణో వసతి యత్ర వశేంఖచక్రః ।
యన్మండలం శ్రుతిగతం ప్రణమన్తి విప్రాః
తస్మై నమో వకుళభూషణభాస్కరాయ ॥
వకుళాభరణం వన్దే జగదాభరణం మునిమ్ ।
యః శ్రుతేరుత్తరం భాగం చక్రే ద్రావిడభాషయా ॥

ప్రపన్నజన కూటస్థులగు శ్రీనమ్మాళ్వారులు నిరక్షరనిరవధిక దుఃఖ సంఘాయకమగు సీ లీలావిభూతిలో ననంఖ్యాకములగు వివిధజన్మముల నెత్తి దురత్యయ దుర్భర నిస్సీమ సాంసారిక యాతనావివశులై యుండిరి. పరమకారుణికుఁడగు శ్రీమన్నారాయణుఁడు దీనినిఁ జూచి తన నిర్హేతుక నిరవద్యహార్ద్య కృపాకటాక్షమును వీరిపై ప్రసరింపఁజేసెను. అంత తత్క్షణప్రవృద్ధ నిరవద్య విశేదతమ జ్ఞానభక్తి సమ్పన్నులై, ఆశాపాశాదులనెల్ల నవాసనముగ విసర్జించి, పరమపదమునకు విచ్చేసి, అచ్చట శ్రీవైకుంఠనికేతనుని దివ్యశ్రీచరణములను దివ్యమంగళగుణ విగ్రహాదులను గండ్లార సేవించి, తదనుభవజనిత ప్రీతికారితా శేష శేషోచిత నిత్యనిరవద్య సర్వవిధ కైంకర్యధురంధరులై యుజ్జీవించిరి. ఈ క్రమముఁజూడ నెట్లున్నది యనఁగాఁ:— గాఢాంధకారబంధురమై నిబిడకంటక తరుగుల్మలతాకీర్ణమైయుండు గహనారణ్యమునఁ ద్రోవదప్పి దిగ్భ్రమం జెందియుండు నొకానొక పురుషుఁడు, పరమకారుణికుఁడగు నొక ధార్మికునివలన దేదీప్యమానంబగు కరదీపిక నొకటానినిఁ బడసి, సత్పథమును గుర్తింగి, అగహనారణ్యసీమను దాటి, సుఖముగ తన గృహమునకు జల్చి నిర్భరానంద లలితుఁడై జీవయాత్రను గడుపుచున్నట్లున్నది.

అవతరణిక

శ్రీయఃపతియును శ్రీవైకుంఠనికేతనుఁడును నిత్యముక్తానుభావ్యుఁడును నిరతిశయానన్దయుక్తుఁడును సమస్తకల్యాణ గుణాత్మకుఁడునైన సర్వేశ్వరుఁడు, "పునరపి జననం పునరపి మరణం పునరపి జననీజఠరే శయనమ్" అనునట్లు చక్రనేమివలె పరివర్తమానంబగు సాంసారిక మాయాచక్రమున బంభ్రమ్యమానులై, దుర్భరాగాధదుఃఖసాగరమున మునింగియున్న శ్రీనమ్మాళ్వారులను తన నిర్హేతుక దివ్యకటాక్షపాత్రులంజేసిరి. అంత నీయాళ్వార్లు భగవన్నిర్హేతుక నిరవధికకృపాసేకప్రభావమున సముధిగత నిత్యనిరవద్యహృద్యనిశదతమ విజ్ఞాన సంపన్నులై భగవదనుభవపరీవాహరూపముగ ద్రావిడవేదసాగరమగు నీ 'తిరువాయ్‌మొళి' దివ్యప్రబన్ధమును ప్రసాదించిరి.

ఈ ప్రబన్ధము సహస్రశాఖాత్మకమగు సామవేదసారమగుటచే సహస్రగాథాత్మకమై, దశశతకములను (పదిపత్తులను) శతదశకములను (నూరు తిరువాయ్‌మొళులను) గలిగియున్నది.

ప్రథమశతకము (1-పత్తు)

(౧) ఇందు మొదటి "ఉయర్వఱ" అను తిరువాయ్‌మొళిలో భగవంతుని కల్యాణగుణ విగ్రహనిత్యవిభూతి యోగములను విగ్రహవైలక్షణ్యమును బ్రతిపాదించి, వీని కాశ్రయమగు దివ్యాత్మస్వరూపము నిఖలచేతనాచేతన విలక్షణమని వ్యక్తీకరించి, నిత్యవిభూతివలె లీలావిభూతియును తదీయతత్వాకారముచే నతని కన్తరఙ్గమైన దని యనుభవించి, ఆ లీలావిభూతియొక్క సకల స్వరూప స్థితిప్రవృత్తులును అతని యధీనము లనియును, శరీరశరీరులకండు లక్షణము జగత్తునకు నీశ్వరునకు నుండుటచే నీ శరీరాత్మభావమే జగద్బ్రహ్మైక్యమునకు నిఃసన్దేహ మనియును సోపపత్తికముగ నిరూపించి, కుదృష్టులను శూన్యవాదులను నిరసించి, వ్యాప్తిసౌకర్యమును స్థాపించిరి. ఇట్లు నిరుపాధిక పరత్వమును నిరూపించి యీనాళ్వారుని పదనరసిజములయందుఁ దమ మనోభ్రమరమును నెలకొల్పిరి.

(౨) ఇక "వీడుమిన్ ముఱ్ఱవుమ్" అను రెండవ తిరువాయ్‌మొళిలోఁ గ్రిందఁ దా ననుభవించిన యమన్దానన్దము ననుభవించుటకు ప్రహ్లాద

భూతు లెవ్వరైనను గలరా? అని యాళ్వారులు సంసారిచేతనులను గటాక్షించి, తాము భగవద్విషయప్రవణులై యుండునట్లు, వారలు శబ్దాదివిషయప్రవణులై పడియుండుటను జూచి, వారల యనర్థములను పరిహరింపనిది సహింపలేని వారలై వారలకు "ఇతరవైరాగ్యపూర్వకముగ నేకాన్తికాత్యన్తిక భక్తి యోగనిష్ఠులై భగవంతుని భజింపుడు" అని యుపదేశించిరి.

(3) "పత్తుడైయడియవర్" అను మూడవదశకమున—ఈ యుపదేశమును వినిన సంసారిచేతనులు "భజింపుడు" అని బహుకాలముగ నానతిచ్చుచున్నారే! మొండిచేతులవానిని మదపుటేనుఁగు నెక్కమనిన అది యతనికి సాధ్యమా? అట్లే యీక్షుద్రసంసారిచేతనునకు నిరంకుశస్వతంత్రుని భజింపశక్యమా? అని ప్రశ్నింపగా, ఈ సంసారిచేతనుఁడు భజింపఁదగినట్లు ఆ సర్వేశ్వరుఁడే తనను సులభునిగాఁ జేసికొని రామకృష్ణాద్యవతారముల స్వీకరించు నని యుపదేశింపుచు, సౌలభ్యసౌశీల్యములకు సీమాభూమియగు శ్రీకృష్ణుని నవనీతచౌర్య నగరక్షోభాదుల నభివర్ణింప సమకట్టి ఆ సౌలభ్యగుణమునకు ముగ్ధులై ఆళ్వార్లు "ఎత్తిరం" అని యాఱుమానసములు మోహమూర్ఛితులైరి.

(4) ఈ తిరువాయ్మొళిలో సకలలోకములను గొలిచిన త్రివిక్రమస్వామియొక్క శ్రీపాదపద్మములను సేవింపఁ బ్రయత్నించి, అదియొక కాలనిశేషమునం దగుటచే ఖిన్నులై తమస్వరూపమునే విడిచి, యొక నాయికావస్థను బొందినవారలై "ఇరంగుమిడంనెయ్తల్" అని కరుణామృతతరంగితమగు సముద్రతీరమునకు విచ్చేసిరి. అచ్చట తమ పరిసరముననుండు పశుల నధిపీఠించి, కామవివశులగుటచేఁ బ్రకృతికృపణులై యాళ్వార్లు "ఈశ్వరుఁడు తన పరత్వమును నాసైచ్యమును పరికలింపక నాతోడనచ్చి సంశ్లేషించెను. నమోపించినంతనే నాదోషముల సందర్శించి వై ముఖ్యమును జూపెను. తనకు 'అపరాధసహత్వ' మను నొక దివ్యకల్యాణగుణప్రకర్షమున్నదను విషయమును నతఁడు మఱచెను. దాని నతనికి జ్ఞాపకపఱిచినచో వెంటనే తప్పక విశ్వాసమును" అను ప్రత్యాశచే "అచ్చొత్తెయమడనారా" అను నాల్గవ తిరువాయ్మొళిలో నాసఖులను దూతలనుగాఁ బంపిరి.

(5) ఈ తూత్రశేషణమువలన నాయకుఁడు తన నాయకీయందుఁ

జాలిఁగొని గజేంద్రరక్షణ సమయమునందువలె మిక్కిలి సంభ్రమముతో వచ్చి సాష్టాంగపడిరించెను. అంత వాని వైలక్షణ్యమును తమ స్వరూపమును జూచి "ధార్మికులు లేర్పఱచిన పానీయశాలలను చెఱచువారివలె నిత్యసూరుల కనుభావ్యమగు పరవస్తువును మనము ప్రవేశించి దూషింపఁజేయుట కూడ దని" అత్యాదరపూర్వక పరమపురుష చరణారవింద పరిచరణమునుండి నివృత్తులై దూరముగఁ జనుదెంచిరి. అంత సీశ్వరుఁడు తనను దూషించుకొనుచు సతిసంభ్రమమున సంశ్లేషోన్ముఖుఁడై వచ్చిచేరెను. ఈక్రమమును "వళవేఱ్ఱులకు" అను నైదవ తిరువాయ్‌మొఱ్ఱిలో నభివర్ణించిరి. దీనిచే "భగవత్సమాశ్రయణము దుర్లభముగా నుండక సులభముగ నుండుటయే గాకభోగరూపముగను నుండును" అని వాని సౌలభ్యమును దెలిసికొన నవకాశ మేర్పడినది.

(౬) అటుపై "వరివదిలీళనై" అను నాఱవ తిరువాయ్‌మొఱ్ఱిలో "క్షుద్రదేవతారాధనము దుష్కరము, మిక్కిలి దుర్లభము" అనియు,

(౭) "పిఱవిత్తుయరత" అను నేడవ తిరువాయ్‌మొఱ్ఱిలో నైశ్వర్యానుభవము దుష్ప్రాప మనియును వ్యక్తీకరించిరి.

(౮) "పీడుంపుళ్ళీరి" అను నెనిమిదవ తిరువాయ్‌మొఱ్ఱిలో వాని సూర్జవగుణమునం దత్యాస్థవణు లగుచున్నారు.

(౯) "ఇవై యుం మవై యుమ్" అను తొమ్మిదవ తిరువాయ్‌మొఱ్ఱిలో వీరి భక్తికిఁ బరమప్రీతుఁడై నాయకుఁడు వీరితో నేకరసుఁడై యథామనోరథము సర్వేంద్రియములచేతను సర్వగాత్రములచేతను వీరిని సంశ్లేషించి యనుభవింపగ ననుభవించి యీ యనుభవజనితప్రీతిప్రకర్షము నభివర్ణించిరి.

(౧౦) క్రింద "ఉచ్చియుళ్ళే నిఱ్కుమ్" (నాయుత్తమాంగమున నిత్యనన్నిధిఁ జేయుచున్నాఁడు) అని వాని కల్యాణగుణము ననుసంధించిరి. అచ్చట ఫలము చాలా గొప్పదిగ నున్నది. ఇది లభించినందులకు కారణమెయ్యది? అని పరిశీలించిరి. అట్టి నిరవధికఫలాపాప్తికిఁ దగిన పుణ్యమేదియును తమవద్ద లేకుండినది. అద్వేషము మొదలుకొని పరమభక్తి పర్యంతము తానే కలుగఁజేసి పరమకరుణాశాలుఁడగుటచే నిత్యసూరులకు భోగ్యమైన పరమపదమును అనాదికాలముగ సంసారములఁబడియుండు మమకసుగ్రహించెను. ఆహా! ఈ సౌశీల్య

డుని విషయీకారక్రమ మెట్టిది ? అని తమకుఁ గలిగిన సర్వాంగసంశ్లేషణమును "పొరుమాసీళ్‌పడ్డె" అను పదియవ తిరువాయ్‌మొళిలో ననుసంధించి ముగ్ధులైరి.

ద్వితీయశతకము (2-వ పత్తు)

(౧) క్రింద "మణియై వానవర్ కణ్ణనై తన్నతోరణియై" అని యతని సౌలభ్య, సౌందర్య, సౌభాగ్య, ఔన్నత్యాదులఁ బరమప్రీతితో ననుభవించిరి. అటుపై బాహ్యసంశ్లేషాపేక్ష గలిగి, అయ్యది తత్క్షణమే సిద్ధింపనందున మిక్కిలి యవసాదావిష్టులై, సర్వేశ్వరునితోఁ గలసిమెలసి దారాభాగ్యాతిరేకమున నతని నెడబాసి విరహవేదన ననుభవింప నేరక దుఃఖించుచున్న నాయికియొక్క ఆవేదనకుఁ గుటీమైనవారలై, కొంత ఆప్యాయనము గలుగునేమో యని లీలోద్యానమునకు బయలుదేతిరి. అచ్చటకుఁ జని యచ్చటవర్తించు పదార్థములన్నిటిని పరికించి, అవియన్నియును తమవలె భగవదలాభముచే విషాదము ననుభవించుచున్న వని యెంచి, వానికై తామే శ్రమపడిరి. ఆప్రకారమును "వాయుంతిరై యుగళుమ్" అను మొదటి తిరువాయ్‌మొళిలో సన్నివర్ణించుచున్నారు.

(౨) క్రింద "మూవాముదల్వా" అని ప్రస్తుతమైన కారణవస్తువును అవతారదశావిశిష్ట మొనరించి "తిణ్ణవీడు" అను రెండవదశకమున పరోపదేశవ్యాజమున ననుభవించిరి.

(3) ఇఁక "ఊనిల్ వాళ్‌క్కై" అను మూడవతిరువాయ్‌మొళిలో "వాయుం తిరై యుగళుం" అను దశకమున నార్తితీరునట్లు వచ్చి సంశ్లేషించిన సర్వేశ్వరుని సంశ్లేషమును గీర్తించిరి.

(౪) ఈ తిరువాయ్‌మొళిలో "పరుక కళిత్తేనే" అనినట్లు ఆర్తి మిక్కుటము కాఁగ, భాగవతులతో "బోధయన్తః పరస్పరమ్" అను ప్రక్రియచేఁ గలసిమెలసి ధరింపవలయునని కుతూహలపడి, అది లభ్యముకానందున మిక్కిలి యవసన్నులై తమస్వరూపస్వభావములను నిడనాడి నాయికావస్థను బొంది, తమ దశను తామే చెప్పుకొనలేక తమ జననిచేఁ జెప్పింపవలసినట్లు "అడియాడి" అను నాల్గవ తిరువాయ్‌మొళిలో విష్ణులైరి.

(౫) ఈ తిరువాయ్‌మొళ్ళిలో ఆళ్వార్లు మొదలెట్టుకొని ఆ ర్తనాదము తన శ్రోత్రపథమునకు గోచరముగాఁగ నీశ్వరుఁడు "మనము జగత్పరిపాలన మతి సుందరముగ నిర్వహించుచున్నారిమే ! చాలు చాలు" అని నాయికావస్థను దలంచుకొని, దుఃఖలజ్జాభయాదులచే సంభ్రాన్తుఁడై వేవేగ తన దివ్యాయుధా దులతోడనే విచ్చేసి సంశ్లేషించెను. తత్సంశ్లేష జనితహర్షప్రకర్షమునే "అన్దా మత్తన్భశేయ్‌దు" అను నైదవ దశకమున ననుభవించిరి.

(౬) "వైకున్దా మణివణ్ణకే" అను నాఱవ దశకమున—నర్వేశ్వరుఁడు తత్సంశ్లేషము తనకే పరమపురుషార్థమని తోఁచునట్లుగ నత్యన్త సంహృష్టాన్త రంగుఁడై, "అనాదికాలముగ విషయాన్తరప్రవణులై సంభ్రమించుచున్న వీరి ననుభవింప నేటికి భాగ్యము కలిగినది గదా ! మరల వీరు మనలను నిడిచిన చేయునదేమి ?" అని అతిశంకాకలంకితుఁడై వ్యసనపడుచుండ, అతని వ్యాకుల తను బాపుటకై "దేవరవారు వ్యాకులపడవద్దు" అని యాళ్వార్లు నర్వేశ్వ రుని అతిశంకను నివృత్తమొనరించి వానిని యథావస్థితునిఁ జేసిన క్రమ మభి వర్ణింపఁబడుచున్నది.

(౭) (౮) ఆళ్వార్లకు గలిగిన నిరవధికప్రేమప్రకర్షము ఆ యాళ్వార్ల కొక్కఁటికే గాక, వారి సంబంధిసంబంధులకును వ్యాపించునట్లు ప్రవహించినది. ఈశ్వరుఁడును తత్సమ్బన్ధిసమ్బన్ధిసమ్బన్ధుల వఱకును నీ ప్రీతిప్రవాహమును సమభి వృద్ధమొనరింపఁగ, తత్ప్రీవాహపరీవాహము కూలంకషమగుటయేగాక ప్రపం చము తనంటిని ముంచివైచెను. అట్టితఱి ఆళ్వార్లు "శ్రీమన్నారాయ ణుఁడే మోక్షప్రదుఁడు, అతనినే శరణువేడుఁడు" అని "కేశవన్తమర్" అను నేడవదశకమునను, "అన్నైవదరవన్నై మేల్" అను నెనిమిదవ దశకము నను నంసారులకు నుపదేశించిరి.

(౯) అటుపై "ఎమ్మావీడు" అను తొమ్మిదవ దశకమున—వీరికి మోక్షమునందభిరుచి యధికముగ నున్నదని యోచించి సర్వేశ్వరుఁడు ఆళ్వార్ల కును తత్సమ్బన్ధిసంబంధులకును మోక్షమును ప్రసాదించునట్లు అభిముఖ్యమును జూపఁగ దానిని బరికించి "దేవరవారు నాకు మోక్షమును ప్రసాదింపవలయునని యుద్దేశించుచున్నచో నాప్రయోజనమునకై మీరుమోక్షమును ప్రసాదింప వలదు. 'మాప్రయోజనమునకై నీవు మోక్షమును స్వీకరించితీరవలయును'

అని మీరు దానుని నియమింపవలసియున్న నియమింపుడు " అని సర్వేశ్వరుని వేడుచు మోక్షస్వరూపమును విశదీకరించిరి.

(౯౦) కడపట " కిళరొళియిళయ్మై " అను పదియవ దశకమున— ఆళ్వార్లను దాసులనుగఁ జేసికొనుటకు దక్షిణతిరుమల (తిరుమాలిరుంశోలై)లో నేకాన్తముగ వేంచేసి తన స్వరూపమును సాక్షాత్కరింపఁజేయగ దాని నభివర్ణించిరి.

తృతీయ శతకము (౪-వ పత్తు)

(౧) ఈరీతి దక్షిణ శ్రీశైలమున ('తిరుమాలిరుంశోలై' క్షేత్రమున) వేంచేసియుండు సుందరబాహు (అళగర్) స్వామియొక్క నిస్సీమసౌందర్యాతిశయముల ననుభవించి, అగుణాధికవిషయమున నొక యజ్ఞాన మనువర్తించు చున్నదని " ముడిచ్చోదియాయ్ " అను ప్రథమదశకమున దత్ప్రకారము నభివర్ణించిరి.

(౨) అంత " మున్నీర్ ఞాలమ్ " అను రెండవ తిరువాయ్మొళిలో— ఆ యజ్ఞానము తమ కరణసంకోచనిబన్ధనమని విశదీకరించిరి.

(౩) అటుపై "ఒళివిల్ కాలమ్" అను తిరువాయ్మొళిలో " నిలై పెఱ్ఱ నేఱ్ఱం పెఱ్ఱతు నీడుయిర్" అని వానిని సమీపించి స్వరూపానురూపముగ దాస్యమును సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును నిర్వర్తింపవలయునని బాలఁ గుతూహలపడిరి.

(౪) ఈ తిరువాయ్మొళిలో తా మూహించిన క్రమము లన్నింటికిని దగినట్లు ఈశ్వరుఁడు తన సర్వాత్మభావమును ప్రదర్శింపఁగ దాని ననుసంధించి " పుగళ్ ఒన్ఱుమిల్లారువనెన్నై " అను దానిలో వాచికకైంకర్యము ననుష్ఠించిరి.

(౫) దానిచే గలిగిన మైమఱపుచే, " జన్మవృత్తజ్ఞానములలో నేవిధమైన న్యూనతయు లేకున్నను భగవద్గుణగణములలోఁ బ్రవణులై వికృతులు గాని వారలు అపదార్థములు" అని అట్టివారల నిందించి " జన్మవృత్తాదులచే నిహీనులైనను భగవద్గుణగణములయందే ప్రవణులై అత్యన్తద్రవీభూతాన్తఃకరణులగు మహాత్ములందుతోని వారలకు నేను దాసుఁడను " అని భాగవతోత్తములను " నెయ్యూఱినార్ప్పెఱ్ఱిల్ " అను నైదవ దశకమున శ్లాఘించిరి.

(౬) "శేష్యతామస్మై" అను నాఅవతిరువాయ్ మొళిలో—భగవద్గుణ ములయందుఁ బ్రీతిలేనివాఅలు మొదటనే యజ్ఞానాంధకారముచే దిఙ్మూఢులై మార్గమును దప్పి యనర్థపడుచున్నారు. అధఃపతితులగువారల దండించుట తగదని తమ పరమకృపాతిరేకమున "ఓ మనుజులారా! ఆశ్రీయణీయుఁడు, శ్రీయఃపతియగు శ్రీమన్నారాయణుఁడే, వేరెవ్వరును కారు" అని వారలకు హితమును ప్రబోధించిరి.

(౭) "తజ్జుమాకియ తద్దై" అని అర్చావతారసౌలభ్యమును సువి శదముగ నుపదేశించినను దానిని పెడచెవినిపెట్టి విషయప్రవణులగు నంసారుల స్వభావము ననుసంధించియు "తేర్కడవియ పెరుమాళ్ కన్నైక్కుళ్ కాణ్బ తెన్నుక్కొల్ కణ్ణా" అని సర్వేశ్వరుని శ్రీపాదపద్మముల సందర్శింపలేకయు నాళ్వార్లు అతిమాత్రదుఃఖాక్రాన్తులైరి. ఆదుఃఖమును దీర్చుటకై వీరికిఁ దన శ్రీపాదరేఖాస్వరూపులగు శ్రీవైష్ణవుల సాక్షాత్కరింపఁజేసిరి. ఉపదేశనిరపేక్ష ముగ, "భగవద్విషయము" అనినచో నత్యన్తప్రావణ్యముగలిగియుండు భాగవ తోత్తములగు శ్రీ వైష్ణవులను గండ్లార నేవించి, ఆహా! ఇట్టి మహానుభావు లును గొందఱు గలరే! అని సంభ్రమాశ్చర్యచకితులై "నేను సర్వేశ్వరునకు దాసుఁడనుగాను, ఈ శ్రీవైష్ణవులకే దాసుఁడను; అందును తద్భక్తభక్త చరమావధిభక్తభక్తుఁడను" అని యధ్యవసించి భాగవతశేషత్వము పరమో ద్దేశ్యము కాఁగ వారల నాదరించి "వయలుంశుడఁకొళి" అను నేడవదశకమున వారలతో నంశ్లేషించిరి.

(౮) "నుడియానే" అను నెనిమిదవ దశకమున—క్రింద ప్రవృత్తమైన భాగవతసంశ్లేషము "బోధయన్తః పరస్పరం" అను క్రమముతో నిలువక భగవద్గుణగణములకు స్మారకమై క్రింద గలిగిన విరహతాపమునకును నుద్బోధక మయ్యెను. దానిచే నభినివేశ మత్యుత్కటమై, నకలేన్ద్రియములతోఁగూడ తాము నకలేన్ద్రియజన్యరసాస్వాదము ననుభవింపవలయునని యాశపడి, ఔమకాలమున బహుసంతతికుఁడగువాఁడెట్లు తన యాఁకలికిని, తన ప్రజల యాఁక లికిని ఓర్వలేక ప్రజల నోటిలోని యాహారమును తననోటిలో వైచికొనియు, తన నోటిలోని యాహారమును వారినోటిలో వైచియు, ఏమియునుదోచక "నాయాఁకలిక్కై యేమిని చేయుదును? నాప్రజల యాఁకలిక్కై యేమిం చేయుదును"

అని యత్యన్తవిషణ్ణుఁడై, యమయాతన ననుభవించునో, అట్లే తామును తమ కరణగ్రామముతో క్లేశమపడుచు నుచ్చైస్స్వరమున నార్తనాదము జేసిరి.

(౯) ఇట్లు అత్యన్తవ్యసనావిష్టులై సంసారులకై తా మార్తనాదము జేసి, ఇందులకుసహాయభూతు లెవ్వరేనిఁ గలరా? అని సంసారులను గటాక్షించిరి. వారలు పరమపురుషార్థమునకు సహాయభూతులుగానట్లే ఈవ్యసనానుభవము నకును సహాయభూతులుగాక శబ్దాదివిషయప్రవణులై వానినే యభివృద్ధి నొందించుచు "పారిలోర్ పఱ్ఱయై నచ్చెవళుం పొయి కళ్ పిళవే" అనునట్లు సకల కల్యాణగుణాకరుఁడై, సకలపురుషార్థప్రదుఁడై, ఉల్లోక కమనీయ దివ్యమంగళ విగ్రహవిశిష్టుఁడై, అభివర్ణనీయుఁడై విరాజిల్లుచుండు సర్వేశ్వరుని విడిచి, గుణ హీనుఁడును, కురూపియును, అజ్ఞుడును, అశక్తుఁడునగు క్షుద్రుని గుణపూర్ణుని గను, దివ్యసుందర విగ్రహ విశిష్టునిగను, సర్వజ్ఞునిగను, సర్వశక్తియుక్తునిగను నభివర్ణించుచు, అదియే పరమప్రయోజనమని తిరుగుచుండిరి. అంత వారల యనర్థమును జూచి, భూతభూతుని యవస్థ జూడ వృశ్చికదంశవ్యథ బోవునట్లు, తమ వ్యసనమును మఱచి వారల యనర్థమును నివారించుటకై హితోపదేశము జేయగ వారలు నత్యల్పవిద్యాలాభజన్య దురహంకార వివశులై దానిని సరకుఁజేయక యథాపూర్వముగనే యుండగ వారలను సవాసనముగఁ బరి త్యజించి "వాయ్‌కొక్కుండు మానిడంపాడవన్ద కవియేనల్లేన్" ఇత్యాదిగఁ దమకుఁ గలిగిన వైలక్షణ్యమును "శొన్నాల్ విరోధం" అను తొమ్మిదవ తిరు వాయ్‌మొళిలో విశదీకరించిరి.

(౧౦) కడపట—"సర్వేశ్వరుఁడు ప్రసాదించిన కరణగ్రామముచే వానినే క్షీణించుచున్న నాకు "నానోర్ కుఱైవిలనే" అనునట్లు ఒక కొఱతయును లేదు" అని "శెన్మం పలపల" అను దశమదశకమున నానతిచ్చిరి.

చతుర్థశతకము (4-వ పత్తు)

(౧) "ఒరునాయకమ్" అను మొదటి తిరువాయ్‌మొళిలో— ఆళ్వార్లు సంసారులను జూచి "మీరితరుల స్తోత్రముజేయుట కొన్నిప్రయోజనముల నుద్దేశించియే గదా! ఐశ్వర్యకైవల్యాదులు అల్పాస్థిరములు; భగవదనుభవము అనన్తస్థిరము. కనుక నల్పప్రయోజనముల కాసపడక, పరమపదావాప్తిఁ బ్రయత్నింపుఁడు" అని పరోపదేశమునఁ బ్రవృత్తులైరి.

(౨) ఇంతవఱకును క్రింది మూడు తిరువాయ్‌మొళ్ళులయందును ఆళ్వార్లు పరోపదేశముజేసినది వారల కుపకరింపకపోయినను, వీరికి భగవద్విషయమున నత్యధికమగు నభిరుచి కలుగుటకు హేతువయ్యెను. దానిచే విరహానలము ప్రజ్వలింపగ తమ స్వరూపస్వభావములను విడనాడి పిరాట్టిదశ (నాయికావస్థ) ను బొంది విరహబాధను శాశ్వతజాలక మోహమూర్ఛితులైరి. ఆమెదశను జూచుచున్న ఆమెతిరుత్తాయార్లు (జనని) "దేశకాలదశావిప్రకృష్టములగు నతని క్రమముల నేతద్దేశకాలదశావిశిష్టము లొనరించి, ఇప్పుడె యనుభవించి తీరవలయు నని పట్టుబట్టియున్నది. ఆహా! ఇది యెట్లు సాధ్యమగును?" అని వ్యసనపడెను. ఇట్టి యాళ్వార్లదశావిశేషము "పాలనాయేఁ్రులకు" అను రెండవ దశకమున నభివర్ణింపఁబడినది.

(3) "క్రోవై వాయాళ్" అను తృతీయదశకమున సర్వదేశసర్వకాల సర్వావస్థలయందును నతనికిఁ గలిగిన సౌందర్యాదివిశేషములన్నిటిని తత్క్షణమే యనుభవింపవలయునని అత్యన్తోత్కణ్ఠాతరంగితస్వాంతులై, కాలక్షమానర్హ విరహవనన్నులై ఆళ్వార్లు వ్యవనపడుచునుండి "పాషణ్డోపహత జన ప్రచురమగు నీ కలికాలమున నిట్టి భక్తాగ్రేసరులు లభించుటయా!" అని అత్యన్తహృష్టుడై సర్వేశ్వరుఁడు వీరి త్రివిధకరణములనే తనకు ననుభవయోగ్యములగు దివ్యహారి చందనము (తిరుచ్చాత్తుపడి), దివ్యపీతాంబరము (తిరుప్పరివట్టము), దివ్య ప్రసూనమాలికామతల్లిక (తిరుమాలై), దివ్యాభరణజాతము (తిరువాభరణము) మొదలగు భోగ్యోపకరణములుగఁ జేసికొని, వీరి నత్తనే తన కుజ్జీవనముగ నెంచియుండి, తన ప్రణయిత్వగుణమును ప్రదర్శింపగ, నందర్శించి, అత్యన్త సంహృష్టాన్తరంగులై, ఇట్టి ప్రణయిత్వగుణక్రమము నభివర్ణింప నాకు శక్యమా? లేక సర్వేశ్వరునకు శక్యమా? మఱి యితరులకు శక్యమా? అని అత్యన్తోత్సుకిత మనస్కులై, ప్రావణ్యము మితిమీఱఁగ, సర్వేశ్వరుని సర్వక్రమములను యథేచ్ఛముగ ననుభవించి వ్యాముగ్ధులైరి.

(౪) ఇట్లీ తిరువాయ్‌మొళ్ళిలోఁ గలిగిన నిరవధికప్రీతిప్రవాహము, ఆళ్వార్లకు స్వాధీనత తప్పునట్లు ఉల్లోలకల్లోలనముజ్జ్వలమై ప్రవహింపఁగ సర్వేశ్వరుఁడు దానిని పరికించి "ఇది శుభావద్యముగ పర్యవసించునేమో?" అని అతిస్నేహమునఁ బాహళింకాకలంకితుఁడై, ఆ యుత్తరంగితానందప్రవాహమును

కొంచెము తగ్గించి వీరికి స్వాధీనత చేకూర్చుటకై కొంచెము తిరోహితుఁడై నిలిచెను. అంత సర్వేశ్వరసంశ్లేషము లేకపోవుటచే మఱుల విరహావసన్నులై నాయికావస్థను బొంది "కామీ స్వకాం పశ్యతి", "కామాంధానా మవివేకిత్వం" అనునట్లు, భగవత్సదృశపదార్థములను, తత్సమ్బన్ధి సంబంధి పదార్థములను జూచి అతఁడే యని భ్రమించి సంశ్లేషప్రవృత్తులై, అధిష్ఠాన యాథాత్మ్య జ్ఞానముచే భ్రమము నివృత్తముకాఁగ, నిరుత్సాహోపహతులై. విరహదుఃఖసాగరాన్తర్నిమగ్నులై, అనిర్వచనీయశ్రమము ననుభవించుచుండిరి. ఆ దళావిశేషమును జూచి, తజ్జనని (తిరుత్తాయార్లు) నిర్విణ్ణురాలై "మణ్ణెయిరున్దు" అను నాల్గవ తిరువాయ్మొళిలో సీమె (శఠగోపనాయకి) దళావిశేషముల నభివర్ణించుచున్నది.

(౫) "వీఱ్ఱిరున్దోళ్గులకు" అను నైదవ తిరువాయ్మొళిలో - వీరి భ్రమజన్యములగు దుఃఖావసాదములన్నియును దీరునట్లు సర్వేశ్వరుఁడు తన ఉభయవిభూత్యైశ్వర్యమును ఆళ్వార్లకు సాక్షాత్కరింపఁజేయఁగ వానికి మంగళాశాసనము జేసిరి.

(౬) అటుపై క్రింద తా మనుభవించినది కేవలము మానసానుభవాత్మకమై, బాహ్యకరణానుభవయోగ్యము గాకుండుటచే మఱుల మోహమున కాస్పదమై ముగిసెను. ఆళ్వార్లు మోహమూర్ఛితులు కాఁగ, ఈ శ్రీశఠగోపనాయకిదళను జూచి, బంధువర్గము భయపడి "ఈ యవస్థ దేవతాన్తర (క్షుద్రదేవతా) ప్రయుక్తమై యుండనోపు" అని యోచించి, దేవతాన్తరోపాసకుల రావించి తత్పరిహారము సాధింపఁ బ్రయత్నించిరి. అంత సీమెస్వభావములను బాగుగఁ గుర్తించిన సఖీమతల్లిక యొకతె జోక్యముఁ గలుగఁజేసికొని "మీ రూహించినది ఈమెవ్యాధికి పరిహారసాధకము గాకపోవుట యటులుండ, మీదుమిక్కిలి వినాశహేతువు. కనుక నా ప్రయత్నమునుండి విరమించి భగవన్నామ సంకీర్తనాదులఁ జేసియు, భాగవత శ్రీపాదరేణ్వాదులఁ జల్లియు పరిహరింపఁ బ్రయత్నింపుఁడు" అని "తీర్వాయ్ నీయామిని" అను నాఱవదశకమునఁ బ్రబోధించెను.

(౭) "శీలమిల్లాచ్చియర్" అను నేడవదశకమున శ్రీ శఠగోపనాయకి "వణ్ దువరావది మన్నై యేత్తుమిర్" అనుచోట మృతసంజీవిని

యగు శ్రీ సుందరద్వారకాధిపతి దివ్యమంగళనామధేయమును వినుటచేఁ బ్రబుద్ధయై (మూర్ఛతేఱి) తమ విశ్లేషమునకు నవధి తెలియనందున, కాలవిలమ్బమును సహింప నేరక, ఔదాసీన్యస్థితిని విడిచి సర్వేశ్వరుఁడు తత్క్షణమే విచ్చేసి ముఖముఁ జూపింపవలసినట్లును, సముద్రము చేతినెత్తి పిలుచునట్లును, వినినవారంద ఱును ద్రవీభూతులగునట్లును, ఉచ్చైస్స్వరమున దీనాతిదీనముగ విలపించిరి.

(౮) ఈరీతి విలపించుచున్నను "సర్వేశ్వరుఁడు మనకు ముఖమునైననుఁ జూపక యుండునది మనయందలి యుపేక్షవలననే యైయుండును" అని యోచించి "వాని కక్కఱలేని నేనును నా సర్వస్వమును నెందులకై యుండవలయును?" అని ఆత్మాత్మీయములలో నిస్పృహా జనింపఁ దమ నిస్పృహాను అన్యాపదేశముగ నానతిచ్చిరి.

(౯) "వానికి మనయందుఁ గొంచెమైనను యుపేక్ష లేనప్పుఁడు మాకీ శరీరము వద్దు, గిరీరము వద్దు. ప్రాణము వద్దు, గీణము వద్దు." అని వానిపై జుగుప్స యధికము కాఁగ వానిని వదలివేయవలయునని ప్రయత్నించిరి. కాని తాము 'వద్దు' అన్నంతమాత్రమున నవి నశించకుండుటను జూచి, ఒక పురుషార్థమును బొందుట కెట్లు సర్వేశ్వరుని యనుగ్రహము కావలసియున్నదో, అట్లే శరీరాదులు నశించుటకును అతని దివ్యసంకల్పము గావలసియుండును గదా! అని నిశ్చయించి, సర్వేశ్వరునితో "నా ఆత్మాత్మీయములు నశించునట్లు కృపఁ జేయుమా" అని "నన్నాతార్ముఱువలిప్ప" అను తొమ్మిదవ దశకమున మొఱఁబెట్టిరి.

(౧౦) కడపట సంసారుల దుఃఖములఁజూచి, తమ దుఃఖమును మఱచి, వారిలను సన్మార్గగాములఁ జేసి వారి వ్యసనములఁ బాపుదమని, అత్యుదారతతోఁ బ్రవర్తించి, వారలు భగవద్విముఖులై యుండ "సర్వస్మాత్పరుఁడై సమస్త కల్యాణగుణాత్మకుఁడగు శ్రీమన్నారాయణుఁడే పరదైవతము, అతఁడే మోక్ష ప్రదుఁడు, అతఁడు సర్వసులభుఁడు, అతని నాశ్రయించి కృతార్థులు గండు" అని "ఒన్తుంతేవు" అను దశమదశకమునఁ బ్రబోధించిరి.

పంచమశతకము (౬-వ పత్తు)

(౧) రెండుకిట్టము లొకటిగఁ జేరగ దానిలోనొకటి స్వర్ణమగునట్లు, సంసారులలో నొకరైన తాము తమ సంబంధముచే వారలను గూడ ముముక్షువులఁ

జేయఁగల తమ పుణ్యమునకుఁ గారణ మెయ్యదియో? అని యోచించి, వేఱెయ్యది యును నగుపడకపోవుటచే "కేవలము భగవన్నిష్ఠతుకదివ్యకృపయే యందులకు మూలము" అని "కైయూర్‌శిక్కరం" అను ప్రథమదశకమున నిరూపించిరి.

(2) తరువాత "పొలిగ పొలిగ" అను ద్వితీయదశకమున—"ఒన్ను న్దేవు" అను తిరువాయ్‌మొళిలోఁ దమచే సమీకరింపఁబడిన (శిద్ధుసాటుచేయఁ బడిన) శ్రీవైష్ణవుల శ్రీపాదపద్మములకుఁ బ్రణమిల్లి, ఉపదేశమును పెక్కుచెవిని బెట్టి కొంచెమైనను మారక సత్పథవిదూరులగువారల సుపేక్షించియు, భగవత్స మృద్ధికి మంగళాశాసనము జేసిరి.

(3) "మాళిగై శోది" అను మూడవ దశకమున— "మయలుం శుడరొళిమూర్తి మాయప్పిరాన్ కణ్ణనవన్ నన్" అని దివ్యమంగళ విగ్రహ సౌందర్యమును, అసంఖ్యాక కల్యాణ గుణగణములను బహువిధములుగ ననుసంధించి, అతని బాహ్యా సంశ్లేషాపేక్ష గలిగి, గాఢాలింగనముఁ జేసికొనఁ గోరి, అతఁడు చేజిక్కకపోఁగా నత్యన్తవ్యాకులితాన్తరంగులై నాయికావస్థను బొంది "మడలెడుగైక్కొ" అను విరహాంగనలు జేయు ప్రతిక్రియ ననుష్ఠించుట కుపక్రమించిరి.

(4) మడలూరుటకు ముం దభిమతవిషయమును చిత్రమున వ్రాయ వలసియున్నది. దాని కవకాశము లేకుండునట్లు దైవయోగముచే నవ్తమింపఁగ, మజీయును మధ్యరాత్రముకాఁగ, దోషముల నెంచువారును, హితముపదేశించు వారును గూడ నిద్రించుచున్నందున, ఎవరును సహాయమునకు లేకున్నను ప్రళ యాపదయందునయితము సర్వరక్షకుఁడై నిత్యసన్నిధానముఁ జేసియుండు సర్వే శ్వరు ననుసంధించి కొంత ఆప్యాయతను జేకూర్చుకొని "ఊరెల్లాం తుంజి" అను నాల్గవదశకమును గీర్తించిరి.

(5) ఈ దశలో బంధువులందఱును "నీ విట్లీ విషయమున నతిమాత్రప్రవ ణవై యుండుట నీ కులమునకే యమర్యాదావహము, నీస్త్రీత్వమునకును దగి నది కాదు, వాని పరత్వమునకును ననురూపమైనది కాదు." అని హితమును జెప్పి నేదదీర్చుటకుఁ బ్రయత్నింపఁగ, "శ్రీనమ్బియొక్క దేహసౌందర్య సౌకు మార్య లావణ్యాదులు, అవయవముల పొందికపొంకములు, నగల చక్కదనము మొదలగునవియన్నియు నుల్లోకకమనీయములు. వానినెల్ల ననుభవించుపుడు

మీ హితవచనములు నామనస్సున కెక్కవు. కనుక మీ యుపదేశములన్నియును వ్యర్థములు. నేను మిక్కుటమగు బాధ ననుభవించుచున్నాను" అని "ఎట్లు నేమో" అను నైదవ తిరువాయ్‌మొళిలో నానతిచ్చిరి.

(౬) "కడల్‌ఞానమ్" అను నాఱవ తిరువాయ్‌మొళిలో ___ క్రింది తిరువాయ్‌మొళిలోఁ బ్రీత్యప్రీతులు రెండును సమముగా నుండినవి. రెండును జేరి ప్రవహించినచోఁ బ్రీతియే యున్మత్తకమై యుండును. కాని భాగ్యహానిచే నప్రీత్యంశమే యుత్కటమై ప్రవహించినది. అందుచే వీరికిఁ గ్రింద ప్రత్యక్ష సమానాకారముగ నతని దేహసౌందర్యాదుల ననుభవించి పొందిన యాప్యాయన విషయముకూడ నివృత్తమై, అలాభజన్యవ్యసనమే యధికమైనది. అంత శఠ గోపనాయకి, నందవ్రజకుమారికలవలెను, శ్రీప్రహ్లాదాళ్వాన్లవలెను, అతని ననుకరించి యుజ్జీవింపఁ బ్రయత్నించెను.

(౭) ఇఁక "నోఁబునోన్బిలేఁ" అను నేడవదశకమున ___ ఇంతటి దుఃఖావ్యాకులత కలిగినను, అతఁడు ముఖమైనను జూపకుండుటను బరికించి "ఈ విరహము స్వరూపానుబంధి యని తెలిసికొనలేక, యతఁ డుపాయమని యెంచి యుండనోపు" అని నిశ్చయించి తమ యాకించన్యమును విశదపఱచి శిరీవర మంగళనగరిలో వేంచేసియుండు 'వానమామలై' పెరుమాళ్ళ తిరువడిగళ్ళలో (నశ్శోళ్వరుని దివ్యపాదారవిందములయందు) ననన్యగతికులై ఛిన్నమూలమగు మహావృక్షమువలె పడి శరణుజొచ్చిరి.

(౮) శరణుజొచ్చినను అభిముఖ్యమును జూపింపక, ఔదాసీన్యము వహించియుండుటను బరికించి, సముద్రమున మునిఁగినవార లచ్చట నేదో యొక తెప్పకొయ్య యవలంబనముగఁ దొఱకఁగా దానిని పట్టుకొని యుజ్జీవించునట్లు, ఆళ్వార్లును నీస్థితిచే 'ఉపాయాన్తరముచేఁ బ్రయోజనమునిద్ధించు' నని యితరుల నడిపించలఁ గాచియుండు నా భ్రమమును బోఁగొట్టె" నని నిర్ణయించుకొని యాశ్వాసమును బొందిరి. ఆ యాశ్వాసజనిత ధైర్యసాహసములు వారిని "తిరుక్కుడన్తై" అను దివ్యదేశమువఱకును నడిపించినవి. కాని అచ్చటకుఁ జని నంతనే ధైర్యము పడలి మరల నవసాదము మిక్కుటముకాఁగ "ఇంకను నే నెన్ని గడవలఁ గాచి యుండఁగలవాఁడను. ఎన్నిచోట్లని తిరుగుచుండఁగలను." అని తమ యూరిని "అరావముదు" అను నెనిమిదవదశకమునఁ బ్రకటీకరించిరి.

(౫) ఆ యనుసంధానమే, పానము నేయఁబడు పానీయమే పోర పోయినచో పారవశ్యమును గలుగఁజేయునట్లు, రసాన్తరమునఁబ్రవేశింపఁజేయఁగ, తమస్వరూపమును మఱచి యొక నాయికావస్థను బొంది, తనకుఁ గలిగిన దశావరి పాకమును సఖీజనులచేఁ దల్లికిఁ దెలుపుచున్నవారలై అన్యాపదేశముచే "తువ ళిల్ మూమణి" అను నైదవదశకమున నభివర్ణించిరి.

(౬) ఈమె తనవిరహాదశ నానాఁటికిని వృద్ధిఁజెంది వ్యసన మగ్గలము కాఁగ మోహమూర్ఛితురా లాయెను దానినిఁ జూచి నహింపనేరక ఈమె సఖియను మూర్ఛిల్లెను. అట్టి దురవస్థను జూచియు నీమె నుజ్జీవింపఁజేయు నుపాయమును యోచించుటచే జీవించియుండు ఈమెజనని, ఈమెవలయా దులు జూడఁజూడ శిథిలములగుటఁ జూచి వానినిఁ బ్రత్యేకప్రత్యేకముగఁజెప్పి పిలుచునట్టి వాక్యనరణితోడ నీమెదశను "మాలుక్కాయ్" అను నాఱవ తిరువాయ్‌మొళిలో నభివర్ణించిరి.

(౭) మూర్ఛిల్లిన కొమార్తెయొక్క యవసాదమును జూచిన జనని "అది పోయినది, ఇది పోయినది" అని యతని తిరునామములఁ జెప్పుచు నామె యును మోహమూర్ఛితురా లాయెను. అంతఁదిరునామప్రనంగముచేఁ గుమార్తె మేల్కొని లేచి బయలుదేరి 'తిరుకోళూరు' నకుఁ జనుదెంచెను. జననియు వాసనచేఁ బ్రబుద్ధురాలై కుమార్తె శయనమును వీక్షింపఁగా నయ్యది శూన్యమై యుండ, "నా గర్భవాసమున జనించినందువలను తనస్వభావము ననుసరించి యును తిరుకోళూరునకుఁ జనుదెంచియుండును" అని నిశ్చయించుకొని, ఈమె "అయ్యో! తనయనుగూడ పోఁగొట్టుకొంటినే" అని యార్తనాదము చేయుచు స్వదశను "ఉణ్ణుంగోఱు" అను నేడవదశకమున నభివర్ణించెను.

(౮) ఈ తిరువాయ్‌మొళిలో— జనని "ఎచ్చటఁ బ్రవేశించితివి" అని వ్యసనపడుటయే ఫలించి తనచావల్యముచే బయలుదేరిన యామె చివరి వఱకును పోఁజాలక తన నగరోపవనమునఁ బడియుండి వ్యసనపడుచుండెను. అప్పటికిని అతనిరాకను గుఱించిన సమాచార మెయ్యదియును దెలియనందున అచ్చట నగుపడిన పక్షులను, వీక్షదేశవాసిత్వముచేఁ గలిగిన సంబంధమును బుర స్కరించుకొని వాని సైకరస్యమును శ్లాఘించుచు, "పొన్నులగు" అను నెనిమి దవదశకమున వానిని నందేశహారుల (దూతల) నుగఁ బంపిరి.

(౯) వీరు "ఎట్లుంశెన్తావిలుం కణ్డుం" (సర్వదిక్కులకును వెళ్లినైనను చూచి) అనియు, "వానవర్ కోనై కణ్డు" (దేవాదిదేవునిఁ జూచి) అనియును దాత్యమును నెఱుఁగు డని కోరిరి. అవి కడలిపోలేకుండునట్లు తమ యార్త ధ్వనిచేఁ బిలిచిరి. అంతనవి కడలకయున్నందున తమ పరిసరమున కాలినడక నడచిపోవువార లెవ్వరును లేరుగదా! అని యోచించి మన నాదముచే "మరంగళుం మిరంగుం" (నృత్తములు సైతము కరుణజూపును) అని యచే తనములుగూడ కరుణార్ద్రములగుచుండఁగ, పరమచేతనునికి చెప్పవలయునా? అని తమ యార్తనాదములచే నతనిని "నీరాయ్ నిలయాయ్" అను తొమ్మి దవదళకమువఁ బిలసించుకొనఁ జూచిరి.

(౧౦) ఈరీతిగ గొప్పయార్తిచేఁ బరమపదమునకు వినఁబడునట్లు విలపిం చుచుఁ బిలచుచున్నను, అతఁడు ముఖమునైనను జూపింపకుండెను. అంతట నకలచేతనోద్ధరణార్థము నకలాభీష్టఫలప్రదుఁడై శ్రీవేంకటాచలమున (తిరు మలలో) వేంచేసియుండు తిరువేంగడముడైయాన్ల (శ్రీ) శ్రీనివాసుని) తిరువడి గళ్ళలో పెరియపిరాట్టియార్లను (శ్రీ లక్ష్మీదేవిని) పురస్కరించుకొని సాంగో పాంగముగ శరణాగతిఁ జేసిరి. ఈ క్రమమును "ఉలకముణ్డపెరువాయా" అను పదియవదళకమున నత్యాశ్చర్యకరముగ నభివర్ణించిరి.

సప్తమశతకము (7-వ పత్తు)

(౧) క్రింద "ఉన్నడిక్కీళ్ అమర్న్దు పుకున్దేన్" అని తమయొక్క అంకిచన్యమును విశదపఱచి విజ్ఞాపనముజేసియు నతఁడు తన ముఖమునైనను జూపఁడాయెను. అందుపై "విషయములు నిన్ద్రియములును పరస్పరసంబద్ధములై విరాజిల్లుచుండెడి యీ సంసారమున మనలను బడవై చినప్పుడే, వీనికి మనలను దాసులనుగఁ జేసివై చెను. ఇఁక మనకు వేరుగతి లేదు." అని వినునార లందఱును ద్రవించునట్లు వాపోవుచు "ఉన్నిలావియ" అను ప్రథమదళకమున నార్తనాదముఁ జేసిరి.

(౨) ఇట్లు వాపోయినను వాఁ డాభిముఖ్యమునుఁ జూపనందున, తమ స్వరూపమును విడి యొక నాయికావస్థను బొంది, మోహనమూర్ఛితులై రి. అప్పు డిమెంతల్లి (తిరుత్తాయార్లు) కల్యాణమంటపమున శ్రీరంగనాథుని దివ్య పాదారవిందములలోఁ దన కుమార్తె నునిచి "ఈమెనిషయమున జీవరవార్లు

ఏమి చేయఁదలంచి యున్నారు" అని "కజ్జులుం పగలుమ్" అను ద్వితీయ దశకమున విలపించెను.

(3) అంత శతగోపనాయికా మూర్ఛాపతి "వానిపొందు లభించినగాని జీవించను" అనునట్లుగ విరహావసాదము మిక్కుటము కాఁగ దక్షిణదేశమందుండు మిగుల రమ్యమైన "తిరుప్పేర్" నగరమునకు వెళ్ళవలయునని బయలుదేరఁగ, ఈమెతల్లియు సఖీజనులును దీనిని జూచి ఈమెను బరివేష్టించి నిలచి "నీ కింత యతి మాత్రప్రావణ్యము తగదు" అని మందలించిరి. "మీరు చెప్పి ప్రయోజన మెయ్యదియును లేదు. నామన స్సప్పుడే యచ్చటికి వెళ్లి చేరిపోయినది. కనుక లాభములేదు. నేనైన వెళ్లుటకుముందు మీరలే తీసికొనిపోయి అచ్చట జేర్చుటకు సిద్ధపడుఁడు." అని సహజములగు లజ్జానంతోచాదులను వీడి ధైర్యముతో నతిస్పష్టముగ వారలతోఁ జెప్పివై చెను. ఈప్రకారమే "వెళ్లి చ్చుచిశెల్గు" అను తృతీయ దశకమున నభివర్ణింపఁబడినది.

(4) ఈ తిరువాయ్మొళిలో "పేరెళిల్శూళ్ కడల్ నిన్ఱలైశెయ్ద పిరాన్" అని శ్రీరామావతారమందలి విజయము ప్రస్తుతము కాఁగ, ఇదియే సమయమని, తత్ప్రసంగమున నెల్ల యవతారములయందలి తనవిజయపరంపరలను బహుముఖముగ సర్వేశ్వరుఁడు వీరికి సాక్షాత్కరింపఁజేయఁగ నందర్శించి "ఆళి మళై క్కణ్ణా" అను నాల్గవ తిరువాయ్మొళిలో ననుభవించి సంతుష్టులైరి.

(5) "అవతారములు స్వాశ్రితభక్తసంతరణోపయికములు. ఇట్లుండునవి కొంచమైనను ప్రయోజనపడనట్లుగ సంసారులు బాహ్యవిషయములలో నత్యంత ప్రవణు లగుచున్నారు. ఆహా! ఇది యేమి దౌర్భాగ్యము?" అని "కణ్ణార్ ఇరామపిరానై" అనునై దవదశకమున నాశ్చర్యచకితులైరి.

(6) "సంసారులు భగవద్విషయమునం దపేక్ష లేమింజేసి నశించుచున్నారు; అపేక్షగలిగిన మనము నశింపము. కాన మన మతని యవతారములను దివ్యమంగళవిగ్రహ సౌందర్యమును జేర్చి యనుభవింతము" అని కుతూహలపడిరి. కాని అవి దేశకాలవిప్రకృష్టము లగుటచే దగ్గఱకుఁ జని యనుభవించుటకు దుర్లభములగుటవలన మిక్కిలి విషణ్ణులై, సర్వేశ్వరునకు పరమపదమునందును నివాసము మిక్కిలి శ్రమావహమగునట్లు దీనాతిదీనముగ మొఱ పెట్టుకొనిరి. అట్టి మొఱ నాలకించి యీదాసీన్యమును విడచి యతఁడు తత్క్షణమే

వచ్చి సుఖమును జూపవలసినట్లును, వినువార లందఱును నిలువున నీరగునట్లును, పెద్ద యూరవారముతో నార్తనాదమును "పామరు మూవులగుమ్" అను నాఱవ దశకమునఁ జేసిరి.

(౭) వాని జేసౌందర్యవిషయమైన రసానుభవము మనస్సులో నుద్భవించి, భావనాప్రకర్షముచే బ్రత్యక్షసమానాకార విషయతావైశద్యము గలుగఁగ, అయ్యది ప్రత్యక్షమేయని యధ్యవసించి గాఢాలింగనముఁ జేయఁగోరి చేతులఁ జాచి, అప్పుడే యది సిద్ధింపనందునఁ దమకుఁ గలిగిన యూహాప్రకర్షమును "పృథ్వియురావి" అను నేడవదశకమున సర్వేశ్వరునితోఁ గలసిమెలసి సుఖించి విశ్లేషము నొంది వ్యథపడుచున్న యొకానొక నాయకియొక్క వాక్యసరణిలో నానతిచ్చిరి.

(౮) "మాయూవామనసే" అను నెనిమిదవదశకమున, ఆ విశ్లేష వ్యసనమువలన బాధపడిన శ్రీ శఠగోపదివ్యసూరులు "సర్వేశ్వరుఁడు తాను సంకల్పించిన కార్యనిర్వహణకై మనల నిచ్చటనే యుంచును" అను భావము నివృత్తము కాఁగ "నా కీసంసారమునం దనవ్యాత జనించి, ఇచ్చట నొక క్షణకాలమైనను నుండలేనట్లున్నను న న్నీసంసారమునసే పడవైచి లాగుకొనిపోవుచున్న యాశ్చర్యవిషయము నా కానతీయుఁడు" అని మనవిజేయఁగా "ఇందులకా మీ రాశ్చర్యపడునది? ఇంతమాత్రమే గాక మా యద్భుత జగదాకార స్వరూపము నభివీక్షింపుఁడు." అని తమ విరాట్స్వరూప సందర్శనము ననుగ్రహింపఁగ, తనివిదీర సందర్శించి తదనుస్మరణాదులచే విస్మితులైరి.

(౯) ఈ యనుసంధానము ముగియఁగనే మరల యథాపూర్వముగ మొఱఁబెట్ట నారంభించిరి. అంతట నతఁడును శ్రీభీష్మాచార్యులవారిద్వారా లోకమునకు విజ్ఞానవిభూతినిఁ బ్రజ్వలింపఁజేసినటుల, "మాకును మాసంబంధుల కును నత్యాలఘ్వేపమునకై కొన్ని దివ్యప్రబంధముల మీచే విరచింపఁజేయఁగ సంకల్పించియున్నారము. అది సమాప్తమగువఱకును మి మ్మిచ్చటనే యుంచెదము" అని సమాధానము ననుగ్రహింపఁగ; వీరును దానిని సహింపనేరక "ఇది యొక కారుణ్యముండు విధమా?" అని యనుసంధించి "ఉదని కైంకర్యాలు ఎన్నుయిర్ ఎన్నవుర్ కైంకిల్, అదువుం మర్ రాజ్యవర్ తన్నదు" అని ప్రత్యుప

కార మేదియును జేయలేకుండుటను " ఎన్నెక్కు మెన్నై " అను తొమ్మిదవ తిరువాయ్ మొళిలో నానతిచ్చిరి.

(౧౦) మతీయును ప్రత్యుపకార మీదియును జేయలేక శ్రమపడిన వీరు వాని కొకదానిని సమర్పించుటకును, అతఁడు దానిని స్వీకరించుటకును తగిన వస్తు వెయ్యది తమవద్ద కలదా యని యోచించిరి. ఒక యుపాయము స్ఫురించెను. మనము గానముజేసిన తిరువాయ్ మొళిని వినుటకై సర్వేశ్వరుఁడు 'తిరువాఁఆ విళి' అను దివ్యదేశములో తిరువనన్దాళ్వాన్లపై దేవేరులతోఁగూడ వేంచేయుచున్నవాఁడు. కనుక నచ్చటకు వెళ్ళి తిరువాయ్ మొళిని వినిపించి దాస్యమును జేయుదము అని "ఇన్బం వయక్క" అను పదియవ తిరువాయ్ మొళిలో తీర్మానించుకొనిరి.

అష్టమశతకము (8-వ పత్తు)

(౧) ఈ యనుభవ మంతయును మానసగోచరమై భాగ్యసంశ్లేషా యోగ్యమై యుండినది. అందుచే యథామనోరథము ఫలము ననుభవింపలేక పోయినందున తమ ననహ్యించుకొని " దుర్భగుఁడనగు నేను జనించినందున సర్వేశ్వరుని కల్యాణగుణగణము లన్నియును మాయములయిపోయినవా యేమి? " అని అతిశంకితులైరి. సర్వేశ్వరుఁడు " మీ రట్టి నంజేహము పడవలదు " అని తన విస్రమ్భణీయత్వగుణమును బ్రదర్శించి వీరి యతిశంకను నివర్తింపఁజేసి సమాధానపఱచెను. అంత వీరు సమాహితులై దాని ననుసంధించి " తేవిమా రావార్ " అను ప్రథమదశకమున ప్రసన్నులైరి.

(౨) ఈ తిరువాయ్ మొళిలో- ప్రాసంగికముగ " యానుం నీయాన యావతో మెయ్యే " అని సర్వేశ్వరుఁడే యుపాయమని నిశ్చయించి అది కార్యకారికానందున నాయికావస్థను బొంది, అతని రాకను ప్రతీక్షింపక తామే యతఁడుండుచోటికి వెళ్ళుటకు సంసిద్ధులైరి. దానిని జూచిన సఖులు " నీ కిది తగను చూడుమా ! " అని ప్రతిషేధింపఁజూచిరి. " మీవద్ద మాకు విశ్వాసము లేదు" అని వారికి " నట్టళ్ వరివాళై " అను రెండవ తిరువాయ్ మొళిలో కచ్చితముగఁ జెప్పివైచిరి.

(3) ఈతిరువాయ్ మొళిలో " ఓర్ కోల నీల నన్నెడుంకుట్టం వరువ తోప్పా " అని యతని దివ్యమంగళ విగ్రహ సౌందర్యము ననుభవించిరి.

దీనిచే దాము పడినశ్రమము తీరినది. అయినను శరీరముతోఁగూడ శత్రు భూయిష్ఠమైన నాసంసారమున నుండుటకు జుగుప్సపడి అతని యైకాన్త్యమునకు భంగము వాటిల్లునేమోయని భయపడిరి. అంత సర్వేశ్వరుఁడు "మీరు మాకై భయపడవలదు" అని తన సర్వశక్తినమన్వితత్వమును బ్రదర్శించి, తమ్ము సమాధానపఱిచిన క్రమమును "అజ్జు మిజ్జుమ్" అను తృతీయదశకమున నభివర్ణించిరి.

(౮) ఇచ్చట సమాహితులై యున్న వారు "నముద్రమును మథించినది దేవయోనిలో జన్మించిగదా! ఇచ్చట నట్లుగాదే" అని మరల వ్యాకులితాన్తఃకరణులు కాఁగ, తన శౌర్యవీర్యాదిగుణగణములఁజూపి, అట్టిపై "తిరుచ్చెజ్జున్నూ" రిలో 'తిరుచ్చిగ్గా' అనెడి నదీతీరమున మాకు రక్షకులుగానుండు వారలు మూడువేలమంది బ్రాహ్మణశ్రేష్ఠులున్నారు. కనుక భయమునకు నాస్కారమే లేదు, అని వారి సందతిని సేవింపఁజేయఁగ, వారినందతిని సేవించి సంతుష్టులైన క్రమము "వార్కడావరుఁ" అను చతుర్థదశకమున ననుగ్రహించిరి.

(౯) "మాయకూత్తా" అను పంచమదశకమున నానికి రక్షణ యున్నదని భయముతీఱి, యత్యుత్కృష్టముగ దేహసౌందర్యము ననుభవించిరి. ఆ యనుభవప్రకర్షముచే బాహ్యాన్తఃశ్లేషాపేక్ష కలిగి అది లభ్యము కానందున దావానలదందహ్యమానులవలె సంతప్తులై, మే మీ క్లేశముతోఁగూడ నశించి పోవలసినదేకదా యని దుఃఖనిర్భరులైరి.

(౧౦) అంత సీశ్వరుఁడు "వీరివ్యసనమును దీర్పలేకున్నామే" అని పరితప్తహృదయుఁడై వీరిముందఱ వచ్చుటకు సిగ్గుపడి "ఇఁక మనము ముఖము జూపి నచో ప్రేమప్రవాహమగ్గలమై దేహమును త్యజింతురు. కనుక ప్రేమప్రకర్షమును కొంచెము తగ్గించి కొంచెముకొంచెముగ నానందము ననుభవింపజేయుచు మన మును అనందింతము" అని "తిరుక్కట్టిత్తానము" న వేంచేసియుండి వీరియం దధికవ్యామోహముగలవాఁడై యుండెను. ఆళ్వార్లు దీనినంతయు ననుసంధించి, అత్యంతస్నిగ్ధులై, మృదుమధురముగ "ఎల్లియుం కాలైయుం" అను నాఱవ దశకము నానతిచ్చిరి.

(౭) ఇఁక "ఇరుత్తువియన్దెన్నై" అను నేడవతిరువాయ్మొళిలో— "మాయకూత్తన్" అనుదానిలో భమకు గలిగిన విరహక్లేశము తీఱినట్లు

సంశ్లేషింపఁగ, దానిని వీరికి నుపకరించుటమాత్రమేగాక తనకు పరమప్రయోజన ముగ నెంచియుండుటను అనుసంధించి విస్మితుఁడై "ఆహా ! ఇదియేమి ఆశ్రిత పారతంత్ర్యము ? ఇదిఎట్టి సౌలభ్యము ! " అని వాని భక్తవరాధీనత ననుసంధించి అత్యంతసంహృష్టాన్తరంగు డైరి.

(౮) ఈరీతిగ వీరి విరహతాపము తీరునట్లు సంశ్లేషించి తన విరహ తాప ముపశమింపఁ గఁ బ్రీతుఁడై యున్న సర్వేశ్వరుఁడు, " వీరు తమ అయోగ్యత ననుసంధించి మెల్లగ బారిపోవుటకు యోచనఁజేయుదురు. కాఁబట్టి వీరిభ్రమను నిశ్శేషముగఁ బోఁగొట్టవలయును " అని తలంచి " ఓభక్తాగ్రేసరా ! రండు. మా దివ్యమంగళవిగ్రహసౌందర్య ముండువిధమును సేవింపుఁడు. మమ్ము బాగుగ సేవించితిరేని మా తిరుమేనిలో మిమ్ము గూడ చూడగలుగుదురు " అని వారినిఁబిలచి తనకు హారకేయూరనూపురాదులకంటెను నత్యన్తభోగ్యమగు నాత్మవస్తువుయొక్క స్వరూపమును సాక్షాత్కరింపఁజేయగ, దానిని " కణ్ణాళ్ శివన్దు " అను నష్టమదశకమున ననుభవించిరి.

(౯) ఇట్లు ఆత్మస్వరూపము ననుభవించిన ప్రీతిప్రకర్షముచేఁ దమ స్వరూ పమును విడిచి నాయికావస్థను బొంది 'తిరుప్పులియూ' రిలో సర్వేశ్వరునితో యాదృచ్ఛికసంశ్లేషమును బొంది వానిచే నపహృతచిత్తులై యుండు క్రమమును ప్రాణసఖు లొకఁ తె చూచి ఈమి శరీరవర్ణవిపరివర్తనముచేతను, సంభాషణ క్రమ వైలక్షణ్యముచేతను 'తిరుప్పులియూర్ నాయనార్ల' తోఁగూడ నీమెకు సంశ్లే షము ప్రవృత్తమైన దని తెలిసికొనెను. ఈవిషయము లేమియును దెలియని మాతాపితృదులు ఈమికు పతిసంయోగసులభమగు వయఃపరిపాకము సంప్రాప్తమగులను పరికించి వివాహమును జేయ సమకట్టి స్వయంవరతూర్యముల నగరమున మ్రోగింపఁజేసిరి. దానిని విని యా ప్రాణసఖు "మీరు స్వయంవరమును చాటిన దీమె చెవికి సోకినచో నీమె బ్రతుకదు. తిరుప్పులియూర్ నాయనార్ల యంచే యీమె అత్యన్తప్రవణయైయున్నది. కాన వారితోఁజేర్చుఁడు " అని ప్రబోధించెను. ఇట్లు అన్యాపదేశముగ తమదశను " కరుమాణిక్కమాలై " అను తొమ్మిదవదశకమున నభివర్ణించిరి.

(౧౦) క్రింది రెండుదశకములయందును ఆత్మయొక్క అనన్యార్హ శేషత్వస్వరూపము ప్రతిపాదింపఁబడినది గదా ! ఆ యనన్యార్హశేషత్వమునకు

పరాకాష్ఠ తదీయశేషత్వ మగుటచే " త్వదీయశేషత్వమే కాలతత్వ ముండువఱకును నాకును నానంబంధినంబంధులకును లభ్యమైయుండునటుల కృపజేయుము" అని " నెడుమాఱ్కడిమై " అను పదియవదశకమునఁ బ్రార్థించిరి.

నవమశతకము (9-వ పత్తు)

(౧) " కొణ్డెణ్డిర్ " అను ప్రథమదశకమున—" భాగవతశేషత్వమే పురుషార్థము " అను పరమార్థమును దెలియఁబరచిన సర్వేశ్వరుఁడే నిరుపాధిక బన్ధువు, అతఁడే ప్రాప్యము ప్రాపకమును. " అను విషయమును చేతనుల కుప దేశించి"సోపాధికబంధువుల నందఱిని విడిచిపెట్టి నిరుపాధికబంధువగు సర్వేశ్వరునే భజింపుఁడు " అని వారలఁ బ్రార్థించిరి.

(౨) ఇట్టి పరమబంధువు పవ్వళించియుండు 'తిరుప్పుళింగుడి'లో సమస్తానుభవములకు నాశపడి యతిత్వరితగతిని సర్వేశ్వరునిసన్నిధికిఁ జనిరి. అచ్చట భగవంతుఁడు, కుశలప్రశ్న జేయుట, సుభగశీతలముగఁ గటాక్షించుట, సంభాషించుట మొదలగు సంభావనాక్రమములచే వీరిని గౌరవింపక ఉదాసీనుఁడై యుండఁగా వీరు చాల నిర్విణ్ణులై, సర్వేశ్వరుని స్థితిని జూచి తమస్థితిని మఱచి " ఒడలుతెలియక నాకేతిగ నిద్రించుచున్నాఁడో? ఇతని కేమి యవద్యము వాటిల్లునోగదా!" అని భయపడి, " నాయూర్తిని తనయూర్తినిగూడ తీర్పక యుదాసీనముగ నున్నాఁడు " అని " పట్టినాళ్ " అను ద్వితీయ దశకమున నిరుత్సాహపడుచున్నారు.

(3) ఇంతలోపల సీశ్వరుఁడు " మీరు నావద్ద యాచింపవలయు నా? మీ శరీరమునందలి వ్యథను మీరు గమనింపలేదా? నేను నారాయణుఁడను గదా! మీ సర్వాపేక్షితములను పూర్తిజేసెదను. మీరు నిరుత్సాహపడవద్దు" అని సమాధానపఱచఁగా సమాహితచిత్తులై, "ఓరాయిరం" అను తృతీయదశకమున నతని సౌశీల్యగుణమున నత్యన్తప్రవణులై, అతని శీలగుణప్రాచుర్యము నభివర్ణించుచున్నారు.

(౪) ఈశ్వరస్వాతన్త్ర్యమునకు మూలము ఈశ్వరుఁడే; శీలాదిగుణములకు మూలము శ్రీదేవియే యైయున్నది. కనుకనే మనయాచార్యులందఱును సర్వేశ్వరనిరూపకధర్మములలో 'శ్రియఃపతిత్వ' మును ప్రధానముగ గ్రహించు

చున్నారు. అందుచే నాళ్వార్లు సర్వేశ్వరుని శీలగుణమును శ్రియఃపతిత్వమును గూడ ననుసంధించిరి. అవశ్యలభ్యనీయగుణాధికుఁడగుటచే నతనిని తత్ గుణమే పొందవలయునని యూహపడిరి. అట్లు లభింపనందున తాము తమ కరణములతో గూడ విరహక్లేశము ననుభవించిరి. దీనిని పరికించి సర్వేశ్వరుఁడు వెంటనే సాక్షాత్కరించెను. ఇట్టి తమ దశావిశేషమును, తన్నిదానమగు విరహవ్యథను గుర్తెఱిఁగి వెంటనే వచ్చి తన్ను సర్వేశ్వరుఁడు రక్షించిన విధము ననుసంధించి మిగుల సంతోషపులకితగాత్రులై "నేను కృతకృత్యుఁడ నైతిని. దాస్యముజేయ భాగ్యము గలిగినది, తరించితిని; ఇతరులనుగూడ శ్రీవైష్ణవుల నొనరించి తరింపఁ జేసితిని. అహా! ఇట్టి యభ్యుదయము నెవరైనను పొందగలరా! అని తమకుఁ గలిగిన లాభమును "మెయ్యార్ కరుం కణ్ణి" అను నాల్గవదశకమున నభివర్ణించు చున్నారు.

(౫) ఈతిరువాయ్‌మొళిలో "దేవతలకందఱికిని యధిపతియగు 'కణ్ణపిరా' న్నను గనుగొంటిని గదా!" అని హర్షప్రకర్షవైశద్యము కలుగఁగనే భావ్య సంశ్లేషమున నపేక్ష కలిగినది. "వీరి కింకను విరహతాపమును గలుగఁజేసి నేవ సాదించెదము" అని ఈశ్వరుఁడుదాసీనుఁడై యుండఁగ, ఆళ్వార్లును అత్యన్త శిథిలులై "లౌకికపదార్థముల ననుసంధించుచు మనస్సును అన్యవరముగ జేసికొని యుజ్జీవింతము" అని యితరపదార్థములయందు దృష్టిని నిలుపఁగ, అని యూహా పోహహేతువు లగుటయేగాక ప్రకృతార్థస్మారకములై పీడింప నారంభించెను. వానిచే క్లేశపడుచుండుటచే నాయికావస్థను బొంది యనన్యార్హశేషత్వమును "ఇన్నుయిర్ చ్చేవల్" అను పంచమదశకమున నానతిచ్చిరి.

(౬) ఈదశకమున "ఏళ్ నణ్ణి నాముం నం వాణ నాడనో డెన్ఱనోమ్" అని తన జీవనమున నాశను వదలుకొని మాటలాడిరి. ఈ యవస్థలో వీ రధికరించిన శైథిల్యమును సమర్థమునఁ బూర్తిజేసికొనుటకుఁ దగిన వీరి జీవనాదృష్టము చేతనో, లేక వీరి దీనాలాపములను విని ద్రవీభూతాన్తఃకరణుఁడగు నీశ్వరుని భాగ్యముచేతనో, లేక వీరియుపదేశములను విని భగవద్విషయమం దభిరుచి గలిగి యుండు చేతనులయొక్క భాగ్యవిశేషముచేతనో, "ఇఱుత్తుం వియత్తు" అను దశకమునం దనుభవించిన సంశ్లేషము స్మృతివిషయమై వాని శీలగుణానుసంధానముచే "ఉరుకు మాల్" అను నాఱవ దశకమున నత్యన్తశిథిలులైరి.

(౭) "ఎట్లానలగ జక్రవీవా" అను నేడవ దశకమున - అప్రీతిగర్భ గుణానుసంధానమునందలి యప్రీత్యంశము భాగ్యహానిచే మిక్కుటముకాగ, "సర్వేశ్వరుని బొందినచో జీవించుట, లేకున్న లేకుండుట." అను తమ దళా విశేషమును అన్యాపదేశముచే నానతిచ్చుచున్నారు.

యాదృచ్ఛికనంభోగము ననుభవించి వియుక్తయైన ఒకనాయిక నాయకుని దేహసౌందర్యసౌకుమార్యాదులయం దత్యన్తప్రవణయై, తన విరహానలోపశమనార్థము ఉద్యానవనమునకుఁజని, అచ్చటనుండు పక్షులను 'తిరుమూళిక్కళ' మను నుప్రసిద్ధదివ్యక్షేత్రమున తన భక్తుల విడువఁజాలని పరమకృపామూర్తి వచ్చి నిలచియున్నాఁడు. మీ రచ్చటకుఁ జని "మి మ్మెడబాసిన వారలు జీవింపఁగలరా ? అని ప్రశ్నించి, అతనికి నాస్థితిని దెలిపి రావలయును" అని నవినయముగఁ బ్రార్థించుచున్నట్లు వర్ణించుచున్నారు.

(౮) ఇట్లు తమయార్తిని దెలియఁబఱచినను వెంటనే రానందున అవన న్నులైన ఆళ్వార్లు దూతప్రేషణ గుణానుసంధానాదులచేఁ గలిగిన మనఃప్రసాదముచే "అతఁడు విచ్చేసి మనలను గటాక్షించి, తాము సుఖముగ వేంచేసియుండు 'తిరునావాయ్' క్షేత్రమునకుఁ దీసికొనిపోవుట నిశ్చితమే" అని అధ్యవసించియున్నను, అంతవఱకును విలమ్బమునకు సహింపనేరక విలపించి "అతఁడు వేంచేసియుండు దివ్యదేశమునకు తామే వెళ్లవలయు"నని "అఱుక్కుం విన్నై యాయిన" అను నెనిమిదవదశకమున స్థిరీకరించుకొనిరి.

(౯) "మల్లిక్కై కమళ్ తెన్నల్" అను తొమ్మిదవ దశకమున 'తిరునావాయ్' క్షేత్రమునఁ బ్రవేశించి యనుభవించునట్లు మనోరథించిన ఆళ్వార్లు, పాతకవర్గములకు భయపడి, శ్రీనందగోకులమునందలివారలు శ్రీకృష్ణు నెడబాసియొక సంధ్యలో ననుభవించిన క్లేశమును వీరొక్కరే యనుభవించి మొఱబెట్టిరి.

(౧౦) ఇట్లు దుఃఖసాగర నిమగ్నులగు నాళ్వార్లను జూచి సర్వేశ్వరుఁడు "మీరలో యిట్లు మనోరథించుచున్నారు, మిమ్ము పొందవలయునని కుతూహాలపడుచు, అది లభ్యముకానందున క్లేశపడుచున్నది మేముగదా! మీకొక కొఱతయును గలదా? మేము పరమపదమును వదలి 'తిరుక్కణ్ణపురమున నిత్యనన్నిధిఁ జేయుచున్నదియు తమకై గదా! శరీరావసానమున మీ యపేక్షితమును బూర్తి

జేయఁగలవారము.'' అని సమాధానపఱచఁగ, హృష్టులై, సంసారులను జూచి ''మీరలు ప్రవర్తిని జేయుడు. దానికిఁ దగిన యధ్యవసాయములేనివారలు తమ నిష్ఠను మాత్రమునై ననుఁ జేయుఁడు.'' అని ''మాలై నణ్ణి'' అను దశమదశకమున నుపదేశించిరి. క్రింది తిరువాయ్‌మొళిలో ''నాళేలతిదే నెనక్కుళ్ళన '' అనిరి. '' మరణమానాల్ '' అను దానియందు నా దివసమును నిర్దేశించిరి. ఈశ్వరుఁడు 'చేసెదము' అని తలనాడించినచో, దానిని తాము పొందినట్లే భావించి పై రీతిని నడచుచున్నారు. '' కాఁబట్టి అవిద్యాకర్మవాసనారుచిప్రముఖములగు వికోధులను బోఁగొట్టుచు సన్మార్గమున నడపించువాఁడు కాలమేఘస్వరూపుఁడగు భగవంతుఁడే'' అని అధ్యవసించి, కాలమేఘస్వరూపుని సన్నిధిలో నాత్మనివేదనము జేసి మార్గబంధువుగ నతనినే వరించిరి.

దశమశతకము (10వ-పత్తు)

(౧) ''తాళతామరై '' అను ప్రథమదశకమున 'ఇచ్చటనే తిరువనన్తపురము' సన్నిహితమై యుండఁగ నంతదూరము మనము పోవలసి యుండునా?'' అని అధ్యవసించిరి.

(౨) '' అస్మత్సంబంధులగు ననుకూలజనులతోఁగూడ నొకటిగాఁ జేరి యచ్చటికి వెళ్లుదము రండు'' అని ''కెడుమిడరాయ్'' అను ద్వితీయదశకమున నానతిచ్చిరి.

(3) వీరు కుతూహలపడినట్లు దాస్యము జేయుటకు నవకాశము లభింప నందున తమకుఁ గలిగిన యొక దశావిశేషమును ఒక పిరాట్టిపాశురముగ(నాయికా వాక్యసరణితో) '' నేయ్‌మరు తోళిగై '' అను తృతీయదశకమున నభివర్ణించిరి.

యాదృచ్ఛికనంభోగము ననుభవించి బహుకాలవిరహావసన్నయగు ఒకనాయిక ఆవాసనచే, శ్రీకృష్ణుఁడు తనతోఁగూడి యుండునప్పుడుగూడ, ఇది వఱకు నితని నెడబాసిన ప్రభాతసమయము సమీపింప, అసమయపు సుభగశీతమందమారుతములుగూడ వీచుచున్నందున, 'ఇట్టిసమయమున నతఁడు వెళ్లుట తప్ప' దని యతని విరహామును నిశ్చయించుకొని '' నీవు పశువుల మేపుటకు పోకుండనుండవలయును. ప్రమాదభూయిష్ఠమైన గహనారణ్యసీమలకు నీవు పోయినచో, నీకచ్చట అసురరాక్షసాదులచే నే యవద్యము వాటిల్లునో? అని

భయపడుచున్నాను." అనుచు శ్రమపడుచుండ, వాడును దీని ననుసంధించి "నేను నిన్ను విడచి పోనేపోను" అని సుదృఢముగ ప్రతిజ్ఞచేసి తన గమనాభావమును ఈమె తెలిసికొనునట్లు జేయఁగా మనస్సున నాప్యాయనముజెంది యుజ్జీవించెను. ఇట్లు అన్యాపదేశముగఁ దమదశ నభివర్ణించిరి.

(ర) ఇట్లు అంతరంగమున నాప్యాయనముజెందిన వీరు "శాశ్వతవనెతిక్కు" అను నాల్గవ దశకమున - మోక్షమునకు హేతుభూతమైన భక్తియోగము స్వసాధ్యఫలమున కనురూపమైయుండుటను వ్యక్తీకరించి, తాము తమయొక్క పురుషార్థమునకు నుపాయముగ మొదటి తిరువాయ్మొళిలో నానతిచ్చిన ప్రపత్తితో నుపసంహరించుచున్నారు.

(ఱ) "కణ్ణికుఱుంబిన్నై" అను పంచమదశకమున - ఈశ్వరుఁడు తమ్ము తీసికొని పోవుటకై త్వరపడుచున్నదానిని జూచి "మనకిఁక వెళ్ళుట తప్పదు" అని నిశ్చయించి, "ఇఁక సంసారులకు భక్తిమంతుల యనుభవప్రకారముల నుపదేశించెదము" అని తా మారంభించిన పరోపదేశమును నిర్వహించిరి.

(ఱ) ఇట్లుపదేశించి విరమించిన తరువాత తనకై వీరి విరహతాప మభివృద్ధియగుటను జూచి, వీరి కంటెముందే తానభితప్తుఁడై, వీరిని దీసికొని వెళ్ళుట యందలి త్వర యతిశయింపఁగ, "వీరిని దీసికొనిపోవునపుడు వీరు నియమించినట్లు చేసినవారలము కావలయు" నని 'తిరువాట్టాఱు' అను దివ్యదేశమున వరస్థానము జేసియున్న సర్వేశ్వరుని జూచి, "ఇతనికి పరత్వము ఔపాధికము, ఆశ్రితపారతన్త్ర్యమే స్వరూపము." అను విషయమును "అరుళ్ పెరువార్" అను నాఱవదశకమున నానతిచ్చిరి.

(ఴ) "శెఞ్జొల్కవిగాళీ" అను సప్తమదశకమున — తమతో గలసి మెలసి తమకుఁ బరతన్త్రుఁడై తమ శరీరసంబంధమును వదలఁజాలకయుండు సర్వేశ్వరుని యభినివేశమును జూచి "ఇతని యభినివేశము జూడ నీదేహముతో గూడ మనలను తీసికొనివెళ్ళుటకు సంకల్పించియున్నట్లున్నది. అట్లయినచో మనకి మలినదేహము నిత్యమైపోవును. కనుక దీని నిప్పుడే పరిత్యజింపవలయును" అని నిశ్చయించుకొని "ఈ శరీర మతిహేయమైనది. ఇది నశించిపోవునట్లు కృపజేయవలయును. దీనియందు దేవరవారు ప్రీతిఁజూపకూడదు" అని

శరణుజొచ్చిరి. అంత సర్వేశ్వరుఁడు "మనకు సీనియం దధికాపేక్ష యుండినను గూడ,వీరు విడువుమనిన విడువవలసినదేనా?"అని యోచించి వీరి నడిగెను. దానిని జూచి వీరు ముగ్ధులై "ఆహా! ఇది యొక సౌశీల్యముఁడు విధమా? ఈవిషయమున నెవ్వరును ప్రీతిని జూపకూడదు. ప్రీతిని జూపి నేను పడిన యగచాట్లు చాలును" అని ప్రీతిప్రకర్షముచే నితరులకును నుపదేశించిరి.

(౮) ఈశ్వరుఁడు త మ్మా లోకమునకుఁ దీసికొనిపోవుటకై ఆవేగపడు టను జూచి, ఇందులకుఁ దమవద్దనుండు విశేష మెయ్యదియా ? అని పరికించి చూచిరి. తమయం దందులకుఁ దగిన హేతు వెయ్యదియును లేకుండెను. అద్వేషమును గలుగఁజేసి విశేషకటాక్షప్రసరణముచే నిచ్ఛాశక్తినికూడ ననుగ్రహించినది పరమకారుణికుఁడగు పరమాత్ముఁడే యైయుండెను. అంత వీరు "ఇ ట్లుండగా ఇంతకుముందే న న్నెందులకై తీసికొనిపోవుటకయుంటిరి ? " అని సర్వేశ్వరుని ప్రశ్నించిరి. అందుల కాతఁడు నిరుత్తరుఁడై నిలువఁగ "ఆహా ! ఇది యొక నిర్హేతుకవిమయాకరణ ముండు క్రమమే ! " అని " తిరుమాలిరుంశోలై మలై " అను నష్టమదశకమున ననునంధించి సంహృష్టులైరి.

(౯) తఁగవాత " శూద్రవిశుం పణిముకిల్ " అను నవమదశకమున నర్చిరాదిగతి యభివర్ణింపఁబడినది. మొదటి తిరువాయ్మొళి మొదలుకొని క్రింది తిరువాయ్మొళివఱకును ఆళ్వార్లకు 'పరభక్తి' కలిగినది. ఈ తిరువాయ్ మొళిలో 'పరజ్ఞానావస్థ' కలిగినది. " ఇక్కడనుండి కూనసానుభవముచే సాక్షాత్కరించుట చాలదు, సాక్షాత్తుగ పరమపదమునకే వెళ్ళితీరవలయును. " అని సుదృఢమగు నధ్యవసాయముతోఁ గుతూహలపడుచున్న వీరిని, వీరికంటెను త్వరార్తుఁడగు సర్వేశ్వరుఁడు మార్గస్థులై న అతివాహికపురుషులుజేయు నత్కార క్రమమును, ప్రవేశింపవలసిన పరమపదవైభవమును, నిత్యసూరు లాదరించు ప్రకారములను, శ్రీదేవి (పెరియపిరాట్టి) యు, శ్రీవైకుంఠనాథుఁడు (పెరియపెరు మాళ్లు) ను ఎదురుగ నేతెంచి యాదరించునరణిని, పరమప్రాప్యులగు నిత్య సూరులనడుమ తా మానందనిర్భరులై యుండు పరిస్థితిని, సర్వమును సాక్షాత్కరింపజేయఁగ నత్యన్తప్రీతులై దాని నన్యాపదేశముగ నభివర్ణించుచున్నారు.

(౧౦) " అన్దమిల్ పేరిన్బ త్తడియరోడిరున్దమై " అని నిరతిశయానన్ద నిర్భరులై, ఆ సమూహామున నున్న పరిస్థితి, కేవలము జ్ఞానసాక్షాత్కారరూపమై

భోవ్యానుభవమునకు యోగ్యముగానందున మిక్కిలి యవసన్నులై, దావానల ముసఁ దగులుకొన్న మృగశాబకమువలె పరమార్తిజెంది, అతిదీనాతిదీనముగ నార్తనాదముజేయుచు శరణువేడిరి. అంత పరమదయార్ణవుఁడగు సర్వేశ్వరుఁడు "వీరి నిట్లు క్లేశము ననుభవింపజేసితిమిగదా!" అని వీరికంటెను తాను నిర్విణ్ణుఁడై దేవేరుల (నాయ్చ్చిమార్ల) తోగూడ, శ్రీగరుడవాహ (పెరియతిరువడి) నారూఢుఁడై, వీ రపేక్షించినట్లు విచ్చేసి, సేవసాదించి, వీరి ప్రకృతిసంబంధమును ఛేదించి "అన్న వావటి చూచ్చ్రద్ధాయే" "అవావఖ్ఖ్ము వీడుపెఖ్ఖ్ము" అని వీరు తామే చెప్పఁదగినట్లుగ వీరివిరహతాప ముపశమింపఁజేసి, వీరి కంటె నధికమగు తనతాపముగూడ తీరునట్లు సంశ్లేషించెను. ఆ క్రమమును "మునియే నాన్మ్మకనే" అను దశమదశకమున శ్రీ 'కురుకూర్' నగరమున కలంకారభూతులగు 'శ్రీమచ్ఛఠకోపదివ్యసూరు' లు తమ పరమపదప్రాప్తిక్రమమును సిఖిల చేతనోజ్జీవనార్థము పరమకారుణికులును పరమోదారులునునై యభివర్ణించి, తాము తరించి, సంసారిచేతనుల సందతిని తరింపఁజేసిరి.

ఋషిం జుషామహే కృష్ణతృష్ణాతత్వ మివోదితమ్ ।
సహస్రశాఖాం యోఽద్రాక్షీత్ ద్రామిడీం బ్రహ్మసంహితామ్ ॥
శ్రీనగర్యాం మహాపుర్యాం తామ్రపర్ణ్యుత్తరే తటే ।
శ్రీతన్నిధీమూలధామ్ని శఠకోపాయ మంగళమ్ ॥

ఆళ్వార్, ఎమ్బెరుమానార్, జీయర్, తిరువడిగళే శరణమ్.

శ్రీసూక్తి సుధా సారసంగ్రహము

సమాప్తము.

శ్రీ:

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్
శ్రీమతే రామానుజాయ నమః

తిరువాయ్ మొళి

వకుళాభరణం వన్దే జగదాభరణం మునిమ్ ।
యశ్శఠారిస్తరం భాగం చక్రే ద్రావిడభాషయా॥

ఈ దివ్యప్రబన్ధము భూలోకమం దవతరించిన కారణము:—

మునుపొకకాలమందు కైలాసగిరిలో పార్వతికి వివాహము తటస్థించినది. అప్పుడావివాహమును జూచుటకై సమస్త దేవతలును ఋషులు నచ్చట వచ్చిరి. ఆసమయమందు దక్షిణదేశము పైకెత్తుకొని ఉత్తరదేశము క్రింద వంగిపోయినది. దానిని జూచి రుద్రుండు దీనికిఁగారణమేమని విశ్వకర్మను · బిలిచి యడుగగా విశ్వకర్మ లేచి బద్ధాంజలి పుటుఁడై "ఓస్వామీ! అంగుష్ఠప్రమాణమైన యీయగస్త్యమహాముని యిచ్చట వచ్చియున్నారుగాన ఈభాగమువంగిపోయినది; వీరుదక్షిణదేశమునకు వెళ్ళినయెడల భూమిసమానమగును" అని పరిహాసముగాఁ జెప్పెను. దానికగస్త్యులవారు మిగుల కోపగించి "ఓరి! నన్ను నిమ్మాకారణముగా పరిహసించితివిగాన నీవంశమందు బుట్టినవారు కర్మభ్రష్టులై యధములై స్వర్ణమును దొంగిలించి జీవించువారై యగుదురుగాక" యనిశపించిరి. ఈమాటను విశ్వకర్మ విని "మీ మాహాత్మ్యమును జెప్పిన నన్ను నిష్కారణముగా శపించిరిగాన మీభాష నీచభాషయైపోవుగాక" యని శపించెను. దానికగస్త్యులు కోపించి "లోకములనిప్పుడే భస్మముగాఁజేసెద" నని హుంకారముజేయగా నప్పుడు బ్రహ్మాదిదేవతలందఱు భయపడి వారివద్దవచ్చి యెంత వరమిచ్చినప్పటికిన్ని వారువినకపోయిరి. ఆసమయమందచ్చట శ్రీయఃపతియైన సర్వేశ్వరుండు వేంచేయగా వానినిజూచి యగస్త్యులవారు లేచి సాష్టాంగప్రణామముజేసి బద్ధాంజలిపుటులై నిలుచుచుండగా, వారినిజూచి సర్వేశ్వరుండు "శ్రీవైకుణ్ఠవాసులైన నిత్యసూరులిహలోకమం దవతరించి వేదాన్తార్థప్రతిపాదకములైన దివ్యప్రబంధములను ద్రావిడభాష యందురచియించి యీభాషను శిష్టులుపరిగ్రహించి సర్వభాషలలోను శ్రేష్ఠమగునట్లుచేసెద" ననియనుగ్రహించి యంతర్ధానమాయెను. దానిని విని యగస్త్యులు ప్రసన్నచిత్తులై దక్షిణదిక్కుకు వచ్చిచేరిరి. తరువాత విష్వక్సేనులు సర్వేశ్వరుని నియమనముచే నమ్మాళ్వార్లై యవతరించి యీప్రబంధమునుసాదించిరి.

అళ్వార్తిరువడిగళే శరణమ్

శ్రీమతే రామానుజాయ నమః

నమ్మాళ్వార్ల ప్రభావము

నమ్మాళ్వార్ల యొక్క తిరువవతార కారణము:—

పాండ్యదేశమందలి తామ్రపర్ణీ తీరమందున్న కురుకాపురియందు కారియార్ అనెడు తిరునామముగల యొక పరమ భాగవతులు వేంచేసి యుండిరి. వారొకప్పుడు తమదేవులైన ఉడైయనజైయారుతోఁగూడ తమశ్వశురగృహమైన తిరువణ్ పరిశారమనెడు దివ్యదేశమునకు వేంచేసి యచ్చట కొంతకాలము నివసించి తరువాత కురుకాపురికి వేంచేయుచప్పుడు తిరుక్కుఱుంగుడికివచ్చి నమ్బిని దెణ్డమ్‌సమర్పించి "మాకు సన్తానము కలుగునట్లనుగ్రహింపవలయు" నని ప్రార్థింప నమ్బివిష్వక్సేనులను బిలచి "మీరు వీరికి కుమారులై యవతరించవలయు" ననియాజ్ఞాపించిరి కారియార్ కురుకాపురికి వచ్చిన తరువాత ఒకనంసారి జీవద్వారా విష్వక్సేనులు ఉడైయనజైయార్ గర్భమందుప్రవేశించిరి.

నమ్మాళ్వార్ల యొక్క తిరువవతారము:—

కొంతకాలము గడచినవెనుక ఉడైయనజైయార్ గర్భమందు, కలియుగాది. ౪౮ - వ దినము, ప్రమాదిసంవత్సరము, వైశాఖమాసము, శుక్లచతుర్దశీ శుక్రవారము విశాఖానక్షత్రము కటకలగ్నమందు నమ్మాళ్వార్లవతరించిరి. అప్పుడు కారియార్ గోదానాదులనిచ్చి మహోత్సవము జేసిరి. ప్రాకృత శిశువలె రోదనాది వికారములును స్తన్యపానాదులును లేక దినేదినే వర్ధిల్లుచు బాలసూర్యునివలె వెలుగుచున్న యాళ్వార్లను తల్లిదండ్రులుజూచి, వీరు ప్రాకృతులు కారని నిశ్చయించి పొలిందుశిన్ద్రపిరాన్ సన్నిధికి దీసికొనిపోయి యచ్చటనుంచుకొని తమబిడ్డయని యాదరముతో గాపాడుచుండిరి. అచ్చట తమకుముందుగానే తమరథిణాథుడైన భగవదాజ్ఞచే నవతరించియున్న తిరువనన్దాళ్వాన్‌యొక్క అపరావతారమైన ఉఅజ్జాప్పుళియను తిరునామముగల తింత్రిణీవృక్షముక్రింద నమ్మాళ్వార్లు ౧౬ -సంవత్సరము లన్నపానాదులులేక భగవద్గుణానుసంధానము జేయుచు నేత్రములను మూసుకొని జ్ఞానముద్రగల వారై వేంచేసియుండిరి.

నమ్మాళ్వార్లను మధురకవు లాశ్రయించినది.

ఒకప్పుడు మధురకవియాళ్వార్లు దివ్యదేశయాత్రజేయుచు తిరువయో ధ్యయందు వేంచేసియున్నప్పు డొకరాత్రి దక్షిణమందొక తేజస్సును జూచి ఏదోగ్రామమందునిప్పుతగిలి మండుచున్నదని దలంచి తిరిగియు ౨-3-దినము లన్నిచోజూచి ఇదిమంటకాదు, దివ్యతేజస్సునలె నున్నది, దీనిని బరిశీలించవల యునని యచ్చటనుంచి బయలుదేరి ప్రతి గ్రామములందును బరిశీలించుచు నాతేజస్సునే జూచుచు తిరునగరినఅకువచ్చి రువతల నాతేజస్సునుజూడగ ఇది యీనగరమందేయుండవలయునని నిశ్చయించి, అచ్చటనున్ననారిని, "ఈనగర మందేమైన విశేషము కలదా" యనియడిగిరి. వారుఆళ్వార్లప్రభావమును జెప్పిరి. మధురకవులు ధ్యానయోగమందున్న నమ్మాళ్వార్లను సేవించి వీరికి చెవ్వులు నేత్రములున్నవో లేవోయని సందేహించి పరీక్షార్థమై యొక్కపెద్ద తాతినెత్తి యాళ్వార్ల ముందఅడవేసిరి. ఆగొప్ప ధ్వనినివిని యిదియేమని నేత్రములనుదెఅచి యాళ్వార్లుచూచిరి. తరువాత మధురకవులు వీరికి వాగిం ద్రియమున్నదోలేదో యని సందేహించి "శెత్తి తిన్నై కిడక్కుమ్" అనగా - చచ్చినదానికడుపులో చిన్నది పుట్టినయెడల దీనినిభుజించి యెచ్చటనుండును, అని యడిగిరి. నమ్మాళ్వార్లు "అత్తై తిన్నజ్జేకిడక్కుమ్" అనగా - దానిని భుజించి యచ్చటనే యుండుమ్ము అని సాదించిరి. మధురకవులు వీరు మహాప్రాజ్ఞులని నిశ్చయించి వారిని యాశ్రయించి యచ్చటనే సౌఖ్యముజేయుచు వేంచేసియుండిరి.

తిరువాయ్మొళిని సాదించుటకుఁ గారణము,

అప్పుడు సర్వేశ్వరుఁడు శ్రీభూ నీళాసమేతుఁడై సమస్తపరిజనపరినా రముతోఁగూడ గరుడవాహనారూఢుఁడైవచ్చి యాళ్వార్లకు నేవసాదించగా నాశ్రీయఃపతిని సేవించి వాని యొక్క దివ్యాత్మస్వరూప దివ్యమఙ్గళవిగ్రహ కల్యాణగుణ విభూత్యాది సమస్తవైభవములనున్ను చక్కగా ననుభవించి యాయనుభవము లోపల నణగక శ్రీసూక్తిరూపమై బయలుదేరగా నప్పుడు మొదట ఋగ్వేదసారమైన ౧౦౦ పాశురములుగల తిరువిరుత్తమునున్ను, యజుర్వేదసారమైన ౭-పాశురములుగల తిరువాశిరియమునున్ను, అథర్వణ సారమైన ౮౭-పాశురములుగల పెరియతిరువన్దాదినిన్ని ప్రసాదించి, తరు

వాత సామవేదసారమైన ౧౧౦౨-పాశురములుగల తిరువాయ్‌మొళియనెడు ఈచరమ ప్రబంధమును ప్రసాదించి సకలచేతనోజ్జీవనార్థమై వానిని మధుర కవులద్వారా లోకమందు వ్యాపింపఁజేసిరి. ఈప్రబంధమందు స్వస్వరూప పరస్వరూపోపాయ స్వరూపనిరోధి స్వరూపఫల స్వరూపములనెడి యర్థపంచకములనున్ను నిఖిల వేదవేదాన్తసారార్థమైన ద్వయ మన్త్రార్థమునున్ను ప్రతిపాదించిరి. ఆసమయమందు వీరిమాహాత్మ్యమునువిని శ్రీవైకుణ్ఠవాసులైన నిత్యసూరులును శ్వేతద్వీపవాసులును బ్రహ్మాదులునువచ్చి వారి మాహాత్మ్యమునుజూచి యాశ్చర్యపడి వారివారి స్థానమునుజేరిరి. ౧౦౮, దివ్యదేశములలో ౩౨-దివ్యదేశములందున్న పెరుమాళ్ళు ఆళ్వార్ల శ్రీసూక్తికి పాత్రులమైప్రసిద్ధినిబొందెదమని నిశ్చయించుకొని యాళ్వార్లు వేంచేసియున్న తిరుప్పళియాళ్వార్ వద్దవచ్చి సేవసాదించి వారిచే మంగళాశాసనము జేయబడినవారై కృతార్థులై వారివారి దివ్యదేశమునకు వేంచేసిరి. ఆళ్వార్లు, ఈవిధంబున యతిమానుషవైభవముగలవారై చేతనులనుజ్జీవింపఁజేయుచు ౩౫-సంవత్సరములు ఈలీలావిభూతియందు వేంచేసియుండి యాచన్ద్రార్కస్థాయిగా తమ యశస్సునున్ను తిరువాయ్‌మొళినిన్ని యిహలోకమందుంచి తరువాత శ్రీవైకుణ్ఠమునకు వేంచేసిరి.

తరువాత వీరి కన్తరఙ్గ శిష్యులైన మధురకవులు వీరివిషయమై "కణ్ణి నుణ్‌శిఱుత్తాంబు" అనెడి దివ్యప్రబంధమును సాదించి యాళ్వార్లను అర్చారూపముగా ప్రతిష్ఠజేసి నిత్యోత్సవాదులను జరిపించుకొని వేంచేసియుండిరి.

వీరికి తిరునామములు—నమ్మాళ్వార్లు (మనయాళ్వార్లని పెరుమాళ్ళ యభిమానమునకు విషయభూతులు) వకుళాభరణర్ (పొలిన్దునిన్రపిరాన్ సాదించిన బొగడమాలను అలఙ్కారముగా ధరించినవారు) శఠకోపర్ (శఠవాయువును నిరసించినవారు) పరాఙ్కుశర్ (అఙ్కుశమువలె ప్రతివాదుల మదమును బోగొట్టువారు), మారన్ (కుదృష్టులను జయించువారు) అని. వీరుయోగాభ్యాసమందు వేంచేసియున్నప్పుడు భగవన్నియమనముచే విఘ్నకృన్నులువేంచేసి వీరికి పంచసంస్కారములనుజేసి మన్త్రార్థములను సాదించిరి. వీరుమంగళాశాసనము జేసిన దివ్యదేశములు — (౧) తిరుమాలిరుఞ్జోలై (౨) తిరుమలై, (3) చోళసింహపురము, (౪) ఆళ్వార్ తిరునగరి, (తిరుక్కు-

రుకూర్), (౫) తిరుక్కుఱుంగుడి, (౬) వానమామలై (౭) తిరుక్కుడందై, (కుంభకోణము), (౮) తిరువల్లవాళ్, (౯) తిరువణ్ వణ్డూర్, (౧౦) తిరువిణ్ణగర్, (౧౧) తొలైవిల్లిమంగలమ్, (మంగళపురమ్), (౧౨) తిరుకోళూర్ (౧౩) శ్రీరంగమ్, (౧౪) తిరుప్పేరై, (౧౫) తిరువాఱన్విళై, (౧౬) తిరుక్కుళన్దై (పెరుంగుళమ్), (౧౭) తిరువణ్ పరిశారమ్, (౧౮) తిరుచ్చెంగున్ఱూర్, (౧౯) తిరుక్కడిత్తానమ్, (౨౦) తిరుప్పులియూర్, (౨౧) తిరుప్పుళింగుడి, (౨౨) వరగుణమ , (౨౩) శ్రీవైకుణ్ఠమ్, (౨౪) తిరుక్కాట్కరై, (౨౫) తిరుమూழిక్కళమ్, (౨౬) తిరునావాయ్, (౨౭) తిరుక్కణ్ణపురమ్, (౨౮) తిరుమోగూర్, (౨౯) తిరువనన్తపురమ్, (౩౦) తిరువాట్టాఱు, (౩౧) తిరుప్పేర్నగర్, (౩౨) అప్పక్కుడత్తాన్ ఈ 32 లో, పాణ్డ్యదేశమందు (౧౨) కేరళదేశమందు (౧౩), చోళదేశమందు (౫), తుణ్డీరమందు (౧) ఉత్తరదేశమందు (౧).

వీరి తిరునక్షత్ర తనియన్

వృషభే తు విశాఖాయాం కురుకాపురికారిజమ్ ।
పాణ్డ్యదేశే కలేరాదా శఠారిం సైన్యసం భజే ॥
శ్రీవిజ్ఞానదినోత్తరేఽహని కలా వర్షే ప్రమాథ్యాహ్వయే
మాసే మాధవనామ్ని భార్గవదినే ఋక్షే విశాఖాభిధే ।
లగ్నే శుద్ధచతుర్దశీతిథియుతే శ్రీమత్కురీరేఽపి చ
క్షీత్యాం ప్రాదురభూత్పరాఙ్కుశకవిర్భాగ్యోదయేఽస్మాదృశామ్ ॥

తనియన్

మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్ ।
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

వాళి తిరునామమ్

అనతిరువిరుత్తమ్నూఱుమరుళినాళ్ వాళియే
అశీయమేళ్ పాట్టళి తపిరాళ్ వాళియే
ఈనమిలన్దాదియెణ్బత్తేళిన్దాళ్ వాళియే
ఇలగుతిరువాయ్ మొళియూఱిరత్తొరునూఱ్ఱిరణ్డురైత్తాళ్ వాళియే
వానణియుమ్మామాడక్కురుగై మన్నళ్ వాళియే
వైగాశివిళాగత్తిల్ వన్దిత్తాళ్ వాళియే
శేనైయర్కోనవతారమ్ శెయ్దవళ్ళల్ వాళియే
తిరుక్కురుగైచ్చడకోపళ్ తిరువడిగళ్ వాళియే.

మేదినియిల్ వైగాశివిళాగత్తోళ్ వాళియే
వేదత్తై చ్చెన్దమిళాల్ విరిత్తురైత్తాళ్ వాళియే
ఆదిగురువాయమ్బువియిలవతరిత్తాళ్ వాళియే
అనవరతమ్ శేనైయర్కోనడితొళుమోళ్ వాళియే
నాదనుక్కునాలాయిరమురైత్తాళ్ వాళియే
నన్మదురకవివణఙ్గుమ్నావీఱళ్ వాళియే
మాదవనపొఱ్పాదుకైయాయ్వళరుమ్దిరుళ్వోళ్ వాళియే
మగిళ్మాఱళ్ శఠకోపళ్ వైయగత్తిల్ వాళియే

నమ్మాళ్వార్ తిరువడిగళేశరణమ్.

నమ్మాళ్వార్ వైభవము

సంపూర్ణము.



శ్రీనగర్యాం మహాపుర్యాం
తామ్రపర్ణ్యుత్తరే తటే ।
శ్రీతి న్తిణీమూలధామ్నే
శఠకోపాయ మంగళం ॥

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

శ్రీమతే రామానుజాయనమః

తనియన్.

శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్ ।
యతీన్ద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్ ॥

అ॥ శ్రీశైలేశదయాపాత్రమ్ - శ్రీనివాసుని యపరావతారమైన తిరుమలైయాళ్వార్ల యొక్క, కృపకువిషయమైనవారును, ధీభక్త్యాదిగుణార్ణవమ్ - జ్ఞానభక్తిమొదలగు గుణములకు సముద్రమైనవారును, యతీన్ద్రప్రవణమ్ - ఉడైయవర్లయందు మిక్కిలి ప్రావణ్యముగలవారగుటచే యతీన్ద్రప్రవణులని తిరునామముగలవారునైన, రమ్యజామాతరం మునిమ్ - మణవాళమామునులను, వన్దే - సేవించుచున్నాను.

తా॥ తమకాచార్యులైన తిరువాయ్మొళిప్పిళ్ళైగారికి పూర్ణకృపాపాత్రులై, జ్ఞానభక్తి వైరాగ్యాదిసమస్తకల్యాణగుణాకరులైన యతీన్ద్రప్రవణులని తిరునామముగల మణవాళమామునులను నేనాశ్రయించుచున్నానని.

లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్ ।
అస్మదాచార్యపర్యన్తాం వన్దేగురుపరమ్పరామ్ ॥

అ॥ లక్ష్మీనాథసమారమ్భామ్ - శ్రీయఃపతిని మొదలుగాగలవై, నాథయామునమధ్యమామ్- నాథమునులనున్న ఆళవందార్లనున్న మధ్యమిందుగలవై, అస్మదాచార్యపర్యన్తామ్-మనయాచార్యులనంతమందుగలవై, గురుపరమ్పరామ్ - గురుపరమ్పరను, వన్దే - సేవించుచున్నాను.

తా॥ ద్వయమనెడు మహామన్త్రమును మొదటప్రవర్తింపజేసిన ప్రథమాచార్యుడై మనకు పరమోపకారకుడైన శ్రీయఃపతిమొదలుప్రవర్తించినవై, ఉత్తారకాచార్యులైననాథయామునయతివరులనుమధ్యమందుగలవై, మనయాచార్యులవఱకున్న గురుపరమ్పరను నేనాశ్రయించుచున్నానని.

యో నిత్యమచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ
వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే ।
అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

అ॥ యః - ఏఉడైయవర్లు, నిత్యమ్ - ప్రతిదినమును, అచ్యుతపదామ్బుజయుగ్మరుక్మవ్యామోహతః - స్వర్ణమువలెస్నిగ్ధమైయున్న శ్రీయఃపతియొక్క శ్రీపాదపద్మములయందు వ్యామో

హముచేత, తదితరాణి - ఆంతకంటె వేఱువిషయములను, తృణాయ - గడ్డివలెతుచ్ఛముకై, మేనే - తలంచిరో, అస్మద్గురోః - మనకాచార్యులై, భగవతః - జ్ఞానపూర్తిగలవారికై, దయైక సింధోః - (అపరిమితులవిషయమందు) కృపాసముద్రమైన (కృపాపూర్ణులైన), అస్యరామానుజస్య- ఇట్టివైభవముగల ఉడైయవర్లయొక్క, చరణౌ - తిరువడికళ్ళను, శరణమ్ - ఉపాయముగా, ప్రపద్యే - పొందుచున్నాను.

తా॥ అసారములైన దేవతాంతర విషయాంతగములను వదలి నిరతిశయభోగ్యమైన శ్రియఃపతియొక్క శ్రీపాదముల ననవరతమధ్యానించుచున్న పరమదయాళువైన మహాప్రభావముగల ఉడైయవర్లయొక్క తిరువడికళ్ళే నేనుసకల పురుషార్థములకు నుపాయముగా నాశ్రయించితినని.

మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వంయదేవ నియమేన మదన్వయానామ్ ।
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

ఆ॥ మాతా - తల్లివలెప్రియమునిచ్చునట్టిదియు, పితా - తండ్రివలెహితమునిచ్చునట్టిదియు, యువతయః - స్త్రీలవలెయానందజనకమును, తనయాః - పుత్రులవలెరక్షకమును, విభూతిః- ఐశ్వర్యముపలెవై భవజనకమును, సర్వమ్ - తక్కిన పురుషార్థములన్నియు, నియమేన - సర్వకాలములయందును, మదన్వయానామ్ - మనకులమందు బుట్టినవారికి, యదేవ - ఏనమ్మాళ్వార్లయొక్క శ్రీపాదమైయున్నదో, నః - మనకు, ఆద్యస్య - మొదటినుండి పరంపరగావచ్చుచున్న, కుల పతేః - కులగురువైన ననమ్మాళ్వార్లయొక్క, వకుళాభిరామమ్-బొగడపుష్పములచేశోభిల్లుచున్న, శ్రీమత్ - అతిసుందరమై, తత్ - అట్టినిరతిశయభోగ్యమైన, అఙ్ఘ్రియుగళమ్ - శ్రీపాదద్వంద్వమును, మూర్ధ్నా - శిరస్సుచేత, ప్రణమామి - సేవించుచున్నాను.

తా॥ వనకును మనసంబంధులకును సకలవిధసుఖములనిచ్చుచున్న నమ్మాళ్వార్లయొక్క పరమప్రాప్యమైన తిరువడినిసేనాశ్రయించుచున్నానని.

భూతం సరశ్చ మహదాహ్వయభట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖరయోగివాహాన్ ।
భక్తాఙ్ఘ్రిరేణుపరకాలయతీంద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్॥

ఆ॥ భూతమ్ - పూదత్తాళ్వార్లనున్ను, సరశ్చ - పొయ్గైయాళ్వార్లనున్ను మహదాహ్వయ భట్టనాథశ్రీభక్తిసార కులశేఖరయోగివాహాన్ పేయాళ్వార్లు పెరియాళ్వార్లు తిరుమళిశైయాళ్వార్లు కులశేఖరాళ్వార్లు తిరుప్పాణాళ్వార్లు (వీరినిన్ని), భక్తాఙ్ఘ్రిరేణుపరకాలయతీంద్రమిశ్రాన్, తొండరడిప్పొడియాళ్వార్లు తిరుమళిశైయాళ్వార్లు పూజ్యులైన ఉడైయవర్లు (వీరినిన్ని), శ్రీమత్పరాఙ్కుశమునిమ్ - కైంకర్యశ్రీగలనమ్మాళ్వార్లనున్ను, నిత్యమ్ - ప్రతిదినమును, ప్రణతః - నమస్కరించినవాఁడనై, అస్మి - అగుచున్నాను.

తా॥ పొయ్గైయార్ పూదత్తార్ పేయార్ తిరుమళిశైప్పిరాన్ కులశేఖరప్పెరుమాళ్ భట్టర్పిరాన్ తొండరడిప్పొడి తిరుప్పాణన్ కలియన్ ఉడైయవర్లు వీరిని తమకవయవములుగాగల నమ్మాళ్వార్ల నాశ్రయించుచున్నానని.

శ్రీ:

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

శ్రీమతే రామానుజాయ నమః.

తిరువాయ్మొళి తనియన్

నాథమునులు సాదించినది.

భక్తామృతం విశ్వజనానుమోదనం
సర్వార్థదం శ్రీశఠకోపవాఙ్మయమ్ ।
సహస్రశాఖోపనిషత్సమాగమం
నమామ్యహం ద్రావిడవేదసాగరమ్ ॥

అ॥ భక్తామృతమ్-భక్తులైన శ్రీవైష్ణవులకు (దేవతలకు), అమృతమువలె భోగ్యమైనదియు (అమృతమునిచ్చునట్టిదియు), విశ్వజనానుమోదనమ్-సమస్తజనులకును (శ్రవణముచేత) (దర్శనముచేతను) ఆనన్దజనకమైనదియు, సర్వార్థదమ్-సకలపురుషార్థములను (ధర్మాదులను) ఇచ్చునట్టిదియు, సహస్రశాఖోపనిషత్సమాగమమ్ - వెయ్యిశాఖలుగలసామవేదమువొక్క-సారమైన ఛాన్దోగ్యోపనిషదర్థమును ప్రతిపాదించునట్టిదియు (అనేకశాఖలుగలచన్దనవృక్షాదులయొక్క- ఆగమమును తన సమీపమందుగలదియు)వైన, శ్రీశఠకోపవాఙ్మయమ్ - నమ్మాళ్వార్లయొక్క- శ్రీసూక్తిరూపమై, ద్రావిడవేదసాగరమ్-ద్రావిడవేదమైన తిరువాయ్మొళియనెడి సముద్రమును, అహమ్ - నేను, నమామి - నమస్కరించుచున్నాను.

తా॥ భక్తులకు సకలాభీష్టప్రదమై స్వయంభోగ్యమై, వినినప్పుడానన్దజనకమై సామవేద సారార్థప్రతిపాదకమైన తిరువాయ్మొళిని నేను నమస్కరించుచున్నానని.

ఈశ్వరమునులు సాదించినది.

తిరువళ్ళదినాడెన్నుమ్ తెన్కురుగూరెన్నుమ్*
మరువినియవణ్ పొరున లెన్నుమ్*—అరుమైప్పొగ
ళన్దాదిశెయ్దానడియిణైయే యెప్పొళుదుమ్*
శిన్దియాయ్ నెఞ్జే తెళిన్దు ॥

అ॥ తిరువళ్ళదినాడెన్నుమ్ - తిరువళ్ళదియనెడు దేశమనియు, తెన్కురుగూరెన్నుమ్ - స్పృహణీయమైన తిరునగరియనియు, మరువినియ - ఆళవడునట్లుభోగ్యమై, వణ్ - సుందరమైన, పొరునలెన్నుమ్ - తామ్రవర్ణియనియు, (అనుసంధించి), అరుమైప్పొగళ్ - దుర్లభమైన వేదార్థములను, అన్దాదిశెయ్దాన్-అన్తాదిగా సాదించిన నమ్మాళ్వార్లయొక్క-, అడియిణైయే-శ్రీపాదద్వన్ద్వములనే, ఎప్పొళుదుమ్ - సర్వకాలమును, నెఞ్జే - ఓమనసా ! తెళిన్దు-నిర్మలమైయుండి, శిన్దియాయ్ - ధ్యానించుము.

తా॥ ఓమనసా! తిరువాయ్‌మొళిని సాదించిన నమ్మాళ్వార్లయొక్క తిరువడికళ్ళనున్న వారితో సంబంధించిన దేశగ్రామనదులనున్ననుసంధించుమాయని.

శొట్టనమ్బులు సాదించినది.

మనత్తాలుమ్‌వాయాలుమ్ వణ్‌కురుగూర్ పేణుమ్*
ఇనత్తారై యల్లాదిత్తై క్షోన్*—తనత్తాలుమ్
ఏదుమ్‌కుత్తై విలేనెన్ద్రి శడగోపన్*
పాదత్తిల్ యాముడైయవర్ పుగళ్ వు॥

అ॥ మనత్తాలుమ్ - మనస్సుచేతను, వాయాలుమ్ - వాక్కుచేతను, వణ్‌కురుగూర్ - సుందరమైనతిరునగరిని, పేణుమ్ - ఆశించుచున్న (స్తోత్రముజేయుచున్న) శ్రీవైష్ణవులయొక్క, ఇనత్తారైయల్లాదు - సమూహమందున్నవారినితప్ప, ఇత్తైక్షోన్ - ఆశ్రయించను తనత్తాలుమ్ - సంపత్తుచేతను, ఏదుమ్‌కుత్తైవిలేన్ - ఏవిధమైన కొఅతయుగలవాడనుకాను. ఎన్ద్రి - నాస్వామియైన, శడగోపన్ - నమ్మాళ్వార్లయొక్క, పాదత్తిల్ - తిరువడికళ్ళు, యాముడైయ - మాయొక్క, పుగళ్ వు - ఆశ్రయము,

తా॥ నమ్మాళ్వార్లు వేంచేసియున్న తిరునగరిని స్తోత్రముజేయనివారిని నేను స్తోత్రము జేయను. నమ్మాళ్వార్ల తిరువడికళ్ళనాశ్రయించిన మనకేవిధికొఅతయు లేదని.

అనన్దాళ్వానును సాదించినది.

ఏయ్న్ద పెరుజ్కీర్ తి యిరామానుశనెముని దన్*
వాయ్న్దమలర్ప్పాదమ్‌వణఙ్గుకిన్ట్రేన్*—ఆయ్న్ద పెరుమ్
శీరార్ శడగోపన్ శెన్దమిళ్ వేదమ్‌తరిక్కుమ్*
పేరాదవుళ్ళమ్ పెఱు॥

అ॥ ఆయ్న్ద - దోషరహితమైన, పెరుమ్‌శీర్ - గొప్పకల్యాణగుణములచే, ఆర్ - పూర్ణులైన, శడగోపన్ - నమ్మాళ్వార్లుప్రసాదించిన, తమిళ్ - ద్రావిడరూపమై, శెమ్ - సుందరమైన (సులభమైన), వేదమ్ - తిరువాయ్‌మొళియనెడువేదమును, తరిక్కుమ్ - ధరించుటకొఅకు, పేరాద - చాంచల్యములేని, ఉళ్ళమ్ - మనస్సును, పెఱు - లభించుటకై, ఏయ్న్ద - అనురూపమైన, పెరుమ్‌కీర్తి - గొప్పకీర్తిగల, ఇరామానుశముని దన్ - ఉడయవర్లయొక్క, వాయ్న్ద - చేరియున్న, మలర్ - పుష్పమువంటి, పాదమ్ - తిరువడికళ్ళను, వణఙ్గిన్ట్రేన్ - ఆశ్రయించుచున్నాను

తా॥ హేయప్రత్యనీకసకల కల్యాణగుణాకరులైన నమ్మాళ్వార్లు ప్రసాదించిన ద్రావిడవేదమైన తిరువాయ్‌మొళి నాహృదయమందు స్థిరముగానుండునట్లు, వారికత్యన్తపరతన్త్రులై జగత్ప్రిఖ్యాతవైభవముగల ఉడయవర్లయొక్క శ్రీపాదములనాశ్రయించితినని.

భట్టరు సాదించినది.

వాన్‌తిగళుమ్‌శోలై మదిళరఙ్గర్ వణ్‌పుగళ్‌మేల్*
ఆన్రతమిళ్‌మఱైగళాయిరముమ్*___ఈన్ర
ముదల్‌తాయ్‌శడగోపన్ మొయ్‌మ్బాల్ వళర్‌త్త*
ఇదత్తాయిరామానుశన్ ॥

అ॥ వాన్ - ఆకాశమందు, తిగళుమ్ - ప్రకాశించుచున్న, శోలై - తోపులనున్న, మదిళ్ - ప్రాకారములనున్నగల, అరఙ్గర్ - శ్రీరఙ్గమందుబవ్యళించినరఙ్గనాథునియొక్క. వణ్‌పుగళ్ మేల్ - సుందరమైసకల్యాణగుణములమీద, ఆన్ర వ్యాపించియున్న, తమిళ్ మఱైగళ్ - ద్రావిడవేదములైన, ఆయిరముమ్ - వెయ్యిపాశురములనున్న, ఈన్ర - కన్నిన, ముదల్‌తాయ్ - మొదటితల్లి, శడగోపన్ - నమ్మళ్వార్లు, మొయ్‌మ్బాల్ - (తమ) సామర్థ్యముచేత, వళర్‌త్త - వృద్ధిజేసిన, ఇదత్తాయ్ - హితమైనతల్లి, ఇరామానుశన్ - ఉడయవర్లు.

తా. తిరువాయ్‌మొళిని ప్రసాదించినవారు నమ్మళ్వార్లు. దానిని లోకమందు వ్యాపింపఁ జేసివృద్ధిజేసినవారు ఉడయవర్లని.

మిక్క_విఱైనిలై యుమ్ మెయ్యాగుయిర్ నిలై యుమ్*
తక్క_నెఱియుమ్ తడైయాగి___త్తొక్కియలుమ్*
ఊళ్‌వినై యుమ్‌వాళ్‌వినై యుమ్ ఓదుమ్‌కురుగైయర్‌కోన్*
యాళ్‌నిశై వేదత్తియల్ ॥

అ॥ మిక్క - గొప్పదైన, ఇఱై - సర్వేశ్వరునియొక్క, నిలైయుమ్ - స్థితినిన్ను (పరత్వమునున్న), మెయ్యాగుమ్ - నాశములేని (నిత్యమైన), ఉయిర్ - జీవులయొక్క, విలైయుమ్ - స్థితినిన్ను (పారతన్త్ర్యమునున్న), తక్క - అనురూపమైన, నెఱియుమ్ - ఉపాయమునున్ను (శ్రీమన్నారాయణచరణమునున్ను), తడైయాగి - బ్రతిబన్దకమై, తొక్క - చేరి, ఇయలుమ్ - వర్తించుచున్న, ఊళ్ - అనాదియైన, వినైయుమ్ - (అవిద్యాది) కర్మములనున్ను, వాళ్ వినైయుమ్ - పరమపురుషార్థమైన బ్రహ్మానన్దమునున్ను, కురుగైయర్ - కురుకాపురియందున్నవారికి, కోన్ - స్వామియైన నమ్మళ్వార్లుసాదించినదై, యాళ్‌నిశై - వీణయొక్క, ఇశై - గానమువంటి గానముగల, వేదత్తు - సామవేదమునొక్క, ఇయల్ - స్వభావముగల (సామవేదార్థప్రతిపాదకమైన) తిరువాయ్‌మొళి, ఓదుమ్ - ప్రతిపాదించుచున్నది.

తా॥ ఈ తిరువాయ్‌మొళిప్రబన్ధమందు, స్వస్వరూపపరస్వరూపోపాయస్వరూపవిరోధిస్వరూపఫలస్వరూపముల నెడియర్థపఞ్చకము ప్రతిపాదింపబడుచున్నదని.

తనియన్ సంపూర్ణము.

పత్యుశ్శ్రీయఃప్రసాదేన ప్రాప్తసార్వజ్ఞ్యసంపదమ్ ।
ప్రపన్నజనకూటస్థం ప్రపద్యే శ్రీపరాఙ్కుశమ్ ॥

తిరువాయ్‌మొళి సారసఙ్గ్రహము

అఖిలజగద్ధితానుశాసనమైన వేదమందును, తదుపబృంహణములైన స్మృతీతిహాసపురాణములయందును ప్రసిద్ధమై, శ్రీయఃపతియొక్క సర్వస్వమై, చేతనులకావద్ధనమై, ఉపాయోపేయములను ప్రతిపాదించుటచే "ద్వయమ్" అని తిరునామముగలదైన వాక్యద్వయమందుఁ బ్రతిపాదింపఁబడిన పది ౧౦. అర్థములను, అపౌరుషేయోపనిషత్తైన తిరువాయ్‌మొళి-పది ౧౦ పత్తులచేఁ బ్రతిపాదింపఁబడుచున్నవని పూర్వాచార్యులు నిర్వహింతురు—అదెట్లనగా—౧ - వ, పత్తులో, "మలర్మగళ్ విరుమ్బుమ్ నమరుమ్ పెఱలిడగిళ్" "మలరాళ్ మైన్దన్" "తిరుమామగళార్ తని క్కేళ్వన్" "తిరువిన్ మణాళన్" "పూమగళార్ తనిక్కేళ్వన్" మైన్దనైమలరాళ్ నుణ వాళనై" ఇత్యాదివాక్యములచే శ్రీయఃపతిత్వమును, ౨ - వ, పత్తులో, "ఎమ్బెరుమాన్నా రణఱ్కు" "ఎమ్బిరానెమ్మాన్ నారాయణనాలే" "నారణన్ముళువేళులగుక్కుమ్ నాదన్" ఇత్యాది వాక్యములచే నారాయణత్వమును, ౩ - వ, పత్తులో, "నాన్మలరామిత్తామరై" "అణ్డరిరడియన్" "అవన్ పాదపద్మయుమ్" "తేర్కడవియ పెరుమాన్ కనైకళల్" "మూవుల గుమ్తొళుదేత్తుమ్శిరడి" ఇత్యాదివాక్యములచే సర్వలోకశరణ్యమైన చరణారవిన్దమును, ౪-వ, పత్తులో, "పల్వినైతీర్క్కుమ్కణ్ణన్" "తొల్వినైతీర" "వెయ్యనోయ్‌గళ్ముళుదుమ్ వియన్ ఞాలత్తువీయ" "వేఱైక్కాయెల్లామ్విడుత్తు కూట్రిరియతిరువడిక్కళ్ కూట్టినై" ఇత్యాదివాక్యములచే అనిష్టనివృత్తిపూర్వకేష్టప్రాప్తి లక్షణమైన ప్రాపకత్వమును, ౫ - వ, పత్తులో, "తమియేను క్కరుళాయ్" "ఆరెనక్కు నిన్పాదమే శరణాగ తన్దొళిన్దాయ్" "ఉన్నాలల్లాల్" "నమ్బెరు మానడి మేల్ శేమఙ్గళ్" "నాడొఱుమేగళిన్దైయనాయ్" ఇత్యాదివాక్యములచే ప్రార్థనా గర్భవి

ప్రమ్భమును, ౬ - వ, పత్తులో, "అడిమైశెయ్‌వార్ తిరుమాలుక్కు" "ఒళిన్దవొణ్మలరాళ్ కొళువన్" "ఎన్తిరుమార్వఱ్కు" "కోలత్తిరుమామగళోడు" ఇత్యాదివాక్యములచే నిత్యసంబన్ధమును, ౭-వ, పత్తులో, "కన్నలేయముదే" "కొడియేన్ పరుగిన్నముదే" "ఇవ్వేళులగైయిన్బప్పయక్కు" ఇత్యాదివాక్యములచే నిరతిశయ భోగ్యత్వమును, ౮-వ, పత్తులో, "పెరియవమ్మాన్" "విణ్ణవర్ కోనే" "మూవులగాళి" "మూవులగుక్కుమ్ నాదన్" ఇత్యాదివాక్యములచే స్వామిత్వమును, ౯ - వ, పత్తులో, "నిన్ తిరువరుళుమ్ పఙ్గయత్తాళ్ తిరువరుళుమ్ కొణ్డునిన్ కోయిల్ శీయ్త్తు" "నిన్ తీర్ త్తవడిమైక్కు నీ నిన్వల్ శెయ్దు" "ఉఱువదిదువెన్తనక్కాట్పట్టు" "ఆట్కొళ్వానొత్తు" "మిళావడిమైప్పణిశెయ్యవుగన్దేన్" ఇత్యాదివాక్యములచే నిత్యకైఙ్కర్యమును, ౧౦ - వ, పత్తులో, "తుయర్ కెడుమ్‌కడిదు" "కెడుమిడరాయవెల్లామ్" "ఎళుమైయుమేదమ్‌ళారా" "ఇప్పిఱప్పఱుక్కుమ్" "అన్దితొళుమ్‌శోల్" "అవావఱ్ఱు వీడుపెఱ్ఱ" ఇత్యాదివాక్యములచే కైఙ్కర్య ప్రతిబన్ధక నిశ్శేష నిబర్హణమును ప్రతిపాదింపఁబడినవి.

ఈపదియర్థములును శ్రీవైష్ణవులకు నిత్యానుసన్ధేయములై యుండును.

తిరువాయ్‌మొళి సారసఙ్గ్రహము

సమ్పూర్ణము.

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

తిరువాయ్ మొళి

ప్రతిపదటీకా తాత్పర్య సహితము

౧-వ పత్తు, ౧-వ తిరువాయ్‌మొళి.

** ఉయర్వఱ వుయర్ నలముడై యవన్ యవనవన్ *
మయర్వఱ మదినలమరుళినన్ యవనవన్ *
అయర్వఱుమమరర్ గళదిపతి యవనవన్ *
తుయరఱుశుడరడి తొళుదెళ్ళనసే.

అర్థము—ఉయర్వు *శ్రమము, అఱ - లేకుండునట్లు. ఉయర్ - సర్వోత్కృష్టమైన, నలమ్ - ఆనందము, ఉడైయవన్ - కలవాడు, యవన్ - ఎవడో? అవన్ - అట్టివాడును, మయర్వు - అజ్ఞానము, అఱ - పోవునట్లు, మదినలమ్ - భక్తిరూపజ్ఞానమును, అరుళినన్ - కృపచేసినవాడు, యవన్ - ఎవడో? అనన్ - అట్టివాడును, అయర్వు - మరుపు, అఱుమ్ - లేని, అమరర్ గళ్ - నిత్యసూరులకు అధిపతి - స్వామి, యవన్ - ఎవడో? అవన్ - అట్టివాడుసైన నర్వేశ్వరునియొక్క, తుయర్ - (ఆశ్రితుల)దుఃఖమును, అఱు - పోగొట్టెడి, శుడర్ - ఉజ్వలమైన, అడి - శ్రీపాదమును, ఎన్ మనసే - నామనసా! తొళుదు - ఆశ్రయించి, ఎళు - ఉజ్జీవించుమా.

తాత్పర్యము.—తపస్సు మొదలుగాఁగలశ్రమలేకయే స్వతస్సిద్ధమై తనతో సాటిలేని మితిమించిన ఆనందముగలవాడును, నాయొక్క అజ్ఞానాన్యథాజ్ఞానవిపరీతజ్ఞానములు నశించునట్లు తనయందుఁబ్రీతిరూపమైనభక్తిని నాకు నిర్హేతుకముగాఁగృపఁజేసినవాడును, మరువులేక నిత్యసిద్ధమైయుండునట్టి పరమాత్మజ్ఞానముగల నిత్యసూరులకు స్వామియుసైన శ్రియఃపతియొక్క భక్తుల దుఃఖములను బోగొట్టెడి తేజోరూపములైన శ్రీపాదములను ఓనామనసా! ఆశ్రయించి ఉజ్జీవించుమా యని.—తపస్సుచే ఆళ్వార్లు సర్వేశ్వరుని గుణవిభూత్యాదులననుభవించిరి.

(అర్థాన్తరము)* ఇతరాతిశయము.

మననగమలమఱ మలర్మిశై యెఴుదరుమ్*
మననుణర్వళివిలా పొఱియుణర్వైయిలా*
ఇననుణర్ముళునలమెదిర్నిగళ్ కళివినుమ్*
ఇననిలనెననుయిర్ మిగునరైయిలనే. ౧

ఆ॥ మననగమ్ - మనన్సునందలి, మలమ్ - రాగద్వేషాదిదోషములు, అఱ - పోగా పోగా, మలర్ - వికసించి. మిశై - పైపైన. ఎళుతరుమ్ - వృద్ధిపొందెడి. మననుణర్వు - మానసజ్ఞానముచేత, అళవిలా - పరిచ్ఛేదించుటకు సాధ్యుడును, పొఱి - చక్షురాదిబాహ్యేంద్రియజన్యంబైన, ఉణర్వు - జ్ఞానముచే, (తెలిసికొనదగిన) అనై - అట్టిప్రాకృతపదార్థమువలె, ఇలా - కానివాడును, ఎదిర్ - భవిష్యత్కాలమందును, నిగళ్ - వర్తమానకాలమునందును, కళివినుమ్ - భూతకాలమందును, ఇననిలా - తనతో సాటిలేనివాడును, మిగునరైయిలా - తనకధికుండులేనివాడును, ముళు - సంపూర్ణంబైప, ఉణర్ - జ్ఞానస్వరూపుండును, నలమ్ - ఆనందస్వరూపుండునైన, ఇనా - ఇట్టిసర్వేశ్వరుడు, ఎననుయిర్ - నాకుప్రాణభూతుడు.

తా॥ విషయాసక్తిచే గలిగిన మనన్సునందలి రాగద్వేషాదులు యోగాభ్యాసముచే నశించినచోఁ గ్రమముగా వికసించి నిర్మలమై వృద్ధిపొందెడి జ్ఞానముచే తెలిసికొనదగిన జీవుడు వంటివాడుకానివాడును, పాషాణాదులవలె చక్షురాదీంద్రియములకగోచరుండును, భూత భవిష్యద్వర్తమానకాలములందును తనకుసమానుండును అధికుండునులేనివాడును, పరిపూర్ణజ్ఞానానందస్వరూపుండునైన అట్టిసర్వేశ్వరుఁడే నాకంతరాత్మయని - ఈపాట్టుచే వెనుక ఆనుసంధించిన గుణాదులకాశ్రయమైన భగవత్స్వరూపమునుఁభవించిరి. ౧

ఇలనదు వుడైయనిదెన నినైవరియవా*
నిలనిడై విశుమ్బిడై యురువిన నరువినా*
పులనొడు పులనల నొళివిలా పరన్ద*
అన్నలనుడై యొరువనై నణుగినమ్ నామే. 3

ఆ॥ అదు - ఆమూర్తపదార్థము, ఇలా - కలవాడుగాడు. ఇదు - ఈసన్నిహిత పదార్థము, ఉడైయవా - కలవాడు, ఎన - అని, నినైవరియవా - తలంచుటకళక్యుడును, నిలనిడై - భూమియందును, విశుమ్బిడై - ఆకసమందును, (ఉన్న), ఉరువినా - స్థూలవస్తువులగల వాడును, అరువినా - సూక్ష్మవస్తువులగలవాడును, పులా - ప్రత్యక్షవస్తువులయందు, ఒడు - ప్రవేశించియున్నవాడును, పులనలా - ఆప్రత్యక్షవస్తువులందలి దోషములేనివాడు, ఒళివిలా - ఒకపదార్థమున్ను విడువకుండునట్లు, పరన్ద - వ్యాపించియున్నవాడును, అన్నలనుడై - ఆ కల్యాణగుణములుగలవాడునైన, ఒరువనై అద్వితీయుఁడైన సర్వేశ్వరుని, నామ్ - మనము, నణుగినమ్ - పొందితిమి,

తా॥ ఒకవస్తువునుద్దేశించి ఈవస్తువు గలవాడుగాడనియన్నను మరియొకవస్తువుగల వాడన్నచోఁదదితరవస్తువులుగలవాడుగాడవి తోఁచుటచేతనున్న సర్వేశ్వరునియొక్క సర్వ

శ్వర్యములలో లోపమే లేకుండగాన ఇట్లు తలఁచగ భూమ్యంతరిక్షములందలి సర్వస్థూల సూక్ష్మవస్తువులుగలవాఁడని చెప్పదగినవాఁడై తనచేసృజింపఁబడిన ప్రత్యక్షాదిసర్వవస్తువుల యందుఁబ్రవేశించి అంతటవ్యాపించియున్నవాఁడైనను, అవస్తువులందలి దోషములు అంటని వాఁడై, సమస్తకల్యాణగుణాకరుఁడై, అద్వితీయుఁడైన సర్వేశ్వరుని మనము పొందితిమని—ఈపాట్టునందు అట్టి భగవంతుని లీలావిభూతియోగమునుభవించిరి. ౩

నామవ నివనువ నవళివ భువళైవళ్ *
తామవ రివరువ రదువిదు వుదువెదు *
వీమవై యివైయువై యవైనల నీడ్గవై *
అమవై యా యవై యాయ్ నిన్ర వవరే. ౪

అ॥ నామ్ - మనమున్న, అవళ్ - (తమకు) దూరస్థుఁడును, ఇవన్ - సమీపించినవాఁడును, ఉవళ్ - నడుమనున్నవాఁడును, అవళ్ - దూరమందలి స్త్రీయును. ఇవళ్ -సమీప మందలి స్త్రీయును, ఉవళ్ - మధ్యమందలిస్త్రీయును, ఎవళ్ - ఏదియనిప్రశ్నఁజేయఁదగిన స్త్రీయును, తామ్ - పూజ్యులున్న, అవర్ - (వారిలో) దూరస్థులును, ఇవర్ - సమీపస్థులును, ఉవర్ - మధ్యస్థులును, అదు - నపుంసకమైనదూరస్థవస్తువును, ఇదు-అందలిసమీపస్థవస్తువును, ఉదు - మధ్యస్థవస్తువును, ఎదు - ఏదియనిప్రశ్నఁజేయఁదగినవస్తువును, వీమవై - నశ్వరములై, ఇవై - అందలిసన్నిహితవస్తువులును, ఉవై - మధ్యస్థవస్తువును, అవై-దూరస్థవస్తువులను, నలమ్‌తీడ్గవై - మంచిచెడ్డవస్తువులను, ఆమవై - పుట్టపోయెడివస్తువులును, ఆయవై - గతించినవస్తువులును, ఆయ్‌నిన్ర - అయియున్నటువంటివారు, అవర్ - అట్టిశ్రీయఃపతియే.

తా॥ భూతభవిష్యద్వర్తమానకాలమందలి మంచిచెడ్డవై నిత్యానిత్యములై దూరసమీప మధ్యనర్తులైయున్న ఆయావస్తువులకు వాచకములైన స్త్రీపున్న పుంసకాది సర్వశబ్దములచేతను బ్రతిపాద్యుఁడు శ్రీయఃపతియే యని—ఈపాట్టున ఆలీలావిభూతియొక్క స్వరూపము భగవదధీనమని సాయించుచున్నారు. ౪

అవరవర్ తమదమ దటివటి వగై వగై *
అవరవ రిత్తైయవ రెనవడి యడైవర్గళ్ *
అవరవ రిత్తైయవర్ కుత్తైవిల రిత్తైయవర్ *
అవరవర్ విదివగ్గియడైయ నిన్రవరే. ౫

ఆ॥ అవరవర్ - వారువారు, తమతమదు - తమతమయొక్క, అటివటి - జ్ఞానభేదముచేఁ గలిగిన, నగైవగై - ప్రకారభేదములచేత, అవరవర్ - ఆయాబ్రహ్మాదులు, ఇత్తైయవర్ -నాథులు, ఎన - అనితలంచి, అడి - (వారి) పాదములను, అడైవర్‌గళ్ - పొందుదురు. అవరవర్ - ఆయా, ఇత్తైయవర్ - నాథులుగాసెంచఁబడ్డ బ్రహ్మాదులు, కుత్తైవిలర్ - భక్తులకభీష్టము లిచ్చుటయందు) తక్కువలేనివారైయున్నారు (దానికికారణము) ఇత్తైయవర్ -స్వామియైనశ్రీయఃపతియే

పతి అవరవర్ - వారివారి, విదివళి - కర్మానుగుణముగాను, అడైయ-ఫలములనుపొందుటకును, నిన్ఱవర్ - (ఆయా దేవతలకు) అంతర్యామియైయున్నారు.

తా॥ రాజసతామసాదిగుణ ప్రాబల్యముచేఁ దమతమ బుద్ధికితోఁచినట్లు బ్రహ్మను గొందరును, రుద్రుని గొందరు ఇంద్రాదిదేవతలను గొందరును బరదేవతలుగాఁ దెంచి వారిపాదముల నాశ్రయించుచున్నారు; ఆయాబ్రహ్మాదిదేవతలును అట్టి తమతమ భక్తులకు సర్వాభీష్టములను బూర్ణముగా నిచ్చుచున్నారు. ఆబ్రహ్మాదులకిట్టిశక్తికి కారణము - సర్వాన్తర్యామియైన శ్రీయఃపతి ఆయాచేతనులకు వారివారికర్మానుగుణముగా శాస్త్రోక్తంబులైనయభీష్టఫలములనిచ్చుటకై బ్రహ్మాద్యన్తర్యామిగానుండి యిచ్చుటయేయని—ఈపాట్టున జగత్తుయొక్క స్థితిన్ని యా పర మాత్మాధీనమని సాయించినారు. ౪

నిన్ఱన రిరున్దనర్ కిడన్దనర్ తిరిన్దనర్*
నిన్ఱిల రిరున్దిలర్ కిడన్దిలర్ తిరిన్దిలర్*
ఎన్ఱుమో రియల్విన రెనన్నై వరియవర్*
ఎన్ఱుమో రియల్వోడు నిన్ఱవెన్ తిడరే. ౬

అ॥ నిన్ఱనర్ - (లోకమందు సకలప్రాణులున్ను) నిలుచుటకుఁ గారణభూతుఁడును, ఇరున్ద నర్ - కూర్చుండుటకుఁగారణభూతులును, కిడన్దనర్ - పండుకొనుటకాధారభూతులును, తిరిన్దనర్ - సంచరించుటకు నిర్వాహకులును, నిన్ఱిలర్ - నిలవకుండుటకాధారభూతులును, ఇరు న్దిలర్ -కూర్చుకొనకయుండుట కాధారభూతులును, కిడన్దిలర్ - పండుకొనకయుండుటకుఁ గారణ భూతులును, తిరిన్దిలర్ -సంచారములేకుండుటకుఁ గారణభూతులును, ఎన్ఱుమ్-ఎల్లప్పుడును, ఓరియ ల్వినరెన - ఒక్క-మోస్తరు స్వభావముగలవారని, నినైవరియవర్, తలఁచుటకళక్యులై యున్న వారును, ఎన్ఱుమ్ - ఎల్లప్పుడును, ఓరియల్వాడు - (ఈలాటివాఁడని నిర్ణయించుట కళక్యమైన) ఒకస్వభావముతో, నిన్ఱ - కూడుకొనియున్న వారునైన శ్రీయఃపతియే, ఎన్ - నాయొక్క, తిడర్ - వేదప్రమాణముచే సిద్ధమైనస్వామి.

తా॥ లోకములందలి సమస్తప్రాణులయొక్క స్థితి గతి శయనాది సకలప్రవృత్తులకున్ను స్థితిగతి శయనాద్యభావరూపములైన సకలనివృత్తులకున్ను గారణభూతుఁడై, ఈలాటి స్వభావము గలవాఁడని తలంచుట కళక్యుండై, మితిమించిన స్వభావముగలవాఁడైయున్న యాశ్రీయఃపతియే- నిత్యనిర్దుష్టమై అపౌరుషేయమైన వేదప్రమాణసిద్ధుండైన నాయొక్క-స్వామియని—ఈపాట్టు యందు జగత్తుయొక్క ప్రవృత్తి నివృత్తులకు సర్వేశ్వరుండే కారణభూతుండని చెప్పబడినది. ౬

తిడవిశుమ్బెరివళినీర్ నిలమివైమిశై*
పడర్పొరుళ్ ముళు వదుమాయవై యున్వెదొఱుమ్*
ఉడన్మిశై యుయిరెన కరన్దిడు మ్బరన్దుళన్*
తుడర్ మిగు తురుదియు ళివై యుణ్ణు తురనే. ౭

అ॥ పారుర్ ముళువదుమ్-వస్తువులన్నిటినిన్ని, ఆయ్-సృజించి, అవైయువైత్తొడుమ్-ఆయావస్తువులన్నిటిలో, ఉడన్మైశై - శరీరమందు, ఉయిరెన-జీవునివలె, కరన్ద - మరిగినవాడై, ఎల్లుమ్పరన్ద, వస్తువులన్నిటిలో వ్యాపించినవాడై, శుడర్-ప్రకాశమానమై, మిగు-సకోత్కృష్టమైన, శురుదియుళ్ - వేదమందు, ఉళ్ళ-ప్రతిపాద్యుడై యున్న శ్రియఃపతి. ఇవై - ఈవస్తువులను, ఉణ్ణ - ప్రళయకాలమందారగించిన, అవన్ - దేవత.

తా॥ భూ: వ్యాదిపంచభూతములనున్ను, వీనివలనబుట్టిన సకలచరాచరములనున్ను సృజించి ఈసమస్తవస్తువు: యందును వీనికగోచరుండై శరీరములో వ్యాపించిన జీవునివలె వ్యాపించియున్నవాడని నిత్యనిర్దుష్టమై ప్రకాశించుచున్న వేదముచేబ్రతిపాదింపబడ్డ శ్రియఃపతియే ప్రళయకాలమందు సర్వమును దనగర్భమందుంచుకొని రక్షించిన దేవుడని___ఈపాట్టుయందు జగత్తు పరమాత్మకు శరీరమనియు, పరమాత్మ శరీరియనియుం జెప్పబడినది. ౨

శురరజీవరునిలై విణ్ముదల్ ముళువదుమ్*
వరన్ముదలాయవై ముళుదుణ్ణ పరపరన్*
పురమొరుమూన్రెరిత్తమరర్క్కు మజీవియన్దు*
అరనయనెన వులగళిత్తమైత్తుళనే. ౩

అ॥ శురర్ - బ్రహ్మాదిదేవతలచే, అటివరుమ్ - తెలినుకొనుటకశక్యమైన, నిలై-స్వభావముగల, విణ్ముదల్-మూలప్రకృతిమొదలైన, ముళువదుమ్-సమస్తవస్తువులకును, వరన్ముదలాయ్-శ్రేష్ఠకారణమై, అవై - ఆవస్తువులను, ముళుదు - సంపూర్ణముగా, ఉణ్ణ-(ప్రళయకాలమందు) సంహరించిన, పరపరన్ - పరాత్పరుడైన, (శ్రియఃపతి), అరనెన-రుద్రుడని ప్రసిద్ధియగునట్లు, ఒరు - అద్వితీయమైన, మూన్రుపురమ్ - త్రిపురములను, ఎరిత్తు - దహించి, ఉలగు - లోకములను, అళిత్తు-సంహరించియు, అయనెన - బ్రహ్మయని ప్రసిద్ధియగునట్లు, అమరర్క్కు - దేవతలకును, అటివు-జ్ఞానమును, ఇయన్దు - ఇచ్చి, ఉలకు - లోకమును, అమైత్తు - సృష్టించి, ఉళ్ళ - (ఆబ్రహ్మరుద్రులకు) అంతర్యామియైయున్నవాడు.

తా॥ సృష్టిసంహారకర్తలగు, బ్రహ్మరుద్రాదులుండగా శ్రీమన్నారాయణుడే పరాత్పరుడనుటకుం గారణము___ఈబ్రహ్మాదుల కగోచరమైన మూలప్రకృతిమహదహంకారాది తత్త్వముల నున్ను, ఈబ్రహ్మాదులనున్ను స్వయముగా సృజించి ప్రళయమందు సంహరించుటయే. సృష్టిసంహారములను బ్రహ్మరుద్రాదులు చేయుచున్నట్లు ప్రసిద్ధియున్నను, అట్టి సృష్టిసంహారములను, బ్రహ్మకన్తర్యామియై దేవతలకు జ్ఞానోపదేశము చేసినరీతిగా బ్రహ్మాంతర్యామియైయుండియు, రుద్రాంతర్యామియై త్రిపురసంహారముచేసినట్టువలె రుద్రాంతర్యామియైయుండియుం తానే చేయుటచేత, అట్టి శ్రియఃపతియే పరాత్పరుడనుటయని___ఈపాశురమందు బ్రహ్మరుద్రాదులకుం బరత్వమును జెప్పెడి కుదృష్టులను నిరసించిరి. ౩

ఉళనెనిలుళ నవనురువ మివ్వురువుగళ్*
ఉళనలనెని లవనరువ మివ్వరువుగళ్*
ఉళనిన విలనిన వివై కుణముడై మైయిల్*
ఉళనిరు తన్‌కై మైయోడొళివిలన్ పరన్దే. ౫

అ॥ ఉళనెనిల్ - ఉన్నాఁడన్నను, ఉళన్ - ఉన్నాడు, (అప్పుడు) ఇవ్వురువుగళ్ - ఈ చిదచిత్తులు, అవనురువమ్ - వానిస్థూలశరీరములైయుండును. ఉళనలనెనిల్ - లేఁడన్నను, ఉళన్ - ఉన్నాఁడు ; (అప్పుడు) ఇవ్వరువుగళ్ - ఈపస్తువులు, అవనరువమ్-వానినూత్మ్మశరీరములైయుండును, ఉళనిన - ఉన్నాఁడనియు, ఇలనిన - లేఁడనియు, (అనెడి), ఇవై - భావాభావరూపములైన యీరెండింటిని, కుణముడైమైయిల్-గుణములుగాఁగలవాఁడుగనుక, ఇరు తన్‌కైమైయొడు - ఈరెండుస్వభావములతోఁగూడ, ఉళన్-ఉన్నవాఁడై, పరన్దు ఒళివిలన్ - అంతటవ్యాపించి, పూర్ణుఁడైయున్నాఁడు.

తా॥ ఈ పాట్టుచే "సర్వం శూన్యమ్" అనెడివానికి నుత్తరముఁజెప్పుచున్నారు. అది యెట్లనిన—లోకములలో సర్వపదార్థములున్ను భావరూపములనియు అభావరూపములనియు రెండువిధములైయున్నవి. భావమనగా-ముందుమృత్పరమాణ్వాది సూత్మ్మావస్థను పొంది ఇప్పుడు దానినివిడిచి ఘటాదిస్థూలావస్థను బొందుట. అభావమనగా-ఇట్టిస్థూలావస్థను బొందినఘటాదులు తిరిగిపరమాణ్వాది సూత్మ్మావస్థను బొందుట. అదిగాక, ఒకపదార్థము లేదన్నచో ఇతరదేశకాలములయందున్న పదార్థము ఈదేశకాలములందు లేదనియర్థముగాని ఎప్పుడు లేదనుటయున్ను లోకసిద్ధముగాదు. ఇప్పుడు ఈశ్వరుఁడు లేడన్నచో ఏదోయొక దేశకాలములయందున్న యీశ్వరుఁడీకాలమందుఁగాని యీదేశమందుఁగాని లేడనియర్థంబగుటచేతనున్ను సర్వశూన్యత్వమునకుహానిసిద్ధము. మఱియొకహేతువు—అట్టియితరకాలదేశమందలి యీశ్వరుఁడీకాలదేశములందు లేడనియన్నను ఈయభావపదార్థము పైఁజెప్పినరీతిగా సేశ్వరపదార్థైక దేశమందున్న నియమ్యవస్తువైన జగత్తు సూత్మ్మావస్థను బొందినదనియే యర్థముగాన నీశ్వరుండు లేడన్న నీవు సూత్మ్మచిదచిద్విశిష్టమైన యీశ్వరుఁడున్నాఁడని చెప్పినట్లగుచున్నది. ఈశ్వరుఁడున్నాడని చెప్పెడి మేముపైఁజెప్పినరీతిగా స్థూలచిదచిద్విశిష్టుడైన యీశ్వరుఁడున్నాడని చెప్పుచున్నారముగాన మనము చెప్పెడు ఈశ్వరుండున్నాడులేడనెడి రెండుమాటలువలన స్థూలసూత్మ్మచిదచిద్విశిష్టమైన పరబ్రహ్మమైన శ్రీయఃపతి అంతట యీరెండు రూపములలో వ్యాపించియున్నాఁడనుట యప్రతిహతముగా సిద్ధించినదిగాన నీకు సర్వశూన్యత్వము సిద్ధించదని—ఈపాట్టుచే ఆళ్వార్లు సర్వశూన్యవాదిని నిరసించిరి. ౫

పరన్ద తణ్ణీర్ వియుళ్ నీర్ దొఱు మ్పరన్దుళ*
పరన్దవణ్ణమిదెన నిలవిశు మ్మొళ్వటు*
కరన్ద శిలిడన్దొఱు మిడన్దిగళ్ పొరుడొఱుమ్*
కరన్దిఱు మ్పరన్దుళ నివై యుణ్ణ కరనే. ౧౦

అ॥ ఇవై - ఈపదార్థములను, ఉణ్ణ - సంహరించిన, కరక్ - దృఢప్రమాణసిద్ధుఁడైన పరాత్పరుఁడు, పరన్ద-వ్యాపించియున్న, తణ్ - చల్లనైన, పరవైయుళ్ - సముద్రములోనున్న, నీర్‌తొఱుమ్ - జలపరమాణువులన్నిఁటిలోను, పరన్ద-విశాలమైన, ఉణ్ణమిదెన - అండమందుపలె పరన్దుళక్ - వ్యాపించియున్న వాడును, నిలమ్ - భూమియందును, విసుమ్బు - ఆకసమందును, కరన్ద - అతిసూక్ష్మమైన, శిలిడన్దొఱుమ్ - అల్పశరీరములన్నిఁటిలోను, ఇడమ్ - ఆశరీరములందు తిగళ్ ప్రకాశించుచున్న, పొఱుడొఱుమ్ - ఆత్మవస్తువులన్నిఁటిలోను, ఎఙ్గుమ్ - అంతట, ఒరుపడి - సంపూర్ణమై, కరన్దు-అదృశ్యుండై, పరన్దుళక్ - వ్యాపించియున్న వాఁడును॥

తా॥ జగత్సంహారకర్తయు, వేదప్రమాణసిద్ధుండైన సర్వేశ్వరుండు, అంతములేని సముద్రమునందలి జలకణము లన్నిఁటియందును, భూమ్యంతరిక్షాదిలోకములయందును, అందలి యతిసూక్ష్మములైన యచిద్వస్తువులయందును, అట్టి యచిద్వస్తువులలో వ్యాపించి ప్రకాశించుచున్న జీవాత్మలయందును విశాలమైన బ్రహ్మాండమందున్నట్టువలె శ్రమలేకుండునటుల సంకోచము లేకుండునటులను వ్యాపించి యితరుల కగోచరుండై వేంచేసియున్నాడని. ౧౦

‡‡ కరవిశు మ్బెరివళి నీర్‌నిల మివ్వై మిశై *
వరనవిల్ తిఱల్‌వలి యళిపొఱై యాయ్ నిన్ఱ *
పరనడిమేల్ కురుగూర్ చ్చడగోపక్‌శొల్ *
నిరనిఱై యాయిర త్తివై పత్తుమ్ వీడే. ౧౧

అ॥ కరమ్ - అతిసూక్ష్మమైన, విసుమ్బు - ఆకసమును, ఎరి అగ్నియును, వళి-వాయువును, నీర్ - జలమును, నిలమ్ - భూమియును, ఇవైమిశై - వీనిపైనున్న, పరన్-శ్రేష్ఠమైన, నవిల్ - శబ్దము, తిఱల్ - దాహకశక్తియును, వలి - బలమును, అళి - శైత్యమును, పొఱై - ఓర్పును, ఆయ్ - తనకుఁ బ్రకారముగాఁగలవాఁడై, నిన్ఱ - వేంచేసియున్న, పరక్-పరాత్పరుఁడైన శ్రీయఃపతియొక్క, అడిమేల్ - శ్రీపాదములమీద, నిరల్‌నిఱై - శబ్దపుష్టియును అర్థపుష్టియునుగల, కురుగూర్ - తిరునగరియే అవతారస్థానముగాఁగల, శడగోపక్-దుష్టులను జయించిన నమ్మళ్వార్లు, శొల్ - సాయించిన, ఆయిరత్తు - వెయ్యిపాశురములలో, ఇవైపత్తు - ఈపది పాశురములును, వీడు - సమర్పింపఁబడినవి.

తా॥ పృథివ్యాది పంచభూతములనున్ను వానిగుణము-ల రూపరసాదులనున్ను శరీరముగాఁగలవాడైన శ్రీయఃపతియొక్క తిరువడికళయందు సమర్పించిన ఆప్తతములైన ఆళ్వార్ సాయించిన శబ్దార్థ శయ్యాసందర్భాదులతో నమరియున్న వెయ్యిపాశురములయందలి యీపది పాశురములు ననుసంధించువారికి పరమపదము సిద్ధము అని—ఈపాశురముచే నీతిరువాయ్‌మొళిని యనుసంధించువారికి ఫలము చెప్పఁబడినది. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

శీయర్ తిరువడిగళే శరణమ్.

౨-వ తిరువాయ్‌మొళి.

వీడుమిన్ ముఱ్ఱవుమ్* । వీడుశెయ్దు* ఉమ్ముయిర్
వీడుడైయానిడై* । విడుశెయ్ మినే. ౧

అ॥ ముఱ్ఱుమ్ - నిగ్రోధివస్తువులన్నిటినిన్ని, వీడుమిన్ - విడువుడి, వీడుశెయ్దు - విడిచి, ఉమ్ముయిర్ - మీయాత్మలను, వీడుడైయానిడై - ఇల్లుగాగలవాని యందు, వీడుశెయ్ మిన్ - విడువుడి.

తా॥ భగవదితరములైన సమస్తవస్తువులయందును సంగమును విడిచి మీకంతర్యామియైన సర్వేశ్వరునియందు జీవాత్మను సమర్పించుడు. అవగా శేషియైన సర్వేశ్వరునికిఁ దనను శేషభూతునిగా నెంచవలయుననుట యని. ౧

మిన్ని న్నిలై యిల* । మన్నుయి రాక్కై గళ్*
ఎన్నుమిడత్తు*ఇలై । యున్నుమిన్నీ రే. ౨

అ॥ ఉయిర్ - ఆత్మ, మక్ - తనకభిమతముగా నెంచిన, ఆక్కైగళ్ - శరీరములు, మిన్నిక్ - మెరుపుకంటెను, నిలైయిల - స్థిరములైనవి కావు; ఎన్నుమిడత్తు - అనువిషయమును, నీర్ - మీరు, ఇలై - కొంచెము, ఉన్నుమిన్ - అనుసంధింపుడి.

తా॥ చిరకాలవాసనాసిద్ధములైన దేహాదివిషయములను మెరుపుకంటెయస్థిరములనియెంచి వానియందు అభిమానమును విడువుండి యని, ౨

నీర్ నుమ దెన్నివై* । వేర్ముదల్ మాయ్త్తు* ఇలై
శేర్మిన్* ఉయిర్క్కదనేర్ నిలైయిల్లే. ౩

అ॥ నీర్ - మీరు, నుమదు - మీది, ఎన్ఱు - అనెడి, ఇవై - అహంకారమమకార ములను, వేర్ముదల్ - వేరుతోసుడ, మాయ్త్తు - ఛేదించి, ఇలై - సర్వేశ్వరుని, శేర్మిన్ - పొందుడి. ఉయిర్క్కు - ఆత్మకు, అదనేర్ - దానితోసమానమైన, నిలై - ఆధిక్యము, ఇల్లై - లేదు.

తా॥ ఆత్మనాశకరంబులైన యహంకార మమకారములను సమూలముగా విడిచి సర్వేశ్వ రుని యాశ్రయించుడి. ఆత్మకు నాసర్వేరుని యాశ్రయించుటకంటె నధికమించుకంతయులేదు. ౩

ఇల్లదు ముళ్ళదుమ్ । అల్లదవనురు*
ఎల్లై యిలన్నలమ్*। పుల్గు పఱ్ఱఱ్ఱే. ౪

అ॥ ఇల్లదుమ్ - అనిత్యమైన అచేతనమువలెను, ఉళ్ళదుమ్ - నిత్యమైన ఆత్మవలెను, అల్లదు - కానట్టి, ఎల్లయిల్ - అంతములేని, అన్నలక్ - అట్టి యానందమగలవాడైన, అవన్ - ఆసర్వేశ్వరునియొక్క, ఉరు - స్వరూపమును, పఱ్ఱుమ - ఇతరసంగములను, అఱ్ఱుమ - విడిచి, పుల్గు - ఆశ్రయించుమా.

తా॥ చేతనాచేతనములకంటె విలక్షణుండై మితిలేని యానందమగలవాడైన యా సర్వేశ్వరుని యితరసంగములను విడిచి యాశ్రయించుమాయని. ౪

అఱ్‌ఱదు పఱ్‌ఱనిల్* । ఉఱ్‌ఱదు వీడుయిర్*
శెఱ్‌ఱదు మన్నుమిల్* । అఱ్‌ఱిఱై పఱ్‌ఱే. ౫

అ॥ పఱ్‌ఱు - (జీవునికి) ప్రకృతిసంబంధము, అఱ్‌ఱదు ఎనిల్ - పోయినదన్నచో, ఉయిర్ - ఆత్మ, వీడు - ఆత్మప్రాప్తిరూపమైన మోక్షమును, ఉఱ్‌ఱదు - పొందినదియే. అదు-ఆయాత్మ ప్రాప్తిరూపమైన మోక్షమును, శెఱ్‌ఱు-విడిచి, మన్నుమిల్-(నిరతిశయపురుషార్థమును) పొంద తలచినయెడల, అఱ్‌ఱు - ఇతరములనువిడిచి, ఇఱై - సర్వేశ్వరుని, పఱ్‌ఱు - ఆశ్రయించు.

తా॥ ప్రకృతిసంబంధముచే తనజ్ఞానానందాదులు ప్రకాశించకుండెడి యీజీవాత్మకు అట్టి ప్రకృతిసంబంధము నివర్తించినచో జ్ఞానానందాది తనస్వరూపము ప్రకాశించినను, అంతమాత్రముతోఁ తృప్తుడుగాక నింతకంటె నెక్కువైన యానందము ననుభవించవలయుననన్నచో నాప్రకృతిసంబంధముమ విడుచునప్పుడే శ్రీయఃపతియొక్క శ్రీపాదముల నాశ్రయింపవలయునని. ౫

పఱ్‌ఱిలనీశనుమ్* । ముఱ్‌ఱవుమ్ నిన్ఱన*
పఱ్‌ఱిలై యూయ్*అవన్ ముఱ్‌ఱిలడఙ్గే. ౬

అ॥ ఈశనుమ్ - సర్వేశ్వరుఁడును, పఱ్‌ఱిలన్ - ప్రతియుక్తుఁడై, ముఱ్‌ఱవుమ్-సర్వులకును సమానుఁడై, నిన్ఱన్ - ఉన్నాఁడు. పఱ్‌ఱిలై యూయ్-(నీవును) ప్రతిగలవాఁడవై, అవన్-ఆసర్వేశ్వరునియొక్క, ముఱ్‌ఱిల్-సర్వవిధకైంకర్యములయందును, అడఙ్గు-అంతర్భవించియుండుమా

తా॥ సర్వేశ్వరుఁ డట్టి గొప్పవాఁడైనను భక్తులయందుఁ ప్రీతియుక్తుఁడయ్యేయుండునుగాన మీరున్ను ఆసర్వేశ్వరునియందు భక్తిగలవారై వానికి సర్వవిధకైంకర్యములను జేయుండని. ౬

అడఙ్గిఱ్‌ఱిల్ శమ్బత్తు* । అడఙ్గక్కణ్ణుమ్* ఈశ
నడఙ్గిఱ్‌ఱి లఃదెన్ఱు । అడఙ్గుగ వుళ్ళే. ౭

అ॥ అడఙ్గిఱ్‌ఱిల్ - అంతటనుశోభనమైన, శమ్బత్తు - సంపత్తును, అడఙ్గు-సంపూర్ణముగా, కణ్ణు - ఆనుసంధించి, అడఙ్గిఱ్‌ఱిల్ - పూర్ణనుందరమైన, ఈదు-ఆసంపత్తు, ఈశన్-మాస్వామిది, ఎన్ఱు - అని యనుసంధించి, ఉళ్ళే - దానిలో, అడఙ్గుగ - అంతర్భవించుము

తా॥ ఉభయవిభూతులనియఁడి మహాసంపత్తులుగల నాసర్వేశ్వరుని మనమెట్లుగాఁబొందెదమని సంశోచించక ఆవిభూతిలోఁజేరిన తననుగూఁడ నాసర్వేశ్వరుని సంపత్తుగా ననుసంధింపమని. ౭

ఉళ్ళముఱై శెయల్* । ఉళ్ళవిమ్మూన్ఱైయుమ్*
ఉళ్ళిక్కెడుత్తు*ఇఱైవె । యుళ్ళిలొడుఙ్గే. ౮

అ॥ ఉళ్ళముమ్ - మనస్సు, ఉఱై - వాక్కు, శెయల్ - శరీరము, ఉళ్ళ - (జీవునికిగాను) ఏర్పడియున్న, ఇమ్మూన్ఱైయుమ్ - ఈమూడింటిని, ఉళ్ళి-(వీనిప్రయోజనమును) ఆలోచించి, కెడుత్తు - (వీనికివిషయాన్తరప్రావణ్యమును) భంగపరచి, ఇఱైయుళ్ళిల్, స్వామివిషయమందు, ఒడుఙ్గే - చేర్చుమా.

తా॥ సర్వేశ్వరుని నేసాధనములచేత నాశ్రయించెదమనినచో, ముందు సర్వేశ్వరునిచే నిర్వఁబడియున్న మనోవాక్కాయములను, సర్వేశ్వరుని ధ్యానముఁజేయుటకును గుణానుసఁ

ధానముఁచేయుటకును నైంకర్యముఁజేయుటకు నిచ్చినవానినిగా నెంచి వానిని నితరవ్యాపారముల నుండి మఱలించి వీనినే సాధనములుగాఁజేసికొని భగవంతుని నాశ్రయించమని. ౪

ఒడుఙ్గ వవన్గణ్ * । ఒడుఙ్గలు మెల్లామ్ *
విడుమ్ పిన్నుమా నైక్కు-* । విడుమ్మిన్ దెన్ఱే. ౫

అ॥ అవన్గణ్ అసర్వేశ్వరునియందు, ఒడుఙ్గ - ఇంద్రియములను జేర్చఁగా, ఒడుఙ్గలు మెల్లామ్-జ్ఞానసంకోచకరంబులైన యవిద్యాదులన్నియు, విడుమ్-విడిచిపోవును. పిన్నుమ్-తరువాత, అనైక్కు - శరీరము, విడుమిన్నిడు-ఆత్మనువిడుచుకాలమును, ఎన్ -ప్రతీక్షించుచునుండుమా.

తా॥ నైచెప్పిన ప్రకారము భగవంతునియందుఁదమ మనోవాక్కాయములను జేర్చినయెడల భగవన్నైంకర్య విరోధులన్నియు నశించును. తరువాత నీశరీరావసాన కాలమందు భగవత్ప్రాప్తి సిద్ధముగనుక నీశరీరావసానమును నిరీక్షించియుండుమాయని. ౫

‡‡ ఎణ్ణెరుక్కన్న లత్తు * । ఇణ్ణొరుళీతీల *
వణ్ణుగన్ నారణన్ * । తిణ్కழల్ శేరే. ౧౦

అ॥ ఎణ్ - సఙ్ఖ్యలను, నెరుక్కు - అతిక్రమించియున్నవియు, అన్నలత్తు-అట్టియానంద ముగలవియు, ఒణ్ - లేజోరూపములునైన, పొరుళ్ - గుణములనున్న, ఈతీల - అవధిలేని, వణ్ - సుందరంబులైన, పొరుళ్ - గుణములనున్నగల, నారణన్ - శ్రీమన్నారాయణుని యొక్క, తిణ్ - దృఢములైన, కழల్ - శ్రీపాదములను, శేర్ - ఆశ్రయించుమా.

తా॥ జ్ఞానానందస్వరూపులైన జీవాత్మలకును, అనంతములైన సకలకల్యాణగుణగణంబులకు నాశ్రయుండైన శ్రీమన్నారాయణుఁడే సమస్తులైన వారికిని నాశ్రయణీయుఁడుగాన, ఆత్మీతరులను నెల్లప్పుడు విడువకుండ రక్షించెడి స్వభావముగల యాశ్రీమన్నారాయణునియొక్క శ్రీపాదములు నాశ్రయించుమా యని—ఈపాశురముచే ద్వయమన్త్రమునొక్క అర్థమును సాయించిరి. ౧౦

‡‡ శేర్ త్తడమ్ * తెక్కు-రు । నూర్చ్చడగోవ్ * నొల్ *
శీర్ త్తొడై యాయిరత్తు * । ఓర్ త్త విప్పత్తే. ౧౧

అ॥ శేర్ - చేరియున్న, తడమ్ - నెరువుగల, తెక్ - అందమైన, కురుగూర్ - కురుకాపురిని వాసస్థానముగాఁగల, శడగోవ్ - నమ్మాళ్వార్లు, నొల్ - పాయించిన, శీర్-(సర్వేశ్వరుని) కల్యాణగుణములను, తొడై-గుచ్చియున్న, ఆయిరత్తు-వెయ్యిపాశురములలో, ఇప్పత్తు-ఈపది పాశురములు, ఓర్ త్త - ఆలోచించి సాయింపబడినవి.

తా॥ తటాకములచేనిండి సుందరమైయున్న, కురుకాపురియందు వేంచేసియున్న నమ్మాళ్వార్లు, భగవత్కల్యాణగుణ ప్రతిపాదకములైన యీపదిపాశురములను చేతనుల హితార్థమై సాయించిరి యని. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

3 - వ తిరువాయ్‌మొళి.

పత్తుడై యడియవర్ క్కెళియవన్ పిఱర్‌గళుక్కరియ
విత్తగన్ *మలర్ మగళ్విరుమ్బుమ్ నమరుమ్మెఱిగళ్*
మత్తుఱు కడై వెణ్ణెయ్ కళవిని లురవిడై యాప్పుణ్ణు*
ఎత్తిఱ మురలినో డిణైన్దిరున్దేగ్గియ వెళివే. ౧

అ॥ పత్తుడై - భక్తిగల, అడియవర్‌క్కు - దాసులకు, ఎళియవన్ - సులభుండును, పిఱర్‌గళుక్కు - భక్తిలేనివారికి, అరియ - (పొందుటకు) దుర్లభుండును, విత్తగన్ - ఆశ్చర్య భూతుండును, మలర్ మగళ్ - కమలవాసినియైనశ్రీదేవి, విరుమ్బుమ్ - ఆశించబడదగినవాడును, నెఱిగళ్ - పొందుటకు, అరుమ్ - దుర్లభుండునుసైన, నమ్‌అడిగళ్ - మనస్వామి, మత్తు - కవ్వము చే, ఉఱు - కష్టపడి, కడై - చిలికిన, వెణ్ణెయ్ - వెన్నయొక్క, కళవినిల్ - దొంగతనము నందు, ఉరవిడై - పశుస్థలమునందు, ఆప్పుణ్ణు - కట్టబడినవాడై, ఉరలినోడు - రోలుతో, ఇణైన్దిరున్దు - చేరియుండి, ఏగ్గియ - ఎక్కి-క్కిదుఃఖించిన, ఎళివు - సౌలభ్యము, ఎత్తిఱమ్ - ఏ మాశ్చర్యమో ?

తా॥ సర్వేశ్వరుని సేవించవలయునని యపేక్షగలవారికి సేవించుటకు సులభుండును, అట్టి యపేక్షలేనివారికి సేవించుటకశక్యుడునై, ఇట్టి యాశ్చర్యభూతుండై శ్రీమహాలక్ష్మీకిగూడ యాశ్రయింపబడదగినస్వభావముగల మనస్వామియైన సర్వేశ్వరుండు, యశోదాదేవి కష్టపడి చిలికి పెట్టిన వెన్నను దొంగతనముచేసెత్తి యారగింపఁగా, అప్పుడాయశోదాదేవి కోపగించి చిన్న త్రాడుతో రొమ్మును రోలుకుచేర్చికట్టఁగా నప్పుడొక్కిక్కిదుఃఖించిన సౌలభ్యమే మాశ్చర్యమో! యని ఆసౌలభ్యగుణమును నమ్మాళ్వార్లు అనుభవించి పరవశులైరి ౧

మూ:—ఎళివరు మియల్వినన్ నిళలై వరమ్బుల పలపిఱప్పాయ్*
ఒళివరు ముగ్గునలమ్ ముదలిల కేడిల వీడామ్*
తెళిదరు నిలై మెయ్య దొళిలిలన్ముగ్గువదు మిళైయోగ్*
అళివరు శురుళినో డగత్తనన్ పుఱత్తన నమెన్నే ౨

అ॥ ఇళైయోగ్ స్వామియైన సర్వేశ్వరుడు, అళివరుమ్ - చల్లనైన, ఆరుళినోడు-కృప చేత, అగత్తనగ్ - (భక్తులకు) లోపలనుండువాఁడై, పుఱత్తనగ్-(అనాత్మీతులకు) దూరముగా నుండువాఁడై, అమైన్దు - అమరియుండి, ముదలిల-ఆదిలేనటువంటిన్ని, కేడిల - నాశములేనటువంటిన్ని,ఒళివరుమ్-ప్రకాశించుచున్నటువంటిన్ని,ముగ్గునలమ్-కల్యాణగుణములన్నిటినిన్ని, వీడామ్ - మోక్షమనెడి, తెళి - జ్ఞానమును, తరు - ఇచ్చుచున్న, అదు - ఆ, నిలైమై-స్వభావమునున్న, ముగ్గువదుమ్ - ఇవియన్నిటిని, ఒళిలిలన్-సంపూర్ణముగాగలవాఁడునై, నిలై-స్థితియందు, వరమ్బుల - హద్దులేని, పలపిఱప్పాయ్-అనేకయవతారములుగలవాఁడునునై, ఎళివరుమ్ - సౌలభ్యమును, ఇయిల్వినగ్ - స్వభావముగాఁగలవాఁడునైయున్నాఁడు.

తా॥ అవతారాదులయందు ఉత్కర్షాపకర్షములనుఁజూడకుండ దేవమనుష్యపశ్వాదిజాతుల యందవతరించి యాశ్రితులకత్యంతసులభుఁడైన సర్వేశ్వరుఁడు, అయాయవతారములయందుఁగూడ

స్వతస్సిద్ధమైన కల్యాణగుణములను పూర్తిగాగలవాడై భక్తులకు తన సేవారూపమైన మోక్షము నిచ్చుచు వారికత్యంతసులభుండును అనాశ్రితులకు దుర్లభుండునైయున్నాడని. ౨

అమైవుడై యఱనెటి ముఱ్ఱువదు ముయర్వఱ వుయర్ న్దు*
అమైవుడై ముదల్ కెడ లొడివిడై యఱనిల మదువామ్*
అమైవుడై యమరరుమ్ యావై యుమ్ యావరుమ్ తానామ్*
అమైవుడై నారణ మాయ్‌మైయ్‌మై యఱిబవర్ యారే. ౩

అ॥ అమైవుడై - *వ్యవస్థగల, అఱనెటి - ధర్మమార్గములు, ముఱ్ఱువదుమ్ - అన్నిటిలో, ఉయర్వఱ - తనకంటెనతిశయములేక, ఉయర్ న్దు - ఉత్కృష్టమై, అమైవుడై - అమరియున్నటు వంటి, ముదల్ - సృష్టి, కెడల్ - సంహారము, ఇడైయొడివు - అవాంతరసంహారము, (వీనికి) అఱ - మిక్కిలి, నిలమదువామ్ - కారణభూతుడైయున్న, అమైవుడై - వ్యవస్థితులైన, అమరరుమ్ - బ్రహ్మాదిదేవతలనున్న, యావైయుమ్ - అచేతనములన్నిటినిన్ని, యావరుమ్ - చేతనులందరినిన్ని, తానామ్ - తనకుశరీరముగాదగలవాడై, అమైవుడై - విశ్వర్యపూర్తిగలవాడైయున్న, నారణ - శ్రీమన్నారాయణునియొక్క, మాయ్‌మైయ్‌మై - ఆశ్చర్యమైన యవతారరహస్యములను, అఱిబవర్ - తెలిసికొనెడివారు, యార్ - ఎవరు.

తా॥ ఉత్కృష్టమైన తపస్సుచేత సంపాదింపఁబడినవియు, ఇతరఫలము లన్నిటిలో మేలైనవియునైన సృష్టిసంహారాదిక్రియలకుకర్తలై సుప్రసిద్ధులైన బ్రహ్మరుద్రాదులకును, చేతనాచేతనములకును నాధారభూతుండై సంపూర్ణైశ్వర్యముగలవాడైయున్న శ్రీమన్నారాయణుని యొక్క యవతారరహస్యములను దెలిసికొనందగిన వారెవరున్నులేరని. ౩

యారుమోర్ నిలైమైయనైన వఱివరియు వెమ్బెరుమాన్*
యారుమోర్ నిలైమైయనైన వఱివెళియ వెమ్బెరుమాన్*
పేరుమో రాయిరమ్ పిఱపల వుడైయ వెమ్బెరుమాన్*
పేరుమో రురువము ముళదిల్లై యిలదిల్లై పిణక్కే. ౪

అ॥ యారుమ్ - (ప్రతికూలులు) ఎంతజ్ఞానవంతులైనను, ఓర్‌నిలమైయాన్ - (ఇట్టి) ఒకవిధమైనస్వభావముగలవాడు, ఎన-అని, అఱివరియ - తెలిసికొనుటకసాధ్యుడైన, ఎమ్బెరుమాన్ - నాస్వామియు, యారుమ్ - (భక్తులు) ఎంతజ్ఞానములేనివారైనను, ఓర్‌నిలైమైయాన్ - ఇట్టి ఒకవిధస్వభావముగలవాడు, ఎన-అని, అఱివెళియ-తెలిసికొనుటకునులభుడైన, ఎమ్బెరుమాన్ - నాస్వామియు, ఓరాయిరమ్-ఒకవెయ్యి, పేరుమ్-తిరునామములనున్న, పిఱ-తక్కిన, పల - అనేకదివ్యమంగళవిగ్రహములనున్ను, ఉడైయ - కలవాడైన, ఎమ్బెరుమాన్-నాస్వామియు నైనవానికి, ఓర్ పేరుమ్, ఒకతిరునామమున్ను, ఓరురువముమ్-ఒకవిగ్రహమున్ను, ఉళదిల్లై - ఉన్నదికాదు, ఇలదిల్లై - లేనిదికాదు, (అని యభక్తులకును భక్తులకును), పిణక్కు - వివాదముగలిగి యుండును.

---

* ధర్మమునకు వ్యవస్థయనగా-ఈ ధర్మము ఇదే ఫలమునిచ్చుననుట. జ్యోతిష్టోమ యాగము నకు స్వర్గమే ఫలమగును. అది మఱియొక ఫలమునివ్వదు.

తా॥ ఇట్టిసర్వేశ్వరుని, ఎట్టి జ్ఞానవంతులైనను ప్రతుకూలులైనచో దెలిసికొనఁజాలరు ; అనుకూలులెంత జ్ఞానహీనులైనను భక్తరక్షణార్థమై స్వీకరించిన లెక్కలేని దివ్యమంగళవిగ్రహములను తిరునామములనుగలవాఁడని సులభముగాఁ దెలిసికొనఁగలఁగు. ఇట్టి దివ్యమంగళవిగ్రహతిరునామాదులలోనొకటియైనను దమకుఁదెలియకఁబోవుటచే నొకరూపమున్ను ఒకనామమున్ను లేదని యభక్తులున్ను, తమకుఁదెలియుటచే యవియున్నవియని భక్తులున్ను వివాదపడుదురని— దెనుక పాట్టులో శ్రీమన్నారాయణుని యవతారరహస్యము లెట్టివారికిని దెలియదన్నచో నిక సెట్టుగాఁదెలుసుననఁగా, భక్తులకు సులభముగా దెలుసుననియును అభక్తులకెంత ప్రయత్నముఁ జేసినను దెలియఁదనియును సీపాట్టుకు ముఖ్యాంశము. ౪

పిణక్కఱ వఱువగై చ్చమయముమ్ నెఱియుళ్ళియురై త్త*
కణక్కఱునల త్తననన్దమిలాదియమ్బగవఱ్*
వణక్కుడై త్తవనెఱి వళినిన్ఱు పుఱనెఱికళై కట్టు*
ఉణక్కుమిన్ప్పశై యఱి వవనుడై యుణర్వుకొణ్డుణర్ న్దే. ౫

అ॥ అఱువగై - ఆరువిధములైన, శమయముమ్ - మతములకున్ను, పిణక్కు - వివాదము, అఱ - పోవునట్లు, నెఱి - ధర్మమార్గములను, ఉళ్ళి - ఆలోచించి, ఉరైత్త - సాయించిన, కణక్కఱు - సంఖ్యలేని, నలత్తనఱ్ - కల్యాణగుణములుగలవాఁడై, అన్దమిల్ - నాళములేని వాఁడై, ఆది - సర్వకారణుండై, అమ్ - దోషశూన్యుఁడైన, పగవఱ్ - శ్రీయఃపతినిగురించి, వణక్కుడై - నమ్రతగల, తవనెఱివళి - భక్తిమార్గమందు, నిన్ఱు - నిలిచి, పుఱనెఱి - బాహ్యవిషయములనెడి, కళై - దుష్టశాఖలను, కట్టు - ఛేదించి, అవనుడై - ఆసర్వేశ్వరుఁడుపదేశించిన, ఉణర్వుకొణ్డు - జ్ఞానమునుఁదీసికొని, ఉణర్ న్దు - (సర్వేశ్వరుని) సాక్షాత్కరించి, పశై - వాసనలు అఱ - పోవునట్లు, ఉణక్కుమిఱ్ - అదుష్టశాఖల నెండఁబెట్టుఁడి.

తా॥ ఇట్టి వివాదములో యథార్థమును నిర్ణయించువిధమెట్టిదనఁగా, ఆసర్వేశ్వరుఁడే కృష్ణావతారంబెత్తి దుర్మతములను ఖండించి వేదమే ప్రమాణమనియు తద్విరుద్ధములైనవి యప్రమాణంబులనియు, ఆవేదమందు జ్ఞానానందాది సనుస్తకల్యాణయుతుండైన తానే ప్రతిపాద్యుండనియు భగవద్గీతయందుఁజెప్పినాడుఁగనుక గ్రంథపాట్టులో భక్తులుచెప్పినదియే సత్యము. ఇట్లు తన నిర్హేతుక కృపచేత వేదార్థముల నెఱింగించిన సర్వేశ్వరునియందు భక్తిగలిగి వానిస్వరూపగుణవిభూత్యాదులను సాక్షాత్కరించి యితరమైన హేయవిషయములయందు సవాసనముగా సంగమును విడువుండి యని. ౫

ఉణర్ న్దుణర్ న్ది ఱ్ఱన్దగన్ఱయర్ న్దురు పియన్దవిన్నిలై మై*
ఉణర్ న్దుణర్ న్దుణరిలుమిలై నిలై యుణర్వరి దుయిర్ గాళ్*
ఉణర్ న్దుణర్ న్దురై త్తురై త్తరి యయ నరనెన్ను మివరై*
ఉణర్ న్దుణర్ న్దురై త్తురై తి లైక్కుమిన్ మనప్పట్టదొన్ఱే. ౬

అ॥ ఉణర్ న్దుణర్ న్దు - నిత్యజ్ఞానముకలదై, ఇన్ఱిన్దు - క్రిందవ్యాపించి, అగన్ఱు - పక్కలను వ్యాపించి, ఉయర్ న్దు - పైనవ్యాపించి, ఉరు - అచేతనములకంటె, వియన్ద - విలక్షణమైయున్న, ఇన్నిలై మై - ఈజీవాత్మస్వభావమును, ఉణర్ న్దు - (శాస్త్రములయొక్కవిచారచేత) తెలిసికొని,

ఉణర్‌న్దు - (వానియొక్క మననముచేత) తెలిసికొని, ఉణరిలుమ్-(యోగాభ్యాసముచేత) సాక్షాత్కరించినను, ఇవైయినైత్-సర్వేశ్వరునిస్వభావమును, ఉణర్వరిదు-తెలిసికొనుటకళక్యము, ఉయిర్‌గాళ్ - చేతనులారా! అరి - విష్ణువు, అయన్ - బ్రహ్మ, అరన్ - రుద్రుడు, ఎన్నుమ్ - అనెడి, ఇవరై - వీరిని, ఉణర్‌న్దుణర్‌న్దు - పలువిధమునాలోచించి, ఉరైత్తుఉరైత్తు- ప్రమాణములనుబలుమారుఁజెప్పి, మనప్పట్టదొన్ఱు - మనస్సులో ఈశ్వరుఁడనిదోఁచిన ఒకవస్తువును, ఉణర్‌న్దుణర్‌న్దు - పలుమారుధ్యానించి, ఉరైత్తుఉరైత్తు - వాని మంత్రములను బలుమారుజెప్పి, ఇరైఞ్చుమిన్ - ఆశ్రయించుఁడి.

తా॥ ఎల్లప్పుడు జ్ఞానముగలవాఁడై తనజ్ఞానముచేతనంతట వ్యాపించువాఁడై, అచేతనముల కంటె విలక్షణుఁడైన జీవాత్మయొక్క స్వరూపమును శ్రవణమనననిదిధ్యాసనములచేఁ దెలిసికొనినను ఆశ్రితార్థమై దేవమనుష్యాది రూపములనెత్తిన సర్వేశ్వరుని తెలిసికొనుటకు శక్యంబుగాదు. వానిని తెలిసికొనేయుపాయంబేమనఁగా, హరిహరబ్రహ్మలయొక్క స్వరూప స్వభావంబులనున్ను వానిని బ్రతిపాదించెడి శాస్త్రములనున్ను బలుమారాలోచించినయెడల శ్రియఃపతియే సర్వేశ్వరుఁడనిదోఁచఁబడును. అట్టి శ్రియఃపతిని మనోవాక్కాయములచే నాశ్రయించుఁడని. ౬

ఒన్ఱైన ప్పలవైన వటివరుమ్ వడివినుళ్ నిన్ఱ*
నన్ఱొళిల్ నారణన్ నాన్‌ముగనరనైన్ఱు మివరై *
ఒన్ఱ నుమ్మినత్తువై త్తుళ్ళి నుమ్మిరుపశై యఱుత్తు*
నన్ఱైన నలమ్‌శెయ్‌వ దవనిడై నమ్ముడై నాళే. ౭

అ॥ ఒన్ఱైన - ఒకడనియు, పలవైన - అనేకులనియు, అటివరుమ్ - తెలిసికొనుట కళక్యమయిన, వడివినుళ్ - శరీరములయందు, నిన్ఱ - నివసించియున్న, నన్ఱ - శ్రేష్ఠమయిన, ఎళిల్ - కాన్తిగల, నారణన్ - శ్రీమన్నారాయణుండు, నాన్ముగన్-బ్రహ్మ, అరన్ - రుద్రుడు, ఎన్నుమ్-అనెడి, ఇవరై-వీరలను, ఒన్ఱ - పక్షపాతములేక, నుమ్మినత్తుమీమానస్సులయందు, ఉళ్ళి-ఆలోచించి, నుమ్మిరుపశై - మీకు బ్రహ్మరుద్రులయిన యిరువరులయందుఁగలిగిన ఈశ్వరత్వ బుద్ధిని, అఱుత్తు - ఛేధించి, ఆవనిడై - ఆశ్రీమన్నారాయణునియందు, నమ్ముడై - మనయొక్క, నాళ్ - ఆయుస్సుయందు, నన్ఱైన - చక్కఁగా, నలమ్ - స్నేహము, శెయ్‌వదు - చేయఁదగినది.

తా॥ బ్రహ్మ విష్ణు రుద్రులు ముగ్గురుకిని యంతరాత్మయొక్కఁడా? లేక ముగ్గురాయని యాలోచించి నిర్ణయించుట సాధారణముగానశక్యంబుగాన, సేవించిన మాత్రములోనే పరత్వమును దెలుపుఁడు జేసెడి గొప్పతేజస్సుగల శ్రీమన్నారాయణుని యొక్కయు, బ్రహ్మరుద్రుల యొక్కయు స్వరూపస్వభావములను శ్రవణమనననిధ్యాసనములచే నిష్పక్షపాతియై చక్కఁగా నాలోచించినచో శ్రియఃపతికే పరత్వముఁదోచును, పిదప బ్రహ్మరుద్రులయందు పరత్వబుద్ధిని విడిచి మన యావజ్జీవమున్ను ఇతర ప్రయోజనముల నపేక్షించక యాశ్రీమన్నారాయణునికే కైంకర్యముఁ జేయవలయునని. ౭

నాళునిన్ఱిడు నమపశై మై యఞ్ఞొడువినై యుడనే
మాళుమ్*ఓర్ కుఱై విల్లై మననగ మలమఱక్ కుఱువి*

నాళునమ్ తిరువుడై యడిగళ్ దమ్ నలఙ్గుల్వణఙ్గి*
మాళుమోరిడత్తిలుమ్ వణఙ్గుడు మాళ్వదు వలమే. ౮

ఆ॥ మననగమ్ - మనస్సునందలి, మలమ్ - దోషములు, అఱ - పోవునటుల, కళువి - కడిగి, నాళుమ్-ప్రతిదినమందున్ను, తిరువుడై - శ్రీమంతుడైన, నమ్ముడిగళ్ - మనస్వామియొక్క, నలమ్ - భోగ్యమైన, కళల్-తిరువడికళ్లను, వణఙ్గి - ఆశ్రయించినయొడల, నాళుమ్-ప్రతిదినమందున్ను, నిన్ఱు-విడువకుండనిలిచి, అడుమ్ - భాధించుచున్న, నమ-మనయొక్క, పఱి మై - అనాదియైన, అమ్‌కొడువినై - అత్యంతక్రూరపాపములు, ఉడనే-ఆశ్రయించినప్పుడే, మాళుమ్ - నశించును, ఓర్‌కుఱైవిల్లై-ఒక్కతక్కువయున్నుగలుగదు. మాళుమోరిడత్తిలుమ్ - శరీరావసానకాలమందును, వణఙ్గుడు-నమ్రతతో, మాళ్వదు - శరీరమునువిడుచుట, నలమ్ - శ్రేష్ఠము.

తా॥ ఇతర దేవతలయందుఁ బరతత్వశంకనువదలి లక్ష్మీభర్తయొక్క శ్రీపాదముల నాశ్రయించినయొడల, వారా శ్రయించినకాలమందే చిరకాలమునుండి జేసియున్న భగవత్కైంకర్య విరోధులైన మనపాపములన్ని నశించును. అటుపైన నేకొరతయులేక మన యిష్టానుసారముగా భగవంతుని యనుభవింపవచ్చును. జీవితకాలమందా శ్రియఃపతిని యాశ్రయించకఁబోయినను, మరణకాలమందైనను సర్వేశ్వరుని యాశ్రయించినయెడల యిదియేసకలము నిచ్చునని. ౮

వలత్తనఙ్ తిరిపురమెరి త్తవ నిడమ్బొఱి త్తున్ది
త్తలత్తు*ఎఱిదిశై ముగన్బడై త్త నల్లులగమున్తానుమ్
పులవ్వడ*ప్పిన్ను న్తన్నులగ త్తి లగత్తనన్ తానే
శ్శొలప్పుగిల్*ఇవైపిన్నుమ్ వయిఱ్ఱుళ వివైయవఙ్ తుయక్కే. ౯

ఆ॥ ఎఱి - వృద్ధిఁబొందుచున్న, తిశైముగఙ్ - బ్రహ్మ, పడైత్త - సృష్టిఁచిన. నల్ - విలక్షణమైన, ఉలగముమ్ - లోకమున్ను, తానుమ్ - ఆబ్రహ్మయున్ను, తున్ది త్తలత్తు - శ్రీనాభియందు, ఇడమ్‌పెఱ-(విశాలముగా) ఉన్నాడు. తిరిపురమ్-త్రిపురములను, ఎరి త్తవఙ్ - దహించిన రుద్రుఁడు, వలత్తనఙ్ - (ఈశ్రియఃపతియొక్క) దక్షిణభాగమందున్నాఁడు. పిన్నుమ్ - మఱియును - పులప్పడ, భక్తులకునేవసాయించుటకు, తానే - స్వయముగా, తన్నులగ త్తిల్ - తనదైన యీలోకమందు. అగత్తనఙ్ - అవతరించియున్నాఁడు. శొలప్పుగిల్ - వీనిని చెప్పుట కారంభించినయెడల, ఇవై - ఈగుణములు, పిన్నుమ్ - మఱిన్ని, వయిఱ్ఱుళ-లోలోపునసే యుండును. ఇవై - ఇవి, అవఙ్ - ఆసర్వేశ్వరునియొక్క, తుయక్కు-మోహనవ్యాపారము.

తా॥బ్రహ్మయొక్కయు, వీనిచే సృజింపఁబడిన లోకములయొక్కయు, రుద్రునియొక్కయు స్వరూపస్థిత్యాదుల కాధారభూతుండై, మఱియును భక్తులయందలి కృపచే వీరికి సేవసాయించెడి నిమిత్తమై యీలోకములయందవతారముల నెత్తినవాఁడైన సర్వేశ్వరుని కల్యాణగుణములు లెక్కింపనలవిగానివిగాన ఎంత చెప్పినను తరగవు. ఇట్టి కల్యాణగుణముల భక్తులెరుంగఁ గుండుటకుఁగారణము, ఈ సర్వేశ్వరుని మాయయేయని. ౯

తుయక్క-ఱుమదియిల్ నన్‌జ్ఞానత్తు శమరర్‌కై త్తుయక్కుమ్*
మయక్కుడై మాయైగళ్ వానిలుమ్‌పెరియనవల్లన్*
పుయఱ్కరు నిఱత్తన పెరునిలప్పుడన్ద నల్లడిప్పోదు*
అయర్‌ప్పిలన్ అలర్‌ఱువన్ తళువువన్ వణఙ్గువనమర్‌న్దే. ౧౦

అ॥ తుయక్కు - సంశయము, అఱ - లేని. మదియిల్-మనస్సునందుఁబుట్టిన, నల్-శ్రేష్ఠమైన, ఞానత్తుళ్-జ్ఞానముగల, అమరరై-దేవతలను, తుయక్కుమ్-కలతఁజెందినవారినిగాఁజేసెడి, మయక్కుడై-భ్రమింపఁజేయుశక్తిగల, మాయైగళ్-మాయలను, వానిలుమ్-ఆకసముకంటె, పెరియనవల్లన్ - పెద్దవిగాఁజేయువాఁడును, పుయల్-నల్లనిమేఘమువంటి, కరునిఱత్తన - నల్లనితిరుమేనుగలవాఁడునైన, శ్రియఃపతియొక్క, పెరు-విశాలమై, నలమ్-భూమిని, కడన్ద-కొలిచిన, నల్-విలక్షణమైన, అడిప్పోదు - పాదపద్మములను, అమర్‌న్దు-ఆమరియుండి, అయర్‌ప్పిలన్ - మరుపులేనివాఁడనై, అలర్‌ఱువన్ - పలికెదను, తళువువన్ - కొగలించుకొనెదను, వణఙ్గువన్ - నమస్కరించెదను.

తా॥ మనస్సునందెట్టి సంశయాదులును లేక దివ్యజ్ఞానవంతులైన బ్రహ్మాదిదేవతలనుగూడ మోహింపఁజేసెడి మాయగలవాఁడును, నీలమేఘకాంతిగలవాఁడునైన శ్రియఃపతియొక్క సమస్తలోకములనున్ను కొలిచినట్టి పద్మమునుబోలిన శ్రీపాదముల ననన్యప్రయోజనుఁడనై మనోవాక్కాయములచే నాశ్రయించెదనని. ౧౦

అమరర్‌గళ్ తొళుదెళ వలైకడల్ కడైన్దవనైన్*
అమర్‌పొళిల్ వళఙ్కురుగూర్ చ్చడగోపన్ కుఱైవిల్‌గళ్*
అమర్‌శువై యాయిర త్తవఱ్ఱినుళివై పత్తుమ్ వల్లార్*
అమరరోడు యర్‌విల్‌చ్చెన్ఱవర్ తమ్‌విఱవి యఱ్ఱిదే. ౧౧

తా॥ అమరర్‌గళ్ - దేవతలు, తొళుదెళ - ఆశ్రయించి శ్రేమపడునట్లు, అలైకడల్-అలలుగొట్టుచున్న సముద్రమును, కడైన్దవన్-చిలికిన సర్వేశ్వరుని యుద్దేశించిఁజేప్పిన, అమర్-ఒప్పుచున్న, పొళిల్-తోటలసమృద్ధిగల, కురుగూర్-తిరునగరియందు వేంచేసియున్న, శడగోపన్ - నమ్మళ్వార్లయొక్క, కుఱైవిల్‌గళ్ - వాచికకైంకర్యమైన, శువై - శబ్దార్థ రసములు, అమర్ - అమరియున్న, ఆయిర త్తవఱ్ఱినుళ్, వెయ్యిపాశురములుగల నీప్రబన్ధమందు, ఇవై పత్తుమ్, ఈపదిపాశురములనున్ను, వల్లార్ - అభ్యసించినవారు, అమరరోడు - నిత్యసూరులతోటి, ఉయర్‌విల్-ఉన్నతమైన మోక్షమందు, శెన్ఱు - వెళ్ళి, తమ్‌పిఱవి-తమసంసారరూపమైన - ఆమ్‌శై - క్రూరబంధమును, అఱువర్ - తెంపుకొనుదురు.

తా॥ బ్రహ్మాదిదేవతలయొక్క శ్రేమార్థమై పాలసముద్రమును చిలికినట్టి శ్రియఃపతినిగూర్చి సమస్తవిభవములుగల కురుకాపురవానులైన నమ్మళ్వార్లుసాయించిన మధురమైన తిరువాయ్‌మొళియందలి నీపదిపాశురముల ననుసంధించునారు నిత్యసూరులతోఁగూడ మోక్షమునొంది క్రూరమైన సంసారబంధమును వదలుదురని. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

౮ - వ తిరువాయ్‌మొళి.

ఆవతారిక.—మొదటి తిరువాయ్‌మొళిలో, శ్రీయఃపతియే పరాత్పరుఁడని సాయించిరి రెండవ తిరువాయ్‌మొళిలో, ఆశ్రీయఃపతియందే భక్తిఁజేయవలయునని సాయించిరి, మూడవ తిరువాయ్‌మొళిలో, అట్టిపరాత్పరుఁడు భక్తులకు మిక్కిలి సులభుండని సాయించిరి. ఈతిరువాయ్‌మొళిలో, ఆశ్రీయఃపతి నెడఁబాసియుండలేఁ విరహావస్థనొంది తనకొక రాట్టివల్ల దలంచి తనకంటికగుపడినపక్షులను, ఇవి నామాటల నెఱుఁగవని యాలోచించక, నాకోరికను శ్రీయఃపతివద్ద విన్నపింపుమని పంపించుచున్నారు.

అఞ్ఞాయ్ మడనారాయ్ యళియత్తాయ్*నీయుమ్‌నిన్
అఞ్ఞాయ్ శేవలుమాయ్ యావా వెన్నైనక్కరుళి*
వెఞ్ఞాప్పుళ్ళుయర్ త్తార్క్కు నిన్దుతూదాయ్ చ్చెన్ఱక్కాల్*
వఞ్చిత్తాయి లవనై క్కిల్ వైప్పుణ్డా లెన్ శెయ్యుమో. ౧

అ॥ అళియత్తాయ్ - కనికరించుస్వభావముగల, అమ్మిత్తాయ - అందమైన యెక్కలుగల. మడనారాయ్ - విధేయమైన ఓసారసపక్షీ ! నీయుమ్ - నీవును, నిన్ - నీయొక్క, అమ్మిత్తాయ - అందమయిన యెక్కలుగలఁ, శేవలుమాయ్ - మొగపక్షీయును, ఆవావెన్ను-అయ్యో యాయని, ఎనక్కు - మావిషయమై, అరుళి - కృపఁజేసి, వెమ్మిత్తాయ - క్రూరమైన యెక్కలుగల, పుళ్ - గరుడపక్షీని, ఉయర్ త్తార్క్కు - ధ్వజముగానెత్తిన శ్రీయఃపతివద్ద, ఎన్ - నాయొక్క, విడుతూదాయ్-విడిచెడిదూతవై, శెన్ఱక్కాల్ - పోయినయెడల, వఞ్చిత్తాయిల్-మాటలాడక పోవుటయనెడి క్రూరమైనచెఱియందు, అవన్ - ఆ సర్వేశ్వరుండు, వైక్కిల్-ఉంచినయెడల, వైప్పుణ్డాల్ - ఉంచబడియున్నచో, ఎన్ శెయ్యుమ్ - ఏమిభాదనుజేసును.

తా॥ తలంచినప్పుఁడెల్ల తలంచినచోటునకుఁబోవుటకు సాధనమైన యెక్కలుగల విధేయమయిన ఓసారసపక్షీ ! నాదుఃఖమునుజూచి సహింపని నీవు నావిషయమై దయఁజేసి, ఆశ్రిత దుఃఖములను బోఁగొట్టెడి గరుడపక్షిని ధ్వజముగాఁగల సర్వేశ్వరునివద్ద వెళ్ళి నాబాధను జెప్పుము. అప్పుఁడాసర్వేశ్వరుఁడు నీమాటనువినక అవమానముఁజేసినయెడల నంతయవమానమును నాకొఱకై సహింపరాదాయని. ౧

ఎన్ శెయ్యా మరైక్కణ్ పెరుమానార్క్కు క్కూదాయ్*
ఎన్ శెయ్యుమురై త్తక్కా లినక్కుయిల్ గాళ్ నీరలిరే*
మున్ శెయ్ద ముప్పువినై యాల్ తిరువడిక్కీళ్ క్కుఱ్ఱేవల్*
మున్ శెయ్య ముయలాదే నగల్వదువో విదియినమే. ౨

అ॥ ఇనక్కుయిల్ గాళ్ - సుంపుగానున్న ఓకోకిలములారా ! నీరలిరే - మీరుగదా ? ఎన్ - నాయొక్క, శెయ్య-ఎట్టివైన, తామరైక్కణ్ - తామరపుష్పమువంటి నేత్రములుగల, పెరుమానార్క్కు - స్వామికి, ఎన్‌తూదాయ్-నాదూతవై (వెళ్ళి), ఉరై త్తక్కాల్-చెప్పిన

యెడల, ఎక్ శెయ్యుమ్ - ఏమిచెరుపగును, ముక్ శెయ్‌ద - మునుపుచేసిన, ముళ్ళివినైయాల్ - పూర్ణపాపములచేత, తిరువడిక్కీళ్ - శ్రీపాదములయందు, కుఱ్ఱేవల్ - కైంకర్యము, శెయ్య - చేయుటకు, మున్ - మునుపు, ముయలాదే-యత్నముఁజేయక, ఇని - ఇప్పుడును, ఆగత్‌వదువో విది-దూరముగానుండుటయే యోర్పడినదా ?

తా॥ ఓకోకిలపక్షులారా ! మీరు మాయందు మిక్కిలి కనికరముఁగలవారుగదా ? తన యొక్క నేత్రసౌందర్యమును గనుపరచి నన్ను వశపరచుకొనిన సర్వేశ్వరునిపద్ద నాదూతయైవెళ్లి నామాట నిదియని జెప్పినయెడల మీకేమయినా తప్పుగుచ్చునా ? రాదు ; గనుక మీరువెళ్లి, పూర్వ జన్మపాపముచేత మీశ్రీపాదములయందుఁ గైంకర్యముఁ జేయుట కేమియుసాధనములేని నేనీకనుగూఁడ నిట్లుఁ బోవలసినదేనా యని చెప్పుండని. ౭

విదియినాల్ పెడై మణక్కుమ్ మెన్నడై య వన్నజ్గాళ్*
మదియినాల్ కుఱళ్ మాణా యులగిరన్ద కళ్వర్క్కు*
మదియి లేక్ వల్వినై యే మాళాదో వెన్ఱు*ఒరు త్తి
మదియెల్లాముళ్ కలజ్గి మయజ్గుమా లెన్నిరే. 3

ఆ॥ విదియినాల్ - భాగ్యముచేత, పెడై - ఆడపక్షితో, మణక్కుమ్ - కూడియున్న, మెన్నడైయ - మందగమనముగల, అన్నజ్గాళ్ - హంసపక్షులారా ! మదియినాల్-బుద్ధిచేత, కుఱళ్‌మాణాయ్ - పొట్టియయినబ్రహ్మచారియై, ఉలగు - లోకములను, ఇరన్ద-యాచించిన, కళ్వర్-కపటియైన సర్వేశ్వరునిఁగురించి, మదియిలేక్-బుద్ధిలేనినాయొక్క, వల్వినైయేయో-క్రూరమైనపాపమా, మాళాదెన్ఱు-నశింపదని, ఒరుత్తి - ఓకతె, మదియెల్లాముళ్-బుద్ధియంతయు, ఉళ్‌కలజ్గి - లోపలఁగలతనొంది, మయజ్గుమ్ - మోహించియుండును ; ఎన్నిరే-అనిచెప్పుండు.

తా॥ పుణ్యవిశేషములఁజేత దమ యాడపక్షితోఁ జేరియున్న హంసపక్షులారా ! మీరు సర్వేశ్వరునివద్దికివెళ్లి, మీరు వామనావతారమెత్తి లోకములను స్వాధీనపరచుకొనిన మీదివ్య చేష్టితములకు వశబడినయొకతె, ఎంతకాలమనుభవించినను నశింపని నాపాపముబోయి నేను భగవత్కైంకర్యముల నెప్పుడుఁజేసెదనని మోహముఁ జెందియున్నదని చెప్పుండని. ౩

ఎన్నిర్ తై కణ్డిరజ్గి యిదుతగా దెన్నాద*
ఎన్నిలముగిలవ్ణ్ణర్ క్కెఱ్ శొల్లి యాఱ్ శొల్లుగేనో*
నన్నిర్ తైయినియవర్ గణ్ తజ్గాదె న్ఱొరువాయ్-చ్చొల్*
నన్నిల మగన్ఱిల్ గాళ్ నల్ గుదిరో నల్ గీరో. ౮

ఆ॥ ఎన్నిర్ తై - నాస్వభావమును, కణ్డు - తెలిసికొని, ఇరజ్గి - కృపఁజేసి, ఇదుతగా దెన్నాద - (ఈమెకు) ఈయవస్థ తగదనితలవని, ఎక్ - నాయొక్క, నీలముగిల్ వణ్ణర్క్కు - కాలమేఘవర్ణముగల సర్వేశ్వరునికి, యాఱ్ నేను, ఎఱ్ శొల్లి - ఏపాశురమునుజెప్పి, శొల్లుగేనో - మాటలాడుదును, నల్ - మంచి, నీర్ తై - ప్రాణము, ఇని - ఇంకమీఁద, అవర్ గణ్ -

వారివద్ద, తఱ్ఱాదెన్ఱు - నిలవదని, ఒరువాయ్‌చ్చొల్ - ఒక్కమాటను, నల్ నీల-మంచినీలవర్ణముఁ గల, మగన్దిల్ గాళ్-క్రాఞ్చపక్షులారా ! నల్‌గుదిరో - చెప్పెదరా, నల్‌గీరో - చెప్పరా.

తా॥ తనకెడఁబాసినయెడల జీవించనని నాస్వభావము కెఱఁగి దయఁజేసి, ఈమెకిట్టి విరహావస్థ తగదనియెంచని నీలమేఘవర్ణుడైన మాస్వామికి నేనేమి చెప్పెదను ; అయినను, ఓ క్రాంచ పక్షులారా ! ఇఁగ నీపెయొక్క ప్రాణము నిలవదనియెడి యొకపలుకు నా సరేశ్వరునికిఁ జెప్పరాయని,

నల్‌గిత్తాఁ కాత్తళిక్కు మ్మొళిలేళుమ్ విన్నై యేత్తోక్ *
నల్‌గత్తానాగాదో నారణనై కణ్ణక్కాల్ *
మల్‌గునీర్ ప్పునల్‌పడప్పై యిరై తేర్ వణ్ శిఱుకురుగే*
మల్‌గునీర్‌క్కణ్ణోర్ వాళగజ్‌కొండరుళాయే. ౪

అ॥ పాళిలేళుమ్ - ఏడులోకములనున్న, తాఁక్ - తానే, నల్‌గి - ప్రీతిఁజేసి, కాత్తు - అనిష్టములనుబోఁగొట్టి, అళిక్కుమ్ - ఇష్టములిచ్చెడి, నారణనై - శ్రీయఃపతిని, కణ్ణక్కాల్ - చూచినయెడల, విన్నైయేత్తోయో - పాపియైన నన్నునైనా, తాఁక్ - తాను, నల్‌గలాగాదు-ప్రీతింజెందఁగూడదు (అని అతనికిఁ జెప్పి), మల్‌గు-ప్రవహించుచున్న, నీర్ పునల్-జలప్రదేశములయందున్న, పడప్పై - తోటలయందు, ఇరై - ఆహారమును, తేర్-వెతుకుచున్న, వణ్ - సుందరమైన, శిఱుకురుగే - ఓచిన్నపిరుకోడీ ! మల్‌గు - ప్రవహించుచున్న, నీర్ - బాష్పముగల, కణ్ణోర్-కన్నులుగలనాకు, ఓర్ వాళగమ్-ఒకమాటను, కొండు - తీసికొనివచ్చి, అరుళాయ్ - కృపఁజేయుమా,

తా॥ ఉదకముచే నిండియున్న ప్రదేశమందలి తోటలయందు నాహారమును వెతకెడి ఓ నీరుకోడీ ! సర్వజీవులయొక్క సమస్తాపరాధములను సహించి వారి యనిష్టములనుబోగొట్టి రక్షించెడి పరమదయాపరుండైన శ్రీమన్నారాయణుని నీవు చూచినయెడల, అతనితో, పాపియైన, నాయపరాధమును క్షమించరాదాయనిచెప్పి యీమాటకు నతడిచ్చుబదులుమాటను నీవు నాతోఁ జెప్పవలయునని.

అరుళాద నీరరుళి యవరావి తువరాముఁ *
అరుళాప్పట్టుడవీ రవర్ వీది యొరునాళ్నుమ్ *
అరుళాళియమ్మానై కణ్ణక్కాలిదు శొల్లి *
అరుళాళివరివణ్డే యామురు మెఞ్‌పిత్తోమే. ౬

అ॥ అళి - గుండ్రమైన, వరివణ్డే - గీతలుగల ఓతుమ్మెదా ! అరుళాళి-దయఁగల చక్రముఁగల, అమ్మానై - స్వామిని, కణ్ణక్కాల్-చూచినయెడల, అరుళాద-(వారియందు) దయలేని, నీర్-మీరు, అరుళి-దయఁజేసి, అవర్ - ఆయాళ్వార్లయొక్క, అవి-ప్రాణము, తువరాముఁ- పోవుటకుముందే, అరుళాళి - దయాసముద్రుఁడైన, పుళ్-(మీకు వాహనమైన) గరుత్మంతుని, అవర్ వీది - ఆయాళ్వారున్న వీథియందు, ఒరునాళ్-ఒకరోజైనను, కడవీరెన్ఱు -

నడపీఁతురని, ఇదుశొల్లి - ఈమాటనుజెప్పి, ఆరుళ్ - కనికరింపుము. యామునై - మేమున్ను, ఎఁపిళైత్తోమ్ - ఏమిశిక్షఁజేసితిమి.

తా॥ ఓనుందరమైన తుమ్మెదా! నీవుచెల్లి ఆయఁగ్రహ్వార్లసెడి నాయకినిజూచుటకు మీకిష్టములేకపోయినను మీదయకుఁదక్కువరాకుండ నీనాయకియందుఁగృపఁజేసి యామె జీవితకాలమందే దయావంతుఁడైన గరుత్మంతునిమీద నెక్కి యాశ్రితసంరక్షణార్థముగా నెచ్చటికైనా వేంచేయునప్పుడు ఆగరుత్మంతుని నొకదినమైన నీయాగ్రహ్వారున్నవీథికి నడపింతురుగాక యని శ్రీయఃపతికి విన్నవించుము. ఆమాటను విననియెడల, చరమదయఁగలచక్రమును ధరించి సకలజీవులను రక్షించెడి మీవిషయమైయట్టి యపరాధము మేమేమి చేసితిమని నేనుజెప్పినటుల జెప్పుమాయని.

ఎన్బిళైక్కొప్పదుపోల పనివాడై యీర్గిన్ఱ*
ఎఁపిళైయే నినైన్దరుళి యరుళాద తిరుమాలార్క్కు*
ఎఁపిళైత్తాళ్ తిరువడియిణ తగవినుక్కు నోరువాయ్చ్చొల్*
ఎన్బిళైక్కుమిళఱ్ఱిలియే యాళ్వళర్ త్త నీయలైయే. ౭

అ॥ ఎన్బిళైక్కుమ్ - ఎముకనువొరిసెడి, ఇళఱ్ఱిలియే - ఓబాలచిలుకా! యాన్వళర్ త్తనీయలైయే - నేనుపెంచిన నీవేగదా? ఎన్బు-ఎముకలలో, ఇళై-దారమును, కొప్పదుపోల - గ్రుచ్చునటుల, పనివాడై - చల్లనిగాలి, ఈర్గిన్ఱ-బద్దలుచేయుచున్నది, (ఇంతలో) ఎన్బిళైయే-నాతప్పనే, నినైన్దరుళి-తలంచి, అరుళాద-(నాయందు) కనికరించని, తిరుమాలార్క్కు-శ్రీయఃపతికి, తిరువడియిణ-స్వామియైనమీయొక్క, తగవినుక్కు-కృపకు, ఎఁపిళైత్తాశ్నై - ఏమితప్పుఁజేసినదని, ఒరువాయ్ - ఒకమాట, శొల్ - చెప్పుమా.

తా॥ నాచేతఁబోషింపఁబడినదానవైనను ఇట్టి నావిరహదశయందు నాయెముకలు చూర్ణమగునట్లు బాధించుచున్న ఓ బాలచిలుకా! చల్లనిగాలియును నాయెముకలో దారమును గ్రుచ్చినట్లు బాధించుచున్నదిగాన నిప్పుడు నాతప్పులనే యెంచుము కనికరించని శ్రీయఃపతిని గూర్చి చరమదయాశాలివియైన నీయొక్కదయకు విషయముకానియపరాధము ఈయాగ్రహ్వార్లసెడి నాయకి యేమిచేసినదని ఈయొకమాట నడిగి తెలిసికొనుమా యని,

నీయలైయే శిఱువూవాయ్ నెడుమాలార్క్కున్తూదాయ్*
నోయెనదు నువలెన్న నువలాదే యిరున్దోర్న్దాయ్*
శాయలొడు మణిమామై తళర్న్దేన్నాన్*ఇనియునదు
వాయలగిలిన్నడిశి లైవ్వాళై నాడాయే. ౮

అ॥ శిఱువూవాయ్-పిచ్చిన్నచిలుకా! నెడుమాలార్క్కు-ఆశ్రితవ్యామోహముగల సర్వేశ్వరునివద్ద, ఎన్తూదాయ్-నాదూతవైవెళ్లి, ఎనదు-నాయొక్క, నోయ్-విరహబాధను, నువలెన్న-చెప్పుమంటె, నువలాదే-చెప్పకుండ. ఇరున్దోర్న్దాయ్ - ఉండివుంటివి, నీయలైయే-నీవేగదా? నాన్-నేను, శాయలొడు - కాన్తితోఁగూడ, మణి-శ్లాఘ్యమైన, మామై - సౌందర్యమును,

తళర్‌వ్దేఱ్ - పోఁగొట్టుకుంటిని ఇని - ఇఁకను, ఉనదు - నీయొక్క, వాయలగిల్ - నోటిలో, ఇఱ్ - మధురమైన, అడిశిల్-ప్రసాదమును, వైప్పారై - పెట్టువారిని, నాడాయ్ - వెతుకు కొనుమా.

తా॥ ఓచిలుకా! నీచిన్నతనముచేత సర్వేశ్వరుని వద్దకుఁబోయి నాబాధను చెప్పుమంచు చెప్పక ఊరక యుంటివిగదా. ఇఁక నాశరీరము శిథిలమైనది ఇంక నాప్రాణముఁబోయినచో నీ కన్నముఁబెట్టువారిని వెతుకుకొనుమాయని. ౯

నాడాద మలర్ నాడి నాడోఱుమ్ నారణన్ఱక్*
వాడాద మలరడిక్కీళ్ వైక్కవే వగుక్కిన్ఱ*
వీడాడి వీఴ్ నీరుత్తల్ వినైయుఱ్ఱ వెఱ్ఱుశెయ్‌వదో*
ఊడాడు పనివాడా యురైత్తిరాయెనదుడలే. ౯

అ॥ ఊడు(శ్రీయఃపతికినినాకును) నడుమ, ఆడు-తిరుగుచున్న, పనివాడాయ్-ఓచిల్లనిగాలీ! నాడాద - వెతుకుటకశక్యములైన, మలర్ - పుష్పములను, నాడి-వెతకి, నాడోఱుమ్ - ప్రతి దినమును, నారణన్ఱక్ - శ్రీయఃపతియొక్క, వాడాదమలర్-వాడనిపుష్పమువంటి, ఆడిక్కీళ్ - శ్రీపాదములయందు, వైక్కవే - సమర్పించుటకైయే, వగుక్కిన్ఱ - ఈయాత్మయేర్పరచఁబడినది. వీడాడి-(ఇట్లుండఁగా) వానితోవిరహమునొంది, (అనుభవించెడి) వీఴ్ నీరుత్తల్-గొప్పదైన, వినైయుఱ్ఱ దు - భాగ్యహీనత్వము, ఎఱ్ఱశెయ్‌వదో-ఏమిచేయఁబోవునో? (అని) ఉరైత్తు - (ఆసర్వేశ్వరునికి) చెప్పి, (వాడువిననియెడల) ఎనదుడల్ - నాశరీరమును, ఈరాయ్-బద్ధలఁ జేయుము.

తా॥ నాకున్న శ్రీయఃపతికిన్ని దూతవై తిరుగుచున్న ఓవాయువా! దుర్లభమైన పుష్పములను వెతకి సర్వేశ్వరుని తిరువడికళ్లమీఁద సమర్పించుటకైయే నేనేర్పరచఁబడితిని. ఇట్లుండఁగా, మిమ్ముల నెడఁబాసి మాదౌర్భాగ్యముచేత నిట్లుబాధపడుటయెందుకని శ్రీయఃపతికి నేనుచెప్పినట్లు చెప్పి దానికిబదులు చెప్పనియెడలఁ దరువాత నన్ను జంపుదువుగాకయని. ౯

ఉడలాళి పిఱప్పువీడుయిర్ముదలా ముఱ్ఱుమాయ్*
కడలాళి నీర్‌తోఱ్ఱి యదనుళ్ళే కణ్వళరుమ్*
అడలాళి యమ్మానై కక్‌ణ్ణాక్కాలిదుశొల్లి*
విడలాళి మడనెఞ్జే వినైయోమొన్ఱామళవే. ౧౦

అ॥ ఆళి-గంభీరమైన, మడనెఞ్జే-విధేయమైన ఓమనసా! ఉడల్-శరీరములందు, ఆళి - చక్రాకారమైన, పిఱప్పు-జన్మము, వీడు - మోక్షము, ఉయిర్-ఆత్మ, ముదలాయ్ - ఇవి మొదలుగాఁగల, ముఱ్ఱుమ్-తక్కిన సమస్తవస్తువులు (ఇవియన్నిఁటిని,) ఆయ్-సృజించుఁగొరకై, ఆళినీర్-గంభీరమైననీరుగల, కడల్ - సముద్రమును, తోఱ్ఱి-సృజించి, అదనుళ్ళే - ఆసముద్రమందు, కణ్వళరుమ్-నిద్రించుచున్న, అడల్ - యుద్ధోన్ముఖమైన, ఆళి-చక్రముగల, అమ్మానై - స్వామిని, కణ్ణాక్కాల్ - చూచినయెడల, ఇదు - ఈబాధను, శొల్లి - చెప్పి, వినైయోమ్-పాపులైన మేము, ఒన్ఱామళవు - వానితోఁజేరువరకు, విడల్ - విడువకుండుము.

తా॥ నాకుస్వాధీనమైన ఓమనసా ! సకలజగత్తులను సృజించుటకై ముందుగా మహాసముద్రమునుసృజించి, అందుఁ జక్రాది చిహ్నాచ్ఛాయుధయుతుండై భవ్యళించియున్న మాస్వామిని సేవించి ఇట్టి నాబాధనుజెప్పి, నేను వానితిరువడికళకుఁ జేరువరకు నీవు వానిని వదలకుమాయని. ౧౦

‡‡ అళవియన్ద వేఙ్గులగ త్తవర్ పెరుమాఁ కణ్ణనై *
వళవయల్ శూళ్ వణ్ కురుగూర్ చ్చడగోపఁ వాయ్న్దురై త్త*
అళవియ న్ద వన్దాదియాయిరత్తుళిప్ప త్తిఁ*
వళవుఱై యూల్ పెఱలాగుమ్ వానోఙ్గు పెరువళమే. ౧౧

ఆ॥ అళవియన్ద - అవధిలేని మహిమగలవాఁడై, ఏఙ్గులగ త్తవర్ పెరుమాఁ - సర్వలోకేశ్వరుఁడై, కణ్ణనై - ఆశ్రితసులభుఁడైనకృష్ణుని, వళమ్ - సమృద్ధమైన, వయల్ - పొలములచే, శూళ్ - చుట్టఁబడిన, వణ్ - సుందరమైన, కురుగూర్ - కురుకాపురియందు వేంచేసియుండెడి, శడగోపఁ - నమ్మళ్వార్లు, వాయ్న్దు - సమీపించి, ఉరైత్త - సాయించిన, అళవియన్ద - ఎంచుటకళక్యములై లక్షణములుఁగల, అన్దాది - వెనుకపాశురమొక్క యంతపదమే ముందుపాశురమునకాదిగాఁగల, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, ఇప్పత్తిఁ - ఈపదిపాశురములొక్క, వళవుఱైయూల్ - మధురోక్తిచే, వాఁ - పరమపదమందు, ఓఙ్గు - వృద్ధిఁబొందెడి, పెరువళమ్ - మహాసంపత్తును, పెఱలాగుమ్ - పొందవచ్చును.

తా॥ అపరిచ్ఛేద్య మహిమగలవాఁడై సర్వలోకేశ్వరుండై యాశ్రితసులభుండైయున్న సర్వేశ్వరుని నత్యాదరముచే ప్రతిపాదించెడి సర్వలక్షణములతోఁ గూడుకొనియున్న మధురమైన యీ పది పాశురములననుసంధించువారు మోక్షమునొంది మహానందము ననుభవింతురని. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౫ - వ తిరువాయ్‌మొళి.

అవతారిక.—వెనుక తిరువాయ్‌మొళిలో తాననుభవించిన విరహబాధనుఁజూచి సహింపక శ్రీయఃపతి తనవద్దకివేంచేయఁగా, అప్పుడు వానిమహిమయును తనగుణహీనతయున్ను జూచి, నేనాశ్రయించినయొడల వానిమహిమచెడిపోవునే ; వానిమహిమను జెడగొట్టుటకంటె నేనుజెడిపోవుటయే మేలుగదా ; ఈమాత్రమాలోచించగ వానికైఙ్కర్యము నాళఁబడితినని ఈతిరువాయ్‌మొళిలో ఆళ్వార్లు తనను నిందించుకొనుచున్నారు.

‡‡ వళవేఙ్గులగిన్ఱుదలాయ వానోరిఱై యై*అరువినై యేఁ
కళవేఙ్గ వెణ్ణెయ్ తొడువుణ్ణ కళ్వ వెన్బఁ పినైన్ఱాయమ్*
తళవేఙ్గ ముఱువల్ పినైన్ఱాక్కాయ్ వల్లానాయర్ తలైవనాయ్*
ఇళవేఱేఙ్గుమ్ తఙ్గువియ వెన్దాయెన్ఱన్ఱినైన్దు నైన్దే. ౧

అ॥ వళమ్ - సమృద్ధమైన, ఏళ్‌ులగిళ్ - సప్తలోకములకును, ముదలాయ - కారణభూతుండై, వానోర్ - నిత్యసూరులకు, ఇఱైయైయై - స్వామియైన సర్వేశ్వరుని, అరువినైయేళ్ - క్రూర పాపములనేను, నినైన్ద - అనుసంధించి, నైన్ద - మనస్సుకరిగి, కళవు - దొంగతనము, ఏఴ్ - ప్రసిద్ధమగునట్లు, వెణ్ణెయ్ - వెన్నను, తొడువుణ్ డ - దొంగలించిన, కళ్వా - ఓదొంగా! ఎన్బ - అని చెప్పెదను. పినైయుమ్ - మఱియు, తళవు - మొల్లపుష్పము, ఏఴ్ - తోచునట్లు, (అనగా పుష్పమువంటి) ముఱువల్ - మందహాసముగల, పినైక్కాయ్, నప్పినైప్పిరాట్టిక్కొరకై, వల్ - బలిష్ఠులైన, ఆనాయర్ - గొల్లలకు, తలైవనాయ్ - నిర్వాహకుడైయుండి, ఇళమ్ - లేతయైన, ఏఴ్ ులుమ్ - వృషభములనేడింటిని, తఴువియ - కౌగలించుకొనిన, ఎమ్ తాయ్ - మాస్వామీ! ఎన్బ - అనియెదను.

తా॥ సకల జగత్కారణుండై నిత్యసూరులకు నాథుండైన సర్వేశ్వరుని నతిహీనుండనైన నేను, అందరికి తెలిసినటుల నీవుజేసిన నవనీతచౌర్యమునుయును, సుందరమందహాసముగల నప్పిన్నై ప్పిరాట్టికాళబడి గొల్లలకు నాయకుడనైయవతరించి బలిసియున్న వృషభముల నేడింటిని గౌగలించుకొని చంపిన దివ్యచేష్టితయును ననుసంధించి పరవశుండనై చెప్పెదనని ౧

నినైన్ద్ దిన్ద్రుగి యిమ్మైయోర్ పలరుమ్మునివరుమ్*
పునైన్ద కణ్ణినీర్ శాన్దమ్ పుగైయోడ్ది వణఙ్గినాల్*
నినైన్ద వెల్లాప్పొరుళ్ కట్కుమ్ విత్తాయ్ ముదలిల్ శిదైయామే*
మనమ్ శెయ్ ఞానత్తు నెరుమై మాళుూణాదో మాయోనే. ౨

అ॥ మాయోనే - ఆశ్చర్యభూతుండవైన ఓస్వామీ! పలరుమ్ - అనేకులయన, ఇమ్మైయోర్ - బ్రహ్మాదిదేవతలును, మునివరుమ్ - ఋషులును, నినైన్ద - (మీగుణములను) అనుసంధించి, నైన్ద - (దానివల్ల) కరగుకరిగి, ఉళ్ కనైన్ద - మనస్సుశిథిలమై, ఉరుగి - కరిగి, పునైన్ద - కట్టబడిన, కణ్ణి - తిరుమాలను, నీర్ - జలమును, శాన్దమ్ - చన్దనమును, పుగైయోడు - ధూపముతో గూడ, ఏన్ది - ధరించి, వణఙ్గినాల్ నమస్కరించినను, నినైన్ద - తలంపబడిన, ఎల్లాప్పొరుళ్ కట్కుమ్ - అన్నివస్తువులకును, ముదలిల్ - స్వస్వరూపమందు, శిదైయామే - వికారములేనటుల, విత్తాయ్ - కారణభూతుండవై, మనమ్ శెయ్ - మనస్సునందుబుట్టిడి, ఞానత్తు - సంకల్పరూపజ్ఞానముగల, ఉన్ - నీయొక్క, పెరుమై - పరమత్వము, మాళుూణాదో - మాశిపోదా?

తా॥ జాతిగుణాదులచేత నుత్కృష్టులైన బ్రహ్మాదిదేవతలును సనకాదిఋషులు నత్యంత భక్తియుక్తులై మంచిపుష్పాదులతో నిన్నారాధించినను, తనస్వరూపమందు వికారములేకనే తనసంకల్పముచేత నీజగత్తుకు సృష్టిస్థితిసంహారములను జేయుచున్న పరిశుద్ధుండవైన నీమహత్వము మాశిపోదా? అట్లుండగా నతినీచుడనైన నేను దాస్యముజేసినయెడల మాశిపోవుననిజెప్పవలెనాయని. ౩

మాయోనిగళాయ్ నడైక్ కుమ్ వానోర్ పలరుమ్ మునివరుమ్*
నీయోనిగళై ప్పడైయెన్దు నిన్రై నాన్మగనై ప్పడైత్తవనే*

శేయాయెల్లావటివుక్కుమ్ తిశైగళెల్లామ్ తిరువడియాల్
తాయోన్ *ఎల్లావెవ్వుయిర్క్కుమ్ తాయోన్ తానోరురువనే. 3

అ॥ మాయోనిగళాయ్ - గొప్పజన్మములగలవారై, నడైక్రమ్ప - సృష్ట్యాదివ్యాపారముల నభ్యసించిన, పలరుమ్ - అనేకవిధములుగానున్న, వానోర్ - దేవతలను, మునివరుమ్ - ఋషులను, (అయిన) యోనిగళై - జంతువులను, నీపడైయెన్ఱు - నీవుసృజించుమాయని, నినై - జ్ఞానపూర్తిగల, నాన్ముగనై - బ్రహ్మను, పడైత్తవన్ - సృష్టించినవాడును, ఎల్లావటివుక్కుమ్ - అన్నిజ్ఞానములకును, శేయోన్ - దూరమైయుండువాడును, తిశైగళెల్లామ్ - దిక్కులన్నిటిని, తిరువడియాల్ - శ్రీపాదములచేత, తాయోన్ - కొలిచినవాడును, ఎల్లావెవ్వుయిర్క్కుమ్ - అనేకవిధములయిన సమస్తాత్మలకును, తాయోన్ - తల్లివంటివాడునునైన, తాన్ - తాను, ఓరురువన్ - అద్వితీయమైన స్వభావముగలవాడు.

తా॥ దేవాది సమస్తభూతములకును కారణభూతుండైన బ్రహ్మకును కారణభూతుండై వాఙ్మనసులకును గోచరముగాని మహిమగలవాడై ఎచ్చుతగ్గుజూడకుండనందరిని స్నేహముతో రక్షించువాడైన యాసర్వేశ్వరుని సౌశీల్యగుణము లపారములై యున్నవని. 3

తానోరురువే తనినిత్తాయ్ త్తన్నిల్ మూవర్ ముదలాయ*
వానోర్ పలరుమ్ మునివరుమ్ మన్ఱుమ్ మన్ఱుమ్ మున్ఱుమాయ్*
తానోర్ పెరునీర్ తన్నుళ్ తోన్ఱి యదనుళ్ కణ్వళరుమ్*
వానోర్ పెరుమాన్ మామాయన్ వైగున్దనెమ్బెరుమానే. ౪

అ॥ తాన్ - (జగత్తుకు) ఉపాదానకారణము తానేయయినవాడును, ఓర్ - సహకార్యంతరములేక ఒక్కడైనవాడును, తని - నిమిత్తాన్తరములేక పంటరియైనవాడును, (ఇట్టి) ఉరు - అందమయిన, వినైత్తాయ్ - కారణమైనవాడై, తన్నిల్ - తనతోడగూడ, మూవర్ - బ్రహ్మ విష్ణు రుద్రులను, ముదలాయ - మొదలుగాగల, పలరుమ్ - అనేకులయిన, వానోర్ - దేవతలను, మునివరుమ్ - ఋషులను, మన్ఱుమ్ - తక్కినమనుష్యులను, మన్ఱుమ్ - తక్కినపశ్వాదులను, మున్ఱుమ్ - ఇవియన్నిటిని, ఆయ్ - సృజించుటకై, తాన్ - తాను, తన్నుళ్ - తన స్వరూపమందు, ఓర్ - అద్వితీయమైన, పెరునీర్ - మహాజలమును, తోన్ఱి - సృజించి, ఆదనుళ్ - ఆమహాజలమునందు, కణ్వళరుమ్ - నిద్రించువాడును, వైగున్దన్ - పరమపదవాసియు, వానోర్ పెరుమాన్ - నిత్యసూరులకు నిర్వాహకుడును, మామాయన్ - గొప్పయాశ్చర్యభూతుండు నైన సర్వేశ్వరుడు, ఎమ్బెరుమాన్ - నాకుస్వామి.

తా॥ జగత్తుకు *నిమిత్తోపాదాన సహకారికారణభూతుండై బ్రహ్మాదిస్థావరాంతమయిన యీలీలావిభూతియును భోగోపకరణమయిన నిత్యవిభూతియునుగల మాస్వామియొక్క సౌశీల్యగుణములకు దగినట్లు నేనన్నివిధములయిన కైంకర్యములను జేసెదనని. ౪

---

* ఒకవస్తువుకు కారణములు మూడు. ఆకారణములకు ఉపాదానము, నిమిత్తము, సహకారి, అనిపేళ్లు. ఘటమునకు, ఉపాదానము మృత్తు; నిమిత్తము కుంభకారుడు; సహకారి దణ్డాదులు. అదేవిధముగా యీజగత్తుకు, మూలప్రకృతిని శరీరముగాగల పరమాత్మ ఉపాదానము, జ్ఞానశక్తి విశిష్టుడైన పరమాత్మ నిమిత్తము, కాలశరీరియైన పరమాత్మ సహకారియని.

మానేయ్‌నోక్కి మడవాళై మార్‌బిల్ కొండాయ్ మాదనా*
కూనేశిదైయ వుడైవిల్ నిఱ త్తిల్ తెఱిత్తాయ్ గోవిందా*
వానార్‌శోది మణివణ్ణా మదుశూదా నీయరుళాయ్*ఉన్
తేనేమలరుమ్ తిరుప్పాదమ్ శేరుమాఱు వినై యేనే. ౪

అ॥ మానేయ్ - లేడితోఁబోలిన, నోక్కి - చూపుగల, మడవాళై - యువతియైనపిరాట్టిని, మార్‌బిల్ - వక్షస్థలమునందు కొండాయ్ - ఉంచుకొనిన, మాదవా - ఓశ్రీయఃపతీ! కూనే - గూను, శిదైయ - పోవునట్లు, వుడైవిల్ - ఉండదైన ధనస్సునొక్క, నిఱ త్తిల్ - విధముగా, తెఱిత్తాయ్ - పాడుఁగుగాఁజేసిన, గోవిందా - ఓ గోపాలుడా! వాన్, ఆకసమునందు, ఆర్ - నిండియున్న, శోది - తేజస్సుగల, మణి - రత్నమువంటి, వణ్ణా - కాన్తిగలవాఁడా! మదుశూదా - మధువనెడి రాక్షసునిజంపిన ఓకృష్ణుఁడా! నినై యేన్ - పాపియు నగునేను, ఉన్ - నీయొక్క, తేనే - తేనెవలెభోగ్యమై, మలరుమ్ - వికసించియున్న, తిరుప్పాదమ్ - శ్రీపాదములను, శేరుమాఱు - పొందునటుల, నీ - నీవు, అరుళాయ్ - కృపఁజేయుము.

తా॥ పిరాట్టి నిత్యనివాసముఁజేయుమన్న వక్షస్థలముగల శ్రీయఃపతివై, ఆశ్రిత సంరక్షణార్థమై మనుష్యావతారమెత్తి ఆశ్రితదోషములను జూడక వారిని కటాక్షించి పిమ్మట వారిదోషములను వారివిరోధులయందుఁ బోఁగొట్టెడి స్వభావముగలవాఁడవై, అంతట వ్యాపించెడి నిర్మలమై రమణీయమైన దివ్యరూపముగలవాఁడవైన ఓగోపాలా! నీయొక్క శ్రీపాదములను జేరునటుల నన్ననుగ్రహింపుమని. ౪

వినై యేన్వినై తీర్ మరున్దానాయ్ విణ్ణోర్ తలై వా కేశవా*
మనై శేరాయర్ కులముదలే మామాయనే మాదవా*
శినై యేయ్‌త్తలై యరామరఞ్ఞ శేఱ్ఱుమెయ్‌దాయ్ శిరీదరా*
ఇనై యాయినై య పెయరినా యెన్ను నై వనడియేనే. ౫

అ॥ వినై యేన్ - పాపియైన నాయొక్క, వినై - పాపములను, తీర్ - పోఁగొట్టెడి, మరున్దానాయ్ - ఔషధమువంటివాఁడా! మనై - ఇండ్లయందు, శేర్ - చేరి, ఆయర్ - గొల్లలకు, కులముదలే - కూటస్థుఁడా! మామాయనే - గొప్ప ఆశ్చర్యమైన వ్యాపారముగలవాఁడా! మాదవా - ఓశ్రీయఃపతీ! శినై - కొమ్మలతో, ఏయ్ - చేరియున్న, తలైయ - ఆకులుగల, మరామరఞ్ఞ - సాలవృక్షమును, ఏయ్‌దాయ్ - కొట్టినవాఁడా! శిరీదరా - పీరశ్రీగలవాఁడా! ఇనైయాయ్ - ఇట్టిస్వభావముగలవాఁడా! ఇనైయ పెయరినాయ్ - ఇటువంటి తిరునామములుగలవాఁడా! ఎన్ను - అని యనుసంధించి, అడియేన్ - దాసుఁడనైనేను, నైవన్ - శిథిలాన్తఃకరణుఁడనైయుచున్నాను.

తా॥ నీసంశ్లేషమునకు విరోధులయిన మాపాపములను బోఁగొట్టిన సౌశీల్యవంతుఁడా! ఉభయవిభూతినాయకుఁడా! ఆశితులున్నచోటికి వచ్చి యవతరించి వారియందతివాత్సల్యముతో వారు

జెప్పెడికార్యములను నెరవేర్చెడి ఓశ్రియఃపతీ ! ఇట్టి నీస్వభావములనును తిరునామములను ననుసంధించి నామనస్సు గరుగుచున్నదని. ౬

అడియేఁ శితియఱ్ఱాన త్తన్ నఱివిదలార్క్కు మరియాన్ *
కడిశేర్ తణ్ణన్దుళాయ్ క్కణ్ణిపునైన్దాన్ నైన్ కణ్ణనై *
శేడియార్కైక్ కడియారై శ్చేర్దల్ తీర్క్కుమ్ తిరుమాలై *
అడియేఁ కాణ్బానలఱ్ఱు నిదనిల్ మిక్కోరయర్వ్వుణ్డే. ౭

ఆ॥ శితియఱ్ఱాన త్తన్ - అల్పజ్ఞానముగల, అడియేన్ - దానుఁడనైన నేను, అఱివిదలార్క్కుమ్ - మిక్కిలిజ్ఞానవంతులకును, అరియాన్ - తెలిసికొనుటకశక్యుఁడును, కడి - పరిమళము, శేర్ - చేరియున్న, తణ్ - చల్లని, అమ్ - సుందరమైన, తుళాయ్‌క్కణ్ణి - తిరుత్తులాయి మాలచే, పునైన్దాన్ తనైన్ - అలంకరింపఁబడినవాఁడును, కణ్ణనై - అతిసులభుఁడును, శేడి - కర్మములసెడి చెట్లచే, ఆర్ - పూర్ణమైన, ఆక్కైక్ - శరీరసంబంధమును, అడియారై - దానులను, శేర్‌దల్ - చేరుటను, తీర్క్కుమ్ - పోఁగొట్టెడి, తిరుమాలై - శ్రియఃపతియునైన సర్వేశ్వరుని, అడియేన్ - దానుఁడనైన నేను, కాణ్బాన్ - చూడవలయునని, అలఱ్ఱుపన్ - పలికెదను, ఇదనిల్ - ఇంతకంటె, మిక్కు - మేలైన, ఓరయర్వు - ఒకయజ్ఞానము, ఉణ్డే - కలదా?

తా॥ జ్ఞానహీనుఁడనై యతిక్షుద్రుఁడనైన నేను, బ్రహ్మాదులవాఙ్మనస్సులకగోచరుండై పరత్వమును దెలిపెడి పరిమళించుచున్న చల్లని తిరుత్తులాయ్‌మాలగలవాఁడై, భక్తులసంసారబంధమును విడిపించెడిస్వభావముగలవాఁడై, ఇట్టి సర్వోత్కృష్టుండైన శ్రియఃపతిని నేను సేవింపవలయునని యాశించుటకంటె బుద్ధిలోపంబెయ్యెదిగలదు. ౭

ఉణ్ణాయులగేళ్ మున్న మే యుమిళ్న్దు మాయైయూట్టుక్కు *
ఉణ్ణాయ్ వెణ్ణెయ్ శిఱుమనిశరువలై యాక్కైక్ కిలై యెయ్దిమ్ *
మణ్ణాఁ శోర్న్దదుణ్డేలుమ్ మునిశర్క్కాగుమ్ పిర్ *శితిదుమ్
అణ్ణావణ్ణమ్ మణ్‌క్రైయ నెయ్యాణ్మరున్దో మాయోనే. ౮

ఆ॥ మాయోనే - ఆశ్చర్యభూతుఁడా! మున్న మే - మునుపు, ఉలగేళ్ - లోకముల నేడింటిని, ఉణ్ణాయ్ - ఆరగించితివి. ఉమిళ్న్దు - (ఆలోకములను) బయలుపఱచి, శిఱుమనిశర్ - క్షుద్రమనుష్యులయొక్క, ఉవలై - హేయమైన, ఆక్కైక్ - శరీరములయొక్క, నిలై - స్థితిని, ఎయ్‌ది - పొంది, మాయైయూట్ - కపటముచేత, పుక్కు - ప్రవేశించి, వెణ్ణెయ్ - వెన్నను, ఉణ్ణాయ్ - ఆరగించితివి. మనిశర్క్కు - మనుష్యులకు, ఆగుమ్ - అయ్యెడి, వెణ్ణెయ్ - వెన్నను, పిర్ శితిదుమ్ - కొంచెముగూడ, అణ్ణావణ్ణమ్ - చేగనట్లు, ఊణ్ - ఆరగించినది, మణ్ తాన్ - మన్ను, శోర్న్దదుణ్డేలుమ్ - మిగిలియున్నను, మణ్ - ఆమన్ను, క్రైయ - కరుగుటకు, మరున్దో - మందా?

తా॥ అతిక్షుద్రమైన మనుష్యావతారమెత్తి గోకులమంను వేంచేసి అచటనున్న వెన్నను కొంచెమైనను మిగలకుండ నారగించితివిగదా; అది, ముందు లోకమునారగించి బయిలుపఱచు

వప్పుడు కడుపులో కొంచెము మన్నున్నను, దానిని బొగొట్టుటకై ఔషధంబని యూరగించితివా యేమని. ౬

మాయోమ్ తీయవలవలై ప్పెరుమా వఞ్ఞప్పేయ్ వీయ*
తూయకుఴవియాయ్ విడప్పాలముదావముదు శెయ్‌దిట్ట
మాయక్ *వానోర్ తనిత్తలైవక్ మలరాళ్ మైన్ద నెవ్వుయిర్‌క్కుమ్
తాయోన్ *తమ్మాన్నెన్న మ్మా నమ్మామూ ర్తియై చ్చార్ న్దే. ౯.

అ॥ తీయ- చెడ్డయభిప్రాయముగలదియు, అలవలై - కూతవేయుచున్నదియు, పెరు-మితి లేని, మా-గొప్పదైన, వఞ్ఞమ్-కపటముగలదియునైన, పేయ్-పూతన, వీయ-చచ్చునట్లు, తూయ-దోషములేని, కుఴవియాయ్-బిడ్డయై, విడప్పాల్ - విషముగలిసినపాలను, అముదాయ్ - అమృతమువలె, అముదుశెయ్‌దిట్ట - ఆరగించిన, మాయన్ - ఆశ్చర్యస్వభావముగలవాడై, వానోర్ - నిత్యసూరులకు, తనిత్తలైవన్ - అద్వితీయ నిర్వాహకుడై, మలరాళ్ - కమలవాసినియైన పిరాట్టికి, మైన్దన్ - నాయకుడై, ఎవ్వుయిర్‌క్కుమ్ - సమస్తజీవులకును, తాయోన్-తల్లివంటి వాడై, తమ్మాన్-తనకుతానేస్వామియై,ఎన్నమ్మాన్-మాకుస్వామియై, అమ్మామూర్తియై-దానికిం దగిన దివ్యశరీరముగలవాడైన సర్వేశ్వరుని, శార్న్దు-చేరి, మాయోమ్-చెడము.

తా॥ తన కపటముచే యశోదావేషమెత్తి వచ్చి తనస్తన్యమునిచ్చి నితని చంపఁదలఁచిన పూతనయొక్క స్తన్యమునుద్రాగి దానిని జంపినవాఁడై, సకలలోకేశ్వరుఁడైన మాస్వామి నాశ్రయించినయెడల ఇఁక మనమెట్టిలోపమును బొందమని. ౯

శార్న్ద విరువల్వినై గళుమ్ శెదిర్త్తు మాయప్పఱ్ఱై అఱుత్తు*
తీర్న్దు తన్నాల్ మనమ్వైక్క త్తిరుత్తి వీడుతిరుత్తువాన్*
ఆర్న్ద ఞానచ్చుడరాగి యగలుజ్గ్-ఱ్ఱే లళవిఱన్దు*
నేర్న్ద వురువాయురువాగు మివఱ్ఱి నియిరామ్ నెడుమాలే.

అ॥ ఆర్న్ద - పూర్ణమైన, ఞానచ్చుడరాగి - స్వయంప్రకాశమైన జ్ఞానస్వరూపుఁడై, అగలుమ్ - చుట్టుపక్కలును, కీ : - క్రిందను, మేల్ - పైనను, (ఉన్న)అళవిఱన్దు - సంఖ్యలేని, నేర్న్ద - అతిసూక్ష్మమైన, ఉరువాయురువాగుమ్ - చిదచిత్తులైన, ఇవఱ్ఱిక్ - వీనికి, ఉయిరామ్ - అన్తరాత్ముఁడైన, నెడుమాల్ - సర్వేశ్వరుఁడు, శార్న్ద - నాతోఁజేరిన, ఇరు-పుణ్యపాపముల నెడి రెండువిధములైన, వల్ - క్రూరములైన, వినైగళ్-కర్మములను, శిదిర్త్తు-పోగొట్టి, మాయమ్ - అజ్ఞానమును చేఁగలిగిన, పఱ్ఱు - సంసారసంబంధమును, అఱుత్తు-ఛేదించి, తీర్న్దు - కృతకృత్యుఁడై, తన్నాల్ - తనయందు, మనమ్ - మనస్సును, వైక్క - ఉంచునటుల, తిరుత్తి - బాగుజేసి, వీడు - మోక్షమును, తిరుత్తువాన్ - బాగుజేయనారంభించినాఁడు.

తా॥ సమస్తచేతనాచేతనముల కంతరాత్ముఁడై స్వయంప్రకాశుఁడైన సర్వేశ్వరుఁడు,నాపాయమును జూడకుండ తనసంశ్లేషవిరోధులైన నాపాపములన్నింటిని బోఁగొట్టి యాపాపములచే వచ్చిన సంసారమును విడిపించి తానేప్రాప్యప్రాపకుఁడనేబుద్ధిని నాకుఁగలుగఁజేసి నాతోఁజేరి మోక్షమును బాగుఁజేయుచున్నాఁడని. ౧౦

‡‡ మాలే మాయప్పెరుమానే మామాయనే యెన్నెన్నుమ్*
మాలేయేతి మాలరుళాల్ మన్నుకురుగూర్ చ్చడగోపన్*
పాలేయ్ తమిళ్ రిశైకారర్ పత్తర్ పరవు మాయిరత్తిన్*
పాలేపట్ల వివై పత్తుమ్ వల్లార్‌క్కిల్లై పరివదే.

అ॥ మాలే - సర్వాధికుఁడా! మాయప్పెరుమానే - ఆశ్చర్యగుణములుగల స్వామీ! మామాయనే - అపరిచ్ఛిన్నమైన యాశ్చర్యస్వభావముగలవాఁడా! ఎన్నెన్ను - అనియనుసంధించి, మాలేయేతి - భ్రమనునొంది, మాల్ - సర్వేశ్వరునియొక్క, అరుళాల్ - కృపచే, మన్ను - స్వస్థచిత్తుఁడైజేరి, కురుగూర్-కురుకానగరియందు వసించెడి, కడగోపన్-నమ్మళ్వార్లుసాయించిన, పాలేయ్-పాలువలె భోగ్యమైన, తమిళ్ర్ - ద్రావిడభాషనెఱిఁగినవారును, ఇశైకారర్-గానమును దెలిసినవారును, పత్తర్ - భక్తులును, పరవుమ్ - కొనియాడెడి, ఆయిరత్తిన్పాలే-వెయ్యిపాశురములలో లోఁబడియున్న, ఇవై పత్తుమ్ - ఈపదిపాశురములను, వల్లార్‌క్కు - అభ్యసించినవారికి, పరివదు - క్లేశము, ఇల్లై - లేదు

తా॥ సర్వేశ్వరునియొక్క వాత్సల్యసౌశీల్యాదిగుణములను, అత్యద్భుతములైన దివ్యచేష్టితములను ననుభవించి పరవశులైన నమ్మళ్వార్లుసాయించిన సకలజనానందకరమైన నీపదిపాశురముల ననుసంధించువారు భగవద్విశ్లేషము నెప్పుడును బొందరని. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

౬-వ తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈ తిరువాయ్‌మొళిలో, పరత్వసౌశీల్యసౌలభ్యాది సమస్తగుణయుతుండైన సర్వేశ్వరుఁడవాప్తసమస్తకాముడు గనుక వానినాశ్రయించుట మిక్కిలి సులభమైయుండునని యానతిచ్చుచున్నారు.

‡‡ పరివదిలీశనై ప్పాడి*విరివదు మేవలుఱువీర్*
పిరివగై యిన్ఱి నన్నీర్ తూయ్*పురివదువు మ్పుగై పూవే. ౧

అ॥ పరివదిల్ - క్లేశములేని, ఈశనై - సర్వేశ్వరుని, పాడి - మంగళాశాసనముజేసి, విరివదు - స్వరూపవికాసమును, మేవల్ - పొందుటయందు, ఉఱువీర్ - ఆపేక్షగల ఓభక్తులారా! పిరగై యిన్ఱి-(సర్వేశ్వరుని) ఎడబాయువిధములేక, నల్‌నీర్ - శుద్ధజలమును, తూయ్-సమర్పించి, పురివదువుమ్-(తరువాత)సమర్పింపవలసినదియు, పుగై-ధూపమును, పూవే-పుష్పమును.

తా॥ ఓభక్తులారా! దుఃఖము మెదలగు నేవిధదోషములేని సర్వేశ్వరునికి, మంగళాశాసనముజేయుచు మోక్షసమృద్ధినొందుట కపేక్షగలవారై, అట్టిసర్వేశ్వరునికయోగ్యులైన మనమెట్టికైం

కర్యముజేసెదమనే బుద్ధిని వదలి మీచేతికిదొరికిన ఎదోయొక పుష్పము ధూపము, కేవలజలము, వీనిని ప్రేమతోసమర్పించుడి. దానినిగూడ యాసర్వేశ్వరుడు తనసౌశీల్యముచే వంగీకరించునని. ౧

మదువార్ తణ్దుళాయాళ్* ముదువేదముదల్వనుక్కు*
ఎదువేదెన్బణియెన్నాదు* అదువేయాశ్చెయ్యుమీడే. ౨

ఆ॥ మదువార్ - తేనెతోపూర్ణమైన, తణ్ - చల్లని, అమ్ - సుందరమైన, తుళాయాళ్ - తిరుత్తుళాయిమాలగలవాడును, ముదు - అనాదియైన, వేదమ్ - వేదములయందు, ముదల్వనుక్కు - ముఖ్యప్రతిపాద్యుండునైన సర్వేశ్వరునికి, ఎదు - తగినకైంకర్యమేది; ఎన్‌బణి - నేను జేయుటకుయోగ్యమైనకైంకర్యము, ఏదు-ఏది, ఎన్నాదదువే - అనిసంశయించుట నాకైంకర్యము నాశబడుటయే, ఆశ్చెయ్యుమ్-కైంకర్యముజేయుటకు, ఈడు - తగినది.

తా॥ అపౌరుషేయమైన సకలవేదములచేఁ బ్రతిపాద్యుఁడును, పరత్వమునుదెలిపెడు తిరుత్తుళాయిమాలగలవాఁడునైన యట్టిసర్వేశ్వరునికిఁదగిన కైంకర్యముజేయుటకుగుణహీనుఁడనైన నాకుయోగ్యతలేదేయని తలఁపవలదు; కైంకర్యమందట్టి యాసక్తియే యోగ్యతను గలుగజేయునని.

ఈడుమెడుప్పమిలీశన్* మాడువిడాదెన్మననే*
పాడుమెన్నా వవన్బాడల్* ఆడుమెనబ్ప మణ్డ్రే. ౩

ఆ॥ ఈడుమ్ - (పశుపాతములచే దుష్టులను) విడుపుటయు, ఎడుప్పుమ్ - (సత్పురుషులను) గ్రహించుటయు, ఇల్ - లేని - ఈశన్ - శియఃపతియొక్క, మాడు - చక్కను, ఎన్‌మనన్ - నామినన్ను, విడాదు - విడువదు. ఎన్నా - నానాలుక, అవన్‌పాడల్ - ఆసర్వేశ్వరుని స్తోత్రములను, పాడుమ్ - పాడును, ఎన్ - నాయొక్క, ఆబ్ధమ్ - శరీరము, అణబ్ధు - పిశాచము బట్టినట్టుపరవశమై, ఆడుమ్ - నృత్యముఁజేయును,

తా॥ తనకైంకర్యము నపేక్షించువారియొక్క గుణాగుణములనుజూడక యందరికి తనకైంకర్యమునిచ్చెడి సర్వేశ్వరునికి నామనోవాక్కాయము లితరవిషయముల నెఱుంగక కైంకర్యము జేయునని. ౩

అణబ్దెన వాడుమెనబ్ధమ్* వణబ్దే వబ్ధిపడుమీశన్*
పిణబ్దియమరర్ పిదబ్ధుమ్* కుణబ్దెళు కొళ్గై యినానే. ౪

అ॥ అమరర్ - నిత్యసూరులు, పిణబ్దే - వివాదపడి, పిదబ్ధుమ్ - చెప్పుచున్న, కుణమ్ కెళు - గుణములయొక్కసమృద్ధికి, కొళ్గైయినాన్ - పాత్రమైన, ఈశన్ - సర్వేశ్వరుని, అకుణ్దెన - పిశాచమువలె, ఆడుమ్ - నృత్యముసేయుచున్న, ఎనబ్ధమ్ - నాశరీరము, వణబ్దే - నమస్కరించి, వబ్ధిపడుమ్ - అనువర్తించును.

తా॥ నిత్యసూరులలో నొకరికొకరు తాము తామనుభవించెడి గుణములే శ్రేష్ఠములని వివాదపడుచు స్తోత్రముచేయించున్న గుణసమృద్ధిగల సర్వేశ్వరుని నాశరీరము పరవశమై యాడ్రయించునని. ౪

కొళ్‌గై కొళామై యిలాదాఁ* ఎళ్‌గలిరాగ మిలాదాఁ*
విళ్‌గై విళామై విరుమ్బి* ఉళ్‌కలన్దార్‌కుఁ రముదే. ౫

అ॥ కొళ్‌గై - స్వీకరించుటయు, కొళామై - విడచుటయు, ఇలాదాఁ - లేనివాఁడును, ఎళ్‌గల్ - ఈసేమ్యము, ఇరాగమ్ - ప్రీతియు, ఇలాదాఁ - లేనివాఁడునైన, శ్రియఃపతి (చేతనులయొక్క) విళ్‌గై - ఎడబాయుటయును, విళామై-చేరియుండుటయును, విరుమ్బి - చూచి, ఉళ్‌కలన్దార్‌కుఁ-తనలోఁబేరినవారికి, ఓరముదు-శ్రేష్ఠమైన యమృతమువలె భోగ్యమైయుండును.

తా॥ సర్వేశ్వరుఁడు చేతనులయొక్క గుణాగుణములను జూచి గుణవంతులను ప్రీతితో స్వీకరించి గుణహీనులను యుపేక్షించి విడుచుటయనెడి పక్షపాతములేక నందరికిని తన సకలవిధములైన కైంకర్యములిచ్చును. ఇట్లున్నను వారివారి కోరికప్రకారము తనవద్దికివచ్చి ధనాదిప్రయోజనముల నపేక్షించువారికి ధనాదుల నేయిచ్చును; తనకైంకర్యముల నపేక్షించువారికే మోక్షమునిచ్చునని. ౫

అముద మమరర్‌గట్కున్ద* నిమిర్‌శుడరాళి నెడుమాల్*
అముదిలుమాప్పు వినియఁ* నిమిర్‌తిరై నీళ్‌కడలానే. ౬

అ॥ అమరర్‌గట్కు - దేవతలకు, అముదమ్-అమృతమును, ఈన్ద-ఇచ్చినవాఁడై, నిమిర్ - పెరుగుచున్న, శుడర్ - తేజస్సుగల, ఆళి - చక్రముగలవాఁడై, నిమిర్ - ఎగురుచున్న, తిరై-అలలుగల, నీళ్ - విశాలమైన, కడలాఁ-సముద్రమునందు బవ్వళించినవాఁడునైన, నెడుమాల్ - సర్వేశ్వరుఁడు, అముదిలుమ్ - అమృతముకంటె, ఆప్పు వినియఁ - మిక్కిలిప్రియమైయుండును.

తా॥ తేజోరూపమైన సుదర్శనమును ధరించి సముద్రమునందుఁ బవ్వళించియున్న మిక్కిలి భోగ్యుఁడై యానన్దజనకుఁడైన సర్వేశ్వరుని వదలి యతిక్షుద్రమైన యమృతమును యాచించిన ఇంద్రాదులయొక్క భాగ్యహీనత నేమనియెదనని. ౬

నీళ్‌కడల్‌శూళ్ ఇలైక్‌కోఁ* తోళ్‌గళ్‌తలై తుణిశెయ్‌దాఁ*
తాళ్‌గళ్ తలై ణంబ్వణఙ్గి* నాళ్‌కడలై క్కళిమినే. ౭

అ॥ నీళ్ - పొడవైన, కడల్ - సముద్రముచే, శూళ్ - చుట్టబడిన, ఇలఙ్కై - లంకాపురికి, కోఁ - రాజైనరావణునియొక్క, తోళ్‌గళ్ - భుజములనున్ను, తలై - శిరస్సులనున్ను తుణిశెయ్‌దాఁ-త్రుంచిన చక్రవర్తితిరుమగనార్‌యొక్క, తాళ్‌గళ్-తిరువడికళను, తలైయిల్ వణఙ్గి - శిరస్సుచే నమస్కరించి, నాళ్‌కడలై - కాలమనెడిసముద్రమును, కళిమిఁ - గడుపుడు.

తా॥ శ్రీరామావతారమెత్తి సర్వేశ్వరుఁడొనర్చిన పీరచరిత్రములనునుసంధించి వానితిరువడికళను సేవించి కాలమును గడుపుడని. ౭

కళిమిఁ తొణ్డీర్‌గళ్ కళిత్తు* తొళుమినవనై త్తొళుదాల్*
వళినిన్ఱు వల్వినై మాళ్విత్తు* అళివిన్ఱి యాక్కుమ్ తరుమే. ౮

అ॥ తొణ్డీర్‌గళ్ - ఓభాగవతులారా! కళిమిఁ - సంసారేచ్ఛనువిడువుఁడి. కళిత్తు-విడిచి, అవనై - శ్రియఃపతిని, తొళుమిఁ - ఆశ్రయించుఁడి. తొళుదాల్ - ఆశ్రయించినయెడ

డల, వఱ్ఱినిన్ఱ - మోక్షమార్గమున కడ్డముగానిలిచిన, వల్ - క్రూరమైన, వినై - పాపములను, మూళ్విత్తు - పోఁగొట్టి, అఱ్ఱవిన్ఱి - నాళములేని, ఆక్కమ్ - మోక్షసంపత్తును, తరుమ్ - ఇచ్చును.

తా॥ ఓభాగవతులారా! మీరు ముందు సంసారసంబంధమును విడిచి శ్రియఃపతిని యాశ్ర యించినయెడల, ఆభగవంతుడే మోక్షవిరోధులైన మీపాపములను నశింపజేసి నిత్యకైంకర్యముల నిచ్చునని. ౬

తరుమ వరుమ్బయనాయ* తిరుమగళార్ తనక్కేళ్వన్*
పెరుమైయుడైయ పిరానార్* ఇరుమైవినై కడివారే. ౭

అ॥ తరుమమ్ - ధర్మములకు, ఆరుమ్బయనాయ - శ్రేష్ఠమైన ఫలభూతమైన, తిరుమగళార్ - పిరాట్టికి, తనక్కేళ్వన్ - అద్వితీయుఁడైననాయకుఁడై, పెరుమైయుడైయ - అతిశయముగల, పిరానార్ - సర్వేశ్వరుఁడు, ఇరుమై - పుణ్యపాపములనెడి రెండువిధంబులైన, వినై - కర్మము లను, కడివార్ - పోఁగొట్టుదురు.

తా॥ శ్రియఃపతియై, సర్వోత్కృష్టుఁడైన సర్వేశ్వరుండు మనపాపములనుబోఁగొట్టి మనకు మోక్షమునిచ్చునప్పుడు శ్రీమహాలక్ష్మితోఁ జేరియుండియే యిచ్చునని. ౭

కడివార్ తీయవినై గళ్* నొడియూరు మళవైక్కణ్*
కొడియూ వడుపుళ్ళుయర్ త్తు* వడివార్ మాదవనారే. ౮

అ॥ అడు - విరోధులనునశింపఁజేసెడి, పుళ్ - గరుత్మంతుని, కొడియూ - ధ్వజముగా, ఉయర్ త్త - ఎత్తిన, వడివార్ - సుందరమైన విగ్రహముగల, మాదవనార్ - శ్రియఃపతి, తీయవినై గళ్ - మనచెడ్డపాపములను, నొడి - ఒక్కక్షణము, ఆరుమళవైక్కణ్ - పూర్ణమయ్యేమాత్రము లోనే, కడివార్ - పోఁగొట్టుదురు.

తా॥ తనకాశ్రిత రక్షణము ప్రసిద్ధమగునటుల గరుడధ్వజంబెత్తిన శ్రియఃపతి భక్తులపాపము లన్నిఁటిని యొకక్షణములోనే బోఁగొట్టునని ౮

కడగోవ* తీదవమిన్రి యురైత్త*
ఏదమి లాయిర త్తిప్పత్తుం* । ఓదవల్లార్ పిఱవారే.

అ॥ కడగోవ - సమాశ్రయింపరులు, మాదవనాల్ - శ్రియఃపతియందు, తీదు - ఆశ్రితదోష ములచెంచుటయనెడిదోషమును, అవమ్ - ఆశ్రితులు నుపేక్షించుట యనెడి దోషమును, ఇన్ఱి - లేని దానిని, ఉరైత్త - సాయించిన, ఏదమిల్ - దోషములేని, ఆయిరత్తు - వెయ్యిపాశురములలో, ఇప్పత్తు - ఈపదిపాశురములను, ఓదవల్లార్ - అధ్యయనముజేయువారు, పిఱవార్ - సంసారము నందు జన్మించరు.

తా॥ శ్రియఃపతియైన సర్వేశ్వరుఁడు తన యతిశయమునును, ఆశ్రితులయొక్క దోషముల నాలోచించి, వీడు రక్షణకుఁదగినవాఁడుఁగాఁడని యుపేక్షించడని ఈమహాగుణమును ప్రతిపా దించెడి యీపదిపాశురముల సధ్యయనముజేయువారు సంసారము నొందరని. ౯

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

౨ - ౪ తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈ తిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరుని యాశ్రయించుట అత్యంతసుఖరూపమైయుండునని ప్రతిపాదించుచున్నారు.

** పిఱవిత్తుయరఱ ఞానత్తుళ్ నిన్ఱు*
తుఱవిచ్చుడర్విళక్కమ్ తన్నై ప్పెయ్వార్ *
అఱవనై యాళ్ప్పడై యన్దణనై *
మఱవియై యిన్ఱి మనత్తు వైప్పారే. ౧

అ। పిఱవిత్తుయర్ - జన్మము మొదలగుదుఃఖములు, అఱ-పోవుటకై, ఞానత్తుళ్ - ఆత్మసాక్షాత్కారమందు, నిన్ఱు - నిలిచి, తుఱవి - ప్రకృతిసంబంధమునువిడిచి, శుడర్ - తేజోరూపమైన యాత్మయొక్క, విళక్కమ్ - ఆవిర్భావమును, తన్నై ప్పెయ్వార్ - పొందువారు, అఱవనై - ధార్మికుండై, ఆళ్ప్పడై - చక్రాయుధుండై, అన్దణనై - పరమపావనుండైన సర్వేశ్వరుని, మఱవియై యిన్ఱి - మరుపులేక, మనత్తువైప్పార్ - ధ్యానించుదురు.

తా॥ జన్మజరామరణాది సాంసారిక దుఃఖమునుండిదొలంగి ప్రకృతివినిర్ముక్తులై తేజోరూపమైన యాత్మానుభవమునొంది కైవల్యమునాశించి,చక్రధరుండైన సర్వేశ్వరుని ధ్యానించి, ఆ సౌన్దర్యానుభవమునపేక్షించక *పరమపావనుండనియే యాసర్వేశ్వరునియుపాసనజేసెడి ప్రయోజనాన్తరపరులైన కైవల్యార్థులకున్న వారుగోరిన ఫలమునిచ్చెడి సర్వేశ్వరుండే పరమధార్మికుడని.

వైప్పామ్ మరున్దామడియరై *వల్వినై
త్తుప్పామ్బులనైన్దుమ్ తుఞ్జుక్కుడానవన్ *
ఎప్పాల్ యవర్క్కుమ్ నలత్తా లుయర్న్దుయర్న్దు*
అప్పాలవనెఱి ళాయన్ కొళ్గున్ఱే. ౨

అ॥ ఎప్పాల్ - సమస్తలోకములలోనున్న, యవర్క్కుమ్ - బ్రహ్మాదిసమస్తచేతనులకంటె, నలత్తాల్ - ఆనన్దముచే, ఉయర్న్దుయర్న్దు - మిక్కిలియతిశయించి, అప్పాలవన్ - వాఙ్మనస్సులకగోచరుండును, ఎఱిళాయన్ - మాకును, ఆయర్ - గోపులకును, కొళ్గున్ఱు - నిర్వాహకుండును, వల్వినై - క్రూరములైన, వినై - పాపకర్మలకుఁగారణంబులైన, తుప్పామ్ - బలిష్ఠములైన, పులనైన్దుమ్ - పఞ్చేన్ద్రియములచే, అడియరై - దాసులను, తుఞ్జుక్కుడాన్ - దుఃఖించునటులఁజేయనివాఁడునైన, అవన్ - ఆసర్వేశ్వరుఁడు, వైప్పామ్-నిధివలె పురుషార్థమగును. మరున్దామ్ - ఔషధమువలె దుఃఖమునుబోఁగొట్టును.

కైవల్యమనగా - ప్రకృతిమణ్డలమున కవధిరైన విరజానదికి పైభాగమందున్న మోక్షమందొకభాగము. అక్కడనున్నవారికి భగవదనుభవములేదు. వారు స్వయంప్రకాశమైన తనయాత్మస్వరూపమును ననుభవింతురు. ఆమోక్షమునకుఁగారణము - శ్రియఃపతియొక్క వాత్సల్యాదిగుణములను వదలి పరమపావనుఁడని యేయుపాసించుటయని.

తా॥ ఆనన్దము మొదలగు సమస్తకల్యాణగుణములచే బ్రహ్మాదులనతిశయించి, వాఙ్మన స్సులకగోచరుండైయున్న సర్వేశ్వరుడు తనభక్తులకు పఞ్చేన్ద్రియముల చేఁగలిగెడి పాపకర్మములను దొలగింపఁజేసి సకలపురుషార్థభూతుండైయుండునని.

ఆయర్ కొళ్గుందా యవరాల్ పుడై యుణ్ణుమ్*
మాయప్పిరాన్నై యెన్మాణిక్క చ్చోదియై*
తూయవముడై ప్పురుగిప్పురుగి*ఎఱ
మాయప్పిఱవి మయర్వఱుత్తేనే. 3.

అ॥ ఆయర్ - గొల్లలకు, కొళ్గుందాయ్ - ప్రధానుండై, ఆవరాల్ - ఆగొల్లలచే, పుడై యుణ్ణుమ్ - దెబ్బలుబడెడి, మాయప్పిరాన్నై - ఆశ్చర్యభూతుండైనస్వామియై, ఎన్మాణిక్క - చోదియై, నా కిన్ద్రనీలమాణిక్యమునలె ప్రకాశించుచున్న కాన్తిగలవాఁడై, తూయవముడై - దోషములేని యమృతతుల్యుండైన శ్రీయఃపతిని, పురుగిప్పురుగి - నిరన్తరముగాననుభవించి, ఎఱ - నాయొక్క మాయమ్ - ప్రకృతిసంబన్ధముచేఁగలిగిన, పిఱవి - జన్మముచేసంపాదింపఁబడిన, మయర్వు - అజ్ఞానమును, అఱుత్తేన్ - ఛేదించితిని.

తా॥ భక్తవత్సలుఁడై గోపకులమందవతరించి వెన్నదొంగలించి, అప్పుడాగొల్లలచేఁ దెబ్బలుతినునట్టి సౌశీల్యగుణముగలవాఁడును, అత్యద్భుతసౌన్దర్యము గలవాఁడునైన శ్రీయఃపతియొక్క నిరన్తరానుభవముచే నాయజ్ఞానములన్నియు వదలిపోయినవని.

మయర్వఱ వెన్మనత్తే మన్నినాన్ఱన్నై*
ఉయర్విన్నై యేతరు మొణ్ శుడర్ క్కణ్ణినై*
అయర్విలమరర్గళ్ కాదికొళ్గుందనై*ఎన్.
ఇన్నిశైవినై యెన్శొల్లియాన్ విడువేనో. ౪.

అ॥ మయర్వు - అజ్ఞానము, అఱ - సమూలముగాబోవునట్లు, ఎన్మనత్తే - నామనస్సునందు, మన్నినాన్ఱన్నై - అమరియుండువాడును, ఉయర్విన్నై - నాజ్ఞానభక్త్యాదులను, తరుమ్ - ఇచ్చువాఁడును, ఒణ్ - విలక్షణమైన, శుడర్ క్కణ్ణినై - తోజోరాశిరూపుండును, అయర్వు - మరపు, ఇల్ లేని, అమరర్గళ్ - నిత్యసూరులకు, ఆదికొళ్గుందనై - కారణభూతుండును ప్రధానుండును, ఎన్నిశైవినై - నన్నువశ్యునిగాఁజేసుకొనినవాఁడునైన సర్వేశ్వరుని, యాన్ - నేను, ఎన్శొల్లి - ఏమిచెప్పి, విడువేన్ - విడిచెదను.

తా॥ నాయజ్ఞానముబోవునట్లు నామనస్సునందు నిత్యవాసము జేయుచు, తన ప్రకాశమానములైన కల్యాణగుణస్వరూపాదులు నాకువిశదమగునట్లు భక్తినొసంగి, సర్వజ్ఞులైన నిత్యసూరులతోఁజేరియున్న ప్రకారముగా నాతోగూడుకొనియున్న సర్వేశ్వరునియందు నే నేమిదోషములు నాఱోపించి విడిచెదనని. ౪

విడువేనో వెన్నిళకైక్క యెన్నావియై*
నడువే వన్దుయ్యకొళ్గిన్ఱ నాదనై *
తొడువే శెయ్ దిళవాయ్చ్చియర్ కణ్ణినుళ్ *
విడవే శెయ్దు విట్టిక్కుమ్బిరానై యే. ౫.

అ॥ ఎఱ్ఱిళకైక్క - నాకుదీపమువంటివాడును, ఎన్నావియై - నాప్రాణభూతుండును, నడువేవన్దు - మధ్యయందువచ్చి, ఉయ్యకొళ్గిన్ఱ - ఉజ్జీవింపఁజేసుకొనుచున్న, నాదనై - నాయకుండును, తొడువే - కపటవ్యాపారములను, శెయ్దు - చేసి, ఇళవాయ్చ్చియర్ - వయస్సు వాండ్రలైన గొల్లస్త్రీలయొక్క, కణ్ణినుళ్ - నేత్రములలో, విడవేశెయ్దు - విడిచి (ఆగుబడి), విట్టిక్కుమ్ - వారినికటాక్షించుచున్న, పిరానై - ఉపకారకుండునైన సర్వేశ్వరుని, విడువేనో - (నేను) విడిచెదనా.

తా॥ గోసులమందలి పురుషులకగుబడకనే నిర్హేతుక కృపచేత తరుణులైన గోపస్త్రీలయమూత్రమగుబడి అచ్చట వెన్నదొంగలించడము మొదలగు కొన్నిదొంగతనములనుజేసి యాగొల్లసతులను గటాక్షించి పరమోపకారమొనర్చిన సర్వేశ్వరుండు, సేనన్యపరుఁడనైనను నాసమయముజూచి నామనస్సునందుఁ బ్రవేశించి నాయజ్ఞానమును దొలఁగజేసి, అహఙ్కారాదులచే నశింపకుండునట్టుజేసి నన్ను బ్రతికించి నాకు నాథుఁడైయున్నప్పుడు వానిని నేనెట్లు విడిచిదొలఁగెదనని ౫

పిరాఱ్ పెరునిలఙ్కణ్ణవన్ *పిన్నుమ్
పిరాయ్ మలర్ త్తుళాయ్ వేయ్న్ద ముడియఱ్ *
మరామరమెయ్ద మాయవన్ *ఎన్నుళ్
ఇరానెనిల్ పిన్నై యాన్ ఒట్టువేనో. ౬.

అ॥ పిరాఱ్ - ఉపకారకుండై, పెరునిలమ్ - (ప్రళయమందండభిత్తిలోనంటుకొనియున్న) గొప్పభూమిని, కీణ్డవఱ్ - విడదీసినవాఁడును, పిన్నుమ్ - గుచ్చఁబడిన, విరాయ్ - పరిమళము గల, మలర్ - వికసించియున్న, తుళాయ్ - తిరుత్తుళాయిచేతను, వేయ్న్ద - చుట్టఁబడిన, ముడియఱ్ - శ్రీకిరీటముగలవాడును, మరామరమ్ - సాలవృక్షములను, ఎయ్ద - పడగొట్టిన, మాయవఱ్ - ఆశ్చర్యభూతుండుసైన సర్వేశ్వరుండు, ఎఱ్ - నాయొక్క, ఉళ్ - మనస్సునందు, ఇరానెనిల్ - ఉండనన్నచో, పిన్నై - తరువాత, యాఱ్ - నేను, ఒట్టువేనో - ఒప్పుకుంటునా ?

తా॥ అందముగాగుచ్చబడిన తిరుత్తుళాయి మాలికచే నలంకరింపఁబడియున్న తన దివ్యవిగ్రహసౌన్దర్యమునును, వరాహావతారంబెత్తి భూమినుద్ధరించిన చర్యనును, శ్రీరామావతారమెత్తి యాశ్రితపరతన్త్రుఁడై సాలవృక్షములనేడింటిని బడద్రోసిన దివ్యచేష్టితమునును నాకగుపఱచి నన్ను బళబళమనుచుండి, ఇప్పుడు నన్ను విడిచిపోతానన్నచో నేనొప్పుదునా? యని, ౬

యానొట్టి యెన్నుళిరుత్తువ మెన్నిలత్*
తానొట్టి వన్దెన్ తనినెఞ్జై వఞ్చిత్తు*
ఊనొట్టి నిన్రెన్నుయిరిల్ కలన్దు*ఇయల్
వానొట్టుమో వినియెన్నై నెగిళ్‌క్కవే. ౭.

అ॥ యాత - నేను, ఒట్టి - అపేక్షించి, ఎన్నుళ్ - నాహృదయమందు, ఇరుత్తువమ్ - (సర్వేశ్వరుని) స్థాపించెదను; ఎన్ఱ - అని, ఇలత - నేనుదలఁచియుండలేదు. తాత - ఆసర్వేశ్వరుఁడే, ఒట్టివన్దు - ఆశపడివచ్చి, ఎత - నాయొక్క, తని - స్వతంత్రమైన, నెఞ్జై - మనస్సును, వఞ్చిత్తు - నాకుఁదెలియక వశపఱచుకొని, ఊత - శరీరమునందు, ఒట్టినిన్ఱు .. ఆమరియుండి, ఎన్నుయిరిల్ - నాయాత్మయందు, కలన్దు - కలిసి, ఇయల్వాత - ఇట్టిస్వభావముగలవాఁడు, ఇని - ఇఁకమీఁద, ఎన్నై - నన్ను నెగిళ్‌క్క - ఉపేక్షించుటకు, ఒట్టుమో - సమ్మతించునా?

తా॥ నాసమ్మతిలేకుండనట్లుండే యాశ్రీయఃపతి నామనస్సునఁ బేక్షించిపచ్చిప్రవేశించి నన్ను వశపఱచుకొని, ఈహేయశరీరమందలి నాయాత్మతోఁగలసియుండువాఁడు నన్నిఁకవిడిచి పోవునాయని. ౭

ఎన్నై నెగిళ్‌క్కలు మెన్నుడై నన్నెఞ్జ
న్నన్నై *అగల్విక్క త్తానుమ్ కిల్లానిని*
పిన్నై నెడుమ్బణై త్తోళ్ మగిళ్‌వీడుడై *
మున్నై యమరర్ ముళుముదలానే. ౮.

అ॥ పిన్నై - నప్పిన్నైప్పిరాట్టియొక్క, నెడుమ్ - పొడవైన, పణై - మొదలువంటి, తోళ్ - భుజమును, మగిళ్‌వీ - సంతోషించియనుభవించుడమనెడి, వీడుడై - ఉత్కర్షముగలవాఁడును, మున్నై - పూర్వికులైన, అమరర్ - నిత్యసూరులయొక్క, ముళు - సమస్త పురుషార్థములకును, ముదలానే - కారణమైయుండువాఁడునైనశ్రీయఃపతి, ఎన్నై - నన్ను, నెగిళ్‌క్కలుమ్ - విడిపించి నను, ఎన్నుడై - నాయొక్క, నల్ - విలక్షణమైన, నెఞ్జమ్ - మనస్సును, అగల్విక్క - విడిపించుటకు, ఇని - ఇక, తానుమ్ - తానును, కిల్లాత - సమర్థుఁడుకాఁడు.

తా॥నప్పిన్నైప్పిరాట్టితో సంశ్లేషించి యానందముననుభవించుచున్న, నిత్యసూరులకు నిర్వాహకుండైన శ్రీయఃపతి నన్ను గుణహీనునిగానెంచి తనవద్దనుండి నన్ను విడిపించినను, తనకుశేషబడియున్న నామనస్సును విడిపించుట యాసర్వేశ్వరునికిఁగూడ నశక్యమైయుండునని, ౮

అమరర్ ముళుముదలాగియ వాదియై*
అమరర్‌క్కముదీన్ద వాయర్‌కొళుందై*
అమరవళుమ్బు త్తుళాయ్ వియన్మార్పి*
అమర త్తళువిప్ పోని యగలుమో. ౯.

అ॥ అమరర్ - నిత్యసూరులయొక్క, ముఱ్ఱు - స్వరూపస్థితికిముందలగన్నిటికిని, ముదలా గియ - కారణమైయున్న వాడును, ఆదియై - సర్వకారణుండును, అమరర్‌కు - ఇంద్రాదిదేవ తలకు, అముదు - అమృతమును, ఈన్ద - ఇచ్చినవాడును, ఆయర్ - గోపలకు, కొఱ్ఱైక్ - కారణ భూతుండునైన శ్రీయఃపతిని, ఎన్నావి - నాయాత్మ, అమర - అమరి, అఱ్ఱుమ్ - చేరునట్లు, తుఱ్ఱు - వెతకి, అమర - చక్కగా, తఱ్ఱువిత్ తి - కలిసియుండెను; ఇనియగలుమో-ఇంక విడుచునా ?

తా॥ నిత్యవిభూతికిని లీలావిభూతికిని కారణమైన పరాత్పరుడును, దేవతలపేక్షించిన యమృతమునిచ్చి యర్థికల్పకుండైన నులభుండును, గోపకులమందవతరించిన నుశీలుడునైన సర్వేశ్వరునితో చక్కగాగలిసి గుణానుభవముజేయుచున్న నాయాత్మను, ఇంక శ్రీయఃపతిపద్ధ నుండి విడిపించుట యశక్యమని.

అగలిలగలు మణుగిలణుగుమ్*
పుగలుమరియ్ పొరువల్లనెమ్మాన్*
నిగరిలవన్బుక్ పాడియిళై ప్పిలమ్*
పగలుమిరవు మ్పడిన్దు కుడైన్దే. ౧౦.

అ॥ అగలిల్ - (ధనాదులనుగోరి తనతో) విశ్లేషించినయెడల, అగలుమ్ - తానువిడుచు వాడును, అణుగిల్ - (అనన్యప్రయోజనులై) సమీపించినయెడల, అణుగుమ్ - వారితోడజేరి యుండువాడును, పుగలుమ్ - (అభక్తులు) పొందుటకు, అరియ్ - దుర్లభుండును,పొరువల్ల్ - (అశ్రితులను) తనసమీపమందుడజేర్చుకొనువాడును, ఎమ్మాన్ - నాకుస్వామియు, నిగరిల్ - ఒప్పు లేనివాడునైన, అవన్ - ఆసర్వేశ్వరునియొక్క, పుగఴ్ - గుణములను, పగలుమిరవుమ్ - రాత్రింబగళ్ళు, పడిన్దు - అమరియుండి, కుడైన్దు - విమర్శించి, పాడి - గానముజేసి, ఇళై ప్పిలమ్ - శ్రమలేనివారమై యుందుము.

తా॥ ధనాది యితరప్రయోజనముల నపేక్షించివచ్చి తనవద్దనుండి వారికోరికలను నెర వేర్చుకొనిపోయ్యెడి యభక్తులను వదలి, అనన్యప్రయోజనులైవచ్చిన భక్తులతోగలిసి, అభక్తులకు దుర్లభుండై భక్తులకు నులభుండైయున్న మాస్వామియొక్క కల్యాణగుణములను మిక్కిలి విమ ర్శించి రాత్రింబగళ్ళు పాడియు తృప్తినొందనివాడనైతినని. ౧౦

కుడైన్దు వణ్ణుణుమ్ తుఱ్ఱాయ్ ముడియానై*
అడైన్ద తెన్కురుగూర్ చ్చడగోపన్*
మిడైన్ద శొల్ తోడై యాయిర త్తిప్పత్తు*
ఉడైన్దు నోయ్‌గళై యోడువిక్కుమే. ౧౧.

అ॥ వణ్ణు - తుమ్మెదలు, కుడైన్దు - ప్రవేశించి, ఉణ్ణుమ్ - మధుపానము జేయుచున్న, తుఱ్ఱాయ్ - తిరుత్తుఱ్ఱాయిమాలను, ముడియానై - శిరస్సునందుగల సర్వేశ్వరుని, అడైన్ద-

ఆశ్రయించిన. తెళ్ - నుందరమైన, కురుగూర్ - తిరునగరియందు వేంచేసియున్న, కడగోవళ్ - నమ్మా ళ్వార్లయొక్క మిడైన్ద - నిండియున్న, కొల్‌తొడై - క్రీనూ క్తిమాలికరయిన, ఆయిర త్తిప్పత్తు - వెయ్యిపాశురములలో నీపదిపాశురములు, నోయ్‌గళై - మహావ్యాధులను, ఈడైన్ద - తునకలగు నటులజేసి, ఓడువిక్కుమ్ - పారిపోవునట్లునుజేసును.

తా॥ ఆధిరాజ్యసూచకమైన తిరుత్తుళాయిమాలగల సర్వేశ్వరుని యాశ్రయించిన నమ్మా ళ్వార్లుసాయించిన మధురములైన పదములచే నమరియున్న నీపదిపాశురములే సమస్తవ్యాధులను బోఁగొట్టునని, ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౮ - వ తిరువాయ్‌మొళి.

అవతారిక - ఈతిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరుఁడకృత్రిముఁడై యాశ్రితులతో సంశ్లేషించునని వానియార్జవగుణమును సాయించుచున్నారు.

‡‡ ఓడుమ్పుళ్ళ్‌ఏఱి* శూడుమ్ తణ్‌తుళాయ్*
నీడు నిన్ఱువై * ఆడుమమ్మానే. ౧

ఆ॥ అమ్మాన్ - స్వామియైనశ్రీయఃపతి, పుళ్ - పక్షియైన గరుత్మంతుని, ఏఱి - ఎక్కి, ఓడుమ్ - వేంచేయును. తణ్ - చల్లని, తుళాయ్ - తిరుత్తుళాయమాలను, శూడుమ్ - ధరించును. నీడునిన్ఱు - చిరకాలము వసించి, అవై - వారితో, ఆడుమ్ - సంశ్లేషించును.

తా॥ గరుత్మంతుడు భగవంతునికిఁ గైంకర్యముజేయవలయునని తలఁచినప్పు డాకోరికను నెరవేర్చుటకును, అచ్చటచ్చటనున్న నిత్యసూరులకు సేవసాయించుటకును తనవాహనమైన గరుత్మంతునిమీఁద వేంచేసి యచ్చటచ్చట సర్వేశ్వరుడుసంచరించియు, తనవిశ్లేషము సహింపక తిరుత్తుళాయి వాడునప్పుడు దానిప్రీతికొఱకై తా నాతిరుత్తుళాయిని ధరించియు, ఇట్లుభక్తులతో నిత్యసంశ్లేషముగలవాఁడై యుండునని. ౧.

అమ్మానాయ్ పిన్నుమ్* ఎమ్మాణ్బు మానాఁ*
వెమ్మా వాయ్‌కీణ్డ* శెమ్మా కణ్ణనే. ౨

అ॥ అమ్మానాయ్ - స్వామియైనవాఁడును. వెమ్ - క్రూరమైన, మా - గుట్టమైవచ్చిన కేశియనెడి రాక్షసునియొక్క, వాయ్ - నోటిని, కీణ్డ - చీల్చినవాఁడును, శెమ్ - ఎఱ్ఱని, మా - విశాలమైన, కణ్ణఁ - నేత్రములుగలవాఁడునైన సర్వేశ్వరుండు, పిన్నుమ్ - మఱియు, ఎమ్మాణ్బుమ్ - నుందరమునైన సమస్తవిశారములుగలవాఁడై, ఆనాఁ - ఆయెను.

తా॥ ఆస్వామి యాశ్రిత రక్షణార్థమై యతిసుందరమునైన యనేకావతారములెత్తెను; అప్పుడు తనను క్రింగవచ్చిన కేశియనెడి రాక్షసుని జంపి యాశ్రితవిరోధులను బోగొట్టి, ఆప్రీతి చేసెట్టని నేత్రములుగలవాడై యుండెనని. ౭

కణ్ణావా నెన్నుమ్* మణ్ణోర్ విణ్ణోర్క్కు-*
తణ్ణార్ వేఙ్గడ* విణ్ణోర్ నెయ్వానే. ౩

అ॥ మణ్ణోర్ - భూమియందు నివసించెడి మనుష్యులకును, విణ్ణోర్క్కు - ఊర్ధ్వలోకములలో వసించెడిదేవతలకును, ఎన్నుమ్ - ఎల్లప్పుడును, కణ్ణావా - నేత్రముగానుండెడిసర్వేశ్వరుండు, తణ్ - శైత్యముచే, ఆర్ - పూర్ణమైన, వేఙ్గడమ్ - వేఙ్కటాచలమనెడి, విణ్ణోర్ నిత్యనూరుమ (నిత్యవాసముజేసెడి,) వెయ్వాక - పర్వతమునందు వేంచేసియున్నాడు.

తా॥ సర్వజ్ఞులై దేవతలకును అజ్ఞులైన మనుష్యులకును, జ్ఞానప్రదానముజేయుచు పరమపదమందువేంచేసి యుండువాడు, సంసారులకొఱకై నిత్యనూరి నేవ్యంబైన చల్లని వేఙ్కటాద్రియందు వేంచేసియున్నాడని. ౩.

వెయ్వాయ్ ఒన్ఱెడుత్తు* ఒఱ్ఱుమిన్ఱియే*
నివ్వుమమ్మాక్ శీర్* కల్వన్ వైగలే. ౪

అ॥ ఒన్ఱు - ఒక, వెయ్వాయ్ - పర్వతమును, ఎడుత్తు - ఎత్తి, ఒఱ్ఱుమ్-ఆయాసము, ఇన్ఱియే - లేకనే, నివ్వుమ్ - నిలిచెడి, అమ్మాన్ - స్వామియొక్క, శీర్ - కల్యాణగుణములను, వైగల్ - ప్రతిదినమును, కల్వన్ - అభ్యసించెదను.

తా॥ దేవేంద్రుండు గోపలమీదఁ గోపగించి సప్తరాత్రమును రాళ్లవర్షమునువర్షింపగా నప్పు డాగోపలయందుఁగారుణ్యముచే యనాయాసముగా గోవర్ధనపర్వతమునెత్తిరక్షించిన పరమదయాళుడైన స్వామియొక్క కల్యాణగుణములను ప్రతిదినమభ్యసించెదనని. ౪.

వైగలుమ్ వెణ్ణెయ్* కైకలన్దుణ్ణాన్*
పొయ్‌కలవాదు*ఎన్ మెయ్‌కలన్దానే. ౫

అ॥ వైగలుమ్ - ఎల్లప్పుడును, వెణ్ణెయ్ - వెన్నను, కైకలన్దు - చేతులతోఁగలిపి, ఉణ్ణాన్ - ఆరగించిన కృష్ణుడు, పొయ్‌కలవాదు - అబద్ధములేక, ఎన్ - నాయొక్క, మెయ్ - శరీరమునందు, కలన్దాన్ - కలిసియుండెను.

తా॥ గోపస్త్రీలు దాచి యుంచిన వెన్నను గనిపెట్టి తనచెండుచేతులతోఁగలిపి యారగించిన సర్వేశ్వరుడు, వెన్నచేఁబూయబడిన నిగ్రహముతోనువచ్చి నాళరంగమనందుఁగలిసి వేంచేసియుండెనని. ౫.

కలన్దెన్నావి* నలఙ్గొళ్ నాదన్*
పులన్‌కొళ్ మూణాయ్* నిలమ్ కొణ్ణానే. ౬

అ॥ కలన్దు - కలిసియుండి, ఎన్నావి - నాయాత్మయొక్క, నలమ్ - శోపత్వమనెడి మంచి తనమును, కొళ్ - అంగీకరించిన, నాదన్ - స్వామి, పులన్ - ఇంద్రియములను, కొళ్ - ఆకర్షించెడి, మాణాయ్ - వామనబ్రహ్మచారియై, నిలమ్ - భూమిని, కొణ్డాన్ - స్వాధీనపఱచుకొనెను.

తా॥ సకలజనమనోహరంబైన వామనావతారంబెత్తి మహాబలివద్దనున్న భూమిని తనకువశపఱచుకొనిన నాథుఁడు, ఈదివ్యచేష్టితములను నాకుఁగనుపఱచి నాశరీరమందుండి నన్ను దాసుని గాఁజేసుకొనెనని. ౬

కొణ్డానేళ్ విడై * ఉణ్డా నేళ్ వైయమ్*
తణ్డామమ్ శెయ్దు*ఎన్ ఎణ్ణానాన్ నే. ౭

అ॥ ఏళ్విడై - సప్తవృషభములయొక్క (ప్రాణములను), కొణ్డాన్ - తీసినవాఁడును, ఏళ్వైయమ్ - సప్తలోకములను, ఉణ్డాన్ - ఆరగించినవాఁడునైన శ్రీయఃపతి, తన్ - చల్లని, తామమ్ - పరమపదమందున్ను (ప్రీతిని) శెయ్దు - (నాయందు) చేసి, తాన్ - తాను, ఎన్ - నాయొక్క, ఎణ్ - మనోరథప్రకారము, ఆనాన్ - ఆయెను.

తా॥ ప్రళయకాలమునందు సప్తలోకములనారగించుట, నప్పిన్నప్పిరాట్టివివాహముకొఱకై యేడువృషభములను జంపుట, ఇట్టిమొదలగుదివ్యచేష్టితములను జూచి నేనాభగవంతునికిదాస్యముజేయవలయునని యపేక్షించగా, నామనోరథమును నెరవేర్చి నాయందత్రిప్రేమజేసెనని, ౭

ఆనా నానాయిన్* మిూనో డేనముమ్*
తా నానానెన్నిల్* తానాయ శ్శ్జ్గే. ౮

అ॥ ఎన్నిల్ - నాయందు, తానాయ - తానుజేసిన, శ్శ్జ్గు - సంగముచే, తాన్ - తాను, ఆనాయిన్ - గొల్లవాఁడై, ఆనాన్ - అవతరించెను, మిూనోడు - మత్స్యావతారముతోఁగూడ, ఏనముమ్ - వరాహమై, ఆనాన్ - అవతరించెను

తా॥ నాయందున్నప్రీతిచే భోగ్యమైన తనచేష్టితములను నాకనుభవము జేయించుటకై సర్వేశ్వరుండు కృష్ణమత్స్యవరాహావతారములు మొదల గనేకావతారంబులనెత్తెనని. ౮

శ్శ్జ్గు శక్కరమ్* ఆళియిల్ కొణ్డాన్*
ఎట్టుమ్ తానాయ* నట్టిల్ నాదనే. ౯

అ॥ ఎట్టుమ్ - దేవమనుష్యాది సమస్తజాతులలోను, తానాయ - తానవతరించినవాఁడై, నట్టిల్ - మనయొక్క, నాదన్ - స్వామియైన శ్రీయఃపతి, ఆమ్ - సుందరంబులైన, కైయిల్ - శ్రీహస్తములయందు, శ్శ్జ్గుశక్కరమ్ - శఙ్ఖచక్రములను, కొణ్డాన్ - ధరించెను.

తా॥ నన్నుపళపఱచుకొనుటకై శ్రీయఃపతి యవతరించిన దివ్యావతారము లన్నిటిలోను శఙ్ఖచక్రాది సమస్తదివ్యాయుధములతో నవతరించెనని. ౯

నాదన్ ఞాలత్తిల్* పాద నెన్నమ్మాన్*
ఓదమ్మాల్ కిళర్* వేద నీరనే. ౧౦

అ॥ నాదక్ - సమస్తములకు స్వామియు, ఞాలమ్ - భూమిని, కొళ్ - ఆక్రమించిన, పాదక్ - తిరువడికళ్గలవాఁడును, ఎన్నమ్మక్ - నాకుస్వామియైనవాఁడునైన శ్రియఃపతి, ఓద మ్బాల్ - సముద్రమువలె, కిళర్ - పొంగుచున్న, వేదమ్ - వేదములచేబ్రతిపాదింపఁబడిన, నీరక్ - ఆర్జవగుణముగలవాఁడు.

తా॥త్రివిక్రమావతారఁ బెత్తి సమస్తలోకములను గొలిచిన శ్రియఃపతియొక్క నిరవధికమైన కల్యాణగుణములను, సముద్రముప్పొంగునట్లు పైపైపెర్ధిల్లుచున్న వేదములే చెప్పవలెనుగాని మతి యొకరికసాధ్యంబని. ౧౦

‡‡ నీర్‌పుర్వై వణ్ణక్* శీర్‌శడగోపక్*
నేర్‌దలాయిరత్తు* ఓర్‌దలివై యే. ౧౧

అ॥ నీర్‌పుర్వై - జలమువంటి, వణ్ణక్ - స్వభావముగల శ్రియఃపతియొక్క, శీర్ - కల్యా ణగుణములను బ్రతిపాదించెడి, శడగోపక్ - నమ్మళ్వార్లు, నేర్‌దల్ - సాయించిన, ఆయిరత్తు వెయ్యిపాశురములలో, ఇవై - ఈపదివాశురములు, ఓర్‌దల్ - విచారించి సాయింపఁబడినవి.

తా॥ అతిశీతలమై భోగ్యమైన తిరుమేనుగల సర్వేశ్వరునియొక్క వాత్సల్యాది మహాగుణ ములనుసంధించి సంసారులుజ్జీవించుటకై పరమకారుణికులైన నమ్మళ్వార్లు, ఆ గుణములు నీ తిరువాయ్‌మొళిలో సాయించిరని. ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

౯-వ తిరువాయ్‌మొళి.

—ంఃఃం—

అవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరుఁడాళ్వార్లను సంశ్లేషించుటకై వారి సమీపమందు వేంచేసినప్పుడా సర్వేశ్వరుని యాళ్వార్లు సేవించి తృప్తులై, అయనుభవరసమును సాయించుచున్నారు.

‡‡ ఇవైయు మవైయు ముయైయు మివరు మవరు మువరుమ్*
యవైయుమ్ యవరుమ్ తన్నుళ్ యాగియు మాక్కియుమ్ కాక్కుమ్*
అవైయుళ్ తనిముదలెమ్మాక్ కణ్ణపిరా నెన్నముదమ్*
శువైయక్ తిరుక్ మణాళ నెన్నుడై చూళ్గలుళానే. ౧

అ॥ ఇవైయుఁ - సమీపమందున్నవియు, అవైయుమ్ - దూరమందున్నవియు, ఉవై యుమ్ - మధ్యమునన్దున్నవియునైన ఆచేతనవస్తువులనును, ఇవరుమ్ - సమీపమందుండువారును, అవరుమ్ - దూరమునందుండువారును, ఉవరుమ్ - మధ్యమందుండు వారునునైన చేతనవస్తువుల నును, యవైయుమ్‌యవరుమ్ - సమస్తచేతనాచేతనవస్తువులనును, తన్నుళ్ - తనలో, ఆగియుమ్ - చేర్చుకొనియు (అనగా సంహారముచేసియు), ఆక్కియుమ్ - తిరిగిసృష్టించియు, కాక్కుమ్ -

రక్షించువాఁడును, అశైయుళ్ - అవస్తువులలో వ్యాపించియుండువాఁడును - తనిముదల్ - అద్వతీయుండుసైనకారణభూతుండును, ఎమ్మాక్ - నాస్వామియు, కణ్ణపిరాక్ - నులభుండుసైన ఉపకారకుండును, ఎన్నముదమ్ - నాకు భోగభూతుండును, శువైయక్ - రసికాగ్రగణ్యుండుసైన, తిరువిక్ మణాళక్ - శ్రీయఃపతి, ఎన్నుడై - నాయొక్క, శూళ్‌లుళాక్ - ఇరుపార్శ్వముల యందున్నాఁడు.

తా॥ చేతనాచేత నాత్మకంబులైన సమస్తలోకఁబులను ప్రళయకాలమునందు సంహరించి తనలోనుంచుకొనియు, తిరిగి సృష్టికాలమునందు సృజించియు, అంతర్యామియైయుండియు రక్షించెడి పరమకారణభూతుండును, అతినులభుండును, నాకుభోగ్యభూతుండును, పరమరసికుండునుసైన శ్రీయఃపతి నన్ను వళపఱచుకొనుటకై నాయిరుపార్శ్వముల యందు వాసము జేయుచున్నాఁడని. ౧.

శూళ్‌పలపల వల్లాక్‌తొల్లైయజ్కాల త్తులగై *
కేళ్‌లొన్నాగి యిడన్ద కేళవనెన్నుడై యమ్మాక్ *
వేళ్‌మరుప్పై యొశిత్తాక్ విణ్ణవర్ కోణ్‌లరియాక్ *
ఆళినెడుఙ్డిడల్ శేర్న్దా నవనె న్నరుగ లిలానే. ౨

అ॥ పలపల - అనేకవిధములైన, శూళ్ - అవతారములను, వల్లాన్ - ఎత్తుటకుసమర్థుఁడును, తొల్లై - ప్రాచీనమైన, అమ్ - అందమైన, కాలత్తు కాలమందు, (ఆనగానీవరాహకల్పాదియందు) కేళ్‌లొన్నాగి - ఆసదృశమైన వరాహమై, ఉలగై - లోకములను, ఇడన్ద - ఆణ్ణళ్ళి త్తిలోనుంచి వేరుపఱచినవాఁడును, కేళవక్ - ప్రశస్తములైన కేశములుగలవాఁడును, ఎన్నుడైయమ్మాక్ - నాస్వామియు, వేళ్‌మ్ - కువలయాపీడమనెడి యేనుఁగుయొక్క, మరుప్పై - కొమ్ములను, ఒశిత్తాక్ - విఱిచినవాఁడును, విణ్ణవర్‌కుక్ - దేవతలకుఁగూడ, ఎణ్ణలరియాక్ - తలంచుటకళక్యుఁడును, ఆళి మె - లోతుగ, నెడుమ్ - విశాలమైన, కడల్ - క్షీరాబ్ధియందు, శేర్న్దాక్ - పవ్వళించినవాఁడుసైన, అవక్ - శ్రీయఃపతి, ఎన్నరుగలిలాక్ - నాసమీపమునందున్నాఁడు.

తా॥ ఆసర్వేశ్వరుండు, దేవతలకు సేవసాయించుటకై క్షీరాబ్ధికి వేంచేసియు, అచ్చటపోయి సేవించుట కళక్తులైన భక్తులకొఱకై రామకృష్ణాద్యనేకావతారంబులెత్తియు, ఆయా యవతారములయందుఁజేసిన కువలయాపీడమునుసంహరించుట,సముద్రములోమునిగియున్న భూమిని యెత్తుకొనివచ్చుటమొదలగు దివ్యచేష్టితముల నాచరించియు, సర్వజ్ఞులైన దేవతలకుఁగూడ ఇట్టివాడనితలంచుట కళకుక్యుండై వేంచేసియున్న మాస్వామి యాదివ్యచేష్టితములను నాకుఁగనుపఱచుచు నాసమీపమునందు వేంచేసియున్నాఁడని. ౨

అరుగలిలాయ పెరుమ్ శీ రమరర్ గళాదిముదల్వక్ *
కరుగియసీల నన్మేనివణ్ణక్ శెన్దామరైక్కణ్ణక్ *

పొరుశిలై ప్పుళ్ళువన్దేఱుమ్ పూమగళార్ తనక్కోళ్వన్*
ఒరుకదియిన్ శువైతన్ది ట్టొళివిల నెన్నోడుడనే. 3

అ॥ ఆరుగల్ - వినాశము, ఇల్ - లేనిదియు, ఆయ - నిత్యమైనదియు, పెరుమ్ - మితి లేనివియునైన, శీర్ - కల్యాణగుణములుగలవాఁడై, అమరర్‌గళ్ - దేవతలకు, ఆది - కారణ భూతుండై, ముదల్వన్ - ప్రధానుండై, కరుగియ - నల్లనైన, నీలమ్ - నీలరత్నమువలె, నల్ - విలక్షణమైన, మేనివణ్ణన్ - తిరుమేనుకాన్తిగలవాఁడై, శెమ్ - ఎఱ్ఱని, తామరై - తామరపువ్వు వంటి, కణ్ణన్ - నేత్రములుగలవాఁడై, పొరు - అమరియున్న, శిలై - ఒక్కలుగల, పుళ్ - గరుత్మంతునిపైన, ఉవన్ది - ఆళపడి, ఏఱుమ్ - ఎక్కువాఁడై, పూమగళార్ - పుష్పపుత్రికయైన పిరాట్టికి, తనక్కోళ్వన్ - అద్వితీయనాయకుండైన సర్వేశ్వరుండు, ఎన్నోడుడనే - నాతోఁ గూడనేయుండి, ఒరుకదియిన్ - ఒకమార్గముచే, శువై - భోగ్యతను, తన్దిట్టు - ఇచ్చి, ఒళివిలన్ - విడువకయున్నాడు.

తా॥ దోషరహితంబులై యసంఖ్యేయములైన కల్యాణగుణములుగలవాండును, నిత్యనూతనిర్వాహకుండును, అతిసుందరవిగ్రహముగలవాఁడును, గరుడవాహనుండునైన శ్రీయఃపతి నిత్యసూరులందరియంగును జేయవలసిన ప్రీతిని నాయొక్కనియంచే జేసి యనవరతము రసానుభవమును జేయించుచున్నాఁడని. 3.

ఉడనమర్ కాదల్‌మగళిర్ తిరుమగళ్ మణ్‌మగ ళాయ్‌ప్
పడమగళ్*ఎన్ఱివర్ మూవరాళు ములగముమ్ మూన్ఱిన్*
ఉడనవై యొక్కవి ళుఙ్గి యాలిలై శ్చేర్ న్దవనెమ్మాన్*
కడల్‌మలి మాయప్పెరుమాన్ కణ్ణనెన్నొక్కలై యానే. ౮

అ॥ తిరుమగళ్ - పెరియపిరాట్టియు, మణ్‌మగళ్ - భూమిపిరాట్టియు, ఆయర్‌మడమగళ్ - నప్పిన్నపిరాట్టియు, ఎన్ఱు - అనిప్రసిద్ధులైన, ఇవర్ మూవర్ - ఈమువ్వురును, ఉడన్ - ఎల్లప్పుడును, అమర్ - ఆమరియున్న, కాదల్ - ఆళగల, మగళిర్ - (సర్వేశ్వరునికి) పత్నులైయుండురు. ఉలగముమ్మూన్ఱు - మూడులోకములును, ఆళుమ్ - (ఆశ్రీయఃపతికి) పరిపాలింపఁదగినవైయుండును. ఆవై - ఆలోకములును, ఉడన్ - ఒకటిన్నివిడువక, ఒక్క, ఒక కాలమునందే, విళుఙ్గి -ఆరంగించి, ఆలిలై - వటపత్రమునందు, శేర్ న్దవన్ - పవ్వళించిన, ఎమ్మాన్ - స్వామియు, కడల్ - సముద్రమువంటి, మలి - అధికమైన, మాయన్ - ఆశ్చర్యగుణములుగల, పెరుమాన్ - గొప్పవాఁడునైన, కణ్ణన్ - శ్రీకృష్ణుఁడు, ఎన్నొక్కలైయాన్ - నామధ్యభాగమునందు వేంచేసియున్నాడు.

తా॥ ఆసర్వేశ్వరునికి శ్రీభూనీళాదేవులు దివ్యమహిషులు; పృథివ్యాది సకలలోకములు లీలోపకరణములు; సృష్టిస్థితిసంహారాదులు లీలలు; ఇట్టియనంతములై యాశ్చర్యకరంబులైన కల్యాణగుణంబులుగల శ్రీకృష్ణుఁడు యశోదాదేవి నడుమునందున్నట్లు నానడుమునందు వేంచేసియున్నాడని. ౮.

ఒక్కలైవైత్తు ములైప్పా లుణ్ణైన్ఱు తన్దిడవాఙ్గి*
శెక్కమ్‌శెగ వన్ఱవళ్‌పా లుయిర్‌శెగ వుణ్ణపెరుమాఱ్*
నక్కపిరానోడయను మిన్దిరను మ్ముదలాగ*
ఒక్కవుమ్ తోఱ్ఱియ వీశఱ మాయనై నెన్నెఞ్జినుళ్ళానే.

అ॥ నక్కపిరానోడు - రుద్రుని తోడగు డియున్న, అయనుమ్ - బ్రహ్మయు, ఇన్దిరనుమ్ - ఇంద్రుడును, ముదలాగవుమ్ - వీరు మొదలైన పదార్థములను, ఒక్క - ఒకకాలమునందే, తోఱ్ఱియ - సృజించిన, ఈశన్ - సర్వేశ్వరుడును, ఒక్కలైవైత్తు - తనవడుమునంచుకొని, ములైప్పాల్ - స్తన్యమును, ఉణ్ణైన్ఱు - త్రాగుమని, తన్దిడ - ఇవ్వగా, వాఙ్గి - దానినిస్వీకరించి, శెక్కమ్‌శెగ - మిక్కిలిసెట్టియైన, (తిరువధరముగలవాడై) అన్ఱు - ఆదళయందు, అవళ్‌పాల్ - దానివద్దనున్న, ఉయిర్ - ప్రాణము, శెగ - పోవునట్లు, ఉణ్ణ - ఆరగించిన, పెరుమాన్ - సర్వాధికుండును, మాయన్ - ఆశ్చర్యభూతుండునైన శ్రీయఃపతి, ఎన్నెఞ్జినుళ్ళాన్ - నాహృదయమందున్నాడు.

తా॥ తనను చంపుటకైపచ్చిన పూతనయను రాక్షసి యశోదాదేవిపలే తననువడుమునందెత్తుకొని స్తన్యమును ప్రాగమనియివ్వగా, ఆమాటనంగీకరించి సుందరవదనుండై దానితొడయండుండి, దానిప్రాణము బోవునట్లు దానిపాలును బీల్చియారగించిన యద్భుతచేష్టితుండును, బ్రహ్మాదిస్థావరాన్తమైన సకల లోకములను సృజించి వానిని పరిపాలించువాడునైన శ్రీయఃపతి నాహృయమునందు వాసముజేయుచున్నాడని.

మాయనై నెన్నెఞ్జినుళ్ళాన్ మఱ్ఱుమ్ యవర్‌క్కుమదువే*
కాయముమ్ శీవనున్దానే కాలుమెరియు మవనే*
శేయనణియన్ యవర్‌క్కుమ్ శిన్దైక్కుమ్‌గోశరమల్లన్*
తూయన్ తుయరక్కన్మయక్కన్ నెన్నుడై తోళిరైయానే.

అ॥ కాయముమ్ - దేవాదిశరీరములను, శీవనుమ్ - అందులోనున్న యాత్మలను, తానే - తనకుశరీరముగాగలవాడును, కాలుమ్ - వాయువునున్ను, ఎరియుమ్ - అగ్నినిన్ను, అవనే - అట్లుతనశరీరముగాగలవాడును, శేయన్ - (అభక్తులకు) దూరముగానుండువాడును, అణియన్ - (భక్తులకు) సమీపించియుండువాడును, యవర్‌క్కుమ్ - ఎట్టిజ్ఞానవంతులకును, శిన్దైక్కుమ్ - మనస్సునకును, గోశరమల్లన్ - గోచరముగానివాడును, తూయన్ - పరిశుద్ధుండును, తుయరక్కన్ - (అనాత్మకులకు) విపరీతజ్ఞానజనకుడును, మయక్కన్ - సంశయజనకుండును, ఎన్నెఞ్జినుళ్ళాన్ - నాహృదయమునందు వాసముజేయువాడును, మాయన్ - ఆశ్చర్యభూతుండునైన శ్రీయఃపతి, ఎన్నుడై - నాయొక్క, తోళిరైయాన్ - రెండుభుజములమీద వేంచేసియున్నాడు. మఱ్ఱుమ్ యవర్‌క్కుమ్ - తక్కినయందరికిని, ఆదువే - అట్లుచేయునా?

తా॥ దేవాదిసకలశరీరములకును సకలజీవాత్మలకును పృథివ్యాదిపంచభూతములకు నన్తరాత్మయై నిర్దుష్టుండై యాత్మకత్యన్తసులభుండై యనాత్మకులకు బొందుటకును తలంచుటకునుగూడ

నళక్యండైయుండి వారికియథార్థము తెలియనట్లు సంశయాదులను బుట్టించువాఁడై, ఇట్టియాశ్చర్య భూతుఁడై నాహృదయమునందు వసించెడి సర్వేశ్వరుఁడు గరుత్మంతునిమీఁద వేంచేసియున్నట్టు ఇప్పుడు నారెండుభుజములమీఁద వేంచేసియున్నాడు. ఇట్టియలభ్యలాభము నాకంటెనిఁక నెవరికైనా గలుగునా? యని.

తోళిణై మేలుమ్ ననార్చ్చిన్మేలుమ్ శుడర్మ్ముడిమేలుమ్*
తాళిణై మేలు మ్పునైన్ద తిణ్ణన్‌పుయ్‌ాయుడై యమ్మాఁ*
కేళిణై యొన్‌ఱుమిలాదాఁ కిళరుమ్ శుడరొళిమూర్త్తి*
నాళ్‌ణైన్దొన్‌ఱు మగలా నెన్‌ఱుడై నావినుళానే. ౭

అ॥ తోళిణైమేలుమ్ - రెండుభుజములయందును, నల్ - శ్లాఘ్యమైన, మార్బిన్‌మేలుమ్, వక్షస్థలమునందును, శుడర్ - ఉజ్వలమైన, ముడిమేలుమ్ - కిరీటమునందును, తాళిణైమేలుమ్ - రెండుశ్రీపాదములయందును, పునైన్ద - సమర్పింపఁబడిన, తణ్ - చల్లని, అమ్ - సుందరమైన, తుళాయుడై - తిరుత్తుళాయిగల, అమ్మాఁ - స్వామియు, కేళిణై - తగినఉపమానము, ఒన్‌ఱుమిలాదాఁ - ఒకటియులేనివాఁడును, కిళరుమ్ - వృద్ధిఁబొందుచున్న, శుడరొళి - మిక్కిలి తేజస్సుగల, మూర్త్తి - విగ్రహంబుగలవాఁడును, నాళ్ - ప్రతిదినమును, అణైన్దు - చేరియుండి, ఒన్‌ఱుమ్ - ఒకకాలమునందును, అగలాఁ - విడువనివాఁడునైన సర్వేశ్వరుఁడు, ఎన్‌ఱుమ్‌డైనావినుళాఁ - నానాలికయందున్నాఁడు.

తా॥ నిరవధికమై యత్యుజ్జ్వలమై నిరుపమానంబైన దివ్యసౌందర్యముగల సర్వేశ్వరుఁడు తనదివ్యమంగళవిగ్రహమంతట తిరుత్తుళాయిమాలను సమర్పించుకొని యొకక్షణకాలముగూడ నన్నొడబాయనివాఁడై నానాలికయందు వేంచేసియున్నాఁడని. ౭

నావినుళ్ నిన్‌ఱుమలరుమ్ ఞానక్‌కలైగళు క్కెల్లామ్*
ఆవియు మాక్కైక్‌యుమ్ తానే అళిప్పో డళిప్పవ నానే*
పూవియల్ నాల్ పడన్దోళిఁ పొరుపడై యాళిశఙ్గన్దుమ్*
కావినన్మేని క్కమలక్‌కణ్ణ నెన్‌క్‌ణ్ణినుళానే. ౮

అ॥ నావినుళ్ నిన్‌ఱు - నాకలిలోనుండి, మలరుమ్ - వికసించుచున్న, ఞానమ్ - జ్ఞానసాధనములైన, కలైగళుక్కెల్లామ్ - విద్యలన్నిటికిని, ఆవియుమ్ - ప్రాణమైనయర్థమునును, ఆక్కైక్‌యుమ్ - శరీరమైనళబ్ధమునును, తానే - తానేనిర్వాహకుఁడై, అళిప్పోడు - సంహారముతోఁగూడ, అళిప్పవఁ - సృజించువాఁడై, తానే - తానై, పూవియల్ - పుష్పములచేనలఙ్కరింపఁబడిన, నాల్ - నాలుగైన, తడమ్ - విశాలమైన, తోళిఁ - భుజములుగలవాఁడై, పొరు - యుద్ధమునకు, పడై - ఆయుధమైన, ఆళి - చక్రమును, శఙ్గు - శఙ్ఖమును, ఏన్దుమ్ - ధరించువాఁడై, కావి - నల్లకలువవలె, నల్ - విలక్షణమైన, మేని - తిరుమేనును, కమలమ్ - తామరపుష్పమువంటి, కణ్ణఁ - నేత్రములనును గలవాఁడైన శ్రీయఃపతి, ఎన్‌కణ్ణినుళాఁ - నానేత్రములయందున్నాఁడు

శా॥ సాంద్రసకలవేదప్రతిపాద్యుండును, ఆవేదములయొక్క స్వరూపస్థిత్యాదులకును సమస్త జగత్తులయొక్క ఉత్పత్తిస్థితినాశాదులకును కారణభూతుండును, పుష్పముపలె యతిసుకుమారములైన చతుర్భుజములుగలవాడును, శఙ్ఖచక్రాదిసకలాయుధధరుండును, నల్లకలువవంటి తిరుమేనుగల వాడును, కమలాత్ముండునైన శ్రీయఃపతి ఇట్టి తనస్వరూపమును నాకుఁగనుపఱిచి నాక్షేత్రము లలో వేంచేసియున్నాడని. ౯

కమలక్కణ్ణ నెక్కణ్ణినెనుళ్ళక్ కాణ్బనవక్ కణ్ణాలే*
అమలఙ్గళాగ విఱైక్కుమ్ ఐమ్బులను మవక్‌మూర్ త్తి*
కమలత్తయన్నమ్బిదన్నై క్కణ్ణుదలానోడుమ్ తోన్ఱి*
అమలత్తైయ్‌పత్తోడులగమాక్కి యెన్నెన్ శ్రీయుళానే. ౯.

అ॥ కమలక్కణ్ణక్ - కమలాత్ముండు, ఎన్కణ్ణినుళ్ళక్ - నాక్షేత్రములకుపడెను; కాణ్బక్ (నేనును) సేవించితిని; అవక్ - ఆశ్రీయఃపతి, కణ్ణాలే - నేత్రములచే, అమలఙ్గళాగ - నాదోషములుబోవునట్లు, విఱైక్కుమ్ - కటాక్షించును; ఐమ్బులనుమ్ - పంచేంద్రియములును, అవక్‌మూర్ త్తి - వానికిశరీరములపలె విధేయములైయుండును; కమలత్తు - పద్మమందుఁబుట్టిన, అయక్ అజుఁడనెడిపేరుగల, నమ్బిదన్నై - జ్ఞానపూర్ణులబ్రహ్మను, కణ్ణుదలానోడుమ్ - లలాటనేత్రుండైన రుద్రునితోఁగూడ, తోన్ఱి - సృజించి, అమలమ్ - సత్త్వగుణముగల, తెయ్‌వత్తోడు - దేవతలతోఁగూడ, ఉలగమ్ - లోకములను, ఆక్కి - సృజించెడిశ్రీయఃపతి, ఎన్నెన్ శ్రీయుళాక్ - నాముఖమునందు వేంచేసియున్నాఁడు.

శా॥ బ్రహ్మరుద్రేన్ద్రాది సకలదేవతలతోఁగూడ లోకములను సృజించిన కమలాత్ముండు నాక్షేత్రములకుపడి నాయజ్ఞానము మొదలగుదోషములుబోవునట్లు నన్నుకటాక్షించినప్పుడు నేను వానిని సేవించి సకలేన్ద్రియములచే వాననుభవించితిని. అట్టి సర్వేశ్వరుఁడిప్పుడు నాముఖమునందు వేంచేసియున్నాఁడని.

నెన్ శ్రీయుళ్ నిన్ఱెన్నెన్నయుమ్ నిరై మలర్ ప్పాదఙ్గళ్ శూడి*
కన్ శ్రైత్తు త్తూయ్‌ముడిక్కోల క్కణ్ణపిరాన్ తొళువార్*
ఒన్ శ్రైప్పిఱై యణిన్దానుమ్ నాన్ముగను మిన్దిరనుమ్*
మన్ శ్రై యమరరుమెల్లామ్ వన్దెనదుచ్చియుళానే. ౧౦.

అ॥ నెన్ శ్రీయుళ్ నిన్ఱ - నాముఖమునందుండి, ఎన్నెన్ - నన్ను, ఆళుమ్ - పరిపాలించువాఁడును, నిరై - అందమైన, మలర్ - పుష్పముపంటి, పాదఙ్గళ్ - శ్రీపాదములను, శూడి - తమశిరస్సులయందుంచుకొని, కన్ శ్రీ - గుచ్చబడిన, తుళాయ్ - తిరుత్తులాయిని, ముడి - శిరీటమునన్దుగలవాఁడును, కోలమ్ - సుందరమైనవిగ్రహముగల, కణ్ణపిరాన్ - ఉపకారకుండునైన శ్రీకృష్ణుని, ఒన్ శ్రైప్పిఱై - ఒకచన్ద్రకలను, అణిన్దానుమ్ - శిరస్సు నందుధరించినరుద్రుడును, నాన్ముగనుమ్ - బ్రహ్మయు, ఇన్దిరనుమ్ - ఇన్ద్రుఁడును, మన్ శ్రై - ఇంకనున్న, అమరరుమెల్లామ్ -

దేవతలందురును, తొళువార్ -ఆశ్రయించుదురు; (అట్టిసర్వేశ్వరుఁడు) వన్దు - వచ్చి, ఎనదుచ్చి యుళ్ళాల్ - నాశిరస్సునందున్నాడు.

తా॥ బ్రహ్మరుద్రాది సమస్తదేవతలును, నాముఖమునందు వేంచేసియుండి నన్ను దాస్యపఱచుకొనిన ఈ శ్రీపాదపద్మములను దమతమ శిరస్సులయందుంచుకొనినవారై తిరుత్తొణ్ణాయిమారనుధరించిన యతి సుందరవిగ్రహుఁడైన కృష్ణుని యాశ్రయించుదురు. అట్టి సర్వేశ్వరుఁడిప్పుడు నాశిరస్సునందు వేంచేసియున్నాడని. ౧౦

‡‡ ఉచ్చియుళ్ళే నిఱ్ఱుమ్ తేవతేవఱ్ఱుక్ కిక్-కణ్ణపిరాఱ్ఱుక్-*
ఇచ్చైయుచ్చెల్లవుణర్ త్తి వణ్-కురుగూర్ చ్చడగోపన్*
ఇచ్చొన్న వాయిరత్తు ళ్ళివై యుమోర్ప త్తైమ్బిరాఱ్ఱుక్-*
నిచ్చలుమ్ విణ్ణప్పమ్ శెయ్య నీళ్ కళల్ శెన్ని పొరుమే. ౧౧.

అ॥ ఉచ్చియుళ్ళేనిఱ్ఱుమ్ - నాశిరస్సునందు వేంచేసియున్న, తేవతేవఱ్ఱుక్- దేవాధిదేవుండైన, కణ్ణపిరాఱ్ఱుక్- శ్రీకృష్ణునికి, ఇచ్చై - తమప్రీతిని, ఉళ్- (సర్వేశ్వరునియొక్క) హృదయమందు, శెల్ల - తోచునట్లు, ఉణర్ త్తి - తెలియజేసి, వణ్-కురుగూర్ చ్చడగోపన్ - సుందరమైన కురుకాపురియందు వేంచేసియుండెడి నమ్మాళ్వార్లు, శొన్న-సాయించిన, ఇవ్వాయిరత్తుళ్ - ఈవెయ్యిపాశురములలో, ఓర్ - విలక్షణంబులైన, ఇవైపత్తుమ్ - ఈపదిపాశురములను, ఎమ్బిరాఱ్ఱుక్- మాస్వామికి, విణ్ణప్పమ్ శెయ్య - విన్నపించినచో, నీళ్-దీర్ఘమైన, కళల్-శ్రీపాదములు, శెన్ని - వారిశిరస్సులయందు, నిచ్చలుమ్ - ఎల్లప్పుడును, పొరుమ్ అమరియుండును,

తా॥ తనశిరస్సులయందు వేంచేసియున్న దేవాధిదేవుఁడైన శ్రీయఃపతియందున్న తమభక్తిని వానికనుపఱచి నమ్మాళ్వార్లుసాయించిన యద్వితీయంబులైన నీపదిపాశురములను శ్రీయఃపతి పద్దవిన్నవించువారి శిరస్సులయందాసర్వేశ్వరుని శ్రీపాదములెల్లప్పుడు నమరియుండునని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౧౦ - వ తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో సర్వేశ్వరుఁడిట్లు నాతో సంశ్లేషించుటకుఁగారణమేమనియాలోచించి, ఏకారణమునుజూడక, ఇది సర్వేశ్వరునియొక్క నిర్హేతుక కటాక్షముచే వచ్చినదని సాయించుచున్నారు.

‡‡ పొరుమానీళ్ పడై యాళి శఙ్గత్తొడు*
తిరుమానీళ్ కళల్ లేఱులగున్ఱొళి*
ఒరుమానికుఱ్ఱుళిగి నిమిర్న్ద*అ
క్కరుమాణిక్క మెన్-కణ్ణుళ్ళదాగుమే. ౧.

ఆ॥ పారు - యుద్ధోన్ముఖములును, మా - గొప్పదియు, నీళ్ - వృద్ధిఁబొందుచున్నదియు, పడై - ఆయుధములైనదియునైన, ఆళిశఙ్కత్తోడు - శఙ్ఖచక్రములతోఁగూడ, తిరు - సుందరమైనదియు, మా - పూజ్యంబైనదియు, నీళ్ - పొడవైనదియునైన, కళల్ - తిరువడిని, ఏళ్‌ులగుమ్ - సప్తలోకములలోనున్నవారందరును, తొళ - ఆశ్రయించుటకు, ఒరు - అద్వితీయుండైన, మాణిక్కు-అళిగి - వామనబ్రహ్మచారియై, నిమిర్న్ద - (త్రివిక్రముఁడై) వృద్ధిఁబొందిన, అక్కరుమాణిక్కమ్ - ఆశ్లాఘ్యమైననీలమాణిక్యమువంటి కాన్తిగల శ్రీయఃపతి, ఎన్కణ్ణుళ్ళదాగుమే - నానేత్రములయందగుబడును.

తా॥ నముచిమొదలగు శత్రువులమీఁద కోపగించి తనవిగ్రహములను గొప్పవిగాఁజేసికొని యుద్ధ సన్నద్ధులైయున్న శఙ్ఖచక్రాది దివ్యాయుధములుగల తిరుమేని సౌందర్యమునును, అతిసుందరంబైన శ్రీపాదమునును సర్వశేషాత్ములు నాశ్రయించునటుల వామనావతారమునందు త్రివిక్రముఁడైపెరిగిన ఇన్దీవరశ్యాముఁడైన శ్రీయఃపతి, ఆసౌందర్యముతో నాకు నేత్రసాయించెనని. ౧

కణ్ణుళ్ళే నిఱ్కుమ్ కాదన్మైయాల్ తొళ*
ఎణ్ణిలుమ్ వరు మెన్నినై వేణ్ణువమ్*
మణ్ణుమ్‌నీరు మెరియుమ్ నల్వాయువుమ్*
విణ్ణుమాయ్ విరియు మెమ్బిరాన్ తానే. ౨

ఆ॥ కాదన్మైయాల్ - భక్తితో, తొళిల్ - ఆశ్రయించినయెడల, మణ్ణుమ్ - భూమికిని, నీరుమ్ - జలమునకును, ఎరియుమ్ - అగ్నికిని, నల్ - శ్రేష్ఠంబైన, వాయువుమ్ - వాయువుకును, విణ్ణుమ్ - ఆకాశమునకును, ఆయ్ - అంతరాత్మయై, విరియుమ్ - వ్యాపించుచున్న, ఎమ్బిరాన్ - నాస్వామి, కణ్ణుళ్ళే - నేత్రములలో, నిఱ్కుమ్ - వసించును, ఎణ్ణిలుమ్ - (ఈశ్వరుఁడొకఁడున్నాఁడని) తలంచినను, వరుమ్ - వచ్చును, ఇని - ఇఁకమీఁద, ఎన్ - దేనిని, వేణ్డువమ్ - అపేక్షించెదము. (మనకేమిఫలమనునట.)

తా॥ సకలజగదీశుఁడైన శ్రీయఃపతి, తనయందుభక్తిచేయువారికిని, ఈశ్వరుఁడొకఁడున్నాఁడని తననొప్పుకొనువారికి నత్యంతసులభుండైయుండును; ఇట్లుండఁగా, ఇఁకమనమపేక్షించవలసినదేమున్నదని, ౨

ఎమ్బిరాన్ ఎన్నైతన్నైతనైక్కుమ్
తమ్బిరాన్ *తణ్ణామరై క్కణ్ణన్ *
కొమ్బిరావు నుణ్ణేరిడై మార్వన్ *
ఎమ్బిరాన్ తొళాయ్ ఎడనెఞ్జమే. ౩.

ఆ॥ మడమ్ - విధేయమైన, నెఞ్జమే - మనసా! ఎమ్బిరాన్ - మాస్వామియు, ఎన్నైతన్నైక్కుమ్ - నాతండ్రి తాతమున్నగు మొదలగు నావంశస్థులకందరికిని, తమ్బిరాన్ - స్వామియు,

తణ్ - చల్లని, తామరైక్కణ్ణనై - పద్మములవంటి నేత్రములుగలవాడును, కొమ్బు - ప్రబ్బలిచెట్టువలెనున్న, ఆరావు - సర్పమువలెనున్న, నుణ్ - సూక్ష్మమైన, నేర్ - అనురూపంబైన, ఇడై - నడుముగల శ్రీమహాలక్ష్మిని, మార్వనై - వక్షస్థలమందుఁగలవాడుసైన, ఎమ్బిరానై-స్వామిని, తొళుదాయ్ - ఆశ్రయించుమా.

తా॥ ఓమనసా! నాకుపథ్యమైన నీవు, శ్రీమహాలక్ష్మితోఁగూడి తననేత్రములతోనన్ను చల్లఁగాఁగటాక్షించుచున్న నాకులదేవతయైన నాస్వామిని యాశ్రయించి యుజ్జీవింపుమాయని. 3

నెఞ్జమే నల్లెనల్లె యునైన్ఱ పెరుమాల్
ఎన్ఱెయెయ్యామ్*ఇని యెన్నుకుత్తై వినమ్*
మైన్దనై మలరాళ్ మణవాళనై *
తుఞ్జుమ్మొదుమ్ విడాదు తొడర్‌కణ్డాయ్. ౪

అ॥ నెఞ్జమే - ఓమనసా! నల్లెనల్లె - (నీవుజేసినపని) మంచిదిమంచిది. ఉనైన్ఱ - నిన్ను, పెరుమాల్ - పొందినయెడల, ఎన్ఱెయెయ్యామ్ - ఏపనిజేయము, ఇని - ఇఁకను, ఎన్నుకుత్తై వినమ్ - ఎట్టికొఅతగలవారమైతిమి, మైన్దనై - భోగ్యుండై, మలరాళ్ - శ్రీమహాలక్ష్మికి, మణవాళనై - నాయకుండైన సర్వేశ్వరుని, తుఞ్జుమ్మొదుమ్ - నేనెడబాసినను, విడాదు - విడువకుండ, తొడర్‌కణ్డాయ్ - అనువర్తింపుమా.

తా॥ ఓమనసా! నీవుమిక్కిలి మంచిపనిఁజేసితివి. నీవున్నప్పుడు నాకేకార్యము నసాధ్యముగాదు. నాకొకకొఅతయులేదు. ఇఁకమీదను నొక్కప్పుడు శ్రీయఃపతి నెడబాసియున్నను, నీవెప్పుడును విడువవద్దని. ౪

కణ్డాయేనెఞ్జే కరుమఙ్గళ్ వాయ్‌క్కిన్ఱ*ఓర్
ఎణ్డానుమిన్ఱియే వన్దియలుమాఱు*
ఊణ్డానై యులగేళుమొర్ మూవడి
కొణ్డానై *కణ్ణుకొణ్డానై నీయుమే. ౫

అ॥ నెఞ్జే - ఓమనసా! కరుమఙ్గళ్ - కార్యములు, వాయ్‌క్కిన్ఱ - ఫలించునప్పుడు, ఓర్ - ఒక, ఎణ్ తానుమ్ - తలంపుగూడ, ఇన్ఱియే - లేకనే, వన్దు - వచ్చి, ఇయలుమాఱు - ఫలించువిధంబును, కణ్డాయే - చూచితివిగదా? ఉలగేళుమ్ - సప్తలోకములను, ఊణ్డానై - ఆరగించినవాఁడును, ఓర్ - ఒక, మూవడి - మూడడుగులచే, కొణ్డానై - (ఆలోకములను) స్వీకరించినవాఁడునైన సర్వేశ్వరుని, నీయుమ్ - నీవును, కణ్ణుకొణ్డానై - చూచితివిగదా?

తా॥ ఓమనసా! ఒకరహేతువులేకయే సప్తలోకములను బ్రళయకాలమందారగించి త్రివిక్రమావతారమునందా లోకములను తనమూడడుగులచే నాక్రమించి రక్షించిన శ్రీయఃపతియొక్కదివ్యచేష్టితములను మనమనుభవించితిమిగదా? అట్లుసే, మనకర్మములు ఫలించుకాలము వచ్చినప్పుడు మన తలంపులేకయే ఫలించునని. ౫

నీయుమ్‌నాను మిన్నేర్ నిత్కిల్*మేల్ మఱ్ఱోర్
నోయుమ్ శార్‌కొడాన్ నెఞ్జమే శొన్నేన్*
తాయుం తన్దైయుమా యివ్వులగినిల్*
వాయుమీశన్ మణివణ్ణనెన్దైయే. ౬.

అ॥ నెఞ్జమే ఓమనసా ! నీయుమ్ - నీవును, నానుమ్ - నేనును, ఇన్నేర్ - ఈ విధముగా, నిత్కిల్ - ఉన్నయెడల, తాయుమ్ - తల్లినలెపియుండును, తన్దైయుమాయ్ - తండ్రివలెహితుండునై, ఇవ్వులగినిల్ - ఈలోకమునందు, వాయుమ్ - అవతరించిన, ఈశన్ - స్వామియు, మణివణ్ణన్ - నీలమణివంటికాన్తిగలవాడునైన, ఎన్దై - నాస్వామి, మేల్ - ఇక మీద, మఱ్ఱు - ఎవ్విధంబునైన, ఓర్ నోయుయ్ - ఒక యుపద్రవమున్ను, శార్‌కొడాన్ - పొంద నివ్వడు; శొన్నేన్ - (నీకు) చెప్పితిని.

తా॥ ఓమనసా ! మనమిరువరము సర్వేశ్వరుని యుల్లెల్లప్పుడును విడువకుండ నాశ్రయించి యున్నయెడల, సర్వప్రాణులనున్ను తల్లితండ్రివలె పోషించుచు సర్వస్వామియై యాశ్రితుల భుండైనస్వామి మనకెవ్విధంబులైన బాధలను గలుగఁజేయడు; ఈమాటను నమ్మియుండుమని. ౬.

ఎన్దైయే యెన్ను మెమ్బెరుమా నెన్నుమ్*
శిన్దైయుళ్ వైప్పక్ శొల్లువన్ పావియేన్*
ఎన్దై యెమ్బెరుమా నెన్ను*వానవర్
శిన్దైయుళ్ వైత్తు చొల్లుమ్ శెల్వనై యే. ౭.

అ॥ వానవర్ - నిత్యసూరులు, ఎన్దై - నాస్థితికారణుండు; ఎమ్బెరుమాన్ - నాకుపరమ శేషి; ఎన్ను - అని, శిన్దైయుళ్ - ధ్యానించి, శొల్లుమ్ - స్తోత్రముజేయదగిన, శెల్వనై - ఐశ్వర్యముగలక్రియాపతిని, పావియేన్ - పాపినైనసేను, ఎన్దైయేయెన్నుమ్ - నాకు స్థితిహేతుండ నియు, ఎమ్బెరుమా నెన్నుమ్-నాకుపరమశేషియనియు, శిన్దైయుళ్ - మనస్సునందు, వైప్పన్-ఉంచె దను; శొల్లువన్ - చెప్పెదను,

తా॥ మాకుసర్వవిధంబైన బంధువని పరిశుద్ధాన్తఃకరణులైన నిత్యసూరులు ధ్యానించి స్తోత్ర ముచేసెడి, పరిశుద్ధుండైన క్రియాపతిని నేను నాకుసర్వవిధమైనబంధువని నాపాపమనస్సుతో స్మరించి, అంతయేగాక అందరెఱుఁగునట్లు దుష్టవాక్కులతోఁ జెప్పిదూషించితి నని ౭.

శెల్వనారణనెన్న శొల్కోట్టలుమ్*
వల్ గుణక్కో పనినాడువన్ మాయమే*
అల్లనఁ పగలు మిడై వీడిన్ఱి*
నల్గి యెన్నైనిడాఁ నమ్మినమ్మియే. ౮.

అ॥ శెల్వనారణన్ - శ్రీమన్నారాయణుండు, ఎన్న - అనెడి, శొల్ - తిరునామమును, కేట్టలుమ్ -విన్నప్పుడే, కణ్ - నేత్రములలోనుంచి, పని-ఆనన్దబాష్పములు, మల్గుమ్ - స్రవించును, నాడువన్ - నేనువానిదాపునకుజేరుదును మాయమే - ఏమాశ్చర్యమో? నమ్బి-పూర్ణుడైన శ్రీయఃపతి, నల్ - మించినవియైన, ఆల్బుమ్ - రాత్రియందును, పగలుమ్ - దినమందును, ఇడైవీడిన్ది-ఎడతెగకుండ, నల్గి - ప్రీతిజేసి, ఎనైన్ - నన్ను, నమ్బి-(దానునిగా) నమ్మి, విడాన్ - విడువడు.

తా॥ శ్రీమన్నారాయణుండ నెడి తిరునామమును విన్నప్పుడే నానేత్రములనుండి యానన్ద బాష్పము పెరుగును; నేను నాశ్రీయఃపతి ఎచ్చటనున్నాడని వెతుకుచు వానివద్దకు వెళ్లెదను సమస్తైశ్వర్యపూర్ణుండైన యాశ్రీయఃపతియు నన్ను తన దానునిగా నమ్మి నాయందతి ప్రేమఁజేసి రేయింబగళ్ళు క్షణమాత్రంబును విడువకయున్నాడు. ఇదేమాశ్చర్యమోయని. ౮.

* నమ్బియై తెన్కుడిత్తిరుప్పేర్ నిన్ర *అ
చ్చెమ్బొనే తిగழ్ నిరుమూర్ త్తియై*
ఉమ్బర్ వానవరాది యప్పోదియై*
ఎమ్బిరానై యెక్కొల్లి మఱప్పనో. ౯.

అ॥ తెక్ - దక్షిణమునందున్న, కుఱుమ్కుడినిన్ఱ - తిరుక్కుఱుఙ్గుడియందు వేంచేసి యున్న, నమ్బియై-సమస్తైశ్వర్యపూర్ణుండును, అచ్చెమ్బొనేతిగழుమ్-శ్రేష్ఠమైనపచ్చనిబంగారము వలె ప్రకాశించుచున్న, తిరుమూర్ త్తియై - సుందరమైనదివ్యవిగ్రహముగలవాడును, ఉమ్బర్ - మేలైన, వానవర్ - నిత్యసూరులకు, ఆది - కారణభూతుండును, అప్ - ఆందమైన, శోదియై - తేజోరూపుండునైన, ఎమ్బిరానై - నాస్వామిని, ఎక్కొల్లి - ఏమాటనుజేప్పి, మఱప్పనో - మఱతిచెదను.

తా॥ నిత్యసూరులతోఁగూడ సమస్తైశ్వర్యపూర్ణుండై తిరుక్కుఱుఙ్గుడి యందు వచ్చి వేంచేసియుండి తనదివ్యసౌందర్యమును గనుపఱచి నన్ను వశపఱచుకొనిన నాస్వామిని మఱుచుట కేమికారణమున్నదని. ౯.

మఱప్పుమ్ ఞానముమ్ నా నొన్ఱుణర్ న్దిలన్ *
మఱిక్కుమెన్ఱు శెన్దామరై క్కణ్ణొడు*
మఱప్పఱ వెన్ను శ్శై మన్నినాన్ఱనైన్ *
మఱప్పనోవిని య్యూ నెన్మణివణ్ణనే. ౧౦

అ॥ మఱప్పుమ్ - మఱచిపోవుటయనియు, ఞానముమ్-జ్ఞానమనియు, ఒన్ఱు - ఒకటిన్ని, నాన్ - నేను, ఉణర్ న్దిలన్ -ఎఱుఁగను. (ఇట్టినాయందుజ్ఞానమునుగలుగఁజేసినదానిని)మఱిక్కుమెన్ఱు-మఱచెదనని, శెన్దామరైక్కణ్ణొడు-ఎఱ్ఱతామరవంటి నేత్రములతోఁగూడ, మఱప్పఱ-మఱచిపోకుండునట్లు, ఎన్ను శ్శై-నామనస్సువందు, మన్నినాన్ఱనైన్ -అమరియుండువాఁడైన, ఎన్మణివణ్ణనే-నీలరత్నమువంటి నాస్వామిని, ఇని - ఇఁకమీఁద, యాన్ - నేను, మఱప్పనో - మతిచెదనా?

తా॥ అచేతనమువలె జ్ఞానమిట్టిదనియు దానికిమఱుమిట్టిదనియు నెఱుఁగని జ్ఞానశూన్యుఁడనైన నాకు జ్ఞానప్రదానముజేసి, ఆ పచ్చినజ్ఞానము మఱచిపోకుండ తనదివ్యసుందరవిగ్రహముతోఁగూడ నామనస్సునందు నిత్యనివాసముజేసెడి క్రియఃపతిని నేనేవిధమున మఱతునెదనని. ౧౦.

మణియై వానవర్ కణ్ణనై తన్నదో
రణియై తెన్ కురుగూర్ చ్చుడగోపన్ శొల్
పణిశెయ్ యాయిరత్తు ళ్ళివై పత్తుడన్
తణివిలర్ కట్పుకేల్ కల్వి వాయుమే. ౧౧.

అ॥ మణియై - రత్నమువంటి కాంతిగలవాఁడును, వానవర్ - నిత్యసూరులకు, కణ్ణనై - నిర్వాహకుండును, తన్నదోరణియై - తనకుతానే యలంకారభూతుండుసైన క్రియఃపతినుద్దేశించి, తెన్ - సుందరమైన, కురుగూర్ చ్చుడగోపన్ - తిరునగరియందు వేంచేసియుండెడి నమ్మాళ్వారు, శొల్ - శ్రీసూక్తులతో, పణిశెయ్ - కైంకర్యముజేసిన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, ఇవైపత్తు - ఈపదిపాశురములను, ఉడన్ - ప్రీతోఁగూడినవారై, తణివిలర్ - ఆశ్రద్ధలేని వారై, కట్పుకేల్ - అభ్యసించిరేని, కల్వి - ఆ విద్య, వాయుమ్ - ఫలప్రదమగును.

తా॥ నిత్యసూరినిర్వాహకుఁడై యద్వితీయుఁడై సాకల్యాంతసులభుఁడైన క్రియఃపతికి నమ్మాళ్వార్లువాచాకైంకర్యముగా సాయించిన ఈశుదిపాశురములననుసంధించువారికి, ఈపాశురములే సమస్తఫలములనిచ్చుతెవని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్

---

౧ - వ పది సంపూర్ణము.

ఇదివఱకు తిరువాయ్‌మొళిలు పదింటికి పాశురములు - ౧౧౦.

అవతారిక.—ఈతిరువాయ్‌మొళిలో, "మణిదైవానవర్ కణ్ణనై"యనెడి పాశురములలో మానసికముగా ననుభవించిన సర్వేశ్వరునియొక్క పరత్వసౌలభ్యసౌందర్యాదులను ప్రత్యక్షముగా ననుభవింప నిచ్ఛయించి, దానిని లభించక, భగవద్విశ్లేషముచే విరహావస్థనొందిన యొకపిరాట్టి యవస్థను నీనమ్మాళ్వార్లుపొంది, తనకంటికగుబడినవస్తువులనుజూచి, వానియన్నిటినిగూడ తనవలెనే భగవద్విశ్లేషముచే బాధపడునట్లుతలంచి, మీరుగూడ మావలెనే బాధబడుచున్నారే యని యావస్తువులనుగురించి చెప్పుచున్నారు.

వాయుమ్‌తిరై యుగళుమ్ కానల్ మడనారాయ్*
ఆయుమమరులగుమ్ తుఞ్జలుమ్ నీతుఞ్జాయాల్*
నోయు మ్పయల్‌పై మ్మైయుమ్ మీదూర వెమ్మైపోల్*
నీయుమ్ తిరుమాలాల్ నెఞ్జమ్ కోట్పట్టాయే. ౧.

అ॥ వాయుమ్ - సమీపించియున్న, తిరై - అలలు, ఉగళుమ్-పొరలుచున్న, కానల్ - సముద్రతీరమందున్న, మడమ్ - బింకముగల, నారాయ్ - ఓసారసపక్షీ ! ఆయుమ్-(నీ)తల్లియు, అమరులగుమ్ - నిత్యసూరివర్గమున్న, తుఞ్జలుమ్ - నిద్రించినను, నీ-నీవు, తుఞ్జాయాల్ - నిద్రించవు. నోయుమ్ - మనోవ్యాధియు, పయల్‌పై మ్మైయుమ్ - పారిపోవుటయున్న, మీదూర - పైలుపడునట్లు, ఎమ్మైపోల్ - మావలె, నీయుమ్ - నీవును, తిరుమాలాల్ -శ్రీయఃపతిచే, నెఞ్జమ్- మనస్సును, కోట్పట్టాయే-అపహరింపబడినావా?

తా॥ అలలుకొట్టుచున్న సముద్రతీరమందు సంచరించుచున్న ఓసారసపక్షీ! నీతల్లియు నిద్రలేని నిత్యసూరుల ను నిదురబోయినను నీవు నిదురబోకయున్నావు. నీశరీరమున్న పాలి పోయిన. నీవును మావలెనే సర్వేశ్వరునియందాశపడి ఈయవస్థనొందితివాయేమని. ౧.

కోట్పట్ట శిన్దైయెయాయ్ కూర్వాయ వన్ఱిలే*
శేట్పట్ట యామఱిళ్ శేరా దిరఙ్గుదియాల్*
ఆట్పట్ట వెమ్మైపోల్ నీయు మరవణై యాయ్*
తాట్పట్ట తణ్డుళాయ్‌త్తామమ్ కామువ్ వాయే. ౨.

అ॥ కూర్వాయ-క్రూరముగాశబ్దించుచున్న, అన్ఱిలే-ఓపెన్నడపక్షీ! కోట్పట్ట - (శ్రీయఃపతిచే) అపహరింపఁబడిన, శిన్దైయెయాయ్-మనస్సుగలదానవై, శేట్పట్ట-పొడవైన, యామఱిళ్ - ఝామములయందు, శేరాదు (పడకయందు)చేరక, ఇరఙ్గుదియాల్ -దుఃఖించుచున్నావు. ఆట్పట్ట-దాస్యమునొందిన, ఎమ్మైపోల్ - మావలె, నీయుమ్ - నీవును, అరవణైయాన్ - ఆదిశేషునిపడక గాగల సర్వేశ్వరునియొక్క, తాళ్‌పట్ట - శ్రీపాదములతోసంబంధించిన, తణ్‌తుళాయ్-చల్లనితిరుత్తులాయియొక్క, తామమ్ -శ్రీతిరుమాలను, కామువ్ వాయే - ఆశపడితివా?

తా॥ ఓగోరవంకపక్షీ! రాత్రియంతయునిద్రించక క్రూరముగా శబ్దించుచు దుఃఖపడుచున్ననీవును శేషశాయికి దాసులైన మావలెనే వానియొక్క శ్రీపాదమందలి తులసీమాలనాశపడి. దానిని లభించక యీయవస్థనొందితివా యేమని? ఎ

కాముఱ్ఱ కైయఱవో డెల్లే యిరాప్పగల్*
నీముఱ్ఱ కణ్ణుయిలాయ్ నెఞ్చురుగి యేఙ్గుదియాల్*
తీముఱ్ఱ తెన్నిలఙ్గై యూట్టినాన్ తాళ్ నయన్ద*
యాముఱ్ఱ దుఱ్ఱాయో వాఴి కనైకడలే. 3

అ॥ కాముఱ్ఱ - ఆశపడిన, కైయఱవోడు - వస్తువుపోవుటచే, ఇరాప్పగల్ - రాత్రింబగళ్లు, ముఱ్ఱ - అంతయు, నీ - నీవు, కణ్‌తుయిలాయ్ - నిద్రించవు, నెఞ్చు-మనస్సు, ఉరుగి-కరిగి, ఏఙ్గుదియాల్ - కేకలువేయుచున్నావు, తెన్నిలఙ్గై - దక్షిణమందలి లంకాపట్టణము, ముఱ్ఱ - అంతయు, తీ - అగ్నికి, ఊట్టినాన్ - ఆహారముగానిచ్చిన చక్రవర్తితిరుమగనార్ల యొక్క, తాళ్ - శ్రీపాదమును, నయన్ద - ఆశపడిన, యామ్ - మేము, ఉఱ్ఱదు - పొందినదానిని, ఉఱ్ఱాయో - పొందితివా? ఎల్లే - ఏమాశ్చర్యము, కనైకడలే - ధ్వనించుచున్న ఓసముద్రుఁడా! వాఴి - సుఖముగానుండుమా.

తా॥ ఓసముద్రుఁడా! రాత్రింబగళ్లు నిద్రలేక వ్యసనముచేనిట్లు శేకలువేయుచున్న నీవు, లంకాపట్టణమును దహించిన శ్రీరామచంద్రునియొక్క శ్రీపాదములను బొందవలయుననియాశపడి, ఆయాశ నెరవేరనందున మావలనే విరహావస్థనొందితివాయేమి. నీయభీష్టము శీఘ్రముగా నెరవేరగలదని. 3.

కడలు మ్మలై యుమ్ విశుమ్బుమ్ తుయ్ఞాయెమ్మోడ్*
శుడర్ గొళ్ ఇరాప్పగల్ తుఞ్జాయాల్ తణ్ వాడాయ్*
అడల్ గొళ్ పడైయాఴి యమ్మానై క్కాణ్బాక్*
ఉడలమ్ నోయుఱ్ఱాయో ఊఴిదో ఊఴియే. ర.

అ॥ తణ్ - చల్లని, వాడాయ్ - ఓవాయువా! ఎమ్మోడ్ - నావలె, శుడర్ కొళ్ - చంద్ర సూర్యులనెడితేజస్సుగల, ఇరాప్పగల్ - రాత్రింబగళ్లును, తుఞ్జాయాల్ - నిద్రించకయున్నావు. అడల్ కొళ్ - బలముగల, పడైయాఴి - ఆయుధమైనచక్రముగల, అమ్మానై - స్వామిని, కాణ్బాక్ - సేవించుటకై, కడలుమ్ - సముద్రమందును, మలైయుమ్ - పర్వతములయందును, విశుమ్బుమ్ - ఆకాశమందును, తుయ్ - (అన్వేష్యరుని) వెతకి, ఊఴిదోఊఴి - కాలమంతయు, ఉడలమ్ - శరీరమున్నంతవఱకును, నీ - నీవు, నోయ్ - వ్యాధిని, ఉఱ్ఱాయే - పొందితివా.

తా॥ ఓచల్లనివాయువా! నావలె ఎల్లప్పుడును నిదురలేక యీయవస్థనుబొందిన నీవు, చక్రధరునిసేవించుట కాశపడి సముద్రము మొదలగన్నిస్థలములలోను వెతకి నీమనోరథమును బొందక ఈరవాధనొందితివా యేమని. ర.

ఊళిదోఊళి యులగుక్కు నీర్‌కొండు*
తోళియరుమ్ తూముమ్బోల్ నీరాయ్ నెగిళ్‌కిన్న*
వాళియ వానమే నీయు మ్మదుశూదగ*
పాళైమైయిల్ పట్టవన్నణ్ పాశత్తాల్ నైవాయే. ౫.

అ॥ ఊళిదోఊళి - ప్రతికల్పమందును, ఉలగుక్కు - లోకములన్నిటిని నింపుటకై, నీర్‌కొండు - నీళ్లనుతీసికొని, తోళియరుమ్ తూముమ్బోల్ - మాసఖులుమేమువలె, నీరాయ్ - నీరయి, నెగిళ్‌గిన్న - కరుగుచున్న, వానమే - ఓమేఘమా! నీయుమ్ - నీవును, మదుశూదగ - మధువనెడిరక్కసుని జంపిన సర్వేశ్వరునియొక్క, పాళైమైయిల్ - వీర్యగుణమందు, పట్టు-దొరుకుకొని, అవన్నణ్ - వానియందు, పాశత్తాల్ - ఆశచే, నైవాయే - దుఃఖమునొందితివాయేమి. వాళియ - నీకు మఙ్గళమవుగాక.

తా॥ ఓమేఘమా! లోకమంతయు నిండునట్లు ఒక్కతీరున నీరయి కరుగుచున్న నీ వాసర్వేశ్వరుని దివ్యచేష్టితములలో లోబడి వానియం దత్యాసేమజేసి వానిని లభించకపోవుటచే మావలె నిట్టియవస్థను బొందితివాయేమని. ౫.

నైవాయ నెమ్మేపోల్ నాణ్మదియే నీయిన్నాళ్*
నైవానిరు ళగన్ఱాయ్ మాళ్వాన్దు తేమ్బుదియాల్*
ఐవాయరవణై మే లాళిప్పెరుమానార్*
మెయ్‌వాశగ జ్కేట్టుక్ మెయ్‌నీర్మై తోన్ఱాయే. ఆ

అ॥ నాణ్మదియే - ఓబాలచంద్రుడా! నీ - నీవు, ఇన్నాళ్ - ఈదినమందు, మై - కాటుకవలె, వాళ్ - ఆకసమందున్న, ఇరుళ్ - చీకటిని, అగన్ఱాయ్ - పోగొట్టనివాడవైతివి. మాళ్వాన్దు - ప్రకాశములేక, తేమ్బుదియాల్ - క్షీణించిపోవుచున్నావు. నైవాయ-నొచ్చియున్న, ఎమ్మేపోల్ - మావలెనే, ఐవాయ్ - ఐదునోర్లుగల, అరవణై మేల్ - శేషశయ్యమీదబవ్వళించిన, ఆళి -చక్రాయుధముగల, పెరుమానార్ - గొప్పవాడైన (శ్రీయఃపతియొక్క) మెయ్ - యథార్థమైన, వాశగ - శ్రీసూక్తులను, కేట్టు - విని, ఉన్ - నీయొక్క, మెయ్ - శరీరమందలి, నీర్మై - సౌన్దర్యమును, తోన్ఱాయే - పోగొట్టుకుంటివా,

తా॥ ఓబాలచంద్రుడా! ఇట్టిదాకాసమునందున్న నల్లనిచీకటిని పోగొట్టక కాన్తిహీనుడవై క్షీణదశను బొందితివి. నీవును మావలెనే, *"ఏతద్వ్రతమ్మమ" అనెడి సర్వేశ్వరునిమాటనువిని శేషశాయియైన చక్రధరుండబద్ధము జెప్పడని నమ్మి నీసౌన్దర్యమును బోగొట్టుకొంటివాయేమని ఒ

తోన్ఱ్ తోమ్మడనెఞ్జె మెమ్బెరుమాన్ నారణఱ్కు*ఎమ్
ఆన్ఱ్ తాయ్ శొల్లి యఱువోమై నీనడుమే*
వేన్ఱ్ తోర్వినై యిల్ కొడిదా యెనైయూళి*
మాన్ఱ్ తాయ్ నిన్ఱ్ తియో వాళిక్కనై యిరుళే. ౭

---

*సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతిచ యాచతే। అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతమ్మమ॥ నన్నుశరణముజొచ్చిన వానిని సమస్తాపత్తులను దొలగించి రక్షించెదనని ఈశ్లోకార్థము.

ఆ॥ ఎమ్బెరుమాక్ - మాస్వామియైన, నారణఱ్కు - నారాయణునికి, మడనెఞ్జమ్ - (మా) స్వాధీనమందున్న మనస్సును, తోఱ్ తోఱ్ - పోగొట్టుకొనినవారమై, ఏఙ్ - మాయొక్క ఆఱ్ తామై - విరహదుఃఖమును, శొల్లి - చెప్పుకొని, అళువోమై - ఏడుచుచున్న మమ్ములనుద్దేశించి, నీ - నీవు, నడువే-నడుమనవచ్చి, వేఱ్ తోర్వగైయిల్ - శత్రువులుసేసెడివిధముంకంటె, కొడిదాయ్ - క్రూరవ్యాపారముగలదానవై, ఎనైయూళి - ఎల్లప్పుడును, మాఱ్ తామెన్ఱు - హింసచేయుటయుండు, నిఱ్ కిఱ్ - నిలిచియుంటివి, ఇరుళే - ఓఅంధకారమా! వాళి - సుఖముగానుండువుగాక.

తా॥ ఓచీకటీ! మేము మామనస్సును సర్వేశ్వరునికి దారపోసుకొని ఒకరికొకరు తమతమ దుఃఖమును జెప్పుచు దుఃఖించుచుండగా, నీవిప్పుడు మాలోజొచ్చి ఒకరిముఖమొకరికిఁ దెలియకుండునట్లుజేసి బాధించుచున్నావు. నీవేసుఖముగానుండుమాయని. ౭.

ఇరుళిక్ తిణివణ్ణ మామ్బోర్క్కళిరే పోయ్*
మరుళుఱ్ఱిరాప్పగల్ తుఞ్ఞలుమ్ నీతుఞ్ఞాయాల్*
ఉరుళుమ్శగడ ముదైత్త పెరుమానార్*
అరుళిక్ పెరునశైయా లాళ్గాన్దు నొన్దాయే. ౮.

ఆ॥ తిణి - దట్టమైయున్న, ఇరుళిక్ - చీకటియొక్క, వణ్ణమ్ - వర్ణముగల, మా - గొప్ప, నీర్ - జలముగల, కళిరే - ఓఉప్పుకాలవా! పోయ్ - మిక్కిలి, మరుళుఱ్ఱు - ఆజ్ఞానముగలదానవై, ఇరాప్పగల్ - రేయింబగళ్లు, తుఞ్ఞలుమ్ - నిద్రించను, నీ - నీవు, తుఞ్ఞాయాల్ - నిద్రించవు. ఉరుళుమ్ - దొర్లుచున్న, శగడమ్ - శకటాసురుని, ఉదైత్త - తన్నిన, పెరుమానార్ - స్వామియొక్క, అరుళిక్ - కృపయందు, పెరునశైయాల్ - మిక్కిలియాశచే, ఆళ్గాన్దు-మగ్నమై, నొన్దాయే - బాధపడుచున్నావాయేమి.

తా॥ గాఢాన్ధకారమువలె నల్లనివర్ణముగల ఓఉప్పుకాలవా! నీవు శకటాసురుని సంహరించిన శ్రీకృష్ణునియొక్కదయనుగోరి అదిలభించకపోవుటచే మతిపోయినదానవై యెల్లప్పుడున్ను నిద్రించక బాధనొందుచున్నావా యేమిని. ౯

నొన్దారా క్కాదల్నోయ్ మెల్లావి యుళ్ళులర్ త్త*
నన్దావిళక్కమే నీయు మళియత్తాయ్*
శెన్దామరై త్తడఙ్గణ్ శెఞ్జినివా యెమ్బెరుమాక్కు
అన్దామ త్తణ్ణుళా యాశైయాల్ వేవాయే. ౯.

ఆ॥ నన్దా - ఎడతెగని, విళక్కమే - ఓదీపమా! అళియత్తాయ్ - (ఎల్లరచే)కరుణించదగినదానవైన, నీయుమ్ - నీవును, నొన్దు - బాధపడి, ఆరా - ఆరని, కాదల్ - ఆళయనెడి, నోయ్ - వ్యాధి, మెల్ - మృదువైన, ఆవి - ప్రాణమును, ఉళ్ళులర్ త్త - లోపలయెండింపఁజేయునట్లు, శెమ్ - ఎఱ్ఱని, తామరై - తామరపుష్పమువలె, తడమ్ - విశాలమైన, కణ్ - నేత్రములుగలవాఁడును, శెమ్ - ఎఱ్ఱని, కని - పండువలెభోగ్యమైయున్న, వాయ్ - (తిరు) అధరముగలవాఁడును,

ఎమ్బెరుమాఁ - నాస్వామియునైనవానియొక్క, అమ్ - అందమైన, తణ్ - చల్లని, తుళాయ్ తామమ్ - తిరుత్తులాయియొక్క మూల మందు, ఆశైయాల్ - ఆశచేత, వేవాయేఁమండుచున్నావాయేమి.

తా॥ ఎల్లప్పుడు నొక్కతీరునవెలుఁగుచున్న ఓదీపమా! ఎంతకాలమనుభవించినను తీరనిదై నీప్రాణమును మిక్కిలిబాధించెడి యాళయనెడివ్యాధిగలదానవైతివి. నీవును, సర్వేశ్వరునియొక్క తామరపూబోలినకళ్లచక్కతనమున్ను, దొండపండునకెనయగధరసౌందర్యమునున్ను, తులసిమాలయొక్క సౌందర్యమునున్ను సేవించుటకాశపడి దానినొందకనిట్లు వెలుఁగుచున్నావాయేమని ?.

వేవారా వేశ్కైనోయ్ మెల్లావి యుళ్ళుళర్ త్త*
ఓవాదిరాప్పగ లున్బాలే వీఱ్ఱ్తొళ్ందాయ్*
మావాయ్ పిళన్ద మరుదిడై పోయ్ మణ్ణళన్ద*
మూవా ముదల్వా వినియెమ్మై చ్చోరేలే. ౧౦.

అ॥ వేవారా - మండిచల్లారని, వేశ్కైనోయ్ - ఆళయనెడివ్యాధి, మెల్లావి - మృదువైననాప్రాణమును, ఉళ్ళుళర్ త్త - లోపలయెండింపజేయునట్లు, ఇరాప్పగల్ - రెయింబగళ్లు, ఓవాదు - ఎడబాయక, ఉన్బాలే - నీయందు, వీఱ్ఱ్తొళ్ందాయ్ - దొరుకుకొనునట్లుజేసితివి. మా - గుఱ్ఱమైనచ్చిన కేశియనెడి రక్కసునియొక్క, వాయ్ - నోటిని, పిళన్ద - చీల్చినవాడవును, మరుదు - మద్దిచెట్లయొక్క, ఇడై - మధ్యయందు, పోయ్ - వేంచేసినయట్టివాఁడవును, మణ్ - భూమిని, అళన్ద - కొలిచినవాడవును, మూవా - నవయౌవనముగలవాఁడవును, ముదల్వా - కారణభూతుండవునైన ఓశ్రియఃపతీ, ఇని - ఇఁకమీద, ఎమ్మై - మమ్మలను, శోరేల్ - విడువకుండుము.

తా॥ జగత్కారణుండవైన ఓశ్రియఃపతీ! నీవు కృష్ణావతారమునందుజేసిన కేశినిసంహారించుట, మద్దివృక్షములను గూల్చుట మొదలగు దివ్యచేష్టితములనున్ను, త్రివిక్రమావతారమునందు నీశ్రీపాదముచే లోకములను కొలుచుట మొదలగు దివ్యచేష్టితములనున్ను, నీదివ్యవిగ్రహసౌందర్యమునున్ను నాకుగనుపఱచి రేయింబగళ్లాశను నీయందు గలుగఁజేసి నీవు లభించకనన్ను బాధపెట్టినావు. ఇకనైనను నన్నువిడువక స్వీకరించుమాయని ౧౦.

‡‡ శోరాద వెప్పొరుట్కుమ్ మాదియామ్ శోదిక్కే*
ఆరాద కాదల్ కురుకూర్ చ్చడగోప*
ఓరాయిరమ్ శొన్న వవ్వ్రు ళివై పత్తుమ్*
శోరార్ విడార్కణ్ణీర్ వైగుందమ్ తిణ్ణనవే. ౧౧.

అ॥ శోరాద - కొదవలేకుండునటుల, ఎప్పొరుట్కుమ్ - అన్నివస్తువులకును, ఆదియామ్ - కారణభూతుండై, శోదిక్కే - పరంజ్యోతిస్వరూపుండైన సర్వేశ్వరునిచే, ఆరాద - (ఎంతనను భవించినను) తృప్తితీరనటువంటి, కాదల్ - ఆశగల, కురుగూర్ చ్చడగోప - కురుకాపురికధిపతియైననమ్మాళ్వార్లు, ఓరాయిరమ్ - ఒకవెయ్యిపాశురములుగా, శొన్న - సాయించిన, అవ్వీరు ళివై - ఆ తిరువాయ్‌మొళియందలి, ఇవైపత్తుమ్ - ఈపదిపాశురములను, శోరార్ - విడువకుండ

ననుసంధించువారు, వైగున్దమ్ - పరమపదమును, విడార్‌కణ్డీర్ - విడువరు నుమండీ, తిణ్ణం - ఇది యథార్థము.

తా॥ సకలజగత్కారణుండై పరంజ్యోతి స్వరూపుండైన శ్రియఃపతియందు మిక్కిలి భక్తి గలవారైన నమ్మాళ్వార్లు సాయించిన నీ పదిపాశురములెల్లప్పుడు ననుసంధించువారు పరమపదమును తప్పక బొందుదురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

౩-వ తిరువాయ్‌మొళి.

అవతారిక—ఈతిరువాయ్‌మొళిలో, "శోరాద వెప్పొరుట్కుమాదియూమ్" అని తాన నుసంధించిన సర్వేశ్వరత్వము నందరెఱుఁగునట్లుపదేశించుచున్నారు.

తిణ్ణం వీడుముదల్ ముళుదుమాయ్*
ఎణ్ణిల్ మీదియ నెమ్బెరుమాన్*
మణ్ణుమ్‌విణ్ణు మెల్లా ముడనుణ్ణ*న
ఇణ్ణ కణ్ణన్ దిలైయోన్ కణ్ణే. ౧.

అ॥ వీడుముదల్ - మోక్షము మొదలగు, ముళుదుమ్ - సకలపురుషార్థములను, ఆయ్ - ఇచ్చువాఁడై, ఎణ్ణిల్ మీదియన్ - అసంఖ్యేయకల్యాణగుణంబులుగలవాఁడై - ఎమ్బెరుమాన్ - మాస్వామియై, మణ్ణుమ్ - భూమినిన్ని, విణ్ణుమ్ - ఆకాశమునున్ను, ఎల్లామ్ - ఇవన్నిఁటిని, ఉడన్ - ఒకకాలముందే, ఉణ్ణ - ఆరగించిన, సబ్కణ్ణన్ - మనశ్రీకృష్ణుఁడు, కణ్ - రక్షకుఁడు, అల్లదు - ఆశ్రీకృష్ణుఁడుగాక, ఓర్‌కణ్ - వేరొకరక్షకుఁడు, ఇల్లై - లేడు, తిణ్ణం - ఇదియథార్థము.

తా॥ మోక్షము మొదలగు సకలపురుషార్థములనిచ్చువాఁడును, వాఙ్మనస్సుల కగోచరంబులైన కల్యాణగుణంబులు గలవాఁడును, సర్వరక్షకుండును, నాస్వామియునైనశ్రీకృష్ణుండే జగదీశ్వరుఁడు; మఱియొకండు గాడు. ఈమాటయందు సందియంబులేదని. ౭.

ఏపావ మ్వరమే యేళులగుమ్*
ఈపావమ్ శెయ్ దరుళా లళిప్పారార్*
మాపావమ్ విడ వరఱుక్కు ప్పిచ్చైప్పెయ్*
గోపాలకోళరి యేఱన్ఱి యే. ౮

ఆ॥ మా-గొప్ప, పావమ్-పాపము, (బ్రహ్మహత్య) విడ-విడిచిపోవునట్లు, అరఱుక్కు-రుద్రునికి, పిచ్చై - భిక్షమును, పెయ్-ఇచ్చిన, గోపాలకోళరియేఱు - గోపాలులకు బలముగలసింహ

శ్రేష్ఠమైన శ్రీకృష్ణుఁడు, అన్నియే - గాక, ఏళ్‌ులగుమ్ - సప్తలోకములను, ఈపావమ్ శెయ్‌దు - నశించినపాపముగలవిగా జేసి, ఆరుళాల్ - కృపచే, అళిప్పార్ - రక్షించువారు, ఆర్ - ఎవరు? ఏపావమ్ - ఏమిపాపమో? పరమే - ఇట్లుచెప్పుట నాకు భారముగానున్నదే.

తా॥ రుద్రుఁడు తనతండ్రియైన బ్రహ్మయొక్క కపాలమునుఛేదించి యందువలన మహాపాతకియై, తనచేతులోనంటుకొనిన యాకపాలమునందు బిచ్చమెత్తుచు తిరుగుచుండగానప్పుడు తన చెమటనీళ్లబిందువును ఆ కపాలమునందుచిమ్మి యతనికాపాపమును బోగొట్టిన గోపశ్రేష్ఠుండైన శ్రీకృష్ణుఁడుతప్ప సప్తలోకములను పాపరహితంబులుగాజేసి తనకృపచే రక్షించువారెవరు; ఈయర్థమును నేనునిరూపించవలెనా యని. ౩.

ఏఱనై పూవనై పూమగళ్ దనైన్న*
వేఱిన్ఱి విణ్ తొళ తన్నుళ్ వైత్తు*
మేల్ దనైన్న మీదిడ నిమిర్న్దు మణ్ కొణ్ డ*
మాల్ దనిల్ మిక్కుమోర్ తేవుముళ దే. ౩.

అ॥ ఏఱనై - వృషభవాహనుఁడైనరుద్రుని, పూవనై - కమలమునందుబుట్టిన బ్రహ్మను, పూమగళ్ తనైన్న - కమలవాసినియైనశ్రీమహాలక్ష్మినిన్ని, వేఱిన్ఱి - భేదములేక, తన్నుళ్ - తనయందు, వైత్తు - ఉంచి, విణ్ - పరమపదవాసులు, తొళ - ఆశ్రయించునట్లు, మేల్ తనైన్న - ఊర్ధ్వలోకమును, మీదిడ - అతిక్రమించునటుల, నిమిర్న్దు - పెరిగి, మణ్ - భూమిని, కొణ్ డ - కొలిచిన, మాల్ తన్నిల్ - శ్రీయఃపతికంటె, మిక్కుమ్ - మేలైన, ఓర్ తేవుమ్ - ఒక దేవతయు, ఉళ దే - కలదా?

తా॥ నిత్యసూరులుతనసౌశీల్యమునుజూచి స్తోత్రముజేయునటుల తనకత్యంతప్రియురాలై లోకేశ్వరియైన పిరాట్టితో సమముగా సత్యంతగుణహీనులైన బ్రహ్మ రుద్రాదులనున్ను తనతోరీ రమందుంచుకొనుటంబట్టియు, సర్వలోకములు తనశ్రీపాదమునద్దణఁగునటుల కొల్చుటంబట్టియు నాశ్రియఃపతియే సర్వేశ్వరుఁడు. మఱియొకఁడు గాఁడని. ౩.

తేవు మెప్పొరుళు మ్పడైక్క*
పూవిల్ నాన్ముగనై ప్పడైత్త*
తేవ నెమ్బెరుమానుక్కల్లాల్*
పూవు మ్పూశనైయుమ్ తగుమే. ౪.

అ॥ తేవుమ్ - దేవతలనున్ను, ఎప్పొరుళుమ్ - తక్కినవస్తువులనున్ను, పడైక్క - సృష్టించుటకై, పూవిల్ - నాభికమలమందు, నాన్ముగనై - చతుర్ముఖున్ని పడైత్త - సృజించిన, తేవన్ - పరదేవతయైన, ఎమ్బెరుమానుక్కల్లాల్ - నాస్వామికితప్ప, పూవుమ్ - పుష్పమున్ను, పూశనైయుమ్ - పూజయున్ను, తగుమే - (మఱియొకరికి)తగునా?

తా॥ సకలలోక సృష్టికర్తయైనబ్రహ్మను తననాభికమలమందు సృజించి దేవాధిదేవుండైన నాస్వామికంటె పుష్పాదులకున్ను తిరువారాధనమకున్ను దగినవాడు మఱియొకఁడులేడని. ౪.

తగుమ్‌శీర్ త్తన్‌తనిముదలి నుళ్ళే*
మిగునైవు మెప్పొరుళు మ్పడైక్క*
తగుమ్‌కోల త్తామరైక్కణ్ణ నెమ్మాన్*
మిగుమ్‌శోది మేలతివార్ యవరే. ౫.

అ॥ తగుమ్ - ఉచితములైన, శీర్ - కల్యాణగుణగణంబులుగలవాడును, తన్ - తనయొక్క, తని - అద్వితీయంబైన, ముదలినుళ్ళే - సంకల్పమునందు, మిగుమ్ - ఉత్కృష్టములైన, తేవుమ్ - దేవతలనును, ఎప్పొరుళుమ్ - తక్కిన సమస్తవస్తువులనును, పడైక్క - సృష్టించుటకు, తగుమ్ - తగిన, కోలమ్ - సుందరమైన, తామరైకణ్ణన్ - తామరపుష్పములవంటి నేత్రములుగలవాడునైన, ఎమ్మాన్ - మాస్వామియే, మిగుమ్‌శోది - పరంజ్యోతిస్వరూపుండు, మేల్ - వానికంటెమేలైన వాడొకడున్నాడని, అతివార్ - తెలిసికొనదగినవేదార్థవేత్తలు, యవర్ - ఎవరున్నారు.

తా॥ తనస్వరూపమునకుఁ దగినకల్యాణగుణంబులుగలవాండై, తనసంకల్పముచేతనే దేవాది సమస్తలోకములను సృజించువాఁడై, ఈశ్వరత్వమునుదెలుపుడు జేసెడి సుందరంబులైన కమల ములవంటి నేత్రంబులుగల మాస్వామియైన శ్రీయఃపతియే సకలవేదములయందుఁ బ్రతిపాదింప బడిన పరంజ్యోతి స్వరూపుండు. వీనికంటెమేలైన యీశ్వరుండొకఁడున్నాఁడనే విషయమందు ప్రమాణమేమియుం లేదని. ౫.

యవరుమ్ యావైయు మెల్లా ప్పొరుళుమ్*
కవర్వ్ఞిన్ఱి త్తన్ను ళొడుఙ్గినిన్ఱ*
పవర్‌కొళ్ ఞానవెళ్ళచ్చుడర్ మూర్త్తి*
ఆవరెమ్మాళ్వి యమ్బళ్ళియాశే. ౬.

అ॥ యవరుమ్ - సమస్తచేతనులన్ను, యావైయుమ్ - సమస్తములైన అచేతనములన్ను, ఎల్లాప్పొరుళుమ్ - ఈసమస్తపదార్థములన్ను, కవర్వ్ఞిన్ఱి - ఇఱుకులేక, తన్నుళ్ - తనయందు, ఒడుఙ్గి - అణుగునట్లు, నిన్ఱ - నిలిచియున్న, పవర్‌కొళ్ - విశాలమైన, ఞానవెళ్ళమ్ - జ్ఞాన సమృద్ధినిన్ని, చుడర్ - ఉజ్వలమైన, మూర్త్తి - దివ్యతిరుమేనునుగల, ఆవర్ - ఆశ్రీయఃపతి, ఎమ్ - మనకురక్షణహేతువైన, ఆళ్వి - మహాసముద్రమును, అమ్ - సుందరమైన, పళ్ళియార్ - పడకగాగలవాఁడై వేంచేసియున్నారు.

తా॥ చేతనాచేతనాత్మకంబులైన సకలజగత్తులనున్ను తనదివ్యతిరుమేనియందుంచుకొని ప్రళ యకాలమందలి మహాసముద్రమునందు బవ్వళించిన సర్వజ్ఞుండైనమాస్వామియే సర్వేశ్వరుఁడని ౬.

పళ్ళియాలిలై యేళ్ఞులగుమ్ కొళ్ళుమ్*
వళ్ళల్ వల్‌వయిఱ్ఱు ప్పెరుమాన్*
ఉళ్ళుళా రతివా రవన్నన్*
కళ్ళమాయ మనక్కరుత్తే. ౭.

అ॥ ఆలిలై - వటపత్రమును, మిళి - పడకగాగలవాఁడై, ఏళ్ములగుమ్ - సప్తలోకములును, కొళ్ళుమ్ - అణుగునట్లు, వళ్ళల్ - విశాలమై, వల్ - బలిష్ఠమైన, వయిఱు - ఉదరముగలవాఁడై, పెరుమాన్ - సర్వాధికుండైన, అవన్‌తన్ - ఆశ్చర్యకరమునైన, ఊళ్ళుళ్ - లోలోపలనుండెడి, మనక్కురుత్తు - సంకల్పమును, ఆతివార్ - తెలిసికొనదగినవారు, ఆర్ - ఎవరు.

తా॥ విశాలమైన తనయుదరమునందు సమస్తలోకములనుంచుకొని వటపత్రమునందు బవ్వళించిన సర్వేశ్వరునియొక్క యాశ్చర్యకరమై యగాధమైన సంకల్పమిట్టిదని యెవ్వనికిఁ దెలియదని ౭.

కరుత్తిల్ తేవు మెల్లాప్పొరుళుమ్*
వరుత్తిత్త మాయప్పిరానై యన్ఱి*ఆరే
తిరుత్తి త్తిణ్ణిలై మూవులగుమ్*తమ్ముళ్
ఇరుత్తి క్కాక్కు మియల్వినరే. ౮.

అ॥ కరుత్తిల్ - సంకల్పముచే, తేవుమ్ - దేవతలనున్న, ఎల్లాప్పొరుళుమ్ - తక్కినసమస్తవస్తువులనున్న, వరుత్తిత్త - సృజించిన, మాయమ్ - ఆశ్చర్యశక్తిగల, పిరానైయన్ఱి - సర్వేశ్వరునితప్ప మూవులగుమ్ - మూఁడులోకములనున్న, తిణ్ - దృఢమైన, నిలై - స్థితిగలదై యుగునట్లు, తిరుత్తి - దిద్ది, తమ్ముళ్ - తమయందు, ఇరుత్తి - ఉంచుకొని, కాక్కుమ్ - రక్షించెడి, ఇయల్వినర్ - స్వభావముగలవారు, ఆర్ - ఎవరు.

తా॥ తనసంకల్పముచే దేవాదిసకల పదార్థములను సృజించి యావస్తువులనొకటితో నొకటి కలిసిపోకుండ వ్యవస్థజేసి దనలోనుంచుకొని రక్షించిన విచిత్రశక్తిగల శ్రీమన్నారాయణుండే జగద్రక్షకుండుగాని మఱియొకరుగారని. ౮.

కాక్కుమ్ మియల్వినన్ కణ్ణపెరుమాన్*
శేర్క్కై శెయ్దు తన్నున్దియుళ్ళే*
వాయ్త్త తిశైముగ నిన్దిరన్ వానవర్*
ఆక్కినాన్ తెయ్వవులగుగళే. ౯.

అ॥ కాక్కుమ్ - రక్షించుటయే, ఇయల్వినన్ - స్వభావముగాగల, కణ్ణన్ - శ్రీకృష్ణుఁడైన పెరుమాన్ - సర్వేశ్వరుండు, శేర్క్కై శెయ్దు-(జగత్తును) సంహరించి, తన్నున్దియుళ్ళే - తననాభియందును, వాయ్త్త - సమర్థుండైన, తిశైముగన్ - బ్రహ్మనున్న, ఇన్దిరన్-ఇంద్రుణినిన్ను, వానవర్ - దేవతలనున్న, తెయ్వవులగుగళ్ - దేవతులలోకములనున్న, ఆక్కినాన్-సృజించినాఁడు.

తా॥ జగద్రక్షణార్థమై శ్రీకృష్ణుండై యవతరించి శ్రీమన్నారాయణుండు జగద్రక్షకుఁడే గాక నీజగత్తును ప్రళయకాలమునందు సంహరించి, మఱియుఁ దేవమనుష్యాదిసమస్తప్రాణులనున్న, వాండ్లకు వాసస్థానంబులైన లోకంబులనున్న సృజించువాఁడు గనుక వాఁడేసర్వేశ్వరుఁడని. ౯.

కళ్వా వెన్మైయు మేళ్ లగుమ్*నిన్
ఉళ్ళే తోన్ రీయ విత్తై వ వెన్ఱు*
వెళ్ళేఱు నాన్ముగ నిన్దిరన్ వానవర్*
వూళ్ళూర్ది కళ్ల్ పణిన్దేత్తువరే. ౧౦.

అ॥ కళ్వా - తనమహిమనుదాచుకొన్నకృత్రిముఁడా! ఎన్మైయుమ్-మమ్ములనున్ను, ఏళ్ లగుమ్ - సప్తలోకములనున్ను, నిన్ను ళ్ళే - నీసంకల్పము ా, తోన్ రీయ - సృజించిన, ఇత్తై వ- ఓస్వామీ! ఎన్ఱు - అనిజెప్పి, వెళ్ - తెల్లని, ఏఱు - వృషభముగలరుద్రుఁడును, నాన్ముగన్ - బ్రహ్మయు, ఇన్దిరన్ - ఇంద్రుఁడును, వానవర్ - దేవతలున్ను, పుళ్ - గరుత్మంతుని, ఊర్ది - వాహనముగాగలశ్రియఃపతియొక్క, కళ్ల్ - శ్రీపాదములను, పణిన్దు - ఏత్తువర్ - స్తోత్రము జేసిరి.

తా॥ శ్రీమన్నారాయణుఁడే బ్రహ్మరుద్రేన్ద్రాది సకలదేవాధిదేవుఁడు, సకలజగత్కారణుఁడు, సర్వేశ్వరుఁడు అనియిట్లు జెప్పుటకు ప్రమాణమేమనిన, ఆ గరుడవాహనుని శ్రీపాదముల నాశ్రయించి స్తోత్రములు జేయుచున్న ఆయా బ్రహ్మరుద్రాదిదేవతలయొక్క వాక్యము లేయని. ౧౦.

ఏత్త వేళ్ లగు ముణ్ణుక్కోల
కూత్తనై కురుగూర్ చ్చడగోపన్ శొల్*
వాయ్ త్త వాయిరత్తు ళ్ళివై పత్తుడన్*
ఏత్తవల్లవర్ క్కిల్లై యోరూనమే. ౧౧.

అ॥ ఏత్త - (దేవతలు) స్తోత్రముజేయఁగా, ఏళ్ లగుమ్ - సప్తలోకములనున్ను, కొణ్డు కోలుచుగొనిన, కోలమ్ - సుందరమైన, కూత్తనై - వ్యాపారముగలసర్వేశ్వరునియుద్దేశించి, కురుగూర్ చ్చడగోపన్ - తిరునగరియందుదేవేంసేయున్న నమ్మళ్వార్లు శొల్ - సాయించిన, వాయ్ త్త - తగిన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలోజేరిన, ఇవైపత్తు - ఈపదిపాశురములను, ఉడన్ - ప్రీతితోఁగూడ, ఏత్తవల్లవర్ క్కు - అనుసంధించువారికి, ఓరూనమ్-ఒకకొరతయు, ఇల్లై - రాదు.

తా॥ సమస్తలోకములను తనశ్రీపాదముచే నాక్రమించిన సర్వేశ్వరుని ప్రతిపాదించెడి ఈ తిరువాయ్‌మొళిని శ్రద్ధతో ననుసంధించువారికి దేవతాన్తరములయందు పరత్వబుద్ధినొకప్పుడున్న గలుగదని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

---

3 - వ తిరువాయ్‌మొళి.

అవతారిక—ఈ తిరువాయ్‌మొళిలో, "వాయుమ్‌తిరైయుగళుమ్" అనెడి తిరువాయ్‌మొళిలో తామనుభవించిన పరమభోగ్యమగు మగునటుల సర్వేశ్వరుఁడు తమతోవచ్చి సంశ్లేషించిన విధమును సాయించుచున్నారు.

‡‡ ఊనిల్ వా ళుయిరే నల్లై పో వున్నై ప్పెఱ్ఱు*
వానుళార్ పెరుమాన్ మదుశూదన నెన్న మ్మాన్*
తానుమ్ యానుమెల్లామ్ తన్నుళ్ కలన్దొళిన్దోమ్*
తేనుమ్ పాలుమ్ నెయ్యుమ్ కన్నలు మముదుమొత్తే ౧.

అ॥ ఊనిల్ - శరీరమందు, వాళ్ - ఉన్న, ఉయిరే - ఓమనసా! నల్లైపో - మంచిదానవు మంచిదానవు. (ఎందువలననగా) ఉన్నై - నిన్ను, పెఱ్ఱు - పొంది, వానుళార్ - నిత్యసూరులకు, పెరుమాన్ - స్వామియైు, మదుశూదన్ - మధువనెడిరక్కసుని సంహరించినవాడైన, ఎన్నమ్మాన్ తానుమ్ - మాస్వామియు, యానుమ్ - నేనును, తేనుమ్ - తేనెయు, పాలుమ్ - పాలును, నెయ్యుమ్ - నెయ్యియు, కన్నలుమ్ - శక్కరయు, అముదుమ్ - అమృతమును, ఒత్తు - సమముగాజేరిన, ఎల్లామ్ - ఈయన్నిరసములున్ను, తన్నుళ్ - తనలోఁగలుగునట్లు, కలన్దొళిన్దోమ్ - కలిసియుంటిమి.

తా॥ ఓమనసా! నేను సేసహాయముచే నిత్యసూరిసేవ్యుఁడై నాస్వామియైన మధుసూదను నితోఁ జేరినమ స్తరసములననుభవించితిని. అట్టి రసానుభవమునకు సహాయమైన నీవు మిక్కిలిమించిదానవని. ౧.

ఒత్తార్ మిక్కారిలై యిల్లై యమ మాయాయ్*
ఒత్తా యెప్పేరుట్కు ముయిరాయ్* ఎన్నై ప్పెఱ్ఱ
అత్తాయాయ్ తన్దైయా యటియేనాదన వటివిత్త*
అత్తా నీశెయ్దన వడియేనఱియేనే. ౨.

అ॥ ఒత్తార్ - తనతోసమానులనున్ను, మిక్కారిలై - తననుమించినవార్లనున్ను, ఇల్లైయాయు గలవాడుకానివాడవున్ను, మాయాయా - మిక్కిలియాశ్చర్యభూతుండవును, ఎప్పేరుట్కుమ్ - మనుష్యాది సమస్తవస్తువులకున్ను, ఒత్తాయ్ - సజాతీయుఁడైయవతరించినవాడవును, ఉయిరాయ్ - ప్రాణభూతుండవును, ఎన్నై - నన్ను, పెఱ్ఱ - సృజించిన, అత్తాయాయ్ - అట్టివిలక్షణమైన తల్లివంటివాడవును, తన్దైయాయ్ - తండ్రివంటివాడవును, అటియాదన - తెలియనివిషయములను, అటివిత్త - (ఆచార్యునివలె) తెలియఁజేసిన, అత్తా - ఉపకారసుండవునైన మాస్వామీ! నీ - నీవు, శెయ్దన - చేసినఉపకారములను, అడియేన్ - దాసుఁడనైనేను, అటియేన్ - తెలియజాలను

తా॥ తనతో సమానుఁడును తననతిక్రమించినవాఁడును లేని గొప్పవాఁడవు, రామకృష్ణాద్యవతారములనెత్తి నందరిని రక్షించిన సులభుండవు, నాకు తల్లితండ్రులవలె ప్రియహిత చరుండవు, ఆచార్యునివలె జ్ఞానప్రదుండవునైన ఓ నాస్వామీ! నీవు నాకు జేసినయుపకారములిన్నియని లెక్కించుటకలవిగాక యున్నవని. ౨.

అటియా ళ్కాలత్తుళ్ యడియైక్కణ్ణు శెయ్దిత్తు*
అటియా మామాయ తడియేనై వైత్తాయాల్*

అతియాఁమై కుఁఅళాయ్ నిలమ్మావలి మూవడియెన్ను*
అతియాఁమై వఞ్చిత్తా యెనదావి యుళ్ కలన్దే. 3.

ఆ అతియాఁమై - ఎవ్వరికిని తెలిపికొనుట కళక్యుండైన, కుఁఅళాయ్ - వామనుండవై, నిలమ్మావలి మూవడి - నేలమహాబలీమూడడుగు, ఎన్ను - అనియొడి*యసండిగ్భమాటను జెప్పి, అతియాఁమై - (శుక్రాచార్యులమాటలనుమహాబలి) వినన్లు, వఞ్చిత్తాయ్ - వంచనజేసినవాఁడవైన ఓస్వామీ! ఎనదావియుళ్ - నామనస్సునందు, కలన్ద - కలిసి, అతియా - అజ్ఞానహేతువైన, మా - గొప్ప, మాయత్తు - సంసారమందున్న, అడియేనై - దాసుఁడనైనన్ను, అతియా - (నాయందుసీశేషత్వమును) తెలిసికొనుటకయోగ్యమైన, కాలత్తు - కాలమందు, అడిమైక్కణ్ - కైంకర్యమందు, అన్బు - ప్రీతిని, శెయ్‌విత్తు వైత్తాయాల్ - చేయించియుంచితివి.

తా॥ ఎవ్వరికిని దెలియనట్లు తనస్వరూపమును గప్పుకొని మహాబలిచక్రవర్తిపద్దకేగి, తన సౌందర్యముతో వానిని మోహింపఁజేసి వశపఱచుకొని, అచ్చటశుక్రాచార్యులుజెప్పిన మాటలను సాగనివ్వకుండజేసి వానిని మూడడుగులనేలను యాచించిన ఓస్వామీ! మాయామయమయిన సంసారమందున్న అజ్ఞుఁడనైన నామస్సునందు ప్రవేశించి నీ కైంకర్యమందు నాకాశను గలుగఁజేసితివని. 3.

ఎనదావియుళ్ కలన్ద పెరునల్లుదవి కైక్కమ్మాటు*
ఎనదావి తన్నొళిప్పే నినిమిళ్న్ద దెన్బదుణ్డే*
ఎనదావి యావియుమ్ నీ పొళిలేళుముణ్ణ వెన్దాయ్*
ఎనదావియార్ యానార్ తన్దనీ కొణ్డాక్కినై యే. ౪.

అ॥ పొళిలేళుమ్ - సప్తలోకములనున్న, ఉణ్ణ-ఆరగించిన, ఎన్దాయ్-ఓనాస్వామీ, ఎనదావియుళ్ - నాయాత్మయందు, కలన్ద-కలినియుండడమ నెడి, పెరు-గొప్పదైన, నల్-విలక్షణమైన, ఉదవి-ఉపకారమునకు, కైమ్మాటు-ప్రత్యుపకారముగా, ఎనదావి-నాయాత్మను, తన్నొళిప్పే - సమర్పించితిని. ఇని - ఇకమీఁద, మిళ్న్దెన్బదు - తిరుగుటయనుట, ఉణ్డే - కలదాగి నీ - నీవు, ఎనదావియుమ్ - నాయాత్మకును, ఆవి - ఆత్మయైనవాఁడవు. ఎనదావి - నాయాత్మ, యార్ - ఎవరిది! యాన్ - నేను, ఆర్ - ఎవరివాఁడను తన్ద - (నన్ను) సృజించిన, నీయే-నీవే, కొణ్డాక్కినై - స్వీకరించితివి.

తా॥ సర్వలోక సంహారకుండవైన ఓస్వామీ! నీవు నాతోగలినియుండడమ నెడి మహోపకారమునకు ప్రత్యుపకారముగా నాయాత్మను మతియురాకుండునటుల నీకుసమర్పించితిని. ఇప్పుడు విచారించఁగా, నాకు నీవే యంతరాత్ముఁడవుగనుక నేనును నాదియని తలంచినవస్తువులన్ని నీదిగానే యున్నవి. గనుక నేనిచ్చుటకెవఁడను. నీవిచ్చినవస్తువులను నీవే స్వీకరించితివని. ౪.

---

*ఒకరిని యాచించునప్పుడు మిక్కిలిస్తోత్రముజేసి మనస్సుకరుగునట్లు చాతుర్యముగమాటలాడవలెనియుండగ, అదేమియుంలేక మహాబలియని వానికిభయమ్ జెప్పి వీలిభీయుట్టిమాటనడిగినాఁడని.

ఇనియార్ ఞానజ్ఞా లెడుక్క లెళ్ళాద వెన్దాయ్*
కనివార్ వీట్టిన్బమే యెనక్కడల్పుడా వముదే*
తనియేఁ వాళ్ళ్ ముదలే పూళ్ళిలేళ్ళు మేనమొన్దాయ్*
నునియార్ కోట్టిల్ వైత్తా యునపాదమ్ శేర్న్దేనే. ౪.

ఆ॥ యార్ - ఎట్టిజ్ఞానవంతులయొక్కయు, ఞానజ్ఞాల్ - జ్ఞానములచే, ఎడుక్క లెళ్ళాద - తెలిసికొనుటకశక్యుండనైన, ఎన్దాయ్ - ఓస్వామీ ! కనివార్ - భక్తిగలవారికి, వీట్టిన్బమే - మోక్ష సుఖస్వరూపుఁడా! ఎఁ - నాకు - కడల్ - సముద్రమునంగు, పడా - జన్మించని, అముదే - అమృతమువలెభోగ్యభూతుఁడా! తనియేఁ - సహాయములేని నాయొక్క, వాళ్ళ్ - సుఖానుభవమునకు, ముదలే - కారణభూతుఁడా! పూళ్ళిలేళ్ళుమ్ - సప్తలోకములనున్ను, ఒన్ఱు - ఆద్వితీయమైన, ఏనమాయ్ - వరాహమైయుండి, నునియార్ - కూరుగల, కోట్టిల్ - దంతమునందు, వైత్తాయ్ - ఉంచినవాఁడా! ఇని - ఇఁకమీఁద, ఉనపాదమ్ - నీశ్రీపాదములను, శేర్న్దేఁ - చేరితిని.

తా॥ అభక్తులెట్టి జ్ఞానవంతులైనను వార్లకగోచరుఁడవై, భక్తులకుసుగమ ములభుండవై భక్తిహీనుండనైన నాకు స్వతస్సిద్ధమైన భోగ్యభూతుఁడవై, నాకునుఖప్రదుండవై, వరాహావతార మందున తనకొమ్ములమీఁద సమస్తలోకముల నెత్తుకొనివచ్చిన ఓస్వామీ! నన్ను నీవుద్ధరించినావు గనుక నేను నీశ్రీపాదములను పొందితినియని. ౪.

శేర్న్దార్ తీవినై గట్కరునఞ్జై త్తిణ్మదియై*
తీర్న్దార్ దమ్మనత్తు ప్పిరియా దవరుంబరై*
శోర్న్దే పోగల్ కొడా చ్చుడరై యరక్కియై మూ
ర్కర్న్దాయై*అడియే నడైన్దే నుమ్మదల్ మున్న మే. ౫.

ఆ॥ శేర్న్దార్ - ఆశ్రితులయొక్క, తీ - క్రూరమైన, వినైగట్కు - పాపములకు, ఆరు - అపూర్వమయిన, నఞ్జై - విషమువంటివాఁడవును, తిణ్ - దృఢమైన, మదియై - జ్ఞానమునిచ్చు వాఁడవును, తీర్న్దార్దమ్ - నిన్ను బొందినవారియొక్క, మనత్తు-మనస్సును, పిరియాదు-విడువక, అవర్ - వారికి, ఉయిరై - ఆత్మయైయుండువాఁడవును, శోర్న్దేపోగల్ కొడా - కరిగిపోవునట్లు విడువనివాఁడవును-తుడరై - ఉజ్జ్వలుండైనవాఁడవును, అరక్కియై - రాక్షసీయైన శూర్పనఖియొక్క, మూక్కు - ముక్కును, ఈర్న్దారై - ఛేదించినవాఁడవునైన నిన్ను, అడియేఁ - దాసుండనైనసేను, ముదల్ మున్న మే - మొట్టమొదటనే, అడైన్దేఁ - పొందితిని.

తా॥ఆశ్రితులపాపములను బోగొట్టి వార్లకుతానే*"ఉపాయము ఉపేయము" అనెడినిశ్చల మయిన తత్వజ్ఞానమునిచ్చి, ఆట్లు తలఁచిన వారియొక్క మనస్సును విడువకుండయుండి, శూర్పనఖి యనురాక్షసిని నశింపజేసినట్లు వార్లసర్వదుఃఖములను బోగొట్టి ప్రకాశించుచున్న ఓస్వామీ! నిన్ను నేను మొదటనే ఆశ్రయించితినిగదాయని. ౫.

---

* ఉపాయమునఁ - ఫలమువిచ్చువాఁడు, ఉపేయమనఁగా - ఫలము.

మున్నల్ యాళ్ పయిల్‌నూల్ నరమ్బిన్ ముదిర్ శువై యే*
పన్నలాన్ పయిలు మ్పరనే పవిత్తిరనే*
కన్నలే యముదే కార్‌మ్గిలే యెన్‌కణ్ణా*
నిన్నలా లిలేన్గా ణెన్నైనీ కుటికొళ్వే. ౭.

పుణర్ త్తతన్నున్దియో డాగత్తుమన్ని*
పుణర్ త్తిరువాగి త్తమార్విల్ తాన్ శేర్*
పుణర్ ప్పుణ్ పెరుమ్బుణర్ ప్పెఱ్‌ఱుమ్‌పులనే. ౩

ఆ॥ తన్ - తనను, పుణర్ త్త - సృజించిన, ఉన్దియోడు - నాభితోఁగూఁడ, ఆగత్తు-తిరుమేనియందు, మన్ని - అమరియుండి, పుణర్ క్కుమ్-(లోకములను) సృజించెడి, ఆయనామ్-బ్రహ్మకంతర్యామియై, అఱ్‌ఱిక్కుమ్ - సంహారముజేసెడి, అరనామ్ - రుద్రునికంతర్యామియై, తన్మార్విల్ - తనవక్షస్థలమందు, పుణర్ త్త - చేరియున్న, తిరువాగి - పిరాట్టిగలవాఁడై, తాన్ శేర్ - తనకుచితమైన, పుణర్ ప్పుణ్-వ్యాపారములుగలసర్వేశ్వరునియొక్క, పెరుమ్‌పుణర్ ప్పు-మహావ్యాపారములు, ఎఱ్‌ఱుమ్ - అంతట, పులక్ - ప్రత్యక్షసిద్ధమైయుండును.

తా॥ సృష్టిసంహారకర్తలైన బ్రహ్మరుద్రులకంతర్యామియై శ్రీమహాలక్ష్మికి వల్లభుండైనసర్వేశ్వరుఁడొనర్చిన యతిమానుషచేష్టితంబులంతట ప్రసిద్ధములైయుండునని. ౩.

పులనైన్దు మేయుమ్ పొఱియైన్దు నీఙ్గి*
నలమన్దమిల్లదోర్ నాడు పుగువీర్*
అలమన్దు వీయ వశురరై చ్చెఱ్‌ఱాన్*
పలమున్దుశీరిల్ పడిమినోవాదే. ౪

ఆ॥పులన్ - ప్రత్యక్షవిషయంబులైనశబ్దస్పర్శరూపరసగంధములు, ఐన్దు - ఐదింటిని, మేయుమ్ - గ్రహించుచున్న, పొఱి - ఇన్ద్రియములైన త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులు, ఐన్దు ఐ -

దింటికి, (స్వాధీనముగాక) నీజ్జి - తొలంగి, నలమ్ - ఆనందమునకు, అన్దమ్ - అంతము, ఇల్లదు - లేని, ఓర్ - అద్వితీయమైన, నాడు - పరమపదమును, పుగువీర్ - ప్రవేశింపఁదగినవారా! అల మన్దు - వ్యాకులపడి, వీయ - నశించుచుటకు, అసురర్గై - రాక్షసులను, శెన్ఱు అట్ర - సంహరించినవానియొక్క, మున్దు - ఆరంభములోనే, పలమ్ - ఫలమువలెభోగ్యమైయున్న, శీరిల్ - కల్యాణగుణంబులయందు, ఓవాదు - ఎడతెగక, పడిమిన్ - ప్రవేశింపుడు,

తా॥ సంసారమునువదలి మోక్షమునిచ్చియించెకి ఓశ్రీవైష్ణవులారా! అసురసంహారకుఁడైన శ్రీయఃపతియొక్క మధురములైన కల్యాణగుణంబులనెల్లప్పుఁడు ననుసంధింపుఁడని. ర.

ఓవాత్తుయర్ పిఱవి యుట్పడ మున్ శెయ్ వినైయామ్*
మూవా త్తనిముదలాయ్ మూవులగుమ్ కావలోన్*
మావాగియామైయాయ్ మీనాగి మూనిడమామ్*
తేవాది తేవపెరుమా నెన్ తీర్ త్తనే. ౪

అ॥ ఓవా - ఎడతెగని, తుయర్ - దుఃఖములుగల, పిఱవియుట్పడ - జన్మముమొదలైన, మున్ శెయ్ వినైయామ్ - తక్కినయన్నిటికిని, మూవా - ఆలస్యములేని, తనిముదలాయ్ - అద్వితీయ కారణుండును, మూవులగుమ్ - మూడులోకములకును, కావలోన్ - రక్షకుండును, తేవాదితేవర్ - బ్రహ్మరుద్రులకును దేవతలైనసనిత్యసూరులకు, పెరుమాన్ - స్వామియు, ఎన్ - నాకు, (సంసారమునుబోఁగొట్టిన) తీర్ త్తన్ - పరిశుద్ధుండైన సర్వేశ్వరుఁడు, మావాగి - హయగ్రీవుఁడై, ఆమైయాయ్ - కూర్మమై, మీనాగి - మత్స్యమై, మానిడమామ్ - మనుష్యుఁడై, (అవతరించును)

తా॥ ఈసంసారముయొక్క సృష్టిస్థితిసంహారములకుఁ గారణుఁడైనశ్రీయఃపతి జగద్రక్షణార్థమై మత్స్య కూర్మ వామన రామ కృష్ణ హయగ్రీవాద్యనేకావతారములను బరిగ్రహించునని.

తీర్ త్తనులగళ్ద శేవడిమేల్ పూన్దానుమ్*
శేర్ త్తి యవై యే శివన్ముడిమేల్ తాన్ కణ్ణుమ్*
పార్ త్తన్ తెళిన్దొళ్ళై పైన్దుళాయ్ పెరుమై*
పేర్ త్తుమ్ మొరువరాల్ పేశిక్కిడన్ద దే. ౬

అ॥ తీర్ త్తన్ - పావనుండైనశ్రీకృష్ణునియొక్క, ఉలగు - లోకములను, అళన్ద - కొలిచిన శే - నుందరమైన, అడిమేల్ - శ్రీపాదములకు దు, పూమ్, సుందరంబులైన, తామమ్ - మాలికలను, శేర్ త్తి - సమర్పించి, అవైయే - ఆమాలికలనే, శివన్ - రుద్రునియొక్క, ముడిమేల్ - శిరస్సునందు, తాన్ కణ్ణు - తానుజూచి, పార్ త్తన్ - అజ్ఞానుఁడు, తెళిన్దొళ్ళై పైన్దుళాయ్ - నిశ్చయించిన పైన్దుళాయ్ - నుండిగొనిన, తిరుత్తుళాయ్ యిమాలగల శ్రీయఃపతియొక్క, పెరుమై - మహిమ, పేర్ త్తుమ్ - మఱియు, ఒరువరాల్ - ఒకరిచే, పేశ - నిరూపించునటుల, కిడన్దదే - ఉన్నదా?

తా॥ భారతయుద్ధమందస్త్రముకొఱకై రుద్రునికిఁబూజజేయవలయునని దలఁచిన యజ్ఞనునికి, ఆపూజను నాశ్రీపాదములయందుఁ జేయమని శ్రీకృష్ణుఁడుపదేశింపఁగా, అదేవిధముగా శ్రీకృష్ణునిశ్రీపాదములను బూజించి యారాత్రియందునిద్రించుచున్న యజ్ఞనుఁడు, కృష్ణుని

శ్రీపాదములమీద సమర్పించిన పుష్పములను స్వప్నమందు రుద్రునిశిరస్సునందుఁజూచి శ్రీకృష్ణుఁడే పరతత్వమని నిశ్చయించెనని. ౬.

కిడన్దిరున్దు నిన్ఱళన్దు కీళ్‌లాయ్ క్కీళ్‌ప్పు
క్కిడన్దిడుమ్*తన్నుళ్ కరక్కుమ్. ముమిళుమ్*
తడమ్‌పెరున్దోళార త్తళువుమ్ పారెన్నుమ్
మడన్దైయై*మాల్ శెయ్‌గిన్ఱ మాలార్ కాణ్బారే. ౭

అ॥ కిడన్దు - (శ్రీరాధియందు) పవ్వళించియు, ఇరున్దు - (పరమపదమందు) వేంచేసియుండియు, నిన్ఱ - (వేఙ్కటాద్రియందు)నిలిచియు, అళన్దు - (త్రివిక్రమావతారమునందు) కొలచియు, కీళ్‌లాయ్ - శ్రీవరాహమై, కీళ్ - క్రింద, పుక్కు - ప్రవేశించి, ఇడన్దిడుమ్ - (భూమిని) విడమటిచితీసియు, తన్నుళ్ - తనలోపల, కరక్కుమ్ - దాచియుంచియు, ఈమిళుమ్ - బయలు పఱచియు, తడమ్ - విశాలములై, పెరుమ్ - దీర్ఘములైయున్న, తోళ్ - భుజములు, ఆర - నిండునట్లు, తళువుమ్ - కౌగలించుకొనియు. పారెన్నుమ్ - భూమియనెడి, మడన్దైయై - పిరాట్టి విషయమై, మాల్ - సర్వేశ్వరుఁడు, శెయ్‌గిన్ఱ - చేసిన, మాల్ - వ్యామోహమును, ఆర్ - ఎవరు, కాణ్బార్ - తెలిసికొనెదరు.

తా॥ శ్రీవైకుణ్ఠవాసియైన సర్వేశ్వరుఁడు, ప్రళయకాలమందు మహాసముద్రములో మునిగియణ్గిభిత్తిలో నంటుకొనియున్న నీజగత్తును వరాహావతారంబెత్తి యుద్ధరించి యనేకకథములుగా సంగ్రహించెనుగాన నీజగత్తుకు శ్రీయఃపతియే యధిపతియని.

కాణ్బారా రెమ్మాశైక్ కణ్ణనై యెక్‌కాణుమాఱు*
ఊణ్ వేఱి లెల్లా వులగు మొక్‌తుళ్ ప్రాణ్ ప్రా*
శేణ్బలవీడో వుయిరో మఱ్‌ఱైప్పొరుట్కుమ్*
ఎణ్బలుమ్ శోరాన్ పరన్దుళనా మెఙ్గుమే. ౮

అ॥ ఎమ్మాశైన్ - నాస్వామియైన, కణ్ణనై - శ్రీకృష్ణుని, కాణ్బార్ - తెలిసికొనదగినవారు, ఆర్ - ఎవరు? కాణుమాఱు - తెలిసికొనేవిధము, ఎన్ - ఎట్టిది? ఊణ్ - ఆహారమును, వేఱి - చెప్పినయెడల, ఎల్లావులగుమ్ - సమస్తలోకములున్ను, ఒక్‌తుళ్ - ఒకకబళమునకు, ప్రాణ్ ప్రా - చాలదు, శేణ్బల - శ్రేష్ఠమైన స్వభావముగల వీడు - పరమపదమందును, ఉయిర్ మొత్తముకొందిన జీవాత్మలయందును, మఱ్‌ఱు - తక్కిన, ఎప్పొరుట్కుమ్ - సమస్తవస్తువులయందును, శోరాన్ - విడవనివాడై, ఎఙ్గుమ్ - అంతట, పరన్దు - వ్యాపించి, ఉళనామ్ - ఉన్నవాడైయగును.

తా॥ ప్రళయకాలమందీజగత్తు నొకకబళముగా నెత్తి భక్షించినవాడై చేతనాచేతనాత్మకంబులైన సకలపదార్థములయందు వ్యాపించియున్న శ్రీయఃపతియొక్క మహిమ నెవ్వరు నెఱుంగరని. ౮.

ఎఙ్గుముళన్ కణ్ణ నెన్ఱమగనై క్కాయ్‌న్దు*
ఇఙ్గిల్లైయాలెన్ నిరణియన్ తూణ్‌పుడైప్ప*

అజ్గప్పాడ్రుడే యవ్వీయ తోన్ఱియ*ఎన్
శిజ్గప్పిరాన్ పెరుమై యారాయుమ్ శీర్ మైత్తే. ౯.

అ॥ కణ్ణన్ - సర్వేశ్వరుడు, ఎజ్గుమ్ - అంతట, ఉళన్ - ఉన్నాడు, ఎన్ఱు - అనిచెప్పిన, మగనై - కుమారుడైన ప్రహ్లాదుని, కాయ్ందు - కోపగించి, ఇజ్గు - ఇక్కడ, ఇల్లైయెన్ఱు - లేడనిచెప్పి, తూణ్ - స్తంభమును, ఇరణియన్ - హిరణ్యానురుడు, ఫుడైప్ప - కొట్టగా, అజ్గు - ఆ స్తంభమందు, అప్పొళుదే - ఆక్షణమునందే, అవన్ - ఆహిరణ్యానురుడు, వీయ - నశించునట్టుల, తోన్ఱియ - అవతరించిన, ఎన్ శిజ్గప్పిరాన్ - నానరసింహస్వామియొక్క, పెరుమై - మహిమ, ఆరాయుమ్ - విచారింపదగిన, శీర్ మైత్తే - స్వభావముగలదా? ఆశ్ - ఆశ్చర్యము,

తా॥ సర్వేశ్వరుడన్తట వ్యాపించియున్నాడని ప్రహ్లాదుడు చెప్పగా నామాటకు కోపగించిన హిరణ్యానురుడు తానే నిర్మించి పరిశోధించి పెట్టినఈ స్తంభమం దీశ్వరుడుండ లేడని దలంచి నాస్తంభమును గొట్టగా నప్పుడే యాస్తంభమందవతరించి ఆహిరణ్యానురుని సంహరించిన నరసింహస్వామియొక్క మహిమను నొప్పుకొనినవారు అహిరణ్యానురుని యవస్థనే పొందుదురని.

శీర్ మైకొళ్ వీడు శువర్క్కనరగిఱా*
ఈర్ మైకొళ్ తేవర్ నడువా మగ్ నైప్పొరుట్కుమ్*
వేర్ ముదలాయ్ విత్తాయ్ ప్పరన్దుతనినిన్ఱ*
కార్ముగిల్ పోల్ వణ్ణ నెన్కణ్ణనై నాన్కణ్డేనే. ౧౦.

అ॥ శీర్మైకొళ్ - మహిమగల, వీడు - మోక్షమునున్న, శువర్క్కమ్ - స్వర్గమునున్న, నరగమ్ - నరకమునున్న, ఈఱా - పీనినియంతము గాఁగలయీ, ఈర్మైకొళ్ - ఆర్ద్రితగల దేవర్ - దేవతలను, నడువా - మధ్యమందుఁగలవియునైన, మగ్ నైప్పొరుట్కుమ్ - (ఆదియందున్న) తక్కినయన్నివస్తువులకును, వేర్ - సహకారి కారణుఁడును, ముదలాయ్ - నిమిత్తకారణుండును, విత్తాయ్ - ఉపాదానకారణుండునై పరన్దు - వ్యాపించి, తని - విలక్షణుండై, నిన్ఱ - ఉన్నవాఁడును, కార్ - వర్షాకాలమందలి, ముగిల్ పోల్ - మేఘమువంటి, వణ్ణన్ - కాన్తిగలవాఁడునునైన, ఎన్కణ్ణనై - నాస్వామిని, నాన్ - నేను, కణ్డేన్ - సేవించితిని.

తా॥ స్వర్గాదిసమస్తపురుషార్థములిచ్చువాఁడును, దేవాది సమస్తవస్తువులకు నాధారభూతుఁడును సకలజగత్కారణుండును సర్వవిలక్షణుండును నీలమేఘశ్యామవర్ణుఁడునునైన యట్టిశ్రీయఃపతియొక్క సేవను సేవనుభవించితినని. ౧౦.

‡‡ కణ్డలజ్గళ్ శెయ్య కరుమేనియమ్మానై *
వణ్డలమ్బుమ్ శోలై వళ దివళనాడన్*
పణ్డలైయిల్ ఓన్ఱు తమి ఘ్రాయిఱ్ఱిప్పత్తుమ్ వల్లార్*
విణ్డలైయిల్ వీఁ ళీరున్దాళ్వ రెమ్మావీడే. ౧౧.

అ॥ శెయ్య - సుందరంబులైన, కణ్‌తలబ్గళ్ - విశాలములైన నేత్రములనున్న, కరు-నీలమైన, మేని-దివ్యవిగ్రహములనున్నగల, అమ్మాన్ - స్వామిని దండు-తుమ్మెద, ఆలమ్బుమ్-సంచరించుచున్న, శోలై - తోపులుగల, వళుదినళనాడక్ - వళుదినవళనాడనెడి దేశమందువేంచేసియున్న నమ్మళ్వార్లు - పన్‌తలైయిల్ - శ్రేష్ఠమైనగానమందు, (ఉంచి) శొన్న - పాయించిన, తమిళ్ - ద్రావిడరూపమైన, ఆయిరత్తు - వెయ్యిపాశురములలో, ఇప్పత్తు - ఈపదిపాశురములను, వల్లార్ - అభ్యసించువారు, విణ్‌తలైయిల్ - మేలైనమోక్షమందు, విళ్ళిరున్దు - విలక్షణులైయుండి, ఎ - సర్వప్రకారముచేతను, మా - గొప్పదైన, వీడు - పరమపదమును, ఆళ్వార్ - అనుభవించుదురు.

తా॥ సుందరవిగ్రహుండైన సర్వేశ్వరుని విషయమై సమస్తవిభవములుగల దేశమందలివేంచేసియున్న నమ్మళ్వార్లుపాయించిన ద్రావిడభాషారూపంబులైన నీపదిపాశురముల ననుసంధించువారు సంసారమును పదలి మోక్షమునొంది బ్రహ్మానందము ననుభవింతురని ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

౯- వ తిరువాయ్‌మొళ్ళి.

అవతారిక:— ఈతిరువాయ్‌మొళ్ళిలో, సర్వేశ్వరుడు తనకు మోక్షమివ్వవలయునని తిలంచిన తలుంపునుజూచి, ఓస్వామీ! "నాకు" అని నీవు మోక్షము నిచ్చినయెడల యదనాకు మమకారమును గలుగజేయును. అది నాకుపాదేయముగాదు. నేనెచ్చటనున్నను నీకు పరతన్త్రుడనైయే యుండవలెను. అట్లు నన్ననుగ్రహింపుమని తనప్రాప్యమును విన్నవించుచున్నారు.

‡‡ ఎమ్మావీట్టు త్తిఱముమ్ శెప్పుమ్*నిన్
శెమ్మాపాదపఱ్పు త్తలై శేర్‌త్తొ లై*
క్కైమ్మాతున్బమ్ కడిన్దపిరానే*
అమ్మావడియేన్ వేణ్డువదీ దే ౧.

అ॥ ఎ - సర్వప్రకారముచే, మా - ఉత్కృష్టమైన, వీడు - మోక్షముయొక్క, తిఱముమ్-ప్రకారమునున్ను, శెప్పుమ్ - చెప్పును, నిన్ - నీయొక్క, శెమ్ - ఎఱ్ఱనైన, మా - శ్రేష్ఠమైన, పాదపఱ్పు - తామరపుష్పమువంటిశ్రీపాదములను, తలై - (నా) శిరస్సుమీద, ఒలై - శీఘ్రముగా, శేర్‌త్తు - చేర్చును, కైమ్మా-గజేన్ద్రాళ్వార్లయొక్క, తున్బమ్ - దుఃఖమును, కడిన్ద-పోగొట్టిన, పిరాన్ - ఉపకారకుండైన, అమ్మా - ఓస్వామీ! అడియేన్ - దాసుడనైనేను, వేణ్డువదు - కోరినది, ఈదే - ఇదియే.

తా॥ గజేన్ద్రాళ్వార్లను రక్షించిన ఓశ్రీయఃపతీ! అతిసుందరంబులైన నీశ్రీపాదములను వాకిరస్సునందుంచవలయుననే గోరికతప్ప అట్టియుత్కృష్టమైన పరమపదమందుఁగూడ నాకిచ్ఛలేదని. ౧.

ఈదే యానునైన్ను కొళ్వదెల్లాన్ఱుమ్*ఎన్
మైతోయ్‌శోది మణివణ్ణ వెన్దాయ్*
ఎయ్‌దానిన్ఱ్‌ఴిల్ యానెయ్‌ద*ఞాన
క్కై తా కాలక్కడవు శెయ్యేలే. ౨.

అ॥ ఎన్ - నాకుఁబ్రేమనుగఁజేసిన, మై - కాటుక, తోయ్ - చేరియున్నట్లున్న, శోది - కాన్తిగల, మణి - వజ్రమువంటి, వణ్ణమ్ - సౌన్దర్యముగల, ఎన్దాయ్ - ఓనాస్వామీ! ఉన్నైన్ను - నిన్ను, యాన్ - నేను, ఎల్లాన్ఱుమ్ - సర్వకాలమందును, కొళ్వదు - ప్రార్థించుచున్నది, ఈదే - ఇదియే (ఎటియనగా) ఎయ్‌దా - పొందుటకశక్యంబైన, నిన్ - నీయొక్క, కఴల్ - తిరువడికళ్ళను, యాన్ - నేను, ఎయ్‌ద - పొందునట్లుఁజేయుము. ఞానక్కై - జ్ఞానమునెడిహస్తమును, తా - ఇవ్వుము, కాలక్కడవు - కాలవిలంబము, శెయ్యేల్ - చేయకుము.

తా॥ ఓశ్రీయఃపతీ! నేనునీశ్రీపాదంబులయు శీఘ్రముగాఁజేరునట్లు నాకు భక్తినిఁ గలుగఁ జేయవలయును. ఇదితప్ప నాకేకోరికయున్నలేదు. ఇందుకు విలంబము జేయవలదని. ౨.

శెయ్యేల్ తీవినై యెన్ఱుళ్ శెయ్యుమ్*ఎన్
కైయార్ శక్కర క్కణ్ణపిరానే*
ఐయార్ కణ్ణమడక్కిలుమ్ నిన్ఱ్‌ఴిల్
ఎయ్యాదే త్త*అరుళ్ శెయ్యెనక్కే. ౩.

అ॥ తీవినై - పాపములను, శెయ్యేల్ - చేయకుము, ఎన్ఱు - అనిసంకల్పించి, ఎన్ - నాయందు, అరుళ్ - కృపను, శెయ్యుమ్ - చేయువాఁడును, కై - శ్రీహస్తమునంగు, ఆర్ - అమరియున్న, శక్కరమ్ - సుదర్శనముగలవాఁడును, కణ్ణన్ - కృష్ణుఁడైయవతరించినవాఁడునైన, పిరానే - ఓఉపకారకుఁడా! ఆర్ - పూర్ణమైన, ఐ - శ్లేష్మము, కణ్ - కంఠమును, అడైక్కిలుమ్ - అణచినను, నిన్ - నీయొక్క, కఴల్ - తిరువడికళ్ళను, ఎయ్యాదు - శ్రమలేక, ఏత్త స్తుతించునట్ల, ఎనక్కే - నాకొకనిశే, అరుళ్ శెయ్ - కృపఁజేయుము.

తా॥ చక్రధరుఁడవైన ఓశ్రీయఃపతీ! నాయందుఁగృపజేసి నీదివ్యసౌందర్యమును నాకుఁ గనుపఱచి యందులోనున్ను మఱ్ఱనిగాఁజేసికొని నాసంసారచ్ఛను బోఁగొట్టినీవు నాప్రాణావసానకాలమందుఁగూడ నిన్ను స్తుతించునట్లు నన్ననుగ్రహింపుమాయని. ౩.

ఎనక్కే యాఱ్ఱు మెయ్‌క్కాలత్తుమెన్ఱు*ఎన్
మనక్కే వన్దిడై వీడిన్ఱి మన్ని*
తనక్కే యాగ వెనై కొళ్ళుమీదే*
ఎనక్కే కణ్ణనై యాగ కొళ్శిఱప్పే. ౪.

అ॥ ఎక్కాలత్తుమ్ - సర్వకాలము యందును, ఎనక్కే - నాకే, ఆగ్ - కైఙ్కర్యమును, శెయ్ - చేయుము, ఎన్ఱు - అనిసఙ్కల్పించి, ఎన్ - నాయొక్క, మనక్కే - మనస్సులోనే, వన్దు - వచ్చి, ఇడైవీడిన్ఱి - నడుమ నిడఁజాలాయక, మన్ని - అమరియుండి, తనక్కే - తనకే, ఆగ - శేషభూతుం

డగునట్లు, ఎనై - నన్ను, కొళ్ళుమ్ - అంగీకరించిన, ఈదే - ఇదియే, ఎనక్కు - నాకుస్వామియైన, కణ్ణనై - శ్రీకృష్ణుని, యాన్ - నేను, కొళ్ - అపేక్షించెడి, పయన్ - ప్రయోజనము.

తా॥ తననిహ్హేతుకకృపచే నాహృదయమందుఁ బ్రవేశించి యొకతృణము గూడ నెడబాయక నివసించి నన్ను దాసునిగాఁజేసికొనిన శ్రియఃపతిని నేను యాచించుడ మేమనఁగా, నీతిరు వడికళ్ళయందు నేనెల్లప్పుడును కైఙ్కర్యముజేయునటుల నన్ననుగ్రహింపుమనియని.

శిఱుప్పిల్వీడు శువర్క్కనరగమ్*
ఇఱుప్పిలెయ్దుక వెయ్దఱుక్కు*యానుమ్
పిఱుప్పిల్ పల్ పిఱవిప్పెరుమానై *
మఱుప్పొన్ఱిన్ఱి యెన్ఱుమ్మగిళ్ వేనే. ౪.

అ॥ శిఱుప్పిల్ - మహిమయందున్న, (మిక్కి లిమహిమగల)వీడు - మోక్షము, శువర్క్కమ్ - స్వర్గము, నరగమ్ - నరకము, (వీనిని) ఇఱుప్పిల్ - మరణదశయందు, ఎయ్దుగ - పొందిననుసరే, ఎయ్దఱుక్కు - పొందకపోయిననుసరే, పిఱప్పు - జన్మించుటకు హేతువు, ఇల్ - లేకఁబోయినను, పల్ - అనేకవిధములైన, పిఱవి - అవతారములుగల, పెరుమానై - సర్వేశ్వరుని, యానుమ్ - నేనును, ఒన్ఱు - ఒకవిధమైన, మఱప్పు - మఱుపును, ఇన్ఱి - లేక, ఎన్ఱుమ్ - ఎల్లప్పుడును, మగిళ్ వేన్ - అనుభవించెదను.

తా॥ ఓశ్రియఃపతీ! నేనుదేహమైనను దేహముకంటె వ్యతిరిక్తమైన యాత్మయైనను, ఎటువంటివాఁడైనను, ఎల్లప్పుడును నిన్ను నేననుభవించునటుల కటాక్షించుమని. ౪.

మగిళ్ కొళ్ తెయ్వ ములోగములోగమ్*
మగిళ్ కొళ్ శోది మలర్న్ద వమ్మానే*
మగిళ్ కొళ్ శిన్నై శొల్చెయ్గై కొణ్డు*ఎన్ఱుమ్
మగిళ్వుఱ్ఱు నినైన్ద వణ్ణం వారాయే. ౫.

అ॥ మగిళ్ కొళ్ - సుఖముగల, తెయ్వమ్ - దేవతలు, ఉలోగమ్ - అచేతనములు, ఆలోగమ్, చేతనులు, మగిళ్ కొళ్ - సంతోషముగల, శోది - జ్యోతిస్స్వరూపులైన చన్ద్రసూర్యులు, (ఈపదార్థములను) మలర్న్ద - సృజించిన, అమ్మానే - ఓస్వామీ! మగిళ్ కొళ్ - సంతోషముగల, శిన్నై - తలఁచుటకుసాధనమైన మనస్సునున్ను, శొల్ - చెప్పుటకుసాధనమైన వాక్కునున్ను, శెయ్గై - చేయుటకుసాధనమైన శరీరమునున్ను, కొణ్డు - సాధనముగాఁజేసికొని, ఎన్ఱుమ్ - ఎల్లప్పుడును, మగిళ్వుఱ్ఱు - ఆనన్దయుతుండవై, నినైన్ద - నిన్ను, వణ్ణం - ఆశ్రయించునటుల, వారాయ్ - వేంచేయుమా.

తా॥ పరమదయాళువై జగత్తునుసృజించినఓస్వామీ! ఎల్లప్పుడున్ను మనోవాక్కాయములచే నీకుకైఙ్కర్యముజేయునటుల నామందర వేంచేసి సేవసాయింపుమని ౬,

వారా యున్ తిరువాయ్మొళి మలర్క్కిళ్ *
పేరాదే యాన్వన్దై యుమ్మడి

తారాదాయ్*ఉన్నై నెన్నుళ్ వైప్పి లెన్దుమ్
ఆరాదాయ్*ఎనక్కున్దు మెక్కాలే. ౭.

అ॥ ఉన్నై - నిన్ను, ఎన్నుళ్ - నామనస్సునందు, ఎన్దుమ్ - ఎల్లప్పుఁడును, వైక్కిల్ - ఉంచినయెడల, ఎనక్కు - నాకు, ఆరాదాయ్ - చాలుననిదృప్తిని గలుగఁజేయనివాఁడై, ఎన్దుమ్ - సర్వకాలములయందును, ఎక్కాల్ - ఎల్లప్పుఁడును, ఉన్ - నీయొక్క, తిరు - సుందరమైన మలర్ - పుష్పమువంటి, పాదమ్ - తిరువడికళ్, యొక్క, కీళ్ - అడుగును, పేరాదే - విడువకుండ, యాన్ - నేను, వన్దు - వచ్చి, ఆడైయుమ్బడి - ఆశ్రయించునటుల, తారాదాయ్ - అవకాశమివ్వనివాఁడా! నారాయ్ - వేఁచేయుము.

తా॥ ఓశ్రీయఃపతీ! నీభోగ్యతను నాకుఁగనుపఱచి ఇదివఱకు నన్ననుభవింపఁ జేయకుండెడినీవు సర్వకాలములయందును నీశ్రీపాదములను వదలక నేనాశ్రయించియుండునటుల నా ముందరవేంచేసి నేపసాయింపుమాయని. ౭.

ఎక్కాలత్తై యైయా యెన్నుళ్ మన్నిల్*మ
ఱైక్కాల త్తిలుమ్ యాదొన్ఱుమ్ వేణ్డేన్*
మిక్కాఱ్ఱోద విమల రివ్ఖు బ్గుమ్*ఎన్
అక్కారక్కనియే యున్నై యానే. ౮.

అ॥ మిక్కార్ - ఉత్కృష్టులై, వేదమ్ - వేదమందుఁ బ్రతిపాదింపఁబడిన, విమలర్ - పరిశుద్ధులైన నిత్యసూరులచే, విఖు బ్గుమ్ - అనుభవింపఁబడినవాఁడవై, ఎన్ - నాకు, అక్కారమ్ - శర్కరవంటివాఁడవై, కనియే - ఫలమువంటివాఁడవైన ఓశ్రీయఃపతీ! ఎక్కాలత్తు - సర్వకాలముల యందును, ఎన్దైయాయ్ - నాకుస్వామియై, ఎన్నుళ్ - నాహృదయమందును, మన్నిల్ - నిత్యవాసముఁజేసినయెడల, ఎక్కాల త్తిలుమ్ - ఏకాలమందును, మఱ్ఱు - ఇదిఁదప్ప, యాదొన్ఱుమ్ - ఏవస్తువునుగూఁడ, ఉన్నై - నిన్ను, నాన్ - నేను, వేణ్డేన్ - కోఁజాను.

తా॥ సర్వకాలములయందును నాకుస్వామియైన ఓశ్రీయఃపతీ! నిత్యసూరిభోగ్యుండవైన నీవెల్లప్పుఁడును నామనస్సునందమరికతో వేంచేసియున్నయెడల నింతకంటె నేను గోఁదగిన ప్రయోజనములేమిలేదని. ౮

యానే యెన్నై యటియగిలాదే*
యానేయెన్ననదే యెన్నిరున్దేన్*
యానేనీ యెన్నుడై మైయుమ్ నీయే*
వానేయేత్తు మెమ్‌వానవరేజే. ౯.

అ॥ వానే - పరమపదవాసులందరిచే, ఏత్తుమ్ - స్తోత్రముఁజేయఁబడిన, ఎమ్‌వానవర్ - మననిత్యసూరులకు, ఏఱే - స్వామియైన ఓశ్రీయఃపతీ! యానే - నేను, ఎన్నై - నన్ను, అటియగిలాదే - తెలిసికొనక, యానే - నేనుస్వతంత్రుఁడను, ఎన్ననదే - ఇవినావస్తువులు, ఎన్ఱు - అనిదలఁచి, ఇరున్దేన్ - (అహంకారమమకారములుఁగలవాఁడనై) ఉంటిని. యానే - నేను, నీ-నీకుఁబరతంత్రుఁడను, ఎన్నుడై మైయుమ్ - నావస్తువులును, నీయే - నీవే.

తా॥ నిత్యసూరిసేవ్యుఁడవైన శ్రీయఃపతీ ! నీశేషభూతుఁడవైన నేను నాస్వరూపము నింతకాఁము చెలికొనక అహంకారమమకారములతో నశించిఁబోతినని.

ఏజేశీర్ప్ మ్ వె న్దేర్ కొళిలఙ్గై యై*
నీజేశెయ్‌ద నెడుఙుడర్ చ్చోది*
తేజోలెన్నై యుఱ్ఱపొన్నడి చ్చేర్ త్తొలై
వేజేపోగ వెఱ్ఱాన్ట్రమ్ విడలే. ౧౦.

ఆ॥ ఏఱు - వృషభములు, ఏర్‌ప్రుమ్ - ఏడింటిని, వెన్ఱు - జయించి, ఏర్ కొళ్ - సౌన్దర్య ముగల, ఇలఙ్గైయై - లంకాపురిని, నీఱ్ఱుశెయ్‌ద, భస్మముగాఁజేసిన, నెడుమ్‌కుడర్ - మిక్కిలి దేజస్సుగల, శోది - ఉజ్జ్వలమైన దివ్య విగ్రహముగల ఓస్వామీ ! ఎన్నై - నన్ను, తేఱ్ఱోల్ - నన్నుఁరక్షించుఁగొనుటక నేను సమర్థుండనని దలఁచక, ఉన్ - నీయొక్క, పొన్నడి - సుందరములైన తిరువడికళ్ళయందు, ఒన్ఱి - శీఘ్రంబుగా, శేర్ త్తు - చేర్చుకొని, వేఱ్ఱుపోగ - వేరు విషయములను దలఁచిపోవునట్లు, ఎఱ్ఱాన్ట్రమ్ - ఎల్లప్పుఁడును, విడల్ - విడువకుము.

తా॥ రామకృష్ణాద్యవతారంబు లెత్తి దుష్టులను సంహరించిన ఓశ్రీయఃపతీ ! నేనిచ్చిన, జ్ఞానముచే వీడుజీవించుమని దలఁచి నన్ను విడువక నాకు సంసారేచ్ఛను బోఁగొట్టి నీ శ్రీపాదములయందుఁ జేర్చుకొని నీకు నిత్యకైఙ్కర్యము జేయునటుల నన్ననుగ్రహింపుమాయని. ౧౦.

** విడలిల్ శెక్కర్ తణలై మేవల్*
విడలిల్ వణ్ కురుగూర్ చ్చడగోప శొల్*
కెడలిలాయిరత్తు ళ్ళివై పత్తుమ్*
కెడలిల్ వీడుశెయ్యుమ్ కిళర్ వార్ క్కే. ౧౧

ఆ॥ విడలిల్ - (ఆశ్రితులను) విడువని, శెక్కర్ - సుదర్శనముగల అణ్ణై - స్వామిని, మేవల్ - ఆశ్రయించి, విడలిల్ - విడవకుండుండేటి, వణ్ - సుందరమైన, కురుగూర్ - కురుకాపురికిస్వామియైన, శడగోప - నమ్మళ్వార్లు, శొల్ - సాయించిన, కెడలిల్ - (తననను సంధించువారికి) కీడురాకుండరక్షించెడి, ఆయిరత్తుళ్ - సెయ్యిపాశురములలో, ఇప్పత్తుమ్ - ఈపది పాశురములు, కిళర్వార్క్కు - ఆదరముతోనమసంధించుచూరికి, కెడలిల్ - దోషములేని, వీడు - మోక్షమును, శెయ్యుమ్ - ఇచ్చును.

తా॥ చక్రధరుఁడైన శ్రీయఃపతిని దృఢముగానాశ్రయించిన నమ్మళ్వార్లు, సాయించిన, సకలపాపహరమైన యీతిరువాయ్‌మొళినిసంధించువారు నిర్దుష్టమైనమోక్షమును జెందుదురని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

౧౦-వ తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో, ఆళ్వార్లు, ఈశరీరావసానమును వఱకుఁ గూడ ఏపాపంబునకిప్పుడే కైఙ్కర్యము జేయవలయుననెడి తనగోటికను సెరవేర్చుటకై సర్వేశ్వరుఁడు

వచ్చి తిరుమాలిరుఞ్జోలైయనెడి దివ్యదేశమందు వేంచేసియుండగా నచ్చట నాశ్రీయఃపతిన్ని యాపర్వతమునున్ననుభవించుచున్నారు.

కిళరొళిం ఇళమై కెడువదఱ్‌కున్నమ్*
వళరొళిమాయోన్ మరువియకోయిల్*
వళరిళమ్బొழిల్ శూழ్ మాలిరుఞ్జోలై*
తళర్విలరాగిల్ శార్వదుళదిరే. ౧.

అ॥ కిళర్ - వృద్ధిఁబొందుచున్న, ఒళి - తేజస్సుకుఁగారణమైన, ఇళమై - పడుచుతనము, కెడువదఱ్‌కున్నమ్ - నెడిపోవుటకుమునుపు వళర్ - వృద్ధిబొందుచున్న, ఒళి - కాన్తిగల, మాయోన్ - ఆశ్చర్యభూతుఁడైన సర్వేశ్వరుఁడు, మరువియ - ఆమరివేఁచేసియున్న, కోయిల్ - దివ్యస్థానంబై, వళర్ - పెరుగుచున్న, ఇళమ్ - తేతయైన, పొழిల్ - తోటలచే, శూழ్ - చుట్టబడిన, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయనెడి దివ్యదేశమును, తళర్వు - బాయాసము, ఇలరాగి - లేని వారై, శార్వదు - ఆశ్రయించుట, ఉదిర్ - పురుషార్థము.

తా॥ ఓ భక్తులారా! మీశరీరము దృఢముగానున్నప్పుడే, సమస్తకల్యాణగుణాకరుఁడైన శ్రీయఃపతికి వాసస్థానమైన తిరుమాలిరుఞ్జోలయనెడి పర్వతము నాశ్రయించుఁడియని ౧.

శదిరిళమడవార్ తాழ్ చ్చియై మదియాదు*
అదిర్‌కురల్ శఙ్ఖ త్తழగర్ తమ్ కోయిల్*
మదితవழ్ కుదుమి మాలిరుఞ్జోలై
పదియదువేత్తి యెழువదు పయనే. ౨.

అ॥ శదిర్ - నుందరులైన, ఇళమడవార్ - యౌవనముగలస్త్రీలు, తాழ్ చ్చియై - (మీయందుఁజేసెడి) ప్రావణ్యమును, మదియాదు-తలఁచక, అదిర్ - శబ్దించుచున్న, కురల్ - కంఠముగల, శఙ్ఖత్తు - శ్రీపాఞ్చజన్యముగల, ఆழగర్ - ఆழగరనెడి తిరునామముగల శ్రీయఃపతిక్, తఙ్గోయిల్ - అసాధారణమైన వాసస్థానమైన, మది - చన్ద్రుఁడు, తవழ్ - దోఁగాడుచు పోవుచున్న, కుదుమి - శిఖరముగల, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయనెడి, అదు-ఆ, పది - దివ్యదేశమును, ఏత్తి - స్తుతించి, ఎழువదే - ఉజ్జీవించుటయే, పయన్ - ప్రయోజనము.

తా॥ స్త్రీలయొక్క సౌన్దర్యములనున్ను చేష్టితములనున్ను జూచి మోహింపక, అత్యున్నతమై ఆழగరుకు వాసస్థానంబైయున్న తిరుమాలిరుఞ్జోలయనెడి దివ్యదేశమును మనోవాక్కాయములచే నాశ్రయించి యుజ్జీవించుము. ఇదియేమనకు పరమ ప్రయోజనమని. ౨

పయనల్ల శెయ్‌దు పయనిల్లై నెఞ్చే*
పుయల్ మழై వణ్ణర్ పురిన్దుఱైకోయిల్*
మయల్ మిగు పొழిల్ శూழ్ మాలిరుఞ్జోలై*
అయన్మలై యుడై వదుకరుమమే. ౩.

అ॥ నెఞ్చే - ఓమనసా! పయనల్ల - ప్రయోజనములేని వ్యాపారములను, శెయ్‌దు - చేసి, పయనిల్లై - ప్రయోజనములేదు. పుయల్ - వర్షించుచున్న, మழై - మేఘమువంటి, వణ్ణర్ -

కాన్తిగల శ్రియఃపతి, పురిన్దు - ఆళపడి, ఉఱై - నిత్యవాసముచేయుచున్న, కోయిల్ - కోవిలయై - మిగు-మిక్కిలి, మయల్ -(చీకటిచే) మోహమును గలుగఁజేయుచున్న, పాఱ్ఱల్-తోటలచే, శూఴ్ - వ్యాప్తమైన, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయొక్క, ఆయల్ -పక్కనున్న, నుఱై - పర్వతముయొక్క, అడైవదువే - ఆశ్రయణమే, కిరుమిన్ - చేయుఁదగినది,

తా॥ ఓమనసా! సారములేని యర్థకామాదులనువిడిచి, నీలమేఘశ్యాముడైన ఆళ్వగరసిడి పెరుమాళ్ళకువాసస్థానమై సమృద్ధములైన తోటలుగల తిరుమాలిరుఞ్జోలయొక్క సమీపమందున్న పర్వతము నాశ్రయించుటయే మనకు స్వరూపానురూపమైన వ్యాపారమని తలంపుమాయని. 3.

కరుమవఱ్ పాశమ్ కఱిత్తుఴ్ ఴుయ్య్‌వే*
పెరుమలై యెడుత్తాఱ్ పీడుఱై కోయిల్*
వరుమఴై తవఴుమ్ మాలిరుఞ్జోలై *
తిరుమలై యదువే యడైవను తిఱమే. ౪.

అ॥ వన్ - క్రూరములైన, కరుమమ్ - కర్మములనెడి, పాశమ్ - బంధమును, కఱిత్తు - పోఁగొట్టి, ఉఴ్ఴు - (కైఙ్కర్యార్థమై) సంచరించి, ఉయ్యవే - ఉజ్జీవించుటకయ్యే, పెరు - గొప్ప, మలై - గోవర్ధనపర్వతమును, ఎడుత్తాఱ్ - ఎత్తిన శ్రీకృష్ణుఁడు, పీడు - తనమహిమ, ఉఱై - ప్రకాశించునటుల వాసముచేయుచున్న, కోయిల్ - స్థానమై, వరు - వచ్చుచున్న, మఴై - మేఘములు, తవఴుమ్ - దోఁగాడుచున్న, మాల్ - పెఱిగినదియు, ఇరుమ్ - వ్యాపించియున్నదియునైన, - శోలై - తోపులగల, తిరుమలైయదువే - ఆతిరుమాలిరుఞ్జోలయనెడి పర్వతమునే, అడైవదువే - ఆశ్రయించుటయే, తిఱమ్ - చేయఁదగినఁ బ్రకారము.

తా॥ మనము సంసారబంధమును విడలి తన నాశ్రయించి కైఙ్కర్యము జేయుటకొఱకయ్యేపరమదయాళువైన శ్రియఃపతి వచ్చి వేంచేసియున్న అత్యున్నతమైన తిరుమాలిరుఞ్జోలయనెడి పర్వతము నాశ్రయించుటయే చేతనులుఁ జేయఁదగినకృత్యమని. ౪.

తిఱముడై వలత్తాల్ తీవినై పెరుక్కాదు*
అఱముయలాళి ప్పడైయవఱ్ కోయిల్*
మఱుపిల్ వణ్ శునై శూఴ్ మాలిరుఞ్జోలై *
పుఱమలై శార ప్పోవదు కిటియే. ౫.

అ॥ తిఱముడై - సమూహముగల, (మిక్కిలి) వలత్తాల్ - బలముచే, తీ - క్రూరమైన, వినై - పాపములను, పెరుక్కాదు, వర్ధింపక, అఱమ్ - (ఆశ్రితరక్షణమనెడి) ధర్మమందు, ముయల్ - ప్రయత్నముజేయుచున్న, ఆళి - చక్రమును, పడైయవన్ - ఆయుధముగాఁగల సర్వేశ్వరునికి, కోయిల్ - వాసస్థానమై, మఱు - (బుఱదమొదలగు) దోషములు, ఇల్ - లేని, వణ్ -సుందరమైన, శునై-జలలు, శూఴ్ -వ్యాపించియున్న, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయొక్క, పుఱమలై - బైటపర్వతమును, శార - పొందుటకు, పోవదు - పోవుట, కిటి - మంచియుపాయము.

తా॥ సంసారమందాళగలవారై మీసామర్థ్యముచే పాపములనుజేయక, ఆశ్రితరక్షకులైన, సుదర్శనాళ్వారుల వాయుధముగాఁగల శ్రీయఃపతికి వాసస్థానమై రమణీయమునైనకొండ చరియలతో నిండియున్న తిరుమాలిరుఞ్జోలపర్వతముతో సంబంధించిన పర్వతము నాశ్రయించుటయే మనకు స్వరూపానురూపమైన యుపాయమని, ౫.

కితిరెయెనినైమిఱ్ కీళ్మై శెయ్యాదే*
ఉతియమర్ వెణ్ణె యుణ్ణవక్ కోయిల్*
మతిమొయిడు పిణై శేర్ మాలిరుఞ్జోలై*
నెతిపడివదుమే నినైవదు నలమే. ౬.

అ॥ కీళ్మై - (తుచ్ఛములైన) విషయములయం దాసక్తిని, శెయ్యాదే - చేయక, ఉతి- ఉట్టియందు, అమర్ - ఉంచియున్న, వెణ్ణెయ్ - వెన్నను, ఉణ్ణవక్ - ఆరగించిన కృష్ణునికి, కోయిల్ - స్థానమై, పిణై - జింకలు, మతిమొయిడు - తనపిల్లలతోఁగూడ, శేర్ - చేరియున్న, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయొక్క, నెతి - మార్గము, పడ - (మనస్సులో) నిలుచునట్ల, అదువే - ఆమార్గమునే, నినైవదు - తలఁచుట, నలమ్ - పురుషార్థము; (దీనిని) కితి- మంచియుపాయము, ఎన - అని, నినైమిన్ - తలంచుఁడి,

తా॥ ఓభక్తులారా! మీరు తుచ్ఛమైన సంసారమందాశనువదలి, నవనీతచోరుఁడైన శ్రీకృష్ణుఁడు వాసముజేయుచున్న తిరుమాలిరుఞ్జోలకు పొయ్యిడిమార్గము సెల్లఁబడును తలఁచుటయే మనస్వరూపమునకుఁ దగిన యుపాయమని దలంచియుండుఁడియని. ౬.

నలమెన నినైమిఱ్ నరగళుందాదే*
నిలమునమిడన్దా నీడుఱై కోయిల్*
మలమఱుమదిశేర్ మాలిరుఞ్జోలై*
ఎలముఱై యెయ్‌ది మరువుదల్ పలమే ౭.

అ॥ నరగు - సంసారమనెడి నరకమందు, అళుందాదే - మగ్నులైయుండక, నిలమ్ - భూమిని, మునమ్ - మునుపు, ఇడన్దాక - (పరాహావతారమందు అండభిత్తినుండి) వేరుపఱచి యొత్తిన సర్వేశ్వరుఁడు, నీడుఱై - నిత్యవాసముజేయుచున్న, కోయిల్ - స్థానమై, మలమఱు - కళంకములేని, మది - చంద్రుఁడు, శేర్ - చేరియున్న, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలను, పలమ్ - యోగ్యమైన, (తనస్వరూపానురూపమైన), ఎముఱై - ప్రకారముచే, ఎయ్‌ది - పొంది, మరువుదల్ - నిత్యవాసముజేయుటయే, పలమ్ - శ్రేష్ఠము; (ఈవిషయమును) నలమెన - చరమప్రయోజనమని, నినైమిన్ - తలఁచుఁడు

తా॥ ఓభక్తులారా! మీరు నరకప్రాయమైన సంసారమునువదలి, పరాహావతారంబెత్తి భూమినుద్ధరించిన సర్వేశ్వరుఁడు నిత్యవాసముజేసెడి, చన్ద్రిమణ్డలమువఱకుఁ బెఱిగియున్న తిరుమాలిరుఞ్జోలయందు మిక్కిలి యాదరముతో వాసముజేయుటయే యుత్కృష్టమైన పురుషార్థమని తలంచియుండుఁడియని. ౭.

వలమ్‌శెయ్‌దునై గల్ వలమ్‌కళ్రియూదే*
వలమ్‌శెయ్యు మాయమాయవర్ కోయిల్*
వలమ్‌శెయ్యుమ్ వానోర్ మాలిరుఞ్జోలై*
వలమ్‌శెయ్‌దునాళుమ్ మరువుదల్ వళక్కే. ౮.

అ॥ వలమ్ - సామర్థ్యమును, శెయ్‌దు - సంపాదించి, నైగల్ - ఎల్లప్పుడును, వలమ్ - ఆ బలమును, కళ్రియూదే - సంసారమందుఁ బోగొట్టక, వలమ్‌శెయ్యుమ్ - (ఆపర్వతమందు) ప్రదక్షిణముగా సఞ్చరించుచున్న, మాయర్ - ఆశ్చర్యభూతుండైన, ఆయవర్ - గోపాలుఁడైన శ్రీయఃపతికి, కోయిల్ - స్థానమును, వానోర్ - నిత్యసూరులు, వలమ్‌శెయ్యుమ్ - ప్రదక్షిణముజేయుచున్న దియునైన, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలను, నాళుమ్ - ప్రతిదినమును, వలమ్‌శెయ్‌దు - ప్రదక్షిణముజేసి, మరువుదల్ - పొందియుండుటయే, వళక్కు - న్యాయము.

తా॥ ఓచేతనులారా! భగవత్సేవ్యత్వమునకుఁదగిన శరీరమునెత్తి యీశరీరమును సంసారమందుఁబాడుజేయక, నిత్యసూరులతోఁగూడ సర్వేశ్వరుఁడు సఞ్చరించుచున్న తిరుమాలిరుఞ్జోలను ప్రదక్షిణము జేయుచుండుటయే మనకు యోగ్యమని దలంచియుండుడియని, ౮.

వళక్కెనినైమిన్ వల్వినై మూర్ గాదు*
అళగొక్కడియట్టా నమర్ పెరుఙ్గోయిల్*
మళగక్కళిఱ్ఱినమ్ శేర్ మాలిరుఞ్జోలై*
తొళక్కరుదువదే తుణివదుఞూదే. ౯.

అ॥ వల్ - క్రూరములైన, వినై - పాపములయందు, మూర్ గాదు - మునుగియుండక, అళగ్ - పిఱాచియైన, కొడి - పూతనయనెడుస్త్రీని, అట్టాన్ - సంహరించినశ్రీకృష్ణుఁడు, అమర్ - నిత్యవాసముజేయుచున్న, పెరుమ్‌కోయిల్ - గొప్పస్థానమై, మళగ్ - బాల్యావస్థయందున్న, కళిఱు - ఏనుఁగులయొక్క, ఇనమ్ - గుంపులు, శేర్ - చేరియున్న, మాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలను, తొళ - ఆశ్రయింపవలయునని, కరుదువదు - తలంచుటకు, తుణివదే - నిశ్చయించుటయే, ఞూదు - (సంసారమును) జయించుటకుహేతువు, (ఇదియే) వళక్కు - న్యాయము; ఎన - అని, నినైమిన్ - తలంచుడి.

తా॥ ఓచేతనులారా! మీరుదుఃఖములను బోగొట్టుకోవలయునని మీరుదలఁచినయెడల, ఇఁక మీఁదఁ బాపమునుజేయక, ఏనుఁగులు గుంపులుగుంపులుగా సఞ్చరించుచున్న శ్రీయఃపతియొక్క వాసస్థానమైనతిరుమాలిరుఞ్జోలనాశ్రయించుటకాళబడుటయేమంచియుపాయమని తెలిసికొనుఁడని.

ఞూదెన్రుకళపుమ్ ఞూదుమ్‌శెయ్యాదే*
వేదమున్‌విరిత్తాన్ విరుమ్బియకోయిల్*
మాదుఱుమయిల్ శేర్ మాలిరుఞ్జోలై*
పోదవిఱ్ఱామలై యేఱుగువదుపొరుళే. ౧౧.

అ॥ కూడెస్తు - ధనసంపాదనకిదియేయుపాయమనిదలంచి, కళవుమ్ - దొంగతనమునున్న, కూదుమ్ - జూదమునున్న, శెయ్యాదే - చేయక, వేదమ్ - వేదమును, మున్ - మునుపు, విరి త్తాక - ప్రకాశింపఁజేసినశ్రీయఃపతి, విరుమ్బియ - ఆశబడిన, కోయిల్ - స్థానమై, మాదు - తనవాడపఱీతో, ఉఱు - చేరియున్న, మయిల్ - మయూరములు, శీర్ - సఞ్చరించు చున్న, మాల్ - పెఱిగియు, ఇరుప్ - నాలుగుపక్కలయందునువ్యాపించియునున్న, శోలై - తోటలనున్న, అవిళ్ - వికసించియున్న, పోదు - పుష్పములనున్నగల, మలైయే - తిరుమాలిరుఞ్జోలయనెడిపర్వతమునే, పుగువదు - ప్రవేశించుట, పొరుళ్ - పురుషార్థము.

తా॥ ఓచేతనులారా! మీరు తుచ్ఛమైన ద్రవ్యముకొఱకై పాపమునుజేయక దానియందు నిరాశజేసి, అనేకవిధంబులైన పశ్చాత్తాపములతోనిండి ప్రకాశించుచున్న తిరుమాలిరుఞ్జోలయనెడి దివ్యదేశమునందు నివసించుటయే పురుషార్థమనినిశ్చయించుడియని. ౧౦.

** పొరుళెన్ఱివ్వులగమ్ పడైత్తవన్ పుగళ్ మేల్ *
మరువిల్ వణ్ కురుగూర్ వణ్ శడగోపన్ *
తెరుళ్ కొళ్ళచ్చొన్న వోరాయిరత్తిప్పత్తు *
అరుళుడైయవన్ తా ళిణైవిక్కుమ్మిడిత్తే. ౧౧

అ॥ పొరుళ్ - (సంసారులనువశపఱుచుకోవడమనెడి) ప్రయోజనము, (కలుగును). ఎన్ఱు - అనిదలఁచి, ఇవ్వులగమ్ - ఈలోకమును, పడైత్తవన్ - సృజించిన సర్వేశ్వరునియొక్క, పుగళ్ మేల్ - కీర్తివిషయమై, మరుళ్ - అజ్ఞానము, ఇల్ - లేనివారై, వణ్ - సుందరమైన, కురు గూర్ - తిరునగరికిస్వామియై, వణ్ - ఉదారులైన, శడగోపన్ - నమ్మాళ్వార్లు, తెరుళ్ - తత్త్వజ్ఞానము, కొళ్ళ - (చేతనులకు) కలుగునటుల, శొన్న - సాయించిన, ఓర్ - అద్వితీయంబులైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, ఇప్పత్తు - ఈపదిపాశురములును, ముడిత్తు - సంసారమునుబోగొట్టి, అరుళుడైయవన్ - దయావంతుఁడైనశ్రీయఃపతియొక్క, తాళ్ - శ్రీపాదములను, ఆణైవిక్కుమ్ - చేర్చును.

తా॥ సంసారులకు హస్తపాదాద్యనయవములనిచ్చి వానిచే వారుజేసెడికైఙ్కర్యమును దానఙ్గీకరించి వారికిమోక్షమివ్వవలయునని దలంపుతో సీజగత్తును సృజించినశ్రీయఃపతివిషయమై నమ్మాళ్వార్లు సాయించిన యీపదిపాశురముల ననుసన్ధింపువారు సంసారమును గడచిశ్రీయఃపతి యొక్కశ్రీపాదములఁ జేరుదురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
దేశిక తిరువడిగళే శరణమ్.

---

౩. వ, పది సంపూర్ణము.

ఇదితుదకు తిరువాయ్‌మొళి లిరువదింటికి పాశురములు ఎఱిత

3- వ, పత్తు, ౧ - వ, తిరువాయ్‌మొళి.

అవతారిక:— ఈతిరువాయ్‌మొళిలో, తిరుమాలిరుఞ్జోల యునెడి తిరుమలయందు వేంచేసియున్న సుందరబాహువులయొక్క సర్వావయవసౌందర్యముల ననుభవించుచున్నారు.

** ముడిచ్చోదియూ యునదుముగచ్చోది మలర్‌న్దదువో*
అడిచ్చోది నీనిన్ఱ తామరైయూ యలర్‌న్దదువో*
పడిచ్చోది యూడై యొడుమ్ పల్ కలనాయ్*నిఱ్ఱై మొన్ఱిన్
కడిచ్చోది కలన్దదువో తిరుమాలే కట్టురైయే. ౧.

అ॥ ఉనదు - నీయొక్క, ముగమ్ - ముఖమయొక్క, శోది - కాన్తి, ముడిచ్చోదియూయ్ - కిరీటకాన్తిరూపముగా, మలర్‌న్దదువో - వ్యాపించినదా; అడి - శ్రీపాదములయొక్క, శోది - కాన్తి, నీనిన్ఱ - నీవు వేంచేసియున్న, తామరైయూయ్ - పీఠపద్మమై, అలర్‌న్దదువో - వ్యాపించినదా; ఱై - సున్దరమై, పొఱ్ - స్పృహణీయమైయున్న, నిన్ - నీయొక్క, కడి - నడుమయొక్క, శోది - కాన్తి, పడి - స్వాభావసిద్ధమైన, శోది - తేజస్సుగల, ఆడైయొడుమ్ - పీతామ్బరముతో గూడ, పల్ - అనేకవిధములైన, కలనాయ్ - ఆభరణములై, కలన్దదువో - వ్యాపించినదా; తిరుమాలే - ఓశ్రీయఃపతీ! కట్టురై - చెప్పుము.

తా॥ ఓశ్రీయఃపతీ! నీముఖతేజస్సు ముఖమండలంగిక పైకిలేచి డాలుకొట్టుచున్న కిరీటరూపమయినట్లును, నీశ్రీపాదములయొక్క కాన్తి నీవువేంచేసియున్న పీఠపద్మరూపమయినట్లును, నీతిరుమేనియొక్క కాన్తి నీవుధరించిన భూషణపీతామ్బరరూపములయినట్లును ప్రకాశించుచున్నవిగాన నీసౌన్దర్యమత్యాశ్చర్యకరమని. ౧.

కట్టురైక్కిల్ తామరైక్ కినిక్కణ్ పాదమ్‌కై యొవ్వా*
శుట్టురైత్త నఱ్పొన్నున్ తిరువేనియిళి యొవ్వాదు*
ఒట్టురైత్తివ్వులగునైన్ఱ ప్పుగఴ్‌న్దెల్లామ్‌పెరుమ్బాలుమ్*
పట్టురైయాయ్ ప్పుక్కెన్ఱే కాట్టుమాల్ పరఞ్జోదీ. ౨

అ॥ కట్టురైక్కిల్ - చెప్పినయెడల, తామరై - పద్మము, నిఱ్ - నీయొక్క, కణ్ - నేత్రములతోను, పాదమ్ - శ్రీపాదములతోను, కై - శ్రీహస్తములతోను, ఒవ్వా - సమానముగాదు. శుట్టు - పుటమువేయబడి, ఉరైత్త - ఒరిసిన, నఱ్పొన్ - మంచిబంగారము, ఉఱ్ తిరుమేని - నీదివ్యవిగ్రహమయొక్క, ఒళి - కాన్తితో, ఒవ్వాదు - సమానముగాదు. ఇవ్వులగు - ఈలోకము, ఒట్టు - ఉచితమానముగా, ఉరైత్తు - చెప్పి, ఉనైన్ఱ - నిన్ను, పుగఴ్‌న్దు - స్తోత్రముచేయుట, ఎల్లామ్ - అన్నియు, పెరుమ్బాలుమ్ - మిక్కిలి, పట్టురైయూయ్ - తోచినట్లుచెప్పినట్లైన, పుక్కెన్ఱే - దోషమునే, కాట్టుమ్ - చూపును,

తా॥ ఓస్వామీ! లోకమునందత్యుత్కృష్టమైన పద్మము, బంగారము మొదలగున్నవస్తువులనునీయతిసుందరంబులైన దివ్యావయవములకుపమానములుగావు, ఆవస్తువులను నీకుపమానముగా

పెట్టి లోకులు చేసెడిస్తోత్రమంతయు వారివారికి దోచినట్లు చెప్పుటయేగాక యథార్థముగాదు అదియసుంగాక, ఆయావస్తువులను నీయతిసుందరమైన విగ్రహమున కుపమానముగాఁ జెప్పుట. నీతిరుమేనును నిందజేయునట్లగుచున్నదని. ౨.

పరఞ్జోదినీ పరమాయ్ నిన్నిగర్ న్దుపిఱ *మఱ్ఱోర్
పరఞ్జోది యిన్మైయిల్ పడియోవి నిగర్ గిన్ఱ *
పరఞ్జోదినిన్నుళ్ళే పడరులగమ్ పడైత్త *ఎమ్
పరఞ్జోదిగోవిన్దా పణ్బుక్కు మాట్టేనే. 3.

అ॥ పరమాయ్ - పరాత్పరుఁడనైన, నీ - నీవే, పరఞ్జోది - నిరతిశయతేజోరూపుఁడవు, నిన్నిగర్ న్దుపిఱ - నిన్నుదప్ప, మఱ్ఱు యు , పోలైన, ఓర్ పరఞ్జోది-ఒక్కశ్రేష్ఠమైనతేజస్సు, ఇన్మైయిల్ - లేకపోవుటచే, పడియోవి - ఉపమానములేకనే, నిగర్ గిన్ఱ-ఉన్న, పరఞ్జోది-పరఞ్జోతిశ్శబ్దవాచ్యుఁడా! నిన్నుళ్ళే - నీసంకల్పమందు, పడర్ - వ్యాపించియున్న, ఉలగమ్ - లోకములను, పడైత్త-సృజించిన, ఎప్పరఞ్జోది-నాకునేవసాయించిన గొప్ప తేజస్సుగలవాఁడా! గోవిన్దా - ఆశ్రితసులభుఁడా! పణ్బు-నీయొక్క విధమును, ఈరైక్కు-చెప్పుటకు, మాట్టేన్ - శక్తుఁడనుగాను.

తా॥ ఓశ్రియఃపతీ ! నీకుపమానమైనవేరొకవస్తువులేక పోవుటచేతను, నీవు జగత్కారణుండవై మిక్కిలిగొప్పవాఁడవగుటచేతను, (ఇట్లున్నను) ఆశ్రితులకు మిక్కిలి సులభుఁడవటుట చేతను, నిన్నిట్టివాఁడవని వర్ణించుట కసమర్థుండనైయున్నానని 3.

మాట్టాదేగూగిలు మిమ్మలర్ తలై మాఞాలమ్*నిన్
మాట్టాయ మలర్ పుర్రెయుమ్ తిరువురువ మ్మనమ్*వైక్క
మాట్టాద పలశెమయ మదికొడుత్తాయ్*మలర్ త్తుళాయ్
మాట్టై నీ మనమ్*వైత్తాయ్ మాఞాలమ్ పరున్దాదే ౪.

అ॥ మలర్ - నాభికమలమును, తలై - (తనకు) ఉత్పత్తిస్థానముగాఁగల, ఇ - ఈ, మా - గొప్ప, ఞాలమ్ - లోకము, నిన్ - నీయొక్క, మాట్టాయ -నిధివలె (క్షాళ్యమై), మలర్ పుర్రెయుమ్ - పుష్పమువలె (సుకుమారమై) ఉన్న, తిరువురువమ్ - తిరుమేనును, మనమ్ - మనస్సునందు, వైక్క-- ఉంచుటకు, మాట్టాదేయాగిలుమ్-శక్తిలేకుండనున్నప్పుఁడును, మాట్టాద - (నిన్ననుసంధించుటకు) యోగ్యతలేని, పల - పలువిధములైన, శమయమ్ - మతములయందు, మది - బుద్ధిని, కొడుత్తాయ్ - ఇచ్చితివి, నీ - నీవు, మలర్ - వికసించియున్న, తుళాయ్ మాట్టై - తిరుత్తులాయినండే, మనమ్ - మనస్సు, వైత్తాయ్ - ఉంచియుంటివి. మా - గొప్ప, ఞాలమ్ - లోకము, వరున్దాదే - కష్టపడదా?

తా॥ ఓశ్రియఃపతీ ! ఈచేతనులు, అతిభోగ్యంబైన నీతిరుమేను ననుసంధించుటకసమర్థులైయుండగా, ఆటుపిమ్మట, నీవనేకమతములనుగల్పించి వారికున్న జ్ఞానమునుగూడఁ జెడఁ గొట్టి నిన్ను మేరైనసులభుఁడవనుభవించుమార్గమును, ఇట్లుజీవచేతనులనిన్నాశ్రయించుటకునూర్గరోదీయని.

వరున్దాద పరుమ్ తవ త్తమలర్ కదిరిళ్ శుడరుడమ్బాయ్*
వరున్దాద ఞానమాయ్ వరమ్బిన్ఱి ముళ్ళుదియున్దాయ్*
వరుఙ్గాలమ్ నిగళ్ కాలమ్ కళ్ఱికాలమాయ్*ఉలగై
ఒరుఙ్గాగ వళిప్పాయ్ శీరెఙ్గులక్కు ఎోదువనే. ౪.

అ॥ వరున్దాద - శ్రమలేక, వరుమ్ - వచ్చెడి, తవ త్త - మిక్కిలి, మలర్ - వికసించు చున్న, కదిరిళ్ - కిరణములుగల, శుడర్ - తేజోమయమైన, ఊడమ్బాయ్ - తిరుమేనుగల వాడవై, వరున్దాద - శ్రమలేనియేప్రాప్తమైన, ఞానమాయ్ - జ్ఞానముగలవాడవై, వరమ్బు - అవధి, ఇన్ఱి - లేక, ముళ్ళుదు - సర్వపదార్థములయందును, ఇయన్దాయ్ - వ్యాపించియుండు వాడవై, వరుఙ్గాలమ్ - భవిష్యత్కాలమునున్ను, నిగళ్ కాలమ్-వర్తమానకాలమునున్ను, కళ్ఱి కాలమాయ్ - భూతికాలమునున్ను నిర్వాహకుడవై, ఉలగై - లోకమును, ఒరుఙ్గాగ - ఒక విధంబుగా, అళిప్పాయ్ - రక్షించువాడవైననీయొక్క, శీర్ - గుణములను, ఎఙ్గు - ఎక్కడ, ఉలక్కు - పూర్ణముగా, ఓదువళ్ - చెప్పెదను

తా॥ ఓ శ్రీయఃపతీ ! స్వభావసిద్ధమై నిరవధిక తేజోరూపమైన దివ్యవిగ్రహముగలవాడవై సర్వజ్ఞుండవై, సర్వకాలములందును సకలలోకములకున్ను రక్షకుండవైన నీయొక్క కల్యాణగు ణములను సంపూర్ణముగా స్తుతించుటకు నాకుశక్తిలేదని ౪.

ఓదువారో త్తెల్లా మెవ్వులగ త్తెవ్వైయుమ్*
శాదువాయ్‌నిళ్ పుగళ్‌గిళ్ తగైయల్లాల్ పిఱీదిల్లై*
పోదువాళ్ పునన్దూయ్ ముడియినాయ్*పూవిన్మేల్
మాదువాళ్ మార్బినా యెన్‌శొల్లి యూన్వాళ్త్తువనే. ఉ.

అ॥ ఎవ్వులగత్తు - సమస్తలోకములయందలి, ఎవ్వైయుమ్ - ఆశేకవిధములైయున్న, ఓదువార్ - అధ్యయనముజేయువారియొక్క, ఓత్తెల్లామ్ - వేదములన్నియు, శాదువాయ్ - మంగళకరంబులై, నిళ్ - నీయొక్క, పుగళ్‌గిళ్ - గుణములను, తగైయల్లాల్-స్పృశించుటలేమి గాక, పిఱీదు - వేరు, ఇల్లై - లేదు, పోదు - పుష్పములుగల, పునమ్ - తనభూమియందు న్నట్టుపలె, వాళ్ - సుందరములైన, తుళాయ్ - తిరుత్తులాయిమాలగల, ముడియినాయ్- కిరీటముగలవాడవై, పూవిన్మేల్ - పుష్పమందువాసముజేయుచున్న, మాదు - శ్రీమహాలక్ష్మి, వాళ్ - నిత్యవాసముజేయుచున్న, మార్బినాయ్-వక్షస్థలముగలవాడవైనఓస్వామీ! యాళ్ - నేను, ఎన్‌శొల్లి - ఏమిచెప్పి, వాళ్త్తువళ్ - స్తోత్రముజేసెదను.

తా॥ సమస్తవేదంబులుగూడ నిన్ను స్తోత్రముజేయుట కారంభించి నీగుణములయం దొకభాగమునే స్తోత్రముజేయుటగాని సంపూర్ణముగాస్తోత్రముజేయుట కసమర్థములై యుండును, ఇట్లుండగా, శ్రీయఃపతివైన నీయొక్క గుణంబుల నేనెట్లు స్తుతించెదనని. ౬

వాళ్త్తువార్ పలరాగ నిన్నుళ్ నాన్మగనై*
మూళ్ త్త నీ రులగెల్లామ్ పడై యెన్ది ముదల్ పడైత్తాయ్*

కోళ్ త్తలీరరన్మదలా కిళర్ తెయ్వమాయ్ కిళర్న్దు*
ఊళ్ త్తమరర్ తుదిత్తాలుం తొళ్‌పుగళ్ మాళూణాదే. ౭.

అ॥ వాళ్ త్తువార్ - మంగళాశాసనముజేయువారు, పలరాగ - అనేకులుందురుగాక. నిన్నుళ్ - నీసంకల్పమందు, నాళ్ముగనై - బ్రహ్మను, నీర్ - జలముచే, మూళ్ త్త-చుట్టఁబడిన, ఉలగెల్లామ్ - లోకములన్నింటిని, పడైయొట్టు-సృజించమని, ముదల్-నుండు, పడైత్తాయ్ - సృజించితివి. కోళ్ త్త - వధించినట్లుచున్న, కీర్ - జ్ఞానముగల, అరక్ - రుద్రుడు, ముదలా - మొదలుగాగల, కిళర్ - వధించినట్లుచున్న, (శక్తిగల), అమరర్ - చావులేని, తెయ్వమాయ్ - దేవతలందరును, కిళర్న్దు - ఉద్యుక్తులై, ఊళ్ త్తు - వ్యాపించి, తుదిత్తాల్ - స్తోత్రముజేసిన యెడల, ఉన్ - నీయొక్క, తొళ్ - అనాదులైన, పుగళ్ - గుణములు, మాళూణాదే - మాసిపోవా !

తా॥ మిక్కిలి జ్ఞానవంతులును సమర్థులునైన రుద్రేంద్రాది సమస్త దేవత లేకీభవించినను, సకలలోకప్రస్పష్టమైన నీ గుణములలో నొకభాగమునుగూడ స్తుతిఁజేయఁజాలరు. వారివారిబుద్ధికిఁదగు నటుల గొంతమట్టుకు స్తుతించినను వినువార్లకంతమాత్రమే యాగుణములని దోచఁబడుటచే మితి లేని నీగుణంబులకు లోపంబుగూడ వచ్చునని. ౭

మాళూణాచ్చుడరుడమ్బాయ్ మలరాదుకువియాదు*
మాళూణాజ్ఞానమాయ్ ముళుదుమాయ్ ముళుదియన్దాయ్*
మాళూణావాళ్‌కోల త్తమరర్‌కోళ్ వళిప్పట్టాల్*
మాళూణావునపాదమలర్‌చ్చోది ముళుజ్గాదే. ౮.

అ॥ మాళూణా - దోషములేని, కుడర్ - తేజోమయమైన, ఉడమ్బాయ్ - దివ్యవిగ్రహము గలవాడవును, మలరాదు - వృద్ధిలేనిదియు, కువియాదు - క్షయములేనిదియు, మాళూణా-ణుళయాది దోషములు లేనిదియునైన, ఞానమాయ్ - జ్ఞానముగలవాడవును, ముళుదుమాయ్ - సమస్తవస్తువులను దనకు శరీరముగాగలవాడవును, ముళుదు-ఆసమస్తవస్తువులకును, ఇయన్దాయ్ - నిర్వాహకుండవునైన ఓస్వామీ ! మాళూణా - మాలిన్యములేని, వాళ్ - విలక్షణమైన, కోలత్తు-జ్ఞానమనెడి భూషణముగల, అమరర్ కోళ్ - దేవతలకు స్వామిరైన బ్రహ్మ, వళిప్పట్టాల్ - స్తోత్రముజేయుటకు సమ్మతించినయెడల, మాళూణా - దోషరహితంబులైన, ఉన - నీయొక్క, పాదమలర్ - శ్రీపాదపద్మములయొక్క, కోది - తేజస్సు, ముళుజ్గాదే - మాసిపోదా ?

తా॥ అత్యుజ్జ్వలమైన దివ్యవిగ్రహమును, దివ్యజ్ఞానమును గలవాడవై, సర్వలోక నిర్వాహకుఁడవైన ఓ శ్రీయఃపతీ ! మిక్కిలి జ్ఞానాధికుండైన బ్రహ్మగూడ నీగుణంబులను స్తోత్రముజేయుటకుఁజాలడని !

ముళుజ్గాద నైన్నుదియ శెక్కరనల్వలత్తెయాయ్*
తొళుజ్గాదల్ కళిఅళిప్పా పుళుళ్గర్న్దు తొణ్ణిలై యే*

మళ్ళిక్కాదళ్ నానమే పడైయాగ మలరుళగిల్*
తోళ్ళ మ్బాయార్ క్కళిత్తా లుళ్ శుడర్ చ్చోది మయ్యైయాడే. ౯.

ఆ॥ మళ్ళిక్కాద - మొఱమొఱబోవనటువంటి, వై - వాడియైన, నుని య - నేమిగల, శక్క్‌రమ్ - సుదర్శనమును, నల్ - సుందరమైన, వలత్తైయాయ్ - కుడిచేతియందుగలవాడవై, తోళ్ళుమ్ - కైబ్బుగ్యమునందు, కాదల్ - ఆకళగల, కళిఱు - గజేన్ద్రాళ్వార్లమ, అళిప్పాక్ - రక్షించుటకై, పుళ్ - గరుత్మంతుని, ఊర్ న్దు - నడిపించుకొని, తోన్ఱినైయే - ప్రకాశించి తివిగదా? మలర్ - నాళికమలమందున్న, ఉలగిల్ - లోకములో, తోళ్ళమ్బాయార్ క్కు - నిన్నాశ్రయించినవారికి, మళ్ళిక్కాద - మఱుపులేనటువంటి, (అమోఘమైన), ఞానమ్ - సంకల్పరూపజ్ఞానమును, పడైయాగ - సాధనముగాజేసికొని, అళిత్తాల్ - కృపజేసినయెడల, ఉక్ - నీయొక్క, శుడర్ - ఉజ్జ్వలమైన, ళోది - తేజస్సు, మయ్యైయాదే - మాయదా?

తా॥ ఓశ్రీయఃపతీ! నీవున్నచోటనుండియే నీసంకల్పమాత్రముచేతనే నిన్నాశ్రయించినవారిని రక్షించితివంటే, మునుపొకకాలమందు తనతొండమందు తామరపువ్వుతీసికొని నీకు సమర్పించవలయునని యాశబడిన గజేన్ద్రాళ్వార్లయొక్క దుఃఖమును బోగొట్టుటకై చక్రధరుండవై గరుత్మంతునిమీదనెక్కి (మతివేగముగావచ్చి నెవపాయించిన నీకీర్తి మాయదా? యని.

మయ్యైయాయ నాల్వేదత్తుళ్ నిన్ఱ మలర్ చ్చుడరే*
మయ్యైయుం లివ్వులగెల్లామ్ పడైత్తిడ్డనుణుమిఱ్ఱైన్ఱళన్దాయ్*
పియ్యైయేఱు శడైయానుమ్ నాన్ముగనుమ్ మిన్ఱిరనుమ్*
ఇయ్యైయాదలతీన్దైత్త వీళ్ళిరుత్తలిదు వియప్పే. ౧౦.

ఆ॥ మయ్యైయాయ - (అభక్తులకు తనయందర్థమును) మఱుగుపఱచెడి, నాల్ - నాలుగుపరిమాణములైన, వేదత్తు - వేదములకు, ఉళ్ నిన్ఱ - తాత్పర్యార్థమెయున్న, మలర్ - పుష్పమువలెభోగ్యమైయున్న, శుడరే - జ్యోతిస్వరూపుడా! మయ్యైయుల్ - పంకగుటచేత, ఇవ్వులగెల్లామ్ - ఈలోకమంతయును, పడైత్తు - సృజించి, ఇడన్దు - (అణ్డభిత్తిలోనుండి) విడదీసి, ణ్ణుం - ఆరిగించి, ఉమిళ్ న్దు - బయలుపఱచి, అళన్దాయ్ - కొలిచినవాడా! పియ్యైయేఱు - చన్ద్రికలనుధరించినవాడును, శడైయానుమ్ - జటాధరుడగు సైనరుద్రుడును, నాన్ముగనుమ్ - చతుర్ముఖబ్రహ్మయు, ఇన్ఱిరనుమ్ - ఇన్ద్రుడును, ఇయ్యైయాదల్ - నీస్వామిత్వము, అతీన్దు - తెలిసికొని, ఏత్త - స్తుతించుటకై, వీళ్ళిరుత్తల్ - స్వామిత్వము ప్రకటనమగునట్లు వేంచేసియుండుటయనెడి, ఇదు - ఇది, వియప్పే - ఆశ్చర్యమా?

తా॥ ఓస్వామీ! నీచే సృజింపఁబడిన బ్రహ్మరుద్రాదిసమస్తదేవతలును, అపౌరుషేయసకలవేద ప్రతిపాద్యుఁడవును, సకలలోకములకు సృష్టిస్థితి సంహారకారకుఁడవునైన నిన్ను స్వామిగా నెఱిఁగి స్తుతించుట యొకయాశ్చర్యముగాదని. ౧౦.

‡‡ వియప్పాయ వినయుళ్ళాల్ మెయ్‌ఞ్ఞాన వేదియనై*
శయప్పుగళ్ పలవాళ్ త్తి మ్ చడమ్బుఱుగూర్ చ్చడగోపన్*

తుయకిన్ఱి త్తొళుదుపైత్త వాయిరత్తుళిప్పత్తుమ్*
ఉయకొండు పిఱప్పఱుక్క మొలిమున్నీర్ ఞాలత్తే ౧౧.

అ॥ వియప్పాయ - (మతియొకనియందు) ఆశ్చర్యకరంబులను, వియప్పిల్లా - (సర్వేశ్వరునియందు) ఆశ్చర్యకరంబులుగానివియునైన దివ్యచేష్టితంబులుగవాడై, మెయ్ - యథార్థమైన, ఞానమ్ - జ్ఞానమును, ((ప్రతిపాదించెడి), వేదియనై - వేదములచేప్రతిపాదింపఁబడినవాడైనశ్రీయఃపతిని, శయమ్ - సంసారమునుజేయించుటచే సంపాదింపఁబడిన, పుగళ్ - కీర్తిగల, పలర్ - అనేకశ్రీవైష్ణవులు, వాళుమ్ - సుఖముగావేంచేసియున్న, తడమ్ - విశాలమైన, కురుగూర్ - కురుకాపురికినాథులైన, శడగోపన్ - నమ్మాళ్వార్లు, తుయకిన్ఱి - సంశయాదులులేక, తొళుదు - ఆశ్రయించి, ఉరైత్త - సాయించిన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, ఇప్పత్తుమ్ - ఈపదిపాశురములును, ఒలి - శబ్దించుచున్న, మున్నీర్ - * మూడువిధములైననీళ్లుగల, ఞాలత్తు - భూమియందున్నవారిని, ఉయకొండు - ఉజ్జీవింపజేసికొని, పిఱప్పు - జన్మమును, అఱుక్కుమ్ - ఛేదించును.

తా॥ ఆశ్చర్యకరంబులైన దివ్యచేష్టితములుగలవాడును, వేదవేద్యుడునైన శ్రీయఃపతివిషయమై, వీతరాగులైన శ్రీవైష్ణవులునివసించెడి కురుకాపురికధిపతులైన నమ్మాళ్వార్లుసాయించిన యీపదిపాశురములు తన ననుసంధించువారికి సంసారమును దొలగించునని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

౩- వ తిరువాయ్‌మొళి.

అవతారిక:— ఈతిరువాయ్‌మొళిలో, సుందరబాహువులయొక్క యపరిచ్ఛిన్నములైన స్వరూపగుణాదులను పరిపూర్ణముగాననుభవింప యాశపడి దానిని లభించక ఆళ్వార్లు మిక్కిలి దుఃఖించుచుండగా నప్పుడు సర్వేశ్వరుఁడువచ్చి మీమనోరథప్రకారము ననుభవించమని యాళ్వార్ల కానతిచ్చెను.

మున్నీర్ ఞాలమ్బుడైత్త వెమ్ముగిల్వణ్ణనే*
అన్నాళ్ నీతన్ద వాక్కైయిన్వళి యుళ్లేన్*
వెన్నాళ్ నోయ్‌వీయ విన్నైగళ్ వేరఱ ప్పాయ్న్దు*
ఎన్నాళ్ యానునైన్ద వినివన్దు కూడువనే. ౧.

అ॥ మున్నీర్ - మూడువిధంబులైనజలములుగల, ఞాలమ్ - భూమిని, పుడైత్త - సృజించిన, ఎమ్ - మాకుస్వామియైన, ముగిల్వణ్ణనే - మేఘమువంటిస్వభావముగల ఓశ్రీయఃపతీ! అన్నాళ్ - అసృష్టికాలమందు, నీ - నీవు, తన్ద - ఇచ్చిన, ఆక్కైయిన్వళి - శరీరములయొక్కదోవలో (పోయి),

---

* నదీజలము, మేఘజలము, వర్షజలము.

ఉళ్‌వేన్ - తిరుగుచున్నాను, వెమ్ - క్రూరమైన, నాళ్ - (ఈ) దినములయందు, నోయ్ - (నీయొక్క) విరహదుఃఖము, వీయ - నశించునట్లు, వినైగళై - పాపములను, వేరఱప్పాయ్‌న్దు - సమూలముగాపోవునట్లుజేసి, యాన్ - నేను, ఉన్నై - నిన్ను, పన్దు - సమీపించి, ఇని - ఇక, ఏన్నాళ్ - ఏదినమందు, కూడువన్ - చేరెదను.

తా॥ సకలచేతనులకును కరచరణాద్యవయవములనిచ్చిన పరమోదారుడవైన శ్రీయఃపతీ! నీకైఙ్కర్యార్థమై నీవిచ్చిన యీశరీరమును పరిగ్రహించి నేనాకాజ్ఞ, ర్యముజేయక ఇన్ద్రియపరాధీనుడనై సంసారమందుమునిగి మహాదుఃఖము ననుభవించుచున్నాను. ఇట్టిదుఃఖమునకుఁ గారణంబైన పాపమును సమూలముగా పోఁగొట్టుకొని ఇఁక నెన్నఁడు నిన్నుఁ బొందెదనోఁ తెలియలేదని.

వన్మైవై యమళన్ద వెమ్‌మావామనా*నిన్
పన్మామాయ ప్పల్‌పిఱవియిల్ పడిగిన్ఱ యాన్*
తొన్మైవల్వినై తొడర్‌గళై ముదలరిన్దు*
నిన్మాతాళ్ శేర్‌న్దు నిఱ్ఱు దెట్టాన్‌కొలో. ౨.

అ॥ వల్ - కఠినమై, మా - విశాలమైన, వైయమ్ - భూమిని, అళన్ద - కొలిచిన, ఎమ్‌వామనా-మావామనుఁడా! నిన్-నీయొక్క, పల్ - దేవమనుష్యాద్యనేకభేదములుగల, పిఱవియిల్ - జన్మములయందు, పడిగిన్ఱ - అమరియున్న, యాన్ - నేను, తొల్ - అనాదియు, మా - అన్తములేనియియు, వల్ - విడిపించుట కశక్యంబులైన, వినై - పాపములఁ జేసి, తొడర్‌గళై - సంకల్పములను, ముదలరిన్దు - సమూలముగాఁ ఛేదించి, నిన్ - నీయొక్క, మా-శ్లాఘ్యమైన, తాళ్ - శ్రీపాదములను, శేర్‌న్దు - చేరి, నిఱ్ఱుదు - ఉండుట, ఎట్టాన్‌కొలో - ఏదినమందో!

తా॥ శ్రీయఃపతీ! సకలచేతనులకు నాశ్రయించుట కత్యన్తసులభుఁడవై నీవు వామనావతారంబెత్తి లోకములను గొలిచినప్పుడు నేనులేకపోతిని ఇప్పుడాయవతారములేదు. ఇఁక నేనీ సంసారబన్ధమునువదలి నీశ్రీపాదమునంబెన్నఁడు చేరెదనోఁ యని. ౨.

కొల్లామాక్కోల్ కొలై శెయ్‌దు పారదప్పోర్*
ఎల్లాచ్చేనైయు మిరునిల త్తవిత్త వెన్దాయ్*
పొల్లావాక్కైయిన్ పుణర్వినై యటుక్కలత్తాయ్*
శొల్లాయ్ యానున్నై చ్చార్వదోర్ శూళ్‌ర్చ్చియే 3.

అ॥ కొల్లా - (శత్రువులను) చంపుటకు సాధనముగానిదియు, మా - గుణ్ణములనుగడిపించుటకుసాధనమైనదియునైన, కోల్ - జాటికఱ్ఱను, కొలై శెయ్‌దు - చంపుటకుసాధనముగా జేసికొని, పారదప్పోర్ - భారతయుద్ధమందు, ఎల్లాచ్చేనైయుమ్ - సమస్తసేనలను, ఇరు - విశాలమైన, నిలత్తు - కురుక్షేత్రమందు, అవిత్త - సంహరించిన, ఎన్దాయ్ - ఓస్వామీ! పొల్లా - క్రూరమైన, ఆక్కైయిన్ - శరీరముయొక్క, పుణర్వినై - సంబన్ధమును, అటుక్కల్ - ఛేదించుటకు ప్రయోగించిన, అత్తా - తెగదు, యాన్ - నేను, ఉన్నై - నిన్ను, శార్వదు-పొందుటకు, ఓర్, శూళ్‌ర్చ్చి - ఒకయుపాయమును, శొల్లాయ్ - చెప్పుమా.

తా॥ ఆయుధమెత్తకుండనే యర్జునునికి సారథ్యముజేయుచు మహాభారత యుద్ధమందు సమస్తసేనలను నశింపజేసిన ఓస్వామీ! నేనుజేసిన పాపములు నాకువిడిపించుట కళక్యములైయున్నవి. ఆపాపములనుండితొలగి నిన్నుజేరుట కుపాయము నీవేచెప్పుమాయని. 3.

శూళ్‌ంద్రిచ్చిఞానచ్చుడరొళియాగి*ఎన్నుమ్
ఏళ్‌ంద్రిచ్చిక్కేడిల్లై యెజ్గణుమ్ నిన్రైన్ద వెన్దాయ్*
తాళ్‌ంద్రిచ్చిమత్తైప్పొజ్గు స్దవిర్ న్దు నిన్ తాళిణైక్కీళ్‌
వాళ్‌ంద్రిచ్చి*యాన్ శేరుమ్వగై యరుళాయ్ నన్రే. ౪.

అ॥ శూళ్‌ంద్రిచ్చి-ఆంతటవ్యాపించి, ఒళి - ప్రకాశించుచున్న, ఞానమ్-జ్ఞానముగలవాడై, శుడరాగి - తేజోరూపుండై, ఎన్ట్రుమ్ - ఎప్పుడును, ఏళ్‌ంద్రిచ్చి - వృద్ధియు, కేడు - క్షయమును-ఇన్ది - లేక, ఎజ్గణుమ్ - అంతట, నిన్రైన్ద - నిండియున్న, ఎన్దాయ్ - ఓస్వామీ! మత్తైప్పొజ్గు - మఱియొకవిషయమందు, ఎజ్గుమ్ - ఎక్కడను, తాళ్‌ంద్రిచ్చి - దైన్యమును, తవిర్ న్దు - వదలి, నిన్-నీయొక్క, తాళిణైక్కీళ్‌ - శ్రీపాదద్వన్ద్వము క్రింద, వాళ్‌ంద్రిచ్చి-సుఖముగానుండుటను, యాన్-నేను, శేరుమ్వగై - పొందెడివిధమును, వన్దు - వచ్చి, అరుళాయ్ - కృపజేయుమా.

తా॥ సర్వజ్ఞుడవై, సర్వగతుండవై, వృద్ధిక్షయరహితుడవైన ఓశ్రీయఃపతీ! నాకు విషయాన్తరములయందాళనువిడిపించి నీశ్రీపాదములను జేరునట్లు నీవు నాకుఁ గృపజేయుమాయని. ౪.

వన్దాయ్‌పోలే వన్దుమెన్మైన త్తినై నీ*
శిన్దామల్ శెయ్యాయిదువే యిసువాగిల్*
కొన్దార్ కాయావిక్ కొళ్‌ మలర్ తిరునిఱ త్తి
వెన్దాయ్*యానునైన్ను యెజ్గువన్దణుగిఱ్ఱినే. ౫.

అ॥ వన్దాయ్‌పోల్ - (శీఘ్రప్రభోదునికి) వచ్చి సేవసాయించినట్లు, నన్దుమ్ - వచ్చియైనను, ఎన్-మనత్తినై - నామనస్సును, శిన్దామల్ - చెదరిపోకుండ, శెయ్యాయ్ - చేయవు. ఇదువే - ఇట్లుపేక్షించుటయే, ఇదువాగిల్ - స్వభావమైనయెడల, కొన్ద - పూలగొత్తులచే, ఆర్ - పూర్ణమైన, కాయావిక్ - కాళచెట్టుయొక్క, కొళ్‌ - వికసంచియున్న, మలర్ - పుష్పముయొక్క, తిరు - సున్దరమైన, నిఱ త్త - వర్ణముగల, ఎన్దాయ్ - మాస్వామీ! యాన్ - నేను ఉనైన్ను - నిన్ను, ఎజ్గువన్దు - ఎక్కడికివచ్చి, అణుగిఱ్ఱినేన్ - పొన్దెదను.

తా॥ శ్యామసున్దర విగ్రహుండవైన ఓశ్రీయఃపతీ! ఇదిగో అకు నీవు రామకృష్ణాద్యవతారంబులెత్తినప్పుడు నేను లేకపోతిని ఇప్పుడు నానిమిత్తమై యొకయవతారమెత్తి నన్ను స్వీకరించవలెను. మిక్కిలి సావకాశములేకపోయినను నృసింహావతారమెత్తిన ట్లొకక్షణమాత్రమందైనను సేవసాయింపవలెను. నీవుపేక్షించినయెడల నాకేమియు గతిలేదని. ౫.

కిఱ్ఱిక్ కిళ్లే నెన్ఱిలఙ్ మునైనాళాల్*
అఱ్ఱిళారుజ్ఞళ్‌వై శుఱ్ఱత్తగన్ఱొళిన్దేన్*

పఱ్పల్లాయిర ముయిర్ శెయ్‌ద పరమా*నిన్
నఱ్పొఱ్పోదిత్తాళ్ నణుగువ దెన్నానే. ౬.

అ॥ కిఱ్పు - (సత్కర్మములను) చేసెదను; కిళే - (అసత్కర్మములను) చేయను; ఎన్ఱు - అని, ఇలన్ - వైప్పకపోతిని, ఊనాళాల్ - చిరకాలమునుంచి, ఆఱ్పుఱార్‌ంద్ర్ - అల్ప సుఖములగల, అవై - ఆశబ్దాదివిషయములను, శువైత్తు - అనుభవించి, అగన్ఱొళిందేన్ - తొలగిపోతిని, పఱ్పల్ - అనేకవిధములై, ఆయిరమ్ - అసఖ్యేయములైన, ఉయిర్ - ప్రాణులను, శెయ్‌ద - సృజించిన, పరమా - సర్వాధిపుడా! నిన్ - నీయొక్క, నల్ - విలక్షణమై, పొఱ్ - స్పృహణీయమై, శోది - తేజోమయమైన, తాళ్ - శ్రీపాదమును, నణుగువదు - పొందుట, ఎన్ఱాన్ఱు - ఎప్పుడో?

తా॥ ఓశ్రీయఃపతీ! సత్కర్మములనుజేసి యసత్కర్మములనువదలి శాస్త్రవిధి ననుసరించక సంసారమందు మునిగియున్న నాకు కరచరణాద్యవయవములనిచ్చిననీవు నాకిప్పుడు నీశ్రీపాదములయందు భక్తిగలుగునటుల యంతమాత్రము ప్రయత్నముజేయుపలయయనని. ౬.

ఎన్ఱాన్ఱు నామిరుందిరుప్పఱ్ఱి నెన్నుళే*
మెయ్‌ఞ్ఞానమిన్ఱి పినై యియల్ పిఱప్పుళ్ళన్ఱి*
ఎన్ఱాన్ఱుమెంగు మొళివఱ నిఱైందునిన్ఱ*
మెయ్‌ఞ్ఞానచ్చోది క్కణ్ణినై మేవుదుమే. ౭.

అ॥ నెన్నుళే - ఓమనసా! ఎన్ఱాన్ఱుమ్ - ఎల్లప్పుడును, ఇరుందిరుందు - ఊణ్ణియుండి, ఇఱ్ఱై - ఖేదించి, మెయ్‌ఞ్ఞానమ్ - తత్వజ్ఞానము, ఇన్ఱి - లేక, పినై - పాపములచే, ఇయల్ - ప్రవర్తింపబడిన, పిఱప్పు - జన్మములలో, అళ్ళున్ది - ఇఱుకుపడియున్న, నామ్ - మనము, ఎన్ఱాన్ఱుమ్ - సర్వకాలములయందును, ఎంగుమ్ - సర్వదేశములయందును, ఒరుపఱ - ఒకవస్తువునున్న విడువక, నిఱైందునిన్ఱ - సంపూర్ణముగావ్యాపించియుండి, మెయ్ - సజ్యోతిఃస్వరూపమైన, ఞానమ్ - జ్ఞానమనెడి, శోది - తేజస్సుగల, కణ్ణినై - శ్రీకృష్ణుని, మేవుదుమే - పొందవచ్చునా?

తా॥ ఓమనసా! తత్వజ్ఞానములేక యనాదిపాపములచేసంసారమందు మగ్నులైయున్న మనకు, సర్వదేశసర్వకాలసర్వావస్థలయందును సర్వవ్యాపకుడై సర్వజ్ఞుడైన శ్రీయఃపతినిబొందడము మిక్కిలి యసాధ్యముగనుక నీవావిషయమందు తొందరపడవలదని. ౭.

మేవు తున్బవినై గళై విడుత్తుమిలేన్*
ఓవుదలిన్ఱి యున్ కళల్వణఙ్గుగిలేన్*
వావుత్తొల్ శీర్ క్కణ్ణా వెన్ పరిజ్జుడరే*
కూవుగిన్ఱేన్ కాణ్బ నెన్నైయ్‌దకూవువనే. ౮.

అ॥ మేవు - అమరియున్న, తున్బమ్ - దుఃఖములకు హేతువులైన, వినైగళై - పాపములను, విడుత్తుమిలేన్ - పోగొట్టుకొనకపోతిని, ఓవుదలిన్ఱి - ఎడతెగక, ఉన్ కళల్ - నీశ్రీపాదములను, వణఙ్గుగిలేన్ - ఆశ్రయించకపోతిని, పా - ప్రసిద్ధమై, తొల్ - ఆదియైన - కీర్

కల్యాణగుణంబులుగల, కణ్ణా - శ్రీకృష్ణుఁడా! ఎన్‌పరఞ్జుడరే - నాపరఞ్జ్యోతిస్స్వరూపుఁడా! కాణ్బాన్ - నిన్ను సేవించుటకై, కూవుగిన్ఱేన్ - పిలుచుచున్నాను. ఎఙ్ఙు - ఎచ్చట, ఎయ్‌ద - పొందుటకు, కూవువత్ - పిలుచుచున్నాను?

తా॥ సర్వలోకవిదితంబులైన కల్యాణగుణంబులుగల ఓస్వామీ! నేనుజేసిన పాపములకుఁ దగినప్రాయశ్చిత్తమున్ను చేసికొనలేదు. నీశ్రీపాదములనున్నాశ్రయించలేదు. ఇట్లుండఁగా సాధనానుష్ఠానముజేసినవారు పిలిచినట్లునిన్ను పిలుచుచున్నాను ఇఁక నెచ్చటనిన్ను బొందెదనని

కూవిక్కూవి కొణ్డుఙ్ఙినై తూఱ్ఱిల్ నిన్ఱు*
పావియేన్ పలకాలమ్ వఞ్చిత్తిరుక్కిన్ఱేన్*
మేవియానిరై కాత్తవ నులగమెల్లామ్
తావియనమ్మానై *ఎఙ్ఙిని తలై పెయ్‌వనే. ౯.

అ॥ కొడు - క్రూరములైన, వినై - పాపములయొక్క, తూఱ్ఱిల్ - సమూహమునెడియందువియందు, నిన్ఱు - ఉండి, కూవిక్కూవి - పిలిచిపిలిచి, పలకాలమ్ - అనేకకాలముగా, వఞ్చిత్తిరుక్కిన్ఱేన్ - ద్రోహతస్పి, ఆలమరుగిన్ఱేన్ - భ్రమించితిరుగుచున్న, పావియేన్ - పాపినైననేను, అన్ఱు - ఆకాలమందు, మేవి - ఆశ్రయించుండి, ఆనిరై - గోసమూహమును, కాత్తవన్ - రక్షించినవాఁడును, ఉలగమెల్లామ్ - సమస్తలోకములను, తావియ - కొలిచినవాఁడునైన, అమ్మానై - స్వామిని, ఇని - ఇఁకను, ఎఙ్ఙు - ఎచ్చట (పోయి), తలై పెయ్యుఁ - పొందెదను.

తా॥ నాపాపముచే సంసారమందు చిరకాలము మునిగియుండి దోషతెలియక తిరుగుచు, త్రివిక్రమావతారము మొదలగనేకావతారములెత్తి నీవు సకలచేతనుల ననుగ్రహించిన సమయమును తప్పిన నేనిప్పుడు నిన్ను బొందుట కుపాయమేమున్నదని.

తలై పెయ్‌కాలమ్ నమన్‌తమర్ పాశమ్‌విట్టాల్*
అలై పుణ్ణిణ్ణు మవ్వల్ల లెల్లా మగల*
కలై ప్పల్ ఞానత్తిఁ కణ్ణనై క్కణ్డుకొణ్డు*
నిలై పెఱ్ఱు నెన్నెఞ్జమ్ పెఱ్ఱదు నీడుయిరే. ౧౦

అ॥ నమన్‌తమర్ - యమదూతులు, తలై పెయ్‌కాలమ్ - సమీపించినసమయమందు, పాశమ్ - పాశాయుధమును, విట్టాల్ - విసితివేసినయెడల, అలై పుణ్ణిణ్ణుమ్ - (అప్పుడుపచ్చెడి) మహాదుఃఖమునపలెనున్న, అవ్వల్ల లెల్లామ్ - అభగవద్విశ్లేషజన్యంబైనదుఃఖమంతయు, అగల - పోవునట్లు, పల్ - అనేకవిధములైన, కలై - వేదములచే, ఞానమ్ - తెలిసికొనఁదగిన ఎన్ - నాయొక్క, కణ్ణనై - శ్రీకృష్ణుని, కణ్ణుకొణ్డు - సేవించి, ఎన్నెఞ్జమ్ - నామనస్సు, నిలై పెఱ్ఱు - స్థైర్యమును బొందినది. ఉయిర్ - ఆత్మయు, నీడు - నిత్యత్వమును, పెఱ్ఱదు - పొందినది.

తా॥ ఇట్లుభగవద్విశ్లేషమునుసహింపక అత్యార్తులైదుఃఖించుచుండఁగా, అప్పుడుసర్వేశ్వరుఁడు వచ్చి వారికి సేవసాయించెను. అత్యార్తిచ్ఛుఁడైసర్వేశ్వరుని సేవించి, ఓస్వామీ! నిన్ను నేనిప్పుడు సేవించినతరువాత, మరణకాలమందు యమభటులుచేఁబడి బాధలనెఱిఁగినీవిదివదుఃఖమునువిడిచి నేనునీ నామమన్ను నొకతీరున బలికితిమని. ౧౦

‡‡ ఉయిర్‌గళెల్లా వులగుముడై యవనై *
కుయిల్‌కొళ్ శోలై తెన్నురుగూర్ చ్చడగోపన్ *
శెయిరిల్‌శొల్లిన్ శేమాలై యాయిరత్తుళిప్పత్తుమ్ *
ఉయిరిన్మేలాక్కై యూనిడై యొళ్ళివిక్కుమే. ౧౧

అ॥ ఎల్లామ్ - సమస్తములైన, ఉలగు - లోకములనున్ను, ఉయిర్‌గళ్ - ప్రాణులనున్ను, ఉడైయవనై - కలవాడైన శ్రీయఃపతిని ద్వేషించి, కుయిల్‌కొళ్ - కోకిలలుగల, శోలై - తోపులుగల, తెన్ - సుందరమైన, కురుగూర్ చ్చడగోపన్ - తిరునగరికిస్వామియైన నమ్మాళ్వార్లు (సాయించిన), శెయిరిల్ - దోషములేని, ఇన్శొ - రాగముతోఁగూడిన, శొల్‌మాలై - శబ్దసందర్భమైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలోఁజేరిన, ఇప్పత్తుమ్ - ఈపదిపాశురములున్ను, ఉయిరిన్మేల్ - ఆత్మమీదనున్న, ఊనిడై - మాంసమయమైన, ఆక్కై - శరీరమును, ఒళ్ళివిక్కుమ్ - నశింపఁజేయును.

తా॥ సమస్తచేతనాచేతనాధీశుఁడైన శ్రీయఃపతివిషయమై నమ్మాళ్వార్లు సాయించిన యీపదిపాశురముల ననుసంధించువారు సంసారమునుండి సుఖముగానుందురని ౧౧

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

3-వ తిరువాయ్‌మొళి.

అవతారిక:—తిరువాయ్‌మొళిలో, వేఙ్కటాద్రియందు వేంచేసియున్న తిరువేఙ్కడముడైయానుయొక్క తిరువడికళ్ళయందుఁ గైంకర్యము జేయవలయునని ప్రార్థించుచున్నారు.

‡‡ ఒళ్ళివిల్ కాలమెల్లా ముడనాయ్‌మన్ని *
వళువిలావడిమై శెయ్య వేణ్డుమ్ నామ్ *
తెళ్ళికురలరువి తిరువేఙ్కడత్తు *
ఎళిల్‌కొళ్ శోది యెన్దైతన్దైతన్దైక్కే. ౧.

అ॥ తెళ్ళికురల్ - గంభీరముగాశబ్దించుచున్న, అరువి - కొండచరియలుగల, తిరువేఙ్కడత్తు - వేఙ్కటాద్రియందు (వేంచేసియున్న), ఎళిల్‌కొళ్ - సౌన్దర్యముగల, శోది - తేజోమయమైన విగ్రహముగల, ఎన్దైతన్దైతన్దైక్కు - నాతండ్రితాతముదలైనవారికిన్ని కారణభూతుఁడైన శ్రీనివానునికి, నామ్ - మనము, ఒళ్ళివిల్ - ఎడతెగని, కాలమెల్లామ్ - కాలమంతయు, ఉడనాయ్ - సర్వదేశములయందును, మున్ని - అమరియుండి, వళువిలా - ఒకకైఙ్కర్యమునున్ను విడువక, అడిమై శెయ్య వేణ్డుమ్ - కైఙ్కర్యముజేయవలెను.

తా॥ ఓ శ్రీవైష్ణవులారా! మనము చుట్టునుకొండచరియలు పారుచున్న వేఙ్కటాద్రియందు వేంచేసియున్న సుందరవిగ్రహుఁడైన శ్రీనివానునికి సర్వదేశసర్వకాల సర్వావస్థలయందును సకలవిధకైఙ్కర్యములను జేయవలయునని. ౧

సర్వావయవసౌందర్యసంపదా సర్వచేతసామ్,
సదా సమ్మోహనాయాస్తు వేంకటేశాయ మంగళమ్.



అఖిలభువనజన్మస్థేమభంగాదిలీలే
వినతవివిధభూతవ్రాతరక్షైకదీక్షే.
శ్రుతిశిరసి విదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే
భవతు మమ పరస్మిన్ సేముషీ భక్తిరూపా.

ఎన్దై తన్దై తన్దై తన్దై తన్దై క్కుమ్
మున్నై *వానవర్ వానవర్‌కోనోడుమ్*
శిన్దుపూమగిళుమ్ తిరువేఙ్కడత్తు*
అన్దమిల్ పుగళ్ కార్మేలణ్ణలే. ౨.

అ॥ ఎన్దై - నాకును నాతండ్రికిని, తన్దై - నాతాతకును, తన్దై - నాముత్తాతకును, తన్దై - వానితండ్రికిని, తన్దైక్కుమ్ - వానితండ్రికిని, మున్నై - కారణభూతుండైన శ్రీయఃపతి, వానవర్ - నిత్యసూరులు, వానవర్‌కోనోడుమ్ - నిత్యసూరులకధిపతియైన విష్వక్సేనులతోఁగూడ, శిన్దు - సమర్పించిన, పూ - పుష్పములు, మగిళుమ్ - పరిమళించుచున్న, తిరువేఙ్కడత్తు - వేఙ్కటాద్రియందు (వేంచేసియున్న), అన్దమిల్ - అవధిలేని, పుగళ్ - గుణములుగలవాఁడును, కార్ - మేఘమువంటి, ఎళిల్ - వర్ణముగలవాఁడునైన, అణ్ణల్ - స్వామి.

తా॥ నిత్యసూరులందరున్నగూఁడ పరమపదమునుంచివచ్చి వేఙ్కటాద్రియందు వేంచేసియున్న శ్రీనివాసునకే కైంకర్యముజేయుచున్నారుగనుక, సకలజగత్కారణుఁడైన యావేఙ్కటాచలపతియే మనకుపరమప్రాప్యుఁడని. ౨

అణ్ణలాయ నణిగొళ్ శెన్దామరై
క్కణ్ణన్ *శెఙ్గనివాయ్ కరుమాణిక్కమ్*
తెణ్ణిదై చ్చున్నై నీర్ తిరువేఙ్కడత్తు*
ఎణ్ణిల్ తొల్పుగళ్ వానవరీశనే. ౩

అ॥ అణ్ణల్ - స్వామియు, మాయక్ - ఆశ్చర్యగుణములుగలవాఁడును, అణిగొళ్ - సౌన్దర్యముగల, శెన్దామరైక్కణ్ణన్ - ఎఱ్ఱతామరవంటి నేత్రములుగలవాఁడును, శెమ్మైకని - ఎఱ్ఱని పఁడువలెనున్న, వాయ్ - ఆధరముగలవాఁడును, కరుమాణిక్కమ్ - నీలమాణిక్యమువంటికాన్తిగలవాఁడునునైన శ్రీయఃపతి, తెళ్ - నిర్మలమై, నిరై - పూర్ణమైయున్న, శునైనీర్ - చఱియల నీళ్ళుగల, తిరువేఙ్కడత్తు - వేఙ్కటాద్రియందు (వేంచేసియుండుటచే), ఎణ్ణిల్ - లెక్కలేనిదియు, తొల్ - అనాదియునైన, పుగళ్ - కల్యాణగుణంబుగలవాఁడై, వానవర్ - నిత్యసూరులకు, ఈశన్ - స్వామియైయున్నాఁడు.

తా॥ సర్వేశ్వరుఁడు, తనస్వామిత్వమును దెలుపెడి దివ్యావయవ సౌన్దర్యముగలవాఁడై, వేఙ్కటాద్రియందు వేంచేసియుండి పూర్ణులైననిత్యసూరులకుఁ గూడఁదనకైంకర్యము నిచ్చునప్పుడు దరిద్రులమైన మనకిచ్చుట యొకయాశ్చర్యముగాదని ౩

ఈశన్ వానవర్ కెన్నైనెన్నాల్ *అదు
తేశమో తిరువేఙ్కడత్తానుక్కు*
నీశనే నిరై వొన్రుమిలేన్*ఎన్గణ్
పాశమ్వైత్త పరఞ్చుడర్ చ్చోదిక్కే. ౪

అ॥ వానవర్‌క్కు - నిత్యసూరులకు, ఈశన్ - స్వామి, ఎన్బన్ - అనిచెప్పెదను,, ఎన్దాల్ - అట్లుచెప్పినయెడల, నీశనే - ఈశ్వ్యాసూయాయెందలగుదుర్గుణములు గలవాడును, నిత్తై ఒన్దుమిలేన్ - భూతదయాయెందలగు సద్గుణములులేనివాడనుకాని, ఎన్దన్ - నాయందు, పాశమ్ - సజ్జనుల (ప్రీతిని), వైత్తు-ఉంచిన, పరఞ్జుడర్-మిక్కిలిప్రకాశించుచున్న, శోదిక్కు - తేజోమయమైన విగ్రహముగల, తిరువేఙ్కడత్తానుక్కు - వేఙ్కటాచలపతికి, అదు - నిత్యసూరులకు స్వామియనుట, తేశమో - మహిమనా ?

తా॥ గుణహీనుడనైన నన్ను జ్ఞీకరించిన వేఙ్కటాచలపతికి మహాత్ములైన నిత్యసూరులనుజ్ఞీకరించినాడనుట యొక మహిమకాదని. ౪

శోదియాగి యెల్లావులగుమ్ శూళ్‌న్దు*
ఆదిమూర్ త్తియెన్ఱా లళవాగుమో*
వేదియర్ ముళు-వేద త్తముద త్తై*
ఆ॥ కుళిర్ - చల్లనైన, శోలైయుళ్ - తోటలలోనున్న, తేక్ - తేనెను, అరుందు - పానము చేసి, పుళలై - ముగ్ధస్వభావములగలై, వరి - నుందరంబులైయున్న, వణ్డుగళ్ - తుమ్మెదలు, కుళలెన్న - వేణునాదమువలెనుండగా, యాళ్ పన్న వుమ్ - వీణాధ్వనియునునట్లును, ఇశై - స్వరముతో గూడ, పాడుమ్ - గానముజేయుచున్న, తిరువల్లవాళ్ - తిరువల్లవాళ్ లో వేంచేసియున్న, కుళలిల్ - భ్రమణముచే, మలి - అధికమైన, శక్కరమ్ - సుదర్శనముగల, పెరుమానదు - సర్వేశ్వరునియొక్క, తొల్ - స్వాభావికమైన, అరుళ్ - కృపచేత, కుళల్ - (మునుపు) జారిపోయియున్న, నలై - కంకణములు, పూరిప్ప - (చేతులలో) పూర్ణముగునట్లు, యామ్ - మనము, కణ్డు - నిశ్చయించి, కైతొళ - నమస్కరింప, కూడుమ్గొల్ - సాధ్యముగునా?

తా॥ మిక్కిలి మధురంబులైన తేనెలనుద్రాగి యతినుందరముగా తుమ్మెదలు గానముజేయుచున్న తోటలచే పూర్ణమైన తిరువల్లవాళ్ లో వేంచేసియున్న సర్వేశ్వరుడు సన్తోషముచేనాశ్రీకరమువ్వి వానిని నేనాశ్రయించునట్లు ఎప్పుడుకటాక్షించునోయని. ౯

తొల్లరుళ్ నల్విశై యాల్ శోలకూడుజ్గొల్తొళిమార్గాళ్*
తొల్లరుళ్ మణ్ణుమ్విణ్ణుమ్ తొళనిన్ఱ తిరునగరమ్*
నల్లరుళాయిరవర్ నలశేన్దుమ్తిరువల్లవాళ్ *
నల్లరుళ్ నమ్బెరుమాన్ నారాయణన్నామఙ్గళే. ౧౦

ఆ॥ తొళిమార్గాళ్ - ఓసఖియలారా! తొల్ - స్వతస్సిద్ధమైన, అరుళ్ - కృపను, మణ్ణుమ్ - భూలోకమందున్నవారును, విణ్ణుమ్ - పరమపదమందున్నవారును, తొళ - ఆశ్రయించునట్లు, నిన్ఱ - (శ్రీయఃపతి) వేంచేసియున్న, తిరు - శ్రీమత్తైన, నగరమ్ - పట్టణమును, నల్ - ఉత్తమమైన, అరుళ్ - కృపగల, ఆయిరవర్ - వెయ్యిమంది వైష్ణవులు, నలశ - భగవద్గుణములను, ఏన్దుమ్ - స్తోత్రముజేయుచున్నదియునైన, తిరువల్లవాళ్ - తిరువల్లవాళ్ లో వేంచేసియున్న వాడును, నల్ - శ్లాఘ్యమైన, అరుళ్ - దయాగుణముగలవాడునన, నమ్బెరుమాన్ - ప్రసిద్ధుడైనసర్వేశ్వరుడునైన, నారాయణన్ - శ్రీమన్నారాయణునియొక్క నామఙ్గళ్ - తిరునామములను, తొల్ - అనాదియైన, అరుళ్ - భగవదనుగ్రహముచేగలిగిన, నల్విశైయాల్ - మంచినుక్తితముచే, శొలకూడుజ్గొల్ - చెప్పశక్యమా?

తా॥ నిత్యసూరులును భూసురులైన శ్రీవైష్ణవులును వచ్చి యాశ్రయించి స్తోత్రముజేయుచున్న తిరువల్లవాళ్‌లో వేంచేసియున్న పరమదయాళువైన శ్రీమన్నారాయణునియొక్క తిరునామములను వానికృపచే నేనెప్పుడనుసంధించెదనోయని. ౧౦

*** నామఙ్గళాయిరముడై య నమ్బెరుమానడిమేల్ *
శేమఙ్కోళ్ తెక్కుర్‌ఊర్ చ్చుడగోపక్ తెరిన్దుర్తి *
నామఙ్గళాయిరత్తుళ్ళివై పత్తుమ్ తిరువల్లవాళ్ *
శేమఙ్కోళ్ తెన్నగర్ మేల్ శెప్పువార్ శిలర్ పిఱన్దే. ౧౧.

అ॥ ఆయిరమ్‌నామఙ్గళ్ ఉడైయ - వెయ్యితిరునామములుగల, నమ్బెరుమాన్ - మన సర్వేశ్వరునియొక్క, అడిమేల్ - శ్రీపాదములమీద, శేమమ్‌కోళ్ - క్షేమకర్తృబుద్ధిని స్వీకరించిన, తెక్కుర్‌ఊర్ చ్చుడగోపక్ - సుందరంబైన తిరునగరికి స్వామియైన నమ్మాళ్వార్లు, తెరిన్దు-విచారించి, ఉరైత్త - పాడించిన, నామఙ్గళ్ - తిరునామములతో సమానంబులైన (తిరునామములవలె భగవద్గుణ ప్రకాశకంబులైన), ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, తిరువల్లవాళ్ - తిరువల్లవాళి సెడి తిరునాముగలదియు, శేమమ్‌కోళ్ - ప్రాకారములుగలదియునైన, తెక్ నగర్ మేల్ - సుందరమైన దివ్యదేశవిషయమైన, ఇవై పత్తుమ్ - ఈపదిపాశురములను, శెప్పువార్ - అనుసంధింపువారు, పిఱన్దు - జన్మించి, శిలర్ - ఉత్కృష్టులగుదురు.

తా॥ శ్రీయఃపతియొక్క శ్రీపాదములనే యుపాయముగానమ్మిన నమ్మాళ్వార్లు తిరువల్లవాళి సెడి దివ్యదేశవిషయమై ప్రసాదించిన యీపదిపాశురముల ననుసంధించువారు కృతార్థులగుదురని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్. ౧౧

---

౧౦ - వ, తిరువాయ్‌మొళి.

అవతారిక:—తిరువల్లవాళి సెడి దివ్యదేశమునుజేరి సర్వేశ్వరుని యనుభవించుటకు శక్తిలేనివారైన నమ్మాళ్వార్లు భగవద్గుణానుభవము జేయుటకుగూడ శక్తిలేనివారై, గుణానుభవము జేయునట్లు నన్ననుగ్రహింపుమాయని ప్రార్థించుచున్నారు.

*** పిఱన్దవాఱుమ్ వళర్న్దవాఱుమ్ పెరియ పారదత్తుక్కై శెయ్దు * ఐవర్క్కు-
త్తి ఱప్పిళ్ కాట్టియిట్టు చ్చెయ్దుపోనమాయప్పిళుమ్ *
నిఱన్దనూడుపుక్కు-నదావియై నిన్తునిన్తురుక్కియుణ్ణిల *ఇ
చ్చిఱన్దవాశకమే యున్నై యెన్తుకొల్ శేర్వదువే. ౧.

అ॥ పిఱన్దవాఱుమ్ - అవతరించినప్రకారమును, వళర్న్దవాఱుమ్ - పెరిగినప్రకారమును, పెరియ - గొప్ప, పారదమ్ - భారతయుద్ధమందు, కైశెయ్దు - (సేనలను) వ్యూహముగాసేర్చి అని, ఐవర్క్కు - పఞ్చపాణ్డవులకు, తిఱప్పిళ్ - ఉపాయములను, కాట్టియిట్టు - సేర్పించి,

శెయ్‌దు - (ఈవిధంబున) ఆచరించి, పోన - (పరమపదమునకు) వేంచేసిన, మాయప్పిళ్ళుమ్ - ఆశ్చర్యచేష్టితములను, నిఱన్దక - మర్మమైన (సాహృదయముయొక్క), ఊడుపుక్కు, లోపల ప్రవేశించి, ఎనదావియై - నాయాత్మను, విట్టు నిట్టు - విడువకుండనుంచి, ఉరుక్కి - కరిగించి, ఉణ్ణిట్ట - నశించఁజేయుచున్నవి. ఇచ్చిఅన్ద - ఇట్టిశ్లాఘ్యమైన, వాక - అపరిచ్ఛిన్నమైన, శుడరే - తేజోమయస్వరూపుఁడా! ఉన్నై - నిన్ను, శేర్వదు - చేరుట, ఎన్దొల్ - ఎప్పుడో!

తా॥ ఓశ్రీయఃపతీ! ఈలోకమందు జన్మించుటకుఁ గారణమైన పుణ్యపాపములేమియు లేని నీవు తనసఙ్కల్పమునే నప్రాకృతదివ్యమఙ్గళవిగ్రహముతోఁగూడ ఆశ్రితసంరక్షణార్థమై యవతరించినవిధంబును, తరువాత పూతనా శకటానురుఁడు మొదలగు లెక్కలేనిశత్రువుల నడుమనుండి యశోదాదులయొక్క పాలు సెయ్యి మొదలగు పదార్థముల నారగించి పెరిగినవిధంబును, భారతయుద్ధమందు భీష్మ ద్రోణ కర్ణ దుర్యోధనాదులు నశించుటకుఁ దగిన ఉపాయములను నేర్పించిన విధంబులును, మనుక శ్రీవైకుణ్ఠమునకు వేంచేసిన విధంబును నాహృదయముం దెల్లప్పుడునుండి నన్ను శిథిలపఱచుచున్నవి, ఈవ్యసనమంతీరునట్లు అపరిమిత జ్యోతిస్స్వరూపుండవైననిన్ను నేనే కాలమందు పొంది సుఖపడుదునోయని ౧

వదువై వార్ త్తెయుళ్ళుఱు పాయ్న్దదుమ్ మాయమావినైవాయ్‌పిళన్దదుమ్*
మదువై వార్‌కుళలార్ కురవై పిణైన్దక్కుళగుమ్*అదువిదు
ఉదువెన్న లావనవల్ల వెన్నైయుళ్ శెయ్‌గైనైవిక్కుమ్*
ముదువై యముదల్వా వున్నైయెన్దొత్తలై ప్పెయ్‌వనే. ౨.

అ॥ వదువై - వివాహమునొయొక్క, వార్ త్తెయుళ్ - ప్రసఙ్గమందు, ఏఱు - వృషభములను, పాయ్న్దదుమ్ - మీదపడి చంపినదియు, మాయమ్ - కృత్రిమముండైన, మావినై - కేశియనెడి గుఱ్ఱమునొయొక్క, వాయ్ - నోటిని, పిళన్దదుమ్ - చీల్చినదియు, మదువై - తేనెను, వార్ - ప్రవహింపఁజేయుచున్న, కుళలార్ - కొప్పులుగల గోపికలయొక్క, కురవై - రాసక్రీడలో, పిణైన్ద - చెతులనుజేర్చుకొనిన, కుళగుమ్ - సామర్థ్యమును, (వీనిలో), అదు - అది, ఇదు -ఇది, ఉదు - మధ్యస్థమైనది, ఎన్నలావన - అనుచెప్పదగినవి, అల్ల - లేకుండునటుల, ఉన్ శెయ్‌గై - నీచేష్టితములన్నియు, ఎన్నై - నన్ను, నైవిక్కుమ్ - బాధించును. వైయమ్ - జగత్తుకు, వదు ముదల్వా - ప్రథమకారణభూతుఁడా! ఉన్నై - నిన్ను, ఎన్దు - ఎప్పుడు, తలై ప్పెయ్‌వన్ - పొందెదను.

తా॥ వప్పిన్న పిరాట్టియొక్క వివాహమునొందుకై వృషభములనుజంపినదియు, గుఱ్ఱమైనిన్ను మ్రింగవచ్చిన కేశిని సంహరించినదియు, గోపికలతో రాసక్రీడ చేసినదియు, ఇవిమొదలగు నీచేష్టితములన్ని నామనస్సునుగరిగించుచున్నవిగాన ఆక్లేశముతీరునట్లు నిన్నెప్పుడు పొందెదనోయని ౨.

పెయ్యుమ్‌పూఞ్చుళల్ పెయ్ములై యా ణ్డిళిత్తోర్ ప్రముమ్*పేర్న్దోర్ శాడిఅ
చ్చెయ్యపాదమొన్ఱాల్ శెయ్‌దనిశిఱుచ్చేవగముమ్*
నెయ్యుణ్ నారైయుళనైనెకోల్‌కొళ్ళ సీయున్ తామరైక్కణ్ణాళ్ నీర్ మల్గ*
పైయవేనిలైయుమ్ వన్దన్నెజ్జై యురుక్కుఙ్గొళ్. 3

ఆ॥ పెయ్యుమ్ - ఉంచబడిన, పూ - పుష్పములచేనలంకరింపబడిన, కుళల్ - కొప్పుగల, పేయ్ - పిశాచియైన పూతనయొక్క, ములై - స్తన్యమును, ఉణ్ణ - ఆరగించిన, పిళ్ళై - చిన్నతనమందుగలిగిన, తేర్ - తెలివియు, ఓర్ - ఒక, కాడు - శకటానురుని, పేర్‌న్దు - ఎగితీపడి, ఇఱ - చచ్చునట్లు, శెయ్య - ఎట్టనైన, పాదమొన్ఱాల్ - ఒకశ్రీపాదముచేత, శెయ్‌ద - చేసిన, నిఱ - నీయొక్క, శిఱుచ్చేవగమున్ - చిన్నతనమందుగలిగిన శౌర్యమును, నెయ్ - నేతిని, ఉణ్ - (దొంగలించి) ఆరగించినవాడని (గోపికలు చెప్పిన), వార్ - మూటవిచ్చినప్పుడు, అనైన్ - నీతల్లియైన యశోదాదేవి, కోల్ - (నిన్నుకొట్టుటకు) కట్టి నెత్తగా, నీ - నీవు, ఉఱ - నీయొక్క, తామరైక్కణ్ణిల్ - పద్మనేత్రములలో, నీర్ మల్గ - నీళ్ళు కారునట్లు, పైయ - భయపడినిలిచిన, నిలైయుమ్ - ఊనికియు, వన్‌ద - వచ్చి, ఎన్ నెఞ్జై - నామనస్సును, ఉరుక్కు - కరిగించుచున్నవి.

తా॥ నీవు పూతనా శకటానురాది శత్రువులను చిన్నతనమందు చంపిన సామర్థ్యమును, కృష్ణుడువచ్చి నాయింటిలో వెన్నదొంగలించినవాడని గోపికలు చెప్పగా నప్పుడు నీయందు భీతిచే యశోదాదేవియొక్క చిన్నకట్టను తీసికొని కొట్టవచ్చినప్పుడు దానికి భయపడి యేడుచుచు వొక మూలలో దాచుకొనియున్న యనికియు నామనస్సును గరిగించుచున్నవియని. ?.

కళ్ళవేడ త్తైక్కొణ్ణుపోయ్ ప్పురమ్ముక్క వాఱుమ్*కలన్దశురర్గళై
ఉళ్ళమ్ పేదమ్ శెయ్‌ది ట్టుయిరుణ్ణువుపాయజ్గళుమ్*
వెళ్ళనీర్ చ్చడై యానుమ్ నిన్నిడై వేఱులామైవిళజ్గనిన్ఱ దుమ్*
ఉళ్ళముళ్ కుడై న్దైన్ను యిరై యురుక్కియుణ్ణుమే. ర.

ఆ॥ కళ్ళవేడత్తై - కపటవేషమును, కొణ్డుపోయ్ - తీసికొనిపోయి, పురమ్ - త్రిపురములను, క్క-వాఱుమ్ - ప్రవేశించిన విధమును, కలన్ద - (వారితో) కలిసియుండి, అశురరై - అసురులయొక్క, ఉళ్ళమ్ - మనస్సులో, పేదమ్ శెయ్‌దిట్టు - భేదమునగలుగజేసి (వైదికశ్రద్ధ నుబోగొట్టి), ఉయిరుణ్ణ - (వారి) ప్రాణములను దీసిన, ఉపాయజ్గళుమ్ - ఉపాయములును, నీర్ - గజ్గాజలముయొక్క, వెళ్ళమ్ - ప్రవాహముగల, శడైయానుమ్ - జటనుధరించిన రుద్రుడును, నిన్నిడై - నీయందు, వేఱులామై - వేఱుకాకుండ నీకు శరీరముగానుండి, విళజ్గనిన్ఱదుమ్ - ప్రకాశించుచున్నదియు, ఉళ్ళమ్ - హృదయముయొక్క, ఉళ్ - లోపల, కుడైన్ద - ప్రవేశించి, ఎన్నుయిరై - నాయాత్మను, ఉరుక్కి - కరిగించి, ఉణ్ణుమ్ - నశింపజేయును.

తా॥ త్రిపురములయందున్న బ్రాహ్మణులు వేదోక్తకర్మముల ననుష్ఠించుచు సత్పురుషులను మిక్కిలి బాధించుచుండగా వారిని జంపినయెడల బ్రహ్మహత్యవచ్చునని యోచించి, వేదమార్గప్రవర్తకుడవైన నీవు వేదవిరుద్ధమైన బుద్ధవేషమువేసికొని యాపట్టణములకువెళ్ళి వంచనచే వారిని మోహపఱచి నాస్తికమతములనుపదేశించి వైదికశ్రద్ధను బోగొట్టి తరువాత వారిని జంపిన నీచేష్టిత మునున్ను, గజ్గాధరుడైన రుద్రునికంతర్యామియైయుండి వానిని రక్షించుచున్న విధమునున్ను కలంచినప్పుడు నాయాత్మకరిగిపోవుచున్నదని. ర.

ఉణ్ణవానవర్‌కోను క్కాయరొరుప్పడుత్త వడిశిలుణ్ణదుమ్*
వణ్ణమాల్ వరైయెడుత్తు మళైకాత్తదుమ్*
మణ్ణు మన్‌పడైత్తుణుమిగ్‌ర్‌ందుకడన్దిడన్దు మణన్దమాయఱ్ఱిల్*
ఎణ్ణిన్దోఱుమెన్నై శ్శిరివాయ్‌మొళిగొక్కుమ్‌నిన్రే. ౫.

ఆ॥ వానవర్‌కోనుక్కు - దేవేంద్రునికి, ఉణ్ణ - భుజించుటకై, ఆయర్ - గోపలు,ఒరుప్పడుత్త - కుంమరించిన, ఆడిశిల్ - ప్రసాదమును, ఉణ్డదుమ్ - ఆరగించినదియు, వణ్ణమ్ - నానావర్ణము గల, మాల్ - గొప్ప, వరైయై - గోవర్ధనగిరిని, ఎడుత్తు - ఎత్తి మళై - వర్షమును, కాత్తదుమ్ - అడ్డగించినదియు, ముణ్ - మునుపు, మణ్ణై - భూమిని, పడైత్తు - సృష్టించిన, ఉణ్డు - (ప్రళయకాలమందు) మ్రింగి, ఉమిగ్‌ర్‌న్దు - బయలుపఱిచి, కడన్దు - కొలిచి, ఇడన్దు - విడతీసి, మణన్ద - (భూమిదేవితో) సంశ్లేషించిన, మాయఱ్ఱిలుమ్ - ఆశ్చర్యచేష్టితములున్ను, (ఇవన్నియు) నిన్ఱు - ఉండి, ఎణ్ణిన్దోఱుమ్ - తలంచినప్పుడంత, ఎన్నెఞ్చు - నామనస్సు, ఎరివాయ్ - నిప్పులోపడిన, మెழுగు - మైనముతో, ఒక్కుమ్ - సమానమగును.

తా॥ ప్రతిమాసములలోను వర్షమునుగురుపింపవలయునని ప్రార్థించి దేవేంద్రునికి పూజను జేయుచున్నగోపలనుగురించి, మీరు ఈపనిని మీమాయావులకు గడ్డినిన్ని నీళ్ళనున్నిచ్చుచున్న యీగో వర్ధనపర్వతమునకు ఉంచుడియని యుపదేశించి బలిపెట్టించి ఆపర్వతములోనుండి తానుభక్షింప, దానిని దేవేన్ద్రుడుకని తనకుబలియివ్వనందున కోపగించి యఖండవర్షమునుగురింపగా నప్పుడు గోవర్ధనగిరినెత్తి గోగోపలనురక్షించిన దివ్యచేష్టితమునున్ను భూమినిరక్షించినవిధమునున్ను దలంచి నామనస్సు కరుగుచున్నదని. ౫.

నిన్ఱవాఱుమిరున్దవాఱుమ్ కిడన్దవాఱుమ్‌నినై ప్పరియన*
ఒన్ఱలాప్పురువా యురువాయ నిన్ మాయఱ్ఱిల్*
నిన్ఱునిన్ఱునినై గినే నునై న్నెయెఞ్జినమ్‌నినై గిఱ్ఱిన్*పావియే
ఓక్కున్దన్గరై యా యులగముణ్డవొణ్ శుడరే. ౬.

ఆ॥ నిన్ఱవాఱుమ్ - నిలిచినవిధమును, ఇరున్దవాఱుమ్ - కూర్చున్నవిధమున, కిడన్దవాఱుమ్ - పవ్వళించినవిధమును, నినైప్పరియన - తలంచుటకళక్యంబులైయున్నవి ఒన్ఱలా - ఒకటి కాని (అసేకములైన), ఉరువాయ్ - ప్రకారములుగలవియు, ఆరువాయ - నేత్రములకగోచరంబులునైన, నిన్మాయఱ్ఱిల్ - నీయాశ్చర్యచేష్టితములను, నిన్ఱునిన్ఱు - కష్టపడి, నినైగిన్ఱేక్ - ధ్యానించుచున్నాను; ఉనైన్నై - నిన్ను, ఎఞ్జినమ్ - ఏవిధంబున, నినైకిఱ్ఱిక్ - ధ్యానించెదను? ఉలగమ్ - లోకములను, ఉణ్డ - ఆరగించిన, ఒణ్ శుడరే - అత్యుజ్జ్వలుఁడా! పావియేఱ్ఱుక్ - పాపియైనవాకు, ఒరునన్గు - ఒకమంచియుపాయమును, ఉరైయాయ్ - చెప్పుమా.

తా॥ యశోదాదేవి గృహావందున్నవఱకు పవ్వళించియుండి, ఆపై వీథిలోవెళ్ళినప్పుడు లేచితిరిగియు, ఆపేవచ్చుచున్న చప్పిడిపిను-ప్పుడు కూర్చుండియు, దగ్గఱవచ్చినప్పుడు పవ్వళించియు నీవు చేసినయీవ్యాపారములు నాకుదలంచుటకుమికిక్కిలి యాశ్చర్యకరంబులైయున్నవి. ౬.

వాఙ్మనస్సులకగోచరంబులై యనన్యములైన నీయాశ్చర్యచేష్టితములను నేను తెలిసికొనునట్లు ఒకఉపాయమును నాకుసేర్పించుమాయని ౬.

ఒణ్శుడరోడిరుళుమాయ్ నిన్నవాఱుముఱ్కైయోడిన్కైయాయ్వన్దు*ఎన్
కణ్ణోళావగై నీ కరప్పనైన్ చ్చెయ్గిన్ఱ*
ఎణ్ణోళ్శిన్దైయుళ్నై గిన్ఱే నెఞ్కరియమాణిక్కమే* ఎన్కణ్ణట్కు
త్తిణ్ణోళ్ళివ్వోరునా ళరుళాయున్ తిరువురువే. ౭.

ఆ॥ ఉన్మైమారు డు - (ఆశ్రితులకు) యథార్థమైనవాడవై, ఒణ్శుడరోడు - సుందరమైన కాన్తితో ((ప్రకాశించి,) నిన్నవాఱుమ్ - ఉన్నవిధమును, ఇన్మైయాయ్ - (అనాశ్రితులకు) లేనివాడవై, ఇరుళుమాయ్ - చీకటివలె అప్రకాశకుడవై, నిన్నవాఱుమ్ - ఉన్నవిధమును, వన్దు- (నాహృదయమందు) పచ్చి, ఎన్ - నాయొక్క, కణ్ - నేత్రములకు, కొళావగై - తెలియకుండునట్లు, కరన్దు - మఱిగియుండి, నీ - నీవు, ఎనైన్ - నన్ను, శెయ్గిన్ఱన - చేయుచున్న వ్యాపారములను, ఎణ్కొళ్ - ధ్యానించుచున్న, శిన్దైయుళ్ - మనస్సులో, నైగిన్ఱేన్ - శిథిలుఁడనైయగుచున్నాను. ఎన్ - నాయొక్క, కరియమాణిక్కమే - నీలరత్నమువంటి కాన్తిగలవాఁడా! ఎన్కణ్ణట్కు - నాకేత్రములకు, ఉన్ తిరువురువు - నీతిరుమేను, తిణ్కొళ్ళ - చక్కగా గనుపడునట్లు, ఒరునాళ్ - ఒకదినము, అరుళాయ్ - కృపఁజేయుమా.

తా॥ ఓశ్రీయఃపతీ! నీవుభక్తులకతినులభుఁడవై నేపసాదించియు, అభక్తులునీవొకఁడుసేఁడనిచెప్పునట్లు వారికెల్లప్పుడును కనుపడకయున్నవిధమును, నాకంటికనుపడక నామనస్సులోనుండి నన్నెల్లప్పుడును బాధించువిధమును దలఁచి శిథిలాంతఃకరణుఁడనైయగుచున్నాను గాన నీతిరుమేనును నేను సేవించునట్లు నన్నునుగ్రహింపుమాయని. ౭.

తిరువురువుకిడన్దవాఱుమ్కొప్పూళ్ శ్చన్దామరై మేల్*తిశైముగన్
కరువుళ్ వీఱ్ఱిరున్దు పడైత్తిట్టకరుమఙ్గళుమ్*
పొరువిలున్తనినాయగమవై కేట్కున్ఱోఱుమెన్నెఞ్చమ్ నిన్ఱునెక్కు*
అరువినైయోరుఙ్కణ్ నీర్ శెయ్గేన్ అడియేనే. ౮.

ఆ॥ తిరు - అందమైన, ఉరువు - తిరుమేనుతోఁగూడ, కిడన్దవాఱుమ్ - (సముద్రమందు) పవ్వళించినవిధమును, కొప్పూళ్ - నాభియందున్న, శెమ్తామరై మేల్ - ఎఱ్ఱతామరపుష్పము మీదనున్న, తిశైముగన్ - బ్రహ్మయైనెడి, కరువుళ్ - స్థానమందు, వీఱ్ఱిరున్దు - వేంచెసి యుండి, పడైత్తిట్ట - సృజించిన, కరుమఙ్గళుమ్ - వ్యాపారములను, పొరువిల్ - ఒప్పలేని, ఉన్ - నీయొక్క, తనినాయగమ్ - ఏకాధిపత్యమునుదెలిపెడి, అవై - ఆవ్యాపారములను, కేట్కున్ఱోఱుమ్ - వినునప్పుడెల్ల, ఎన్నెఞ్చమ్ - నామనస్సు, నిన్ఱ - ఉండి, నెక్కు - శిథిలమై, కణ్ణీర్ - కణ్ణీళ్ళు, అరువి - ప్రవాహమువలె, శోరుమ్ - కారుచున్నవి, అడియేన్ - దాసుండనైన నేను, ఎన్ శెయ్గేన్ - ఏమిచేసెదను?

తా॥ ఓశ్రీయఃపతీ! నీవుప్రళయకాలమందు మహాసముద్రమందు బవ్వళించియు, బహ్మ కస్తర్యామివైయుండియుజగత్తును సృజించియు చేసిన వ్యాపారములను విని నామనస్సు కరుగు చున్నదని. ౮.

అడియైమూన్రైయిరన్దవాఱు మఱ్ఱినిన్ఱాళ్ కడలుమ్మణ్ణుమ్విణ్ణుమ్
ముడియ*ఈరడియాల్ ముడిత్తుక్కొణ్ణముక్కియముమ్*
నొడియుమాఱువై కేట్కున్దోఱుమెన్నెఞ్జమ్ నిన్నకక్కిరైన్దుగుమ్*
కొడియవల్వినైయే నునైన్నెయెన్దుకొల్కూడువదే. ౯.

అ॥ మూన్రుఅడియై - మూడడుగులను, ఇరన్దవాఱుమ్ - యాచించినవిధమును, అఱ్ఱు నిన్ఱు - అచ్చటనుండి, ఆళ్ కడలుమ్ - అగాధమైనసముద్రమును, మణ్ణుమ్ - భూమియు, విణ్ణుమ్ - ఆకాశమును, ఈరడియాల్ - రెండడుగులచే, ముడియ - అణుగునట్లు, ముడిత్తుక్కొణ్ణ - నెర వేర్చుకొనిన, ముక్కియముమ్ - మహిమయు, అవై - ఆవ్యాపారములను, నొడియుమాఱు - చెప్పువిధమును, కేట్కున్దోఱుమ్ - వినునప్పుడెల్ల, ఎన్నెఞ్జమ్ - నామనస్సు, నిన్నకక్కి - నీవిషయమందే, కరైన్దు - కరిగి, ఉరుగుమ్ - శిథిలమగుచున్నది. వల్కొడియ - మిక్కిలిక్రూరమైన, వినైయేన్ - పాపముగలనేను, ఉనైన్నె - నిన్ను, కూడువదు - పొందుట, ఎన్దుకొల్ - ఎప్పుడో?

తా॥ నీవుమహాబలిపద్ద మూడడుగులుయాచించి రెండడుగులచే సకలజగత్తును కొలిచిన మహిమనువినునప్పుడు నామనస్సుకరుగుచున్నది. ఇట్టిమహిమగలనిన్ను నేనెప్పుడుపొందెదనోయని.

కూడినీరైక్కడైన్దవాఱు మముదమ్తేవరుణ్ణ*అశురరై
వీడుమ్వణ్ణఞ్జెయ్దుపోనవిత్తగముమ్*
ఊడుపుక్కనదానియైయురుక్కియుణ్డిడుగిన్ఱ*నిన్ఱనెన్నె
నాడుమ్వణ్ణమ్శొల్లాయ్ నచ్చునాగణైయానే. ౧౦.

అ॥ కూడి - దేవానురులతోఁజేరియుండి, నీరై - సముద్రమును, కడైన్దవాఱుమ్ - చిలి కినవిధమును, తేవర్ - దేవతులు, అముదమ్ - అమృతమును, ఉణ్ణ - భుజించునట్లు, అశురరై - అనురులను, వీడుమ్ - విడిపించిన, వణ్ణఞ్ - ప్రకారములను, శెయ్దుపోన - చేసిన, విత్తగముమ్ - ఆశ్చర్యవ్యాపారములును, ఊడుపుక్కు - లోపలప్రవేశించి, ఎనదావియై - నాయాత్మను, ఉరుక్కి - కరిగించి, ఉణ్డిడుగిన్ఱ - చంపుచున్నవి. నచ్చు - (విరోధులమీద) విషమును(గ్రక్కు) చున్న, నాగ - ఆదిశేషుని, అణైయానే - పడక్కాగలవాఁడా! నిన్తైన్నె - నిన్ను, నాడుమ్ వణ్ణమ్ - పొందువిధమును, శొల్లాయ్ - (నాకు) చెప్పుమా.

తా॥ క్షీరాబ్ధినుండలికి యమృతమునెత్తి దేవతులకు భుజింపఁజేయునప్పుడు, అనురులు మా భాగమైనయమృతమును మాకివ్వమనియడగగా నప్పుడు మోహనావతారమెత్తి యనురులను మోహింపఁజేసిన దివ్యచెష్టితములనుదలంచి కరుగుచున్న నేను నిన్ను బొందునట్లు ఉపాయము చెప్పుమాయని. ౧౦.

** నాగణ్ణైమిశైనమ్బిరాక్ - శరణేశరణ్నమక్కెన్ను*నాడొఱుమ్
ఏగశిన్తైయనాయ్ కుఱుగూర్ చ్చడగోపక్ మాఱక్*
ఆగనూఱ్ఱవన్దాది యాయిరత్తుళ్ళివై యుమోర్పత్తుమ్వల్లార్*
మాగవైగున్దత్తు మగిళ్వోయ్దువర్వైగలుమే. ౧౧.

అ॥ నాగణైమిశై - శేషశయ్యమీదపవ్వళించియున్న, నమ్బిరాక్ - మనస్వామియొక్క, శరణే - శ్రీపాదంబే, నమక్కు - మనకు, శరణ్ ఎన్ను - ఉపాయమని, నాడొఱుమ్ - ప్రతిదిన మును, ఏగశిన్తైయనాయ్ - ఒకవిధంబైనధ్యానముగలవారై, కురుగూర్ - తిరునగరికిస్వామియైన, మాఱక్ - మాఱనసెడివంశ నామముగల, శడగోపక్ - నమ్మళ్వార్లు, ఆగ - తాము జీవించునట్లు, నూఱ్ఱవన్ - ప్రసాదించిన, అన్దాది - అందాదియైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో జేరిన, ఓర్ - అద్వితీయములైన, ఇవైపత్తుమ్ - ఈపదిపాశురములను, వల్లార్ - అధ్యయనముజేయువారు, మాగమ్ - పరమాకాశంబనెడి, వైగున్దత్తు - శ్రీవైకుంఠమందు, వైగలుమ్ - ఎల్లప్పుడును, మగిళ్వెయ్దువర్ - ఆనన్దమునుపొందుదురు.

తా॥ అనన్తశాయియైన శ్రీయఃపతియొక్క-శ్రీపాదంబులే మనకు సకలవిధోపాయంబులని నమ్మిననమ్మళ్వార్లుసాదించిన నీపదిపాశురంబుల నభ్యసించువారు శ్రీవైకుంఠమును బొంది నిత్యానన్దభరితులైయుందురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

---

౫ - పది సంపూర్ణము.

ఇదివఱకు తిరువాయ్మొళులు యేపదియింటికి పాశురములు, ౨౩౭

౬- పత్తు, ౧-వ తిరువాయ్‌మొళి.

ఆవతారిక:— ఆళ్వార్లిట్లనేక విధంబున ప్రార్థించియు తనయభీష్టమునొందక దీనికేమి కారణమని యాలోచించి, సర్వేశ్వరుడు తిరువణ్ వణ్ణారులోవేంచేసియున్నాడనియు అచ్చట నున్న భోగ్యతావిశేషమందు మగ్నుడై తనను మఱచినాడనియు నిశ్చయించి మిక్కిలి విరహ బాధనానుభవించుచు సముద్రతీరమందు సంచరించుచుండగా నచ్చట కొన్ని పక్షులనుజూచి, ఓపక్షులారా! మీరువెళ్ళి తిరువణ్ వణ్ణారులో వేంచేసియున్న శ్రియఃపతివద్ద నాబాధను విన్న విన్నపించుడియని ప్రార్థించుచున్నారు.

** వైగల్ పూఙ్గురివాయ్ వన్దుమేయ్ న్దకురుగినఙ్గళ్ *
శెయ్‌గొళ్ శెన్నెలుయర్ తిరువణ్వణ్ణారుత్తై యుమ్*
కైగొళ్ శక్కర త్తెన్ కనివాయ్ప్పెరుమానై క్కణ్డు*
కైగళ్ కూప్పిచ్చొల్లీర్ వినైయాట్టియేన్ కాదన్మైయే. ౧.

అ॥ పూ - సుందరమైన, కురివాయ్ - ఉప్పుకాలనయందు, వైగల్ - ప్రతిదినమును, నన్దు - నచ్చి, మేయుమ్ - మేయుచున్న, కురుగినఙ్గళ్ - గుంపుగానున్న ఓసారసపక్షులారా! శెయ్ - పొలములను, కొళ్ - ఆక్రమించుచున్న, శెన్నెల్ - ఎఱ్ఱధాన్యము, ఉయర్ - పెరిగియున్న, తిరువణ్ వణ్ణార్ - తిరువణ్ వణ్ణారనెడి దివ్యదేశంబందు, ఉత్తైయుమ్ - నిత్యవాసము చేయు వానును, కైకొళ్ - శ్రీహస్తములో స్వీకరింపబడిన, శక్కరమ్ - సుదర్శనముగలవాడును, ఎన్ - నాస్వామియు, కని - దొండపండువలెనున్న, వాయ్ - ఆధరముగలవాడునైన, పెరుమానై - సర్వేశ్వరుని, కణ్డు - చూచి, కైగళ్ - చేతులను, కూప్పి - మొగిడ్చి, వినైయాట్టియేన్ - పాపిష్ఠురాలైన నాయొక్క, కాదన్మై - ఆభినివేశమును, శొల్లీర్ - చెప్పుడు.

తా॥ ఓ సారసపక్షులారా! మీరు తిరువణ్ వణ్ణారులో వేంచేసియున్న సర్వేశ్వరునివద్ద వెళ్ళి నాబాధను వాడు వినునట్లు నమ్రులైయుండి విన్న విన్నపించుడియని. ౧.

కాదల్ మెన్ పెడై యోడుడన్ మేయుమ్ కరునాయ్*
వేదవేళ్వియొలిముళ్ఙుమ్ తణ్ తిరువణ్వణ్ణార్ *
నాదన్ ఞాలమెల్లాముణ్ణ నమ్బెరుమానై క్కణ్డు*
పాదమ్ కైతొళుదుపణియీ రడియేన్ తిఱమే. ౨.

అ॥ కాదల్ - ప్రేమముగలదియు, మెన్ - మృదుస్వభావముగలదియునైన, పెడైయోడు - ఆడుపక్షితో, ఉడన్ - కూడ, మేయుమ్ - మేయుచున్న, కరు - శ్యామవర్ణముగల, నాయ్ - ఓ నారపక్షీ, వేదమ్ - వేదములయొక్కయు, వేళ్వి - యాగములయొక్కయు, ఒలి - శబ్దము, ముళ్ఙుమ్ - ఘోషించుచున్న, తణ్ - చల్లనైన, తిరువణ్ వణ్ణార్ - తిరువణ్ వణ్ణారికి, నాదన్ - స్వామియు, ఞాలమెల్లామ్ - సకలజగత్తులను, ఉణ్ణ - మ్రింగినవాడునైన, నమ్బెరుమానై - మనస్వామిని, కణ్డు - చూచి, పాదమ్ - తిరువడికళ్ళయందు, కైతొళుదు - అంజలిచేసి, అడియేన్ - నాయొక్క, తిఱమ్ - విధమును, పణియీర్ - చెప్పుడు.

తా॥ ఓనారపక్షీ! నీవు లిరువణ్ వణ్డూరికివెళ్ళి యచ్చట వేదఘోషములయందు మగ్నుఁడై యానందించుచున్న సర్వేశ్వరునికి నమస్కరించి నాదుఃఖమును జెప్పుమాయని ౨.

తిఱఞ్జిళాగియెఙ్గుమ్ శెయ్‌గళూడుపుల్ పుళ్ళినఙ్గాళ్*
శిఱన్ద శెల్వమ్మల్గు తిరువణ్వణ్డూరుఱైయుమ్*
కఱఙ్గుశేక్కరక్కై క్- కనివాయ్ ప్పెరుమానై క్కణ్డు*
ఇఱఞ్జినీర్ తొళుదుపణియీ రడియేనిడరే. ౩.

అ॥ ఎఙ్గుమ్ - అన్ని దేశములయందలి, శెయ్‌గళూడు - పొలములనడుమ, తిఱఞ్జిళాగి-గుంపులుగాచేరి, ఊపుల్ - సంచరించుచున్న, పుళ్ళినఙ్గాళ్ - పక్షీసమూహములారా! శిఱన్ద - శ్లాఘ్యమైన, శెల్వమ్-సమృద్ధి - మల్గు - వర్ధిల్లుచున్న, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులో, ఉఱైయుమ్ - నిత్యవాసము జేయువాఁడును, కఱఙ్గు - చుట్టుతిరుగుచున్న, శక్కరమ్ - సుదర్శనమును, కై - శ్రీహస్తమందుగలవాఁడును, కనివాయ్ - దొండపండువంటియధరముగల వాఁడునైన, పెరుమానై - స్వామిని, కణ్డు - చూచి, నీర్-మీరు, ఇఱఞ్జి - వఁగి, తొళుదు - ఆశ్రయించి, అడియేన్ - నాయొక్క, ఇడర్ - దుఃఖమును, పణియీర్ - చెప్పుఁడు.

తా॥ గుంపుగాపొలములలో సంచరించుచున్న ఓపక్షులారా! మీరుతిరువణ్ వణ్డూరులో నేంచేసియున్న చక్రధరునిజూచి నమ్రులైయుండి నామాటను విన్నవించుడియని. ౩.

ఇడరిల్ పోగమ్మూర్ గి యిణ్ణై న్దాడుమ్మడవన్నఙ్గాళ్*
విడలిల్ వెదవొలిముళ్గుమ్ తణ్ తిరువణ్వణ్డూర్*
కడల్ మేనిప్పిరాన్ కణ్ణనై నెడుమాలై క్కణ్డు*
ఉడలమ్ నైన్దొరుత్తి యురుగుమెన్నుణ్ త్తుమినే. ౪.

అ॥ ఇడర్ - విశేషదుఃఖము, ఇల్ - లేని, పోగమ్ - సంభోగసుఖమందు, మూర్ గి - మునిగి, ఇణ్ణై న్దు - చేరియుండి, పడమ్ - విధేయములై, ఆడుమ్ - సంచరించుచున్న, అన్నఙ్గాళ్ - ఓహంసపక్షులారా! విడలిల్ - విచ్ఛేదములేక, వేదవొలి - వేదధ్వని, ముళ్గుమ్ - ఘోషించుచున్న, తణ్ - చల్లనైన, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులో వేంచేసియున్నవాఁడును, కడల్ మేని - సముద్రమువంటికాన్తిగలవాఁడును, పిరాన్ - ఉపకారకుఁడును, కణ్ణన్ - ఆశ్రితులలభుఁడున, నెడుమాలై - ఆశ్రితులయందు మిక్కిలివ్యామోహముగలవాఁడునైనసర్వేశ్వరుని, కణ్డు - చూచి, ఒరుత్తి - ఒక తె, ఉడలమ్ - శరీరము, నైన్దు-శిథిలమై, ఉరుగుమ్ - కరుగుచున్నది; ఎన్ను - అని, ఉణర్ త్తుమిన్ - తెలియచేయుఁడు.

తా॥ ఆడుపక్షితోఁజేరి యెల్లప్పుడును నుఖించుచున్న ఓ హంసపక్షులారా! తిరువణ్ వణ్డూరులో వేదఘోషమునువినియానందించుచున్న యతిసులభుడైన సర్వేశ్వరునిపద్ద వెళ్ళి ఒక స్త్రీ నీయుందాశ చెగరుగుచున్నదని వానిచెప్పులలోపడవేయుఁడని. ౪.

ఉణర్ త్తలూడలుణర్ న్దుడన్ మేయుమ్మడవన్నఙ్గాళ్*
తిణర్ త్తవణ్డల్ గళ్ మేల్ శఙ్గుశేరుమ్‌తిరువణ్వణ్డూర్*

పుణర్ త్తపూన్దణ్‌ఴాయ్‌ముడి నమ్బిరుమానై క్కణ్డు*
పుణర్ త్తకై యినరా యడియేనుక్కుమ్‌పోర్ ముమినే. ౫.

ఆ॥ ఊడల్ - (ఆడుపక్షి నెడబాసినయెడల యాదితినమోద చేయుచున్న) ప్రణయకలహమును, ఊణర్ త్తల్ - (దానికాకోపము శాన్తియగునట్లుపలువిధములుగా జెప్పవలసిన) సమాధానమాటలను, ఊణర్ న్దు - (నేనెడబాసిన యెడల యీకష్టములు సంభవించునని) తెలిసికొని, ఊడక్ - కూడనుండి, మేయుమ్ - మేయుచున్న, వడమ్ - విధేయములైన, అన్నజ్గాళ్ - ఒహంసపక్షులారా ! తిణర్ త్త - దట్టమైయున్న, వణ్‌ల్‌గళ్ మేల్ - ఎండినబుఅదలమీద, శిఙ్గు - శంఖములు, శేరుమ్ - చేరియున్న, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులోవేంచేసియున్న వాడును, పుణర్ త్త-కట్టబడిన, వూ-అందమైన, తుళాయ్ - తులసీమాలికలను, ముడి-కిరీటమందు గలవాడునైన, నమ్ పెరుమానై - మనస్వామిని, కణ్డు - చూచి- పుణర్ త్త - మొగిఞ్చిన, కైయినరాయ్ - చేతులుగలవారై, అడియేనుక్కుమ్ - నాకొఅకైకూడ, పోర్ ముమిన్ - మంచిమాట లాడిస్తోత్రముజేయుడి.

తా॥ ఓహంసపక్షులారా ! మీరుతిరువణ్ వణ్డూరులో వేంచేసియున్న సర్వేశ్వరుని వద్ద నన్ననుగ్రహించునట్లు ప్రార్థించుడి యని. ౫.

పోర్ ముీయూనిరన్దేక్ పుునై మేలుళై పూఙ్గుయిల్ గాళ్*
శేర్ ముీల్ వాళై తుళ్ళుమ్ తిరువణ్వణ్డూరుళైయుమ్*
ఆర్ ములాఴియళై యమరర్ పెరుమానై క్కణ్డు*
మార్ ముజొణ్డరుళీర్ మైయల్ తీర్వదొరువణ్ణమే. ౬.

ఆ॥ పుునై మేల్ - పున్నచెట్టుమీద, ఊళై - నిత్యవాసముజేయుచున్న, వూ - సుందరమైన, కుయిల్ గాళ్ - ఓకోకిలములారా ! పోర్ ముీ - (మిమ్ములను) స్తుతించి, యాన్-నేను, ఇరన్దేన్ - యాచించితిని, (అదేమనగా), శేర్ ముీల్ - బుఅదప్రదేశములలో, వాళై - మత్స్యములు, తుళ్ళుమ్ - ఎగుఅచున్న, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులో, ఊళైయుమ్ - నిత్యవాసముజేయుచున్నవాడును, ఆర్ ముల్ - దయాగల, ఆళీ - సుదర్శనమును, అమ్ముై - సుందరహస్తమందుగలవాడును, అమరర్ - నిత్యసూరులకు, పెరుమానై - స్వామియునైన సర్వేశ్వరుని, కణ్డు - చూచి, మైయల్ - (నా) భ్రమము, తీర్వదు - తీరునటుల, ఒరువణ్ణమ్ - ఓకప్రకారమైన, మార్ ముమ్ - బదులుమాటను, కొణ్డు - తీసికొనివచ్చి, ఉరైయీర్ - చెప్పుడు.

తా॥ ఓకోకిలములారా ! మీరు తిరువణ్ వణ్డూరులో వేంచేసియున్న దయావంతుడైన సర్వేశ్వరునికి నామాటనుజెప్పి దానికివాడు చెప్పెడు బదులుమాటను దీసికొనివచ్చి నాకుజెప్పి నన్ను బ్రతికింపుడుమా యని. ౬.

ఒరువణ్ణమ్ శెన్రుపు క్కెనక్కొన్రు రైయొణ్ కిళియే*
శెరువొణ్ పూమ్బొళిల్ శూళ్ శెక్కర్ వేళై త్తిరువణ్వణ్డూర్*
కరువణ్ణమ్ శెయ్యవాయ్ శెయ్యకణ్ శెయ్యకై శెయ్యకాల్*
శెరువొణ్ శెక్కరమ్ శఙ్గుడై యాళమ్ తిరున్దక్కణ్డే. ౭.

అ॥ ఒణ్ - సుందరమైన, కిళియే - ఓచిలుకా! శెరు (పుష్పములుకొయ్యువారిలోనొకరి కొకరికినేనెత్తెదను నేనెత్తెదనని) కలహమును బుట్టించునట్టిదియు, ఒణ్ - సుందరంబుసైన, పూ - పుష్పముగల, పొళిల్ - తోటలచే, శూళ్ - చుట్టబడినదియు, శెక్కర్ - (పుష్పముల యొక్క ధూళిచేత) ఎఱ్ఱనైన, వేలై - సముద్రమునొక్క గట్టుగలదియుసైన, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులో, ఒరువణ్ణమ్ - ఒకవిధముగా, శెన్ఱుపుక్కు - పోయిప్రవేశించి, కరువణ్ణమ్ - నీలవర్ణమునున్ను, శెయ్యవాయ్ - ఎఱ్ఱనియధరమునున్ను, శెయ్యకణ్ - రక్తలోచనమునున్ను, శెయ్యకై - ఎఱ్ఱనిహస్తమునున్ను, శెయ్యకాల్ - ఎఱ్ఱనిశ్రీపాదములనున్ను, శెరు - యుద్ధోన్ముఖమై, ఒణ్ - సుందరమైన, శక్కరమ్ - సుదర్శనమునున్ను, శఙ్గు - శ్రీపాఞ్చజన్యమునున్ను, అడైయాళమ్ - (వానికి) చిహ్నములైనవిని, తిరున్దక్కణ్ణు - స్పష్టముగాజూచి, ఎనక్కు - నాకోఱకై, ఒన్ఱుఉరై - ఒకమాటచెప్పుమా.

తా॥ ఓచిలకా! తోటలచేసతిరమణీయంబైన తిరువణ్ వణ్డూరికివెళ్ళి యతినుందరంబులైన వాని దివ్యావయవములను జక్కగా జూచి యచ్చట నామాటను విన్నవింపుమాయని. ౭.

తిరున్దక్కణ్ణనక్కొన్ఱురైయా యెన్ శిఱుపూవాయ్*
శెరున్దిళూళ్ మగిళ్ పున్నైశూళ్ తణ్ తిరువణ్వణ్డూర్*
పెరున్తణ్ తామరైక్కణ్ పెరునీణ్ముడినాల్ పిడన్దోళ్*
కరున్తణ్ముగిల్పోల్ తిరుమేనియడిగళ్ కే యే. ౮.

అ॥ ఒణ్ - అందమైన, శిఱుపూవాయ్ - ఓచిన్నచిలకా! శెరున్ది - శెరుందివృక్షములచేతను, ఇళూళ్ - ఇరువిడివృక్షములచేతను, మగిళ్ - పొగడవృక్షములచేతను, పున్నై - పున్నవృక్షముల చేతను, శూళ్ - చుట్టపడిన, తణ్ - చల్లనైన, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులోవేంచేసి యున్న, పెరు - విశాలమై, తణ్ - చల్లనైన, తామరై - తామరపుష్పమువంటి, కణ్ - నేత్రములను, పెరునీళ్ - మిక్కిలిదీర్ఘమైన, ముడి - కిరీటమున, తడమ్ - విశాలములైన, నాల్ తోళ్ - నాల్గుభుజములను, కరు - శ్యామమై, తణ్ - చల్లనైన, మాముగిల్ పోల్ - గొప్పమేఘమువంటి, తిరుమేని - దివ్యవిగ్రహమునుగల, అడిగళ్ కై - స్వామిని, తిరున్దక్కణ్ణు - చక్కగా జూచి, ఎనక్కు - నాపక్షముమై, ఒన్ఱురైయాయ్ - ఒకమాటచెప్పుము.

తా॥ ఓబాలచిలకా! నీవతిభోగ్యమైన తిరువణ్ వణ్డూరికివెళ్ళి అచ్చట చతుర్భుజుడై కాళమేఘశ్యాముడై దీర్ఘములైన నేత్రకిరీటాదులను గలవాడై వేంచేసియున్న సర్వేశ్వరుని జూచి నాబాధనుజెప్పుమాయని ౯,

అడిగళ్ కై తొళు దలర్మేలశై యుమున్నఙ్గాళ్*
విడివై శిఙ్గాలిక్కుమ్ తిరువణ్వణ్డూరుఱై యుమే*
కడియమాయన్ఱనైన కణ్ణనై నెడుమాలైక్కణ్డు*
కొడియవల్వినై యేన్ తిఱఱిక్కుమిన్ వేఱుకొణ్డే. ౯.

అ॥ అలర్ మేల్ - పుష్పములమీద, అణ్ణైయుమ్ - సంచరించుచున్న, అన్నక్కాళ్ - ఓహంసపక్షులారా! విడిమిన్ - ఉదయకాలమునకునూచకమైన, శఙ్గు - శంఖము, ఒలిక్కుమ్ - ధ్వనించుచున్న, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులో, ఉణ్ణుమ్ - నిత్యవాసముజేయుచున్న, కడియాన్ - (నన్నెడబాసిన) క్రూరుడై, మాయన్ తన్నై - వంచకుడై, కణ్ణనై - కృష్ణుడైయవతరించినవాడై, నెడుమాలై - గొప్పమహిమగలవాడైన సర్వేశ్వరుని, కణ్డు - చూచి, అడిగళ్ - శ్రీపాదములమీద, కైతొళుదు - అంజలిజేసి, కొడియవళ్ - మిక్కిలిక్రూరమైన, వినైయేన్ - పాపముగలనాయొక్క, తిఱమ్ - ప్రకారమును, వేఱుకొణ్డు - ఏకాంతమందు, కూఱుమిన్ - చెప్పుడు.

తా॥ ఓహంసపక్షులారా! నన్నెడబాసిబాధపెట్టుచు తిరువణ్ వణ్డూరులో వేంచేసియున్న కఠినహృదయముగల వంచకుడైన సర్వేశ్వరుని శ్రీపాదములను బట్టుకొని ఏకాంతమందు తీసికొనిపోయి నాదుఃఖమును విన్నవించి ప్రార్థించుడియని. ౯.

వేఱుకొణ్డు మైయానిరైన్దేన్ వెణ్ణీర్ వణ్డినఙ్గాళ్ *
తేఱుమీర్ ప్పమ్బై వడపాలై తిరువణ్వణ్డూర్ *
మాఱిల్ పోరరక్కన్ మదిళ్ నీఱెఴ్ చ్చెయ్ద మగన్ద *
ఏఱు శేవగనార్ క్కెన్నై యుమిళన్దిమిన్నీరే. ౧౦.

అ॥ వెణ్ణీర్ - పరిమళించుచున్న, వణ్డినఙ్గాళ్ - గుంపుగానున్న ఓతుమ్మెదలారా! యాన్ - నేను, ఉమ్మై - మిమ్ములను, వేఱుకొణ్డు - విలక్షణములుగాసెంచి, ఇరవిల్ - యాంచిచితిని, తేఱు - నిర్మలమైన, నీర్ - జలముగల, పమ్బై - పంపానదియొక్క, వడపాలై - ఉత్తరతీరమందున్న, తిరువణ్ వణ్డూర్ - తిరువణ్ వణ్డూరులోవేంచేసియున్నవాడును, మాఱిల్ - ఒప్పులేని, పోర్ - యుద్ధముగల, అరక్కన్ - రావణానుజునియొక్క, మదిళ్ - కోటను, నీఱు అళ్ చ్చెయ్ద - భస్మమునట్లు, శెయ్ ద - నశింపజేసి, ఉగన్ద - సన్తోషించినవాడును, ఏఱు - వర్ధిల్లుచున్న శేవగనార్ క్కు - శౌర్యముగలవాడునైన సర్వేశ్వరునికి, ఎన్నైయుమ్ - నన్నును, ఉళర్ - (నీరత్యుత్కోటియందు ఈవెకూడయొకతె) ఉన్నది, ఎన్మిన్గళ్, అని విన్నవించుడి.

తా॥ ఓతుమ్మెదలారా! మీతోజెప్పినయెడల నాకార్యము శీఘ్రముగాసిద్ధించునని మిమ్ములను వేడుకుంటున్నాను, మీరువెళ్ళి పంపానదికుత్తరమందున్న తిరువణ్ వణ్డూరులో వేంచేసియున్న గొప్పపరాక్రమవంతుడైన సర్వేశ్వరునివద్ద, నీరత్యుత్కోటిలోజేరిన యీపె యిట్లువస్థపడుచున్నదని నన్ను విన్నవించుడియని. ౧౦.

‡‡ మిన్నోళ్ శేర్ వురినూల్ కుఱుఙ్గాళ్ అళా యగల్ ఞాలజొక్కణ్ణా *
వన్కళ్వ నడిమేల్ కురుగూర్ చ్చడగోపక్ కోన్ *
పన్నోళాయిరత్తుళ్ళివై పత్తుమ్ తిరువణ్వణ్డూర్ క్కు *
ఇన్నోళ్ పాడల్ వల్లార్ మదనర్ మిన్నిజై యవర్ క్కే. ౧౧.

అ॥ మిక్‌కొళ్ - కాన్తిగలై, శేర్ - తిరుమేనుతోజేరియున్న, పురినూల్ - యజ్ఞోపవీతముగల, కుఱళాయ్ - వామనబ్రహ్మచారియై, అగల్ - విశాలమైన, ఇరాలమ్ - భూమిని, కొణ్డ - స్వీకరించిన, వక్‌కఱ్ఱుక్ - మహాపంచకూడైన సర్వేశ్వరునియొక్క, అడిమేల్ - శ్రీపాదములవిషయమై, కురుగూర్ చ్చడగోపక్ - కురుకాపురాధీశులైననమ్మళ్వార్లు, శొన్న - ప్రసాదించిన, పణ్‌కొళ్ - గానము లు, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలో, తిరువణ్‌వణ్డూర్‌క్కు - తిరువణ్‌వణ్డూర్‌విషయమై, ఇక్‌కొళ్ - మధురమై, పాడల్ - పాశురరూపములైన, ఇవైపత్తుమ్ - ఈపదిగాథలను, వల్లార్ - అభ్యసించువారు, మిక - మెఱుపులెక్కకాశించుమన్న, ఇడైయవర్‌క్కు - నడుముగల స్త్రీలకు, మదవర్ - మన్మథుడువలె శ్రీవైష్ణవులకు భోగ్యభూతులైయుందురు.

తా॥ వామనావతారంబెత్తి మహాబలివద్దనుండి భూమిని స్వాధీనపఱుచుకొనిన సర్వేశ్వరుడువేంచేసియున్న తిరువణ్‌వణ్డూర్‌విషయమై నమ్మళ్వార్లుప్రసాదించిన యీపదిపాశురములనభ్యసించువారు శ్రీవైష్ణవుల కానందమును గలుగజేయుదురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్. ౧౧

జీయర్ తిరువడిగళే శరణమ్.

ఇ - ప, తిరువాయ్‌మొళి.

అవతారిక:— ఆళ్వార్లుపంపిన పక్షులుపోయి సర్వేశ్వరునికి విన్నవించినతరువాత యాసర్వేశ్వరుడు కొంచెము విలంబించివచ్చెను. అంతమాత్రము విరహమునసహింపని యాళ్వార్లనెడినాయకి తనవద్దవచ్చిన సర్వేశ్వరునిమీఁద ప్రణయరోషముజేసి, నీవిచ్చటరావలదు ; మీకిష్టమైన స్త్రీలవద్ద వెళ్ళవచ్చునని తిరస్కరింప సప్పుడాసర్వేశ్వరుడు వీరిని మంచిమాటలాడుచున్నాడని సాదించుమన్నారు.

మిన్నిడై మడవార్‌గళ్ నిన్నరుళ్ శూడువార్ మున్బునానదఞ్చువన్ *
మున్నిడై యిలఙ్గై యరణ్ కాయ్న్దమాయవనే *
ఉన్నిడై యశుణ్ణాయమ్నానతీవ నినియదుకొణ్డు శెయ్‌వదెన్ *
ఎన్నిడై యపన్దమ్కళలుమ్తన్దు పోగునమ్బి. ౧.

అ॥ మిక - మెఱుపులెక్కకాశించునుచున్న, ఇడై - నడుముగలవారై, మడవార్‌గళ్ - వివయసంపన్నులై, నిన్ - నీయొక్క, అరుళ్ - దయను, శూడువార్ - ధరించువారైన (నీశ్రీతివిషయులైన) స్త్రీలయొక్క, మున్బు - మందఱ, (నాబంతిని తీసికొనుటమంచిదికాదు), (అట్లుచేసినయెడల వారు నిన్నుతిరస్కారముజేయుదురు), అది - వారుచేసెడి నీతిరస్కారమును (చూచి), నాన్ - నేను, అఞ్చువన్ - భయపడుదును, మున్నిడై - సమర్థుడైనరాజుచేఁ బరిపాలింపఁబడిన, ఇలఙ్గై - లంకయొక్క, అరణ్ - కోటను, కాయ్న్ద - నశింపఁజేసిన, మాయ

పనే - పంచకుఁడా ? ఉన్ను డైయ - నీయొక్క, శుణ్ణాయమ్ - వంచనను, నాఁ - నేను, అతివళ్ - ఎఱుఁగుదును. ఇని - ఇకమీఁద, అదుకొణ్డు - ఆకపటమును, (నాయందు) ప్రకటనజేసి, శెయ్యు ఁఱ్ - చేయదగినదేమున్నది ! నమ్బి - ఓపూర్ణుఁడా ! ఎన్ను డైయ - నాయొక్క, పన్దమ్ - బంతినిన్ను, కళ్ళలుమ్ - గచ్చకాయినిన్నుఁ తన్దు - ఇచ్చి, పోగు - పో.

తా॥ సర్వేశ్వరుఁడువచ్చినప్పుడు ఆళ్వార్లసెడి నాయకిమాటలాడక వానిమీఁద కోపగించియున్నప్పుడు వాఁడు వీరియొక్క బంతిని తీసికొనెను. వానినిజూచి, ఓయి ! నీవిదేమి చేయుచున్నావు, నీకిష్టురాలైన స్త్రీలు దీనిని జూచినయెడల నాయందు నీవు వ్యామోహపడియున్నావని తలఁచి నీతోవాఁడసంశ్లేషించరు. అప్పుడు నీవనుభవించెడిదుఃఖమునుజూచి నేనుసహింపఁజాలను. ఏకదారవ్రతుఁడనైన నాకు నిన్నుద్రగ్గ వేఱు స్త్రీకలదాయని యావంచనమాటలు నాతోఁజెప్పఁ బలదు. ఆవ్రతముగూఁడ స్త్రీలకు నీయందు నమ్మకముబుట్టించుకొని పిమ్మట వారినిస్వాధీనపఱచుకొనుటకై య్యోచేసితివిఁగాని యథార్థముగాదేయలేదు. నీకపటము నాకుతెలుసునుగాన నాపద్ద నీ కాటిల్యమేమియు ఫలించదు. నాబంతినియిచ్చి నీకిష్టమైనవారివద్ద వెళ్ళవచ్చునని. ౧.

పోగునమ్బ్యాయన్ తామరై పురై కణ్ణినై యుమ్ శెవ్వాయ్‌ముఱువలుమ్*
ఆగులబ్గళ్ శెయ్య వప్రదత్తోన్ గళ్ పోమేయామ్*
తోగై మామయిలార్ గళ్ నిన్నరుళ్ శూడువార్ శెవియోడే వైత్తుమ్*
ఆగళ్ పోగవిట్టు క్కుళలూదుపోయిరున్దే. ౨.

ఆ॥ నమ్బి - ఓపూర్ణుఁడా ! పోగు - పో ; ఈఁ - నీయొక్క, తామరైపురై - పద్మము తోఁబోలిన, కణ్ణినైయుమ్ - నేత్రములును, శెమ్ - ఎఱ్ఱనైన, వాయ్ - ఆధరమందుగలిసిల్లుచున్న, ముఱువలుమ్ - చిఱునవ్వును, ఆగులబ్గళ్ శెయ్య (మమ్మలను) వ్యాకులపఱుచఁగా, యామ్ - మేము, ఆప్రిదత్తోన్ - నశించుటకైయ్యే, పోమ్ పోమ్ - తపంబుజేపినవారమైతిమి. తోగై - నెమలి పించమువలె, మా - శ్లాఘ్యమైన, మయిలార్ గళ్ - కేశపాశముగల స్త్రీలు, నిన్ అరుళ్ - నీదయను, శూడువార్ - ధరించుదురు, (నీదయకువిషయమగుదురు), (వారు), ఓశై - (వేణు) నాదమును, శెవియోడే వైత్తు - చెవ్వులలోవిని, ఎళ్ల - లేచివచ్చునట్లు, పోయ్ - (నీవు) వెళ్ళి, ఇరున్దు - (వారిసమీపమందు) ఉండి, ఆగళ్ - గోవులను, పోగవిట్టు - దూరముగాపోనిచ్చి, కుళల్ - వేణువును, ఊదు - ఊదుము.

తా॥ ఓయి ! నీయొక్క పద్మనేత్రమును ఎఱ్ఱని యధరమునీఁద ప్రసరించుచున్న తెల్లని మందహాసమును భాగ్యహీనురాలైన నన్ను ముక్కిలిచ్చి బాధించుచున్నివిగాన నాకంటిముందఱనుండి యువతల వెళ్ళుమాయని చెప్పి ముఖమును వెనుకతిప్పుకొనిరి. అప్పుడు సర్వేశ్వరుఁడుచూచి నీకొప్పుమిక్కిలి సుందరమైయున్నదని చెప్పఁగా, ఓయి ! నీ చెవరికొప్పులనిదలంచి మోహించితివోయదికాదిది. నీవచ్చటికేవెళ్ళుము. అని యాళ్వార్లుచెప్పినమాటనువిని, వాడు, వారెచ్చటనున్నారని యడిగెను, దానికి ఆళ్వార్లు, నీవు దూరముగాపోవుచున్న యావులనుబిలుచునట్లు వేణునాదము జేసినయెడల దానినివిని వారినీదగ్గఱవచ్చి చేరుదురని చెప్పుచున్నారని. ౩.

పోయిరున్దునిన్ పుళ్ళువమఱియాదవర్ క్కు రైనవ్వి*నిన్ శెయ్య
వాయిరుబ్కునియబ్కణ్ణుమ్ విపరీతమిన్నాళ్*
వేయిరున్త డన్దోళినా రిత్తిరువరుళ్ పెఱువార్ యవర్ కొల్*
మాయిరుబ్కడలై క్కడైన్ద పెరుమానాలే. 3.

అ॥ నవ్వి - ఓపూర్ణుడా! మా - అగాధమై, ఇరు-విశాలమైన, కడలై - సముద్రమును, కడైన్ద - చిలికిన, పెరుమానాలే - గొప్పవాడవైన నీచేత, ఇత్తిరు - ఇట్టిశ్లాఘ్యమైన, అరుళ్ - దయను, పెఱువార్ - పొందదగినవారై, వేయ్ - వెదురువలె, ఇరు - బలిసియు, తడమ్ - పొదుపుగానున్న, తోళినార్ - భుజములుగలవారైన స్త్రీలు, యవర్ కొల్ - ఎన్నో? పోయ్ - (వారున్న చోటికి) పోయి, ఇరున్దు - ఉండి, నిన్ - నీయొక్క, పుళ్ళువమ్ - కపటమును, అఱియాదవర్ క్కు - ఎఱుగనియా స్త్రీలకు, ఉరై - (నాతో జెప్పెడిమాటను) చెప్పుము, నిన్ - నీయొక్క, శెయ్య - ఎఱ్ఱనైన, వాయ్ - అధరమునెడి, ఇరు - పక్వమైన, కనియుమ్ - పండును, కణ్ణుమ్, నేత్రములను, ఇన్నాళ్ - ఈదినములలో, విపరీతమ్ - విజాతీయముల యైయున్నవి.

తా॥ నేను వేణునాదముజేయుట స్వాభావికమేగాని స్త్రీలను బిలుచుటకై చేయనని సర్వేశ్వరుడుచెప్పగా, ఓయి! నీకసటస్వభావము నెఱుగనివారిసద్ద ఈమాటచెప్పితినంటే వారు నమ్మరుగాని నేనీమాటనునమ్మను. నీవెరిమిదమోహపడి నీశరీరమిట్లుండిపోవుచున్నదో? అట్టి భాగ్యవంతులైన సుందరాంగులెవరో తెలియలేరని చెప్పుచున్నారవి. 3.

ఆలినీళ్మై యేழ్ములగము ణ్ణుమ్నీకిడన్దాయ్*ఉన్ మాయబ్గళ్
మేలై వానవరుమఱియా రినియెమ్బరమే*
వేలినేర్ తడఙ్గణ్ణినార్ విళై యాడుశూழ్ములై చ్చూழ్వేనిన్ఱు*
కాలిమేయ్క్కవల్లా యెమ్మైనీకழ్ తోలే. ౮.

అ॥ అన్ఱు - ఆప్రళయకాలమందు, ఏழ్ములగమ్ - సప్తలోకములను, ఉణ్డు - మ్రింగి, ఆలిన్ - మఱ్ఱిచెట్టుయొక్క, నీళ్ - పొడువైన, ఇలై - ఆకుమీద, నీ - నీవు, కిడన్దాయ్ - పవ్వళించితివి, ఉన్ మాయబ్గళ్ - నీయాశ్చర్యచేష్టితములను, మేలై వానవరుమ్ - నిత్యసూరులును, ఆఱియార్ - తెలిసికొనఁజాలరు, ఇని - ఇఁకమీద, ఎమ్బరమే - నాకుతెలిసికొనుటకు సాధ్యమగునా? వేలినేర్ - ధనుస్సుతోసమానమై, తడమ్ - విశాలమైన, కణ్ణినార్ - నేత్రములగల స్త్రీలు, విళైయాడు - క్రీడించుచున్న, శూழ్ములై - ఇనుక గుంపును, శూழ్వేనిన్ఱు .. చుట్టుకొనియే, నిన్ఱు - ఉండి, కాలి - ఆవులను, మేయ్క్కవల్లాయ్ - మేపఁ, వాఁడా! నీ-నీవు, ఎమ్మై-మమ్ములను, కழ్ తోల్ - క్రూరమాటలను జెప్పనలదు.

తా॥ నేను తల్లితండ్రులమాటలనువిని యావులనుమేపుటకునచ్చితినిగాని స్త్రీలకొఱకా కాదని సర్వేశ్వరుడనగా; ఓయి! సప్తలోకములనారగించి యొకచిన్న పటదళమందుఁ బవ్వళించి యఘటితఘటనాసమర్థుడవైన నీమాయలుసర్వజ్ఞులైన నిత్యసూరులకుఁగూడ నెఱుఁగశాధ్యములు కావు, అట్టిదానిని అజ్ఞుఁడనైన నేనెఱుఁగుదునా? నీవావులనుమేపుటకు వచ్చినయెడల స్త్రీలు

క్రీడించుచున్నచోటుదగ్గ నీకు వేఱెచ్చటను చోటుచిక్కలేదా? గాన యిట్టిఅబద్ధమాటలనుజెప్పి మమ్ములను బాధపెట్టవలదు వెళ్ళుమాయని చెప్పుచున్నారని. ౪.

కళ్ళిల్ నమ్బి యుక్కై దవమ్మణ్ణుమ్ విణ్ణుమ్మన్నట్టియుమ్*తిణ్ శక్కర
నిళ్ళు తొల్ పడై యూ యునక్కొక్ కుణర్త్తువన్నాళ్*
కుళ్ళు తేన్మొళియార్ గళ్ నన్నరుళ్ కూడువార్ మనమ్ వాడినిఱ్ఱే*ఎమ్
కుళ్ళు పూవై యొడుమ్ కిళియోడుమ్ కుళ్ళ గేలే. ౫.

అ॥ నమ్బి - ఓపూర్ణుడా! కళ్ళ - అసత్యమాటలతో నన్ను బాధింపవలదు, ఉక్కై - దివ్యమైన, దవమ్ - నీకృత్రిమమును, మణ్ణుమ్ - భూలోకమందుండువారును, విణ్ణుమ్ - ఊర్ధ్వలోకములయందుండువారును, నన్ను - చక్కగా, అటియుమ్ - ఎఱుంగుదురు, తిణ్ - దృఢమైన, శక్కరమ్ - సుదర్శనమనెడి, నిళ్ళు - (నీప్రతిజ్ఞనుబట్టార్థవగునట్లు) గడిపించియున్న, (నీయిష్టానుసారియైన), తొల్ - అనాదియైన, పడైయాయ్ - ఆయుధముగలవాడా! ఉన్నక్కు - నీకు, నాన్ - నేను, ఒన్ను - ఒకమాట, ఉణర్త్తువన్ - బోధించెను (వినుము). మళ్ళు - నవీనమైన, తేన్ - తేనెవలెభోగ్యమైన, మొళియార్ గళ్ - మాటలుగలవారై, నిన్ - నీయొక్క, అరుళ్ - దయను, కూడువార్ - ధరించువారైన స్త్రీలు, మనమ్ వాడినిఱ్ఱే - హృదయము శిథిలమైయుండగా, ఎమ్ - మాయొక్క, కుళ్ళు - అక్షరము తెలియకుండ మాటలాడుచున్న, పూవై యొడుమ్ - చిన్నచిలకతోను, కిళియోడుమ్ - పెద్దచిలకతోను, కుళ్ళ గేల్ - క్రీడించకుమా?

తా॥ ఓయి! నేను సత్యసంధుడని యసత్యమాటలనుజెప్పి నన్ను బాధపెట్టవలదు. నీకపట మునెల్లరు నెఱుంగుదురు. దానికి దినమును రాత్రిగాజేసినినీసుదర్శనమేసాక్షి. నీలోకమాటచెప్పెదనువినుము నీవు ప్రియురాళ్ళైన స్త్రీలు చూచుచుండగా నాచిలకతో మాటలాడితివంటే వారు నొచ్చుకొనుదురుగాన నిప్పుడు నాచిలకనువిడిచిపెట్టి వెళ్ళుమని. ౫.

కుళ్ళగియెఙ్గళ్ కుళ్ళమణ్ కొణ్డు కోయిన్మై శెయ్దుకన్మమెన్నిత్తై*
పళ్ళగియామిరుప్పోమ్ పరమేయిత్తిరువరుళ్ గళ్*
అళ్ళగియారివ్వులగుమూన్ఱుక్కుమ్ తేవిమైతగువార్ పలరుళర్*
కళ్ళగమే శేల్ నమ్బి యునక్కుమిళ్ళై దేకన్మమే. ౬.

అ॥ కుళ్ళగి - శృఙ్గారవిలాసమునుజేసికొనిపోయి, ఎఙ్గళ్ - మాయొక్క, కుళ్ళమణ్ - బొమ్మను, కొణ్డు - తీసికొనిపచ్చి, కోయిన్మై శెయ్దు - అక్రమవ్యాపారములనుజేసి, ఒన్ఱుకన్మమ్ - ఒకప్రయోజమును, ఇల్లై - లేదు, యామ్ - మేము, పళ్ళగియిరుప్పోమ్ - (నీతో) సహవాసముజేసియున్నాము, ఇత్తిరు - ఇట్టివిలక్షణములైన, అరుళ్ గళ్ - (నీ) కృపావ్యాపారములకు, పరమే - (మేము) విషయభూతులమా? ఇవ్వులగు మూన్ఱుక్కుమ్ - ఈలోకములుమూడింటికిని, తేవిమై - శట్టమహిషిస్థానమునకు, తగువార్ - యోగ్యురాండ్రైన, అళ్ళగియార్ - సుందరులు, పలర్ - అనేకులు, ఈళర్ - ఉన్నారు. నమ్బి - ఓపూర్ణుడా! కళ్ళగమ్ - (మా)సమూహమందు,

ఏఱ్ఱుల్ - ఎక్కి ప్రవేశింపవలదు. ఊనక్కుమ్ - నీకును, కన్మమ్ - ఈవ్యాపారము, ఇళైదు - పిల్ల చేష్టలైయుండును.

తా॥ ఓయి! మందహాసాదులచే మమ్ములను మోహపెట్టి మాబొమ్మను దీసికొనుటచే నీకేమి యుప్రయోజనములేదు నీసంగతి యిదివఱకే మాకుతెలుసును. ఈపరిహాసములు నీచట్టమహిషుల తోఁజేయుఁదగినవిగాని మాతోఁజేయరాదు. మాగుఁపులోప్రవేశింపుట మీకుయుక్తముకాదు వెళ్ళుమా యని. ౬

కన్మమన్నెఞ్జళ్ కై యిఱ్ఱాప్పై పఱిప్పదు కడల్ ఞాలముణ్ణిట్ట*
నిన్మలానెడియాయ్ యున క్కేలుమ్ పిఴైయే*
వన్మమ్మేశొల్లి యెమ్మైనీవిళై యాక్కుది యసుకేట్కిలెన్నైమార్*
తన్మపావమెన్నా రొరునాళ్ తడిపిణ కేఱ్ఱుమే. ౭.

అ॥ ఎఞ్జళ్ - మాయొక్క, కైయిఱ్ - చేతులలోనున్న, పాపై - చిత్రమును, పఱిప్పదు - అపహరింపుట, కన్మమన్దు - మంచిపనికాదు, కడల్ - సముద్రముచేఁజుట్టబడిన, ఞాలమ్-భూమిని, ఉణ్ణిట్ట - ఆరగించిన, నిన్మలా - పరిశుద్ధుఁడా! నెడియాయ్ - గొప్పవాఁడా! ఉనక్కేలుమ్- నీపింను, పిఴై - తప్పు, పిఴైయే - తప్పే. వన్మమ్ - మర్మములను, శొల్లి - చెప్పి, ఎమ్మై - మమ్ములనుద్రోహించి, విళైయాడుది - ఆడుచున్నావు. ఎన్నైమార్ - నాసహోదరులు, అదు - ఆఁ టను, కేట్కిల్ - వినినయెడల, తన్మపావమ్ - ధర్మ్ముపాపము, ఎన్నార్ - ఆనివిచారింపరు. ఒరునాళ్ - ఒకదినము, తడి - కట్టుకొత్తుకొని, పిణక్కు - కలహించువట్లగును.

తా॥ ఓయి! మాచెలులోనున్న చిత్రమును దీసికొనుట మీకుయుక్తముకాదు. నీవెంత గొప్పవాఁడవైనను నీవుచేసెడి యీయన్యాయము లెన్నటికి న్యాయములుకానేరవు.మారహస్యమాట లను నీవుచెప్పుచుండగా మాయన్నతమ్ములు వినినయెడల యేమియువిచారించక కట్టనుదీసికొని తన్నుదురని. ౭.

పిణక్కియావై యుమ్మైయావరుమ్ పిఴైయామల్ పేదిత్తుమ్ పేది యాదదోర్*
కణక్కిల్ కీర్త్తి వెళ్ళ క్కదిర్ ఞానమూర్ త్తియినాయ్*
ఇణక్కియెమ్మైయెమ్తోళ్ మీమా ర్విళై యాడప్పోదుమినెన్న ప్పోన్దోమే*
ఉణక్కినీవళై త్తా లెఱ శొల్లారుగ వాదవరే. ౮.

అ॥ యావైయుమ్ - సమస్తాచేతనములనున్ను, యావరుమ్ - సకలచేతనులనున్ను, పిణక్కి - ((ప్రళయకాలమందు) తనయందు జేర్చుకొని, పిఴైయామల్ - ఒకరికర్మ్ములను మఱి యొకరికిమాఱిపోకుండ, పేదిత్తుమ్ - (వారివారికర్మ్మానుగుణముగా) సృష్టించియు, పేదియాదను - ఆశ్చర్య్యములచే నివసింప్పుడవైయుండి, ఓర్ - అద్వితీయుఁడవై, కణక్కిల్ - అసంఖ్యేయమైన, కీర్త్తి వెళ్ళమ్ - కీర్తిసముద్రముగలవాఁడవై (అసరిచ్ఛిన్నకీర్తిగలవాఁడవై,) కదిర్ - ప్రకాశించు చున్న, ఞానమూర్ త్తియినాయ్ - జ్ఞానమునుస్వరూపముగాగలవాఁడా! ఎమ్మై - మమ్ములను, ఎమ్తోళ్ మీమార్ - మాసఖీజనులు, ఇణక్కి - (మాకు) వనవిహారమందాళనుగలుగఁజేసి, విళైయాడ

పోదుమిన్ - విహరించెదమురమ్మ, ఎన - అనిచెప్పులచే, పోన్దోమై - వచ్చినమమ్మలను, నీ - నీవు, ఊణక్కి - నిర్బంధపఱచి, వైత్తాల్ - అడ్డగించితివేని, ఊగవాదవర్ - దీనినిసహింపని వారు, ఎన్శొల్లార్ - ఏమియుపవాదమును జెప్పరు.

తా॥ సకలచేతనాచేతనములకును సృష్టిసంహారకర్తయని కీర్తింపఁబడువాఁడవై నిర్మలజ్ఞానస్వరూపుఁడవైన నీవిప్పుడు మమ్మలను దోవలోనడ్డగించుచున్నావుగదా. దీనినీ స్త్రీలు చూచినయెడల నీయందు దోషముల నారోపించి నీకీర్తిని నశింప జేయుదురని. ౮.

ఉగవైయాల్ నెఞ్చముళ్ళురుగి యుళ్తామరై తడఙ్గణ్విళిగళిల్*
అగవలైప్పడుప్పా నగైత్తాయ్ తిరుపడియాల్*
తగవుశెయ్దిలై యెఙ్గళ్శిఱ్ఱిల్లమ్ యామశిఱుశోఱుబక్కుణ్డు*నిన్
ముగవొళితిగళ్ముఱువల్ శెయ్దునిన్ఱిలై యే. ౯.

అ॥ ఉగవైయాల్ - ప్రీతిచే, నెఞ్చమ్ - హృదయము, ఉళ్ళురుగి - కరిగి, ఉళ్ - నీయొక్క, తామరై - తామరపువ్వువలె, తడమ్ - విశాలమైన, కణ్ - నేత్రములయొక్క, విళిగళ్ - చూపులనెడి, వలైయిల్ - వలయందు, అగప్పడుప్పాక్ - దొలుకించుకొనుటకై, ఎఙ్గళ్ - మాయొక్క, శిఱ్ఱిల్లమ్ - (ఇనుకతోవిహారార్థమై చేసిన) చిన్న గృహమును, యామ్ - మేము, అడు - తళికచేసిన, శిఱుశోఱుమ్ - చిన్నప్రసాదమును, కణ్ణు - చూచి, నిన్ముగమ్ - నీముఖమందు, ఒళిదిగళ్ - కాన్తిప్రకాశించునట్లు, ముఱువల్ శెయ్దు - మందహాసముజేసి, నిన్ఱిలై - నిలువక, ఉన్ తిరువడియాల్ - నిశ్రీపాదములచే, అళైత్తాయ్ - చెడకొట్టితివి. తగవుశెయ్దిలై - దయచేయకపోతివి.

తా॥ ఓయి! మేమునిన్ను చూచునట్లును, అప్పుడునీకటాక్షముచే మమ్మలను వశపఱచుకొనుటకును, దానిచే మేమునంతోషించునట్లును ఉపాయమేమని యోచించి, ఇసుకలనుపోగుచేసి మేమాడుకున్నయాటలను జూచిసంతోషించక నిర్దయుండవై చెడకొట్టితివి; ఇది నీకుమంచిది కాదని. ౯.

నిన్ఱిలఙ్గుముడియినాయ్ యిరుబత్తోర్ కాలరశుక్కళ్ కట్ట*
వెన్ఱినీణ్మఴువినాయ్ వియన్ఞాలమున్బడైత్తాయ్*
ఇన్ఱువ్వాయర్కులత్తై వీడుయ్యత్తొన్ఱియకరుమాణిక్కచ్చుడర్*
నిన్ఱన్నాల్ నలివేపడుమో మెన్ఱు నూయ్చ్చియోమే. ౧౦.

అ॥ నిన్ఱు - నిలిచి, ఇలఙ్గు - ప్రకాశించుచున్న, ముడియినాయ్ - కిరీటముగలవాఁడా! ఇరుపత్తోర్కాల్ - ఇరువదియొకవిధముగా, అరశు - రాజులను, కళైకట్ట - నిర్మూలముగాజేసిన, వెన్ఱి - జయముగల, నీళ్ - పొడవైన, మఴువా - గొడ్డలిగలవాఁడా! వియల్ - విశాలమైన, ఞాలమ్ - భూమిని, మున్ - మునుపు, పడైత్తాయ్ - సృజించినవాఁడా! ఇన్ఱు - ఇప్పుడు, ఇవ్వాయర్కులత్తై - ఈగోపకులమును, వీడుయ్య - ఉజ్జీవింపింపునట్లై, తోన్ఱియ - అవతరించిన, కరుమాణిక్కచ్చుడర్ - నీలమాణిక్యమువంటికాన్తిగలవాఁడా! నిన్ఱన్నాల్ - నీచేత, ఆయ్చ్చియోమ్ - గోపికలైనమేము, ఎన్ఱుమ్ - ఎల్లప్పుడును, నలివే - ఉపద్రవమునే, పడుమోమ్ - పొందుచున్నాము.

తా॥ ఈవిధంబుగ నీశౌర్యకారుణ్య వాత్సల్యాదిగుణములచే మమ్ములను వశపఱచుకొని చెనుక మాతో విశ్లేషించి ఈవిశ్లేషదుఃఖమెఱుఁగక నీవెల్లప్పుఁడును బాధపెట్టుచున్నావని. ౧౦.

** ఆయ్‌చ్చియాగియవన్నెయా లన్నువెణ్ణెయ్‌వార్ త్తెయుళ్ *శీర్ నముణ్డ్రు
కూత్తవప్పన్నై క్కురుగూర్ చ్చడగోపన్ *
ఏత్తియతమిళ్ మాలై యాయిరత్తుళ్ళివై యుమోర్ పత్తిశై యొడుమ్ *
నాత్తన్నాల్ నవిలవుర్ప్పార్ క్కిల్లై నల్‌గురవే. ౧౧.

అ॥ ఆయ్‌చ్చియాగియ - గోపికయైన, అన్నెయాల్ - తల్లియైనయశోదాదేవిచే, అన్ను - అప్పుడు, వెణ్ణెయ్‌వార్ త్తెయుళ్ - వీడునవనీతమును దొంగలించెననిమాటవచ్చినప్పుడు, శీర్ నముణ్డు - కోపగింపఁబడి, ఆగుకూత్తన్ - వీడుచుచునృత్యము జేయునట్లాడుచున్న, అప్పన్ - స్వామియైన శ్రీకృష్ణునివిషయమై, కురుగూర్ చ్చడగోపన్ - కురుకాపురికి స్వామియైననమ్మాళ్వార్లు, ఏత్తియ - స్తోత్రముజేసిన, తమిళ్ మాలై - ద్రావిడశబ్దసందర్భయుక్తములైన, ఆయిరత్తుళ్ - వెయ్యి పాశురములలో, ఓర్ - అద్వితీయములైన, ఇవై పత్తుమ్ - ఈపదిపాశురములను, ఇశైయొడు - స్వరముతోగూడ, నాత్తన్నాల్ - నాలికచే, నవిల - ఆదరముతోగూడ, ఉరైప్పార్ క్కు - అనుసంధించువారికి, నల్‌గురవు - భగవదలాభమనెడి దారిద్ర్యము, ఇల్లై - రానేరదు.

తా॥ ఆశ్రితసులభుఁడైన శ్రీకృష్ణునివిషయుమై నమ్మాళ్వార్లుప్రసాదించిన యీపదిపాశుర ముల నాదరముతో ననుసంధించువారు భగవద్గుణములను నిరంతరముగా ననుభవింతురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

3 - వ తిరువాయ్‌మొళి.

అవతారిక :— ఇట్లువిరహబాధ ననుభవించుచున్న నమ్మాళ్వార్లకు సేవసాదించుటకై తిరువిణ్ణగర్‌లోవచ్చి వేంచేసియున్న సర్వేశ్వరునియొక్క గుణములనుభవించి యాగుణముల నుసపాదించుచున్నారు.

** నల్‌గురవుమ్ శెల్వుమ్ నరగుమ్ శువర్ క్కముమాయ్ *
వెల్‌పగై యుమ్ నట్పుమ్ విడముమముదముమాయ్ *
పల్‌వగై యుమ్ పరన్ద పెరుమానెన్నై యాళ్ వానై *
శెల్వమ్మాల్ గుకుడి త్తిరువిణ్ణగర్ క్కణ్ణనే. ౧.

అ॥ నల్‌గురవుమ్ - దారిద్ర్యమును, శెల్వుమ్ - సంపత్తును, నరగుమ్ - నరకమును, శువర్ క్కముమ్ - స్వర్గమును, ఆయ్ - వీనినివిభూతిగాగల వాఁడై, వెల్ - జయించుచున్న, పగైయుమ్ - ద్వేషమును, నట్పుమ్ - స్నేహమును, విడముమ్ - విషమును, అముదముమ్ - అమృతమును, ఆయ్ - వీనిని విభూతిగాగలవాఁడై, పల్‌వగైయుమ్ (విభూతిద్వారా ఇట్లు) అనేకవిధములుగా, పరన్ద -

వ్యాపించియున్న, పెరుమాన్ - స్వామియై, ఎన్నై - నన్ను, ఆళ్వానై - దానునిగాఁజేసికొనిన సర్వేశ్వరుని, శెల్వమ్ - సంపత్తు, మల్గు - అతిశయించియున్న, కుడి - కుటుంబముగల, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగరనెడి దివ్యదేశమందు, కణ్డేనే - సేవించితిని.

తా॥ దారిద్ర్యము మొదలగు చెడ్డవస్తువులను, సంపత్తు మొదలగు మంచివస్తువులను విభూతిగాగల సర్వేశ్వరుని తిరువిణ్ణగర్‌లో ననుభవించితినని. ౧.

కణ్ణవిన్బమ్‌తున్బమ్ కలక్కఞ్చుమ్ తేర్ప్రమువాయ్*
తణ్ణముమ్‌తన్నైయుమ్ తళ్ళులుమ్‌నిళ్ళలుమూయ్*
కణ్ణుళ్ళోర్ దఱుక్కియ పెరుమాన్నెన్నైయూళ్వానూర్*
తెణ్ణిరై ప్పునల్ శూళ్ తిరువిణ్ణగర్ నన్నగరే. ౨.

అ॥ కణ్ణ - ప్రత్యక్షసిద్ధమైన, ఇన్బమ్ - సుఖమును, తున్బమ్ - దుఃఖమును, కలక్కఞ్చుమ్ - (ఇష్టములభించకపోవుటచేగలిగిన) మనోవికారమును, తేర్ప్రమ్ - (అదిలభించుటచేత గలిగిన) మనోనైర్మల్యమును, ఆయ్ - వీనిని విభూతిగాగలవాఁడును, తణ్ణముమ్ - కోపమును, తన్నైయుమ్ - అనుగ్రహమును, తళ్ళులుమ్ - (ఉష్ణమైన) అగ్నియు, నిళ్ళలుమ్ - (చల్లనైన) నీడను, ఆయ్ - వీనిని విభూతిగాగలవాఁడును, కణ్ణుళ్ళోర్ దఱుక్క - తెలిసికొనుటకు, అరియ - దుర్లభుఁడును, పెరుమాన్ - సర్వాధికుఁడును, ఎన్నైన్ - నన్ను, ఆళ్వాన్ - దానునిగాజేసికొనినవాఁడునైన సర్వేశ్వరునికి, తెణ్ - నిర్మలమై, తిరై - అలలుకొట్టుచున్న, పునల్ - జలముచే, శూళ్ - చుట్టబడిన, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగరనెడి, నల్‌నగర్ - శ్లాఘ్యమైనపట్టణము, ఊర్ - వాసస్థానముగానున్నది.

తా॥ సుఖదుఃఖాదులను తత్కార్యంబులైన కోపానుగ్రహాదులను విభూతిగాగల సర్వేశ్వరుఁడు నానిమిత్తమై తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్నాఁడని. ౨.

నగరముమ్‌నాడుగళుమ్ ఞానముమ్‌మూడముమాయ్*
నిగరిల్ శూళ్ శుడరాయ్ నిలనాయ్‌విశుమ్బాయ్*
శిగరమాడఙ్గళ్ శూళ్ తిరువిణ్ణగర్ శ్చేర్న్దపిరాన్*
పుగర్ కొళ్ కీర్త్తియల్లాల్ మ్లై యావర్‌క్కుమ్‌పుణ్ణియమే. 3.

అ॥ నగరముమ్ - పట్టణమును, నాడుగళుమ్ - దేశములును, ఞానముమ్ - జ్ఞానమును మూడముమ్ - అజ్ఞానమును, ఆయ్ - వీనిని విభూతిగాగలవాఁడై, నిగరిల్ - ఒప్పులేనిదై, శూళ్ - వ్యాపించియున్న, శుడరాయ్ - ప్రకాశమును విభూతిగాగలవాఁడై, నిలనాయ్ - భూమిని విభూతిగాగలవాఁడై, విశుమ్బాయ్ - ఆకాశమును విభూతిగాగలవాఁడై, శిగరమ్ - పర్వతశిఖరములవలెనున్న, మాడఙ్గళ్ - గృహములచే, శూళ్ - వ్యాప్తమైయున్న, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగర్‌లో, శేర్న్ద - అమరి వేంచేసియున్నవాఁడైన, పిరాన్ - సర్వేశ్వరునియొక్క, పుగర్ కొళ్ - ఉజ్జ్వలమైన, కీర్త్తియల్లాల్ - కీర్తిచేఁగాని, యావర్‌క్కుమ్ - సమస్తచేతనులకును, పుణ్ణియమ్ - ఉజ్జీవనహేతువు, ఇల్లై - లేదు.

తా॥ జ్ఞానాజ్ఞానములను ప్రకాశాప్రకాశములను భూమ్యన్తరిక్షములను విభూతిగాగల వాడై తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న శ్రీయఃపతియొక్క గుణానుసంధానమే సమస్తప్రాణులకు నుజ్జీవనహేతువని. 3.

పుణ్ణియమ్‌పావమ్ పుణర్‌చ్చిపిరివైట్రివై యాయ్*
ఎణ్ణమాయ్‌మఱప్పా యణ్‌మైయాయిన్‌మిగు తుల్లనాయ్*
తిణ్ణమాడజ్గళ్ శూళ్ తిరువిణ్ణగర్ చ్చేర్‌న్దపిరాన్*
కణ్ణనిన్నరుళే కణ్ణుకొణ్మిన్గళ్ కైదవమే. ౪.

అ॥ పుణ్ణియమ్‌పావమ్ - పుణ్యపాపములు, పుణర్‌చ్చిపిరివు - సంశ్లేషవిశ్లేషములు, ఎట్టు ఇవై - అనెడివీనిని, ఆయ్ - విభూతిగాగలవాడును, ఎణ్ణమాయ్ - (అనుకూల) స్మరణమును విభూతిగాగలవాడును, మఱప్పాయ్ - (ప్రతికూల) విస్మరణమును విభూతిగాగలవాడును, ఉణ్మైయాయ్ ఇన్మైయాయ్ - సుఖత్పదార్థములను విభూతిగాగలవాడును, ఆల్లనాయ్ - తద్ధ తదోషరహితుడును, తిణ్ణమ్ - దృఢములైన, మాడజ్గళ్ - మేడలచే, శూళ్ - చుట్టపడిన, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగర్‌లో, శేర్‌న్దపిరాన్ - నిత్యవాసముజేయుచున్న ఉపకారకుడునైన, కణ్ణన్ - శ్రీకృష్ణునియొక్క, ఇన్ - భోగ్యమైన, అరుళే - (నిర్హేతుక) కృపయే, (చేతనోజ్జీవన కారణము). కణ్‌కొళ్‌మిన్గళ్ - (శాస్త్రముందు) చూడుడు, కైదవమే - ఇదియబద్ధమగునా ? (కాదు).

తా॥ పుణ్యపాపములను, తత్కార్యంబులైన అనుకూలసంశ్లేష ప్రతికూలవిశ్లేషములను, తదధీన అనుకూలస్మరణ ప్రతికూలవిస్మరణములను, సకలచేతనాచేతనములను విభూతిగాగలవాడై దోషగంధరహితుడై, అతిరమణీయంబైన తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న శ్రీయఃపతియొక్క నిర్హేతుకకృపయే యందఱికి నుజ్జీవనకారణము. ఇందులో సందేహములేదు. ఈమాటను శాస్త్రముందు విచారించుడియని. ౪.

కైదవమ్ శెయ్‌మ్మెయ్‌కరుమమ్ వెళుమైయుమాయ్*
మెయ్‌ప్పొయ్యిళ్ మై ముదుమ్‌పుదుమైశ్ శ్రీమైయుమాయ్*
శెయ్‌తిణ్‌మదిళ్‌శూళ్ తిరువిణ్ణగర్ చ్చేర్‌న్దపిరాన్*
పెయ్‌దకావుకణ్డీర్ పెరున్తేవుడై మూవులగే. ౫.

అ॥ పెరుమ్‌తేవుడై - బ్రహ్మాది గొప్పదేవతలుగల, మూవులగు - మూడులోకములును, కైదవమ్ - కపటమును, శెయ్‌మ్మె - ఆర్జవమును, కరుమమ్ - కలుషమును, వెళుమైయుమ్ - తెలుపును, ఆయ్ - విభూతిగాగలవాడై, మెయ్‌ప్పాయ్ - సత్యాసత్యములను, ఇన్మై మై ముదుమై - బాల్యవార్ధక ములన, పుదుమైశ్ శ్రీమైయుమ్ - నవీన ప్రాచీనములను, ఆయ్ - విభూతిగాగలవాడై, శెయ్‌ద - నిర్మింపబడిన, తిణ్ - దృఢమైన, మదిళ్ - ప్రాకారముచే, శూళ్ - ఆవరింపబడిన, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగరిలో, శేర్‌న్ద - చేరియున్న, పిరాన్ - సర్వేశ్వరుడు, పెయ్‌ద - వేసిన, కావుకణ్డీర్ - తోటనుమండీ,

తా॥ మనోవాక్కాయములయొక్క ఉత్కృష్టనికృష్ట రూపములైన స్వభావము లన్నిటిని విభూతిగాగలవాడై తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న సర్వేశ్వరునికి యీచరాచరాత్మకంబులైన లోకములు లీలార్థమై నిర్మింపబడినవని. ౫.

మూవులగఱ్ఱుమాయ్ యల్లనాయుగప్పాయ్‌మునివాయ్*
పూవిల్ వాழ్ మగళాయ్ తివ్వైయాయ్‌ప్పుగழ్‌ప్పయాయ్*
తేవర్ మేనిత్తొழుమ్ తిరువిణ్ణగర్ చ్చేర్న్దపిరాన్*
పావియేన్ మనత్తేయుత్తొழిల్ పరఞ్జుడరే. ౬.

అ॥ మూవులగఱ్ఱుమాయ్ - మూడులోకములను విభూతిగాగలవాడును, అల్లనాయ్ - అంతకంటెనైన నిత్యవిభూతిని విభూతిగాగలవాడును, ఉగప్పాయ్ - అనుగ్రహమును విభూతిగాగలవాడును, మునివాయ్ - నిగ్రహమును విభూతిగాగలవాడును, పూవిల్ - తామరపుష్పమందు, వాழ్ - నిత్యవాసముజేయుచున్న, మగళాయ్ - శ్రీమహాలక్ష్మిని విభూతిగాగలవాడును, తివ్వైయాయ్ - జ్యేష్ఠాదేవిని విభూతిగాగలవాడును, పుగழ్‌ప్పాయ్ - కీర్తిని విభూతిగాగలవాడును, పழియాయ్ - అపవాదమును విభూతిగాగలవాడును, తేవర్ - నిత్యసూరులు, మేవి.. వచ్చి, తొழుమ్ - ఆశ్రయించుచున్న, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగరిలో, శేర్న్ద - వాసముజేయుచున్నవాడునైన, పిరాన్ - సర్వేశ్వరుడు, పావియేన్ - పాపియైననాయొక్క, మనత్తు - మనస్సులో, ఉళైగిన్ఱ - అమరి వేంచేసియున్న, పరఞ్జుడర్ - పరఞ్జ్యోతిస్స్వరూపుడు.

తా॥ ఈవిధుడు విభూతిని నిగ్రహానుగ్రహములను శ్రీమహాలక్ష్మిని పెద్దమ్మను స్తుతినిందలను విభూతిగాగలవాడై, నిత్యసూరులుసేవ్యుడై తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న శ్రీయఃపతి నామనస్సులో వేంచేసియుండి విలసిల్లుచున్నాడని. ౬.

పరఞ్జుడరుడమ్బు యర్ క్కుప్పదిత్తుడమ్బాయ్*
కరన్దుమ్‌తోన్ఱియుమ్‌నిన్ఱుమ్ కైదవఞ్శెయ్‌దుమ్*విణ్ణోర్
శిరఞ్శెయ్‌ణఞ్జుమ్ తిరువిణ్ణగర్ చ్చేర్న్దపిరాన్*
వరఞ్శెల్వ దమల్లలాల్ యావర్‌క్కుమ్‌వళిశరణే. ౭.

అ॥ పరఞ్జుడర్ - మిక్కిలి చేజోరూపమైన, ఉడమ్బాయ్ - అప్రాకృత దివ్యవిగ్రహముగలవాడును, ఉయిర్‌క్కు - దోషములచే, పదిత్త-పూర్ణమైన, ఉడమ్బాయ్-లీలావిభూతిని శరీరముగాగలవాడును, కరన్దుమ్ - అన్తర్యామియై మజీగియుండియు, తోన్ఱియుమ్ - రామకృష్ణాది రూపముగా నవతరించియు, నిన్ఱుమ్-(ఈలోకమందు) నిలిపించియు, కైదవఞ్శెయ్‌దుమ్ - కపట వ్యాపారములను జేసియు, విణ్ణోర్ - నిత్యసూరులు, శిరఞ్శెయ్-శిరస్సులచే, వణఞ్జుమ్ - నమస్కరించుచున్న, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగరిలో, శేర్న్ద - వచ్చివేంచేసియున్నవాడునైన, పిరాన్ - సర్వేశ్వరునియొక్క, వరమ్ శెల్వ - శ్రేష్ఠమైన, పాదమలర్ - శ్రీపాదములుతప్ప, యావర్‌క్కుమ్ - సమస్తచేతనులకును, వళి శరణ్ - దృఢమైన ఉపాయము, ఇల్లై - లేదు. ౭.

తా॥ సమస్త ప్రాణులకు నన్తర్యామియైయుండియు రావకృష్ణాద్యవతారముల నెత్తియు రక్షించును ఆశ్రితులకు సులభుడై యనాశ్రితులకు దుర్లభుడై తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న శ్రీయఃపతియొక్క శ్రీపాదమే చేతను లుజ్జీవించుటకు శ్రేష్ఠమైన ఉపాయంబని. ౭.

వన్‌శరణ్‌ అమరర్‌క్కా- యసురర్‌క్కు వెజ్జుక్రూర్‌ మృగముమాయ్*
తన్‌శరణ్‌ నిళలీక్కు- ళులగమ్‌వైత్తుమ్‌ నైయాదుమ్*
తెన్‌శరణ్‌ తిశైక్కు- త్తిరువిణ్ణగర్‌ చ్చేర్‌న్దపిరాన్*
ఎన్‌శరణెన్‌ కిణ్ణ నెన్నైయాళుడై యెన్నప్పనే. ౮.

అ॥ అమరర్‌క్కు - దేవతలకు, వన్‌ - దృఢమైన, శరణాయ్‌ - రక్షకుడై, అసురర్‌క్కు - అసురులకు, వెమ్‌ - క్రూరమైన, క్రూర్‌ మృగముమాయ్‌ - మృగ్యమునై, ఉలగమ్‌ - ఆశ్రితులను, తన్‌ - తనయొక్క, శరణ్‌ - శ్రీపాదమునొక్క, నిళల్‌ కీళ్‌ - నీడక్రింద, వైత్తుమ్‌ - ఉంచియు, నైయాదుమ్‌ - అభక్తులను తన్‌శ్రీపాదచ్ఛాయయందు) ఉంచనివాడును, తెన్‌ తిశైక్కు - దక్షిణ దిక్కుకు, శరణ్‌ - రక్షకమైయున్న, తిరువిణ్ణగర్‌ - తిరువిణ్ణగర్‌లో, శేర్‌న్ద - చేరి యున్న, పిరాన్‌ - ఉపకారపడును, ఎన్‌ కణ్ణన్‌ - నాకత్యన్తసులభుడును, ఎన్నైయాళుడై - నన్ను దానునిగాగలవాడునైన, ఎన్న ప్పన్‌ - నాస్వామి, ఎన్‌శరణ్‌ - నాకుగతికుడు.

తా॥ భక్తులను తన్‌శ్రీపాదములక్రిందనుంచుకొని రక్షించువాడును, అభక్తులను నశింపఁ జేయువాడును, నాకత్యన్తసులభుడునై తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న సర్వేశ్వరుడే నాకు రక్షకుడని. ౮.

ఎన్న ప్పనెనక్కా-యిగుళా యెన్నైన్న పెఱ్‌ఱవళాయ్*
పొన్న ప్పన్‌ మణియప్పన్‌ ముత్త ప్పనెన్న ప్పనుమాయ్*
మిన్న ప్పొన్నార్‌దిళ్‌ శూళ్‌ తిరువిణ్ణగర్‌ చ్చేర్‌న్దవప్పన్*
తన్నొ న్పాదమ్‌ తన్దనన్‌ తనతాళ్‌ నిళలే. ౯.

అ॥ ఎనక్కు - నాకసాధారణుడైన, ఎన్‌ అప్పన్‌ ఆయ్‌ - నాతండ్రియై, ఇగుళాయ్‌ - సఖియై, ఎన్నైన్న - నన్ను, పెఱ్‌ఱవళాయ్‌ - కన్నతల్లియై, పొన్న ప్పన్‌ - బంగారమువంటివాడై, మణియప్పన్‌ - రత్నమువంటివాడై, ముత్తప్పన్‌ - ముత్యమువంటివాడై, ఎన్న ప్పనుమాయ్‌ - నాస్వామియునై, మిన్న - మెఱుపువలెప్రకాశించుచున్న, పొన్‌మదిళ్‌ - స్వర్ణప్రాకారముచే, శూళ్‌ - చుట్టబడిన, తిరువిణ్ణగర్‌ - తిరువిణ్ణగర్‌లో, శేర్‌న్దఅప్పన్‌ - నిత్యవాసము జేయుచున్న సర్వస్వామియై, తన్‌ - తనతో, ఒప్పారిల్‌ - సాటిలేని, అప్పన్‌ - ఉపకారకుడైనశ్రీయఃపతి, తనతాళ్‌ - తనశ్రీపాదమునొక్క, నిళల్‌ - ఛాయను, తన్దనన్‌ - (నాకు)ఇచ్చెను.

తా॥ నాకుసకలవిధబన్ధువై యత్యన్తభోగ్యభూతుడై, అతిరమణీయమైన తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న ఆపన్నుడైన శ్రీయఃపతిశ్రీపాదమునకింద నేర్చుకొనితిని. ౯.

నిళల్ వెయ్యిల్ శీయుమై పెరుమై కుయుమై నెడుమైయాయుమాయ్*
శుళల్వనినిప్పిన మట్రుమాయవై యల్లనుమాయ్*
మళలై వాయ్‌వణ్ణువాళ్ తిరువిణ్ణగర్ మన్నుపిరాన్*
కళల్ కళైన్దమట్ రోర్ కలై గణిలమ్ కాణ్మిన్గళే. ౧౦.

అ॥ నిళల్ - ఛాయాస్వరూపుడై, వెయ్యిల్ - ఆతపస్వరూపుడై, శీయుమై - అణుస్వరూపుడై, పెరుమై - మహత్స్వరూపుడై, కుయుమై - హ్రస్వరూపుడై, నెడుమైయుమాయ్ - దీర్ఘరూపుడై, శుళల్వన - జంగమస్వరూపుడై, నిప్పిన - స్థావరస్వరూపుడై, మట్రుమాయ్ - తెక్కు - నపదార్థస్వరూపుడై, అవైయల్లనుమాయ్ - ఆపదార్థములయొక్క స్వభావము లేనివాడై, మళలై వాయ్ - మున్నుమాటులుగల, వణ్ణు - తుమ్మెదలు, వాళ్ - సంచరించుచున్న, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగర్‌లో, మన్నుపిరాన్ - నిత్యవాసముచేయుచున్న సర్వేశ్వరునియొక్క, కళల్ కళైన్ద - శ్రీపాదములుతప్ప, మట్రోర్ కలై గణిల్ - వేఱొక రక్షకుడను, ఇలమ్ - కలవానుగాను; కాణ్మిన్గళే - విచారింపుడి.

తా॥ ఆణుబృహత్ హ్రస్వదీర్ఘ ఛాయాతప చరాచరాది సకల పదార్థములను విభూతిగాగల వాడై తిరువిణ్ణగర్‌లో వేంచేసియున్న శ్రీయఃపతియొక్క శ్రీపాదములకంటే మనకు వేఱు రక్షకములేదని. ౧౦.

కాణ్మిన్గళులగీరెన్ను కణ్ముగప్పేనిమిర్న్ద*
తాళిణైయన్ఱై క్కురుగూర్ చ్చడగోపన్ శొన్న*
ఆణైయాయిరత్తు తిరువిణ్ణగర్ప్పత్తుమ్ వల్లార్*
కోణైయిన్ఱి విణ్ణోర్ క్కెన్ఱుమావర్ కురవర్ గళే. ౧౧.

అ॥ ఉలగీర్ - ఓలోకులారా! కాణ్మిన్గళ్ - చూడుడు, ఎన్ఱు - అనిచెప్పి, కణ్ముగప్పే - వారికంటిముందఱనే, నిమిర్న్ద - పొడుచైన, తాళిణైయన్ఱై - శ్రీపాదద్వన్ద్వ ముగల శ్రీయఃపతి విషయమై, కురుగూర్ చ్చడగోపన్ - తిరునగరికి స్వామియైననమ్మాళ్వార్లు, శొన్న - సాదించిన, ఆణై - భగవదాజ్ఞారూపముగాగల, ఆయిరత్తు - వెయ్యిపాశురములలో, తిరువిణ్ణగర్ - తిరువిణ్ణగరనెడి దివ్యదేశవిషయమైన, పత్తుమ్ - పదిపాశురములను, వల్లార్ - అభ్యసించువారు, కోణైయిన్ఱి - సంశయములేక, ఎన్ఱుమ్ - ఎల్లప్పుడును, విణ్ణోర్ క్కు - నిత్యసూరులకు, కురవరావర్ - పూజ్యులగుదురు

తా॥ ఆవులనుమేపుటకు వెళ్ళవలదని గోపికలుచెప్పిన మాటలను గుంపులో వాడు వినినం దున యామాటలను ఏకాన్తమందొకగోపిక చెప్పినపాశురములను సర్వేశ్వరునివిషయమై నమ్మళ్వార్లు సాదించిన యీపదిపాశురములే సమస్త తిరువాయ్‌మొళులయొక్క ఫలమునునిచ్చునని.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్

౮ - వ, తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో, "వీడుమిన్ - పత్తుడై" అనెడి తిరువాయ్‌మొళిలలో సాధించినభక్తి ఫలోన్ముఖుడైనవని సాధించి, "ఊళివినై" అనెడి తిరువాయ్‌మొళిలో తమపాయముగా సాధించిన ప్రపత్తిస్వరూపమును సాధించుచున్నారు.

** కార్‌మేగవణ్ణ నీర్‌వానమ్‌మణ్‌ఎరికాలాయ్ నిన్ఱ నేమియాన్ *
కార్‌మేగవణ్ణ కమలనయనత్తిన్ *
నీర్‌వానమ్‌మణ్‌ఎరికాలాయ్ నిన్ఱ నేమియాన్ *
పేర్‌వానవర్‌గళ్ పిదర్‌పిర్‌మ్‌పెరుమైయనే. ౧.

అ॥ కార్‌మేగమ్ - కాళమేఘమువంటి, వణ్ణన్ - కాన్తిగలవాడును, కమలనయనత్తిన్ - పద్మమువంటి నేత్రములుగలవాడును, నీర్ - జలమునకును, వానమ్ - ఆకాశమునకును, మణ్ - భూమికిని, ఎరి - అగ్నికిని, కాల్ - వాయువునకును, ఆయ్‌నిన్ఱ - అంతరాత్మయై యున్నవాడును, నేమియాన్ - సుదర్శనముగలవాడును, పేర్ - గొప్పనాదైన, వానవర్‌గళ్ - నిత్యసూరులు, పిదర్‌పిర్‌మ్ - స్తోత్రముజేయుచున్న, పెరుమైయోన్ - మహిమగలవాడునైన, తామోదరన్ - దామోదరునియొక్క, తాళ్‌గళ్ - శ్రీపాదములు, తవనెఱిక్కు - భక్తిమార్గమునకు, వీడు - ప్రాప్యముగానుండును.

తా॥ ఉభయవిభూతియుక్తుడై యాశ్రితసులభుడైన శ్రీయఃపతియొక్క శ్రీపాదములే భక్తియోగలభ్యములని. ౧.

పెరుమైయనేవాన తిమైయోర్‌క్కుమ్ *కాణ్ణా
ఒరుమైయనే యాగ నెఞ్‌చినూదార్‌క్కు *ఎన్ఱుమ్
తిరుమెయ్యుళ్ తీయ్‌ఞ్‌ శెయ్‌ద శెమ్‌కణ్ శ్రీధరనార్ *నాళుమ్
ఇరువినైనై కడిన్ద్‌ఎన్నై ఆళ్‌గిన్ఱానే. ౨.

అ॥ వానత్తు - ఊర్ధ్వలోకమందున్న, ఇమైయోర్‌క్కుమ్ - దేవతలకును, పెరుమైయోన్ - గొప్పవాడును, ఆగత్తు - హృదయమందు, అనైత్తూదార్‌క్కు - ఉంచుకొనినవారికి, కాణ్‌ఎన్ఱుక్కు - చూచుటకు, అరుమైయోన్ - దుర్లభుడును, ఎన్ఱుమ్ - సర్వకాలమందును, తిరు - శ్రీదేవి, మెయ్ - తిరుమేనియందు, ఉళ్‌ఐగిన్ఱ - నిత్యవాసముజేయుచున్నవాడును, శెమ్‌కణ్ - ఎఱ్ఱని నేత్రములవాడునైన, మాల్ - సర్వేశ్వరుడు, ఇరువినైనై - (పుణ్యపాపములనెడి) రెండుకర్మములను, కడిన్దు - పోగొట్టి, ఎన్నై - నన్ను, ఆళ్‌గిన్ఱాన్ - పరిపాలించుచున్నాడు.

తా॥ సర్వేశ్వరుడై శ్రీయఃపతియైయున్న గొప్పవాడే తనసౌలభ్యముచే నావిరోధులను పోగొట్టి నన్నిహలోకమందే పరిపాలించుచున్నాడని. ౨.

ఆళ్‌గిన్ఱానాళ్‌ఇయా నాళాల్‌కుత్తైవుడై యమ్ *
వాళ్‌గిన్ఱదిల్లై వీణావిత్తుయర్ కడిన్దోమ్ *

వాళ్ కణ్ణినైయిణ్ కణ్ మడప్పిన్నైదన కేళ్వన్*
తాళ్ కణ్ణుగ్ కొండిట్టు తలై మేల్ పునైన్దేనే. ౩.

అ॥ ఆళియాన్ - చక్రధరుడైన సర్వేశ్వరుడు, ఆళ్‌గిన్రాన్ - (నన్ను) పరిపాలించుచున్నాడు. పిఱవిత్తుయర్ - సంసారదుఃఖమును, కడిన్దోమ్ - పోఁగొట్టితిమి. మిళ్‌గిన్ఱదిల్లై - (ఆదుఃఖము) మఱియు తిరగదు. ఆరాల్ - ఎవరిచేత, కుఱైవుడైయమ్ - కొంతగలవారము? (ఒకకొంతయుగలవారముకాము). వాళ్ - తేజస్సుగల, కణ్ణి - మత్స్యమువలె, ఓణ్ - సుందరమైన, కణ్ - నేత్రముగలది, మడమ్ - ఆత్మగుణములుగలదైన, పిన్నైతన్ - నప్పిన్న పిరాట్టికి, కేళ్వన్ - వల్లభుఁడైన శ్రీయఃపతియొక్క, తాళ్ - శ్రీపాదములను, కణ్ణిగొండు - సేవించి, ఎన్ తలైమేల్ - నాశిరస్సుమీఁద, పునైన్దేన్ - ధరించితిని.

తా॥ నాసంసారమును మఱలకుండ పోఁగొట్టి, నప్పిన్నపిరాట్టికి వల్లభుఁడైన సర్వేశ్వరుని యొక్క శ్రీపాదములను నాశిరోభూషణముగాధరించితినని.

తలై మేల్ పునైన్దేన్ శరణ్ పుగళ్*ఆలిల్
ఇలై మేల్ తుయిన్ట్రా నిమిర్ వణ్ పొరుప్*
మలై మేల్ తాన్ ని న్ఱెన్ మనత్తుళిరున్దాన్ నై *
నిలై పేర్ క్కలాగామై నిచ్చిత్తిరున్దేనే. ౪.

అ॥ శరణ్ పుగళ్ - (వాని) శ్రీపాదములను, తలై మేల్ - (నా) శిరస్సుమీఁది, పునైన్దేన్ - ధరించితిని. ఆలిలైమేల్ - వటదళముమీఁద, తుయిన్ట్రాన్ - నిద్రించువాఁడును, ఇమైయోర్ - నిత్యసూరులు, పణిన్ద - ఆశ్రయించినట్లు, మలై మేల్ - వేంకటాచలముమీఁద, తాన్ - తాను, నిన్ఱ - వేంచేసియుండి, ఎన్ మనత్తుళ్ - నాహృదయమందు, ఇరున్దాన్ నై - నిత్యవాసముచేయుచున్నవాఁడునైన శ్రీయఃపతియొక్క, నిలై - (నాహృదయమందున్న) స్థిర్యమును, పేర్ క్కలాగామై - చలింపకుండనున్నదానిని, నిచ్చిత్తు-నిశ్చయించి, ఇరున్దేన్..కృతకృత్యుఁడనైయుంటిని.

తా॥ సర్వేశ్వరుఁడు ఎవ్వరిచేతను చలింపఁబడనివాఁడై నాహృదయమునందు స్థిరముగానున్నాడని నిశ్చయించి కృతార్థుఁడనైతినని. ౪

నిచ్చిత్తిరున్దేన్ నెన్నిజ్జమ్ కళియామై*
కైచ్చక్కరత్తణాళ్ కళ్వమ్ పెరిదుడైయాన్*
మెచ్చప్పడాద పిఱర్ క్కు మెయ్‌పోలుమ్ పొయ్ వల్లన్*
నచ్చప్పడుమ్ నమక్కు నాగిత్తనైయానే. ౫.

అ॥ ఎన్ నెజ్జమ్ - నామనస్సును, కళియామై - విశ్లేషించని స్వభావమును, నిచ్చిత్తిరున్దేన్ - (సర్వేశ్వరునికి) నిశ్చయించితిని. కైచ్చక్కరమ్ - సుదర్శనము, కై - శ్రీహస్తమందుగల, అణ్ణల్ - స్వామియు, కళ్వమ్ పెరిదుడైయన్ - గొప్పవంచనస్వభావము గలవాఁడును, పిఱర్ క్కు - అన్యాశ్రితులకు, మెచ్చప్పడాన్ - స్తోత్రముచేయఁబడని వాఁడును, మెయ్ పోలుమ్ -

(అభక్తులకు) సత్యముజేయువానివలెనుండి, పొయ్‌వల్లన్ - అసత్యముజేయువాడును, నాగత్తణై యాన్ - ఆదిశేషుని పడక గాగలవాడుసైన సర్వేశ్వరుడు, నమక్కు - మనకు, నచ్చప్పడుమ్ - ఆళవడదగినవాడగును.

తా॥ సర్వేశ్వరుడు హృదయమందు స్థిరముగానుండి హాకుజేయుడలంచిన యుపకారము మతియెవ్వరికిని దెలిసికొన శక్యముకాదని. ౪.

నాగత్తణై యాన్ నాడోరుమ్ నాన్‌తోల్ *
ఆగత్తణై ప్పార్ క్కరుళ్ శెయ్యుమమ్మాన్ *
మాగత్తిళమదియమ్ శేరుమ్‌శడై యాన్ *
పాగత్తువై త్తాన్ పాదమ్ పణిన్దేనే. ౫.

అ॥ నాగమ్ - ఆదిశేషుని, అణైయాన్ - పడక గాగలవాడును, నాళ్‌తోఱుమ్ - ప్రతిదినమును, నాన్‌తోల్ - భక్తిచేత, ఆగత్తు - హృదయమందు, అణైప్పార్క్కు - ఉంచుకొనువారికి, అరుళ్ శెయ్యుమ్ - కృపజేయుచున్న, అమ్మాన్ - స్వామియు, మాగత్తు - గొప్పఆకాశమందున్న, ఇళమదియమ్ - బాలచంద్రుడు, శేరుమ్ - చేరియున్న, శడైయాన్ - జటగలశుద్రుని, పాగత్తు - (తనతిరుమేనుయందు) ఒకభాగమందు, వైత్తాన్‌తన్ - ఉంచుకొనినవాడుసైన సర్వేశ్వరునియొక్క, పాదమ్ - శ్రీపాదములను, పణిన్దేన్ - ఆశ్రయించితిని.

తా॥ ప్రయోజనాన్తరపరులనుగూడ ననన్యప్రయోజనులనుచలె తనతిరుమేనియందుంచుకొని రక్షించువాడును భక్తానుగ్రహ తత్పరుడుసైన శేషశాయిని యాశ్రయించితినని. ౬.

పణినెఞ్జే నాళుమ్ పరమపరమ్బరనై *
పిణియొన్రుమ్ శారా పిఱవినీక్కుత్తాళుమ్ *
మణినిన్ఱ శోది మరుళూరదనెన్నమ్మాన్ *
అణినిన్ఱ శెమ్బొ నడలాళ్వియానే. ౭.

అ॥ మణినిన్ఱశోది - నీలగర్భమువంటి కాన్తిగలవాడును, నరుళూరదన్ - మధురనగరమునందు జన్మించినవాడును, ఎన్నమ్మాన్ - నాస్వామియు, అణినిన్ఱ - అలక్ష్మీరహితముగానున్నట్టి, శెమ్‌పొన్ - పచ్చనిస్వర్ణమువలె స్పృహణీయమైన, అడల్ - యుద్ధోన్ముఖమైన, ఆళ్వియాన్ - సుదర్శనమునుగలవాడుసైన సర్వేశ్వరుడు, పిఱవి - సంసారమును, నీక్కుత్తు - నశింపజేసి, ఆళుమ్ - (నన్ను) పరిపాలించును. పిణియొన్రుమ్ - సంసారదుఃఖమొకటియు, శారా - చేరవు. నెఞ్జే - ఓమనసా! పరమపరమ్బరనై - సర్వోత్కృష్టుడైన సర్వేశ్వరుని, నాళుమ్ - ప్రతిదినమును, పణి - ఆశ్రయింపుమా.

తా॥ ఓమనసా! మనవిరోధులను బోగొట్టి దాస్యపఱచుకొనిన సర్వేశ్వరుని ప్రతిదినము నాశ్రయించి యుజ్జీవింపుమాయని. ౭.

ఆళ్వియానాళి యమరర్క్కుమప్పాల్ *
ఊళ్వియానూళిపడై త్తాన్ నిరై మేయ్‌త్తాన్ *

వాళియన్దోళాల్ వరై యెడుత్తాయ్ పాదఙ్గళ్*
వాళియెన్నెఞ్జే మఱవాదువాళ్ కణ్డాయ్. ౮.

అ॥ ఆళియాన్ - నుదగ్ధనముగలవాడును, ఆళి - గంభీరస్వభావముగల, ఆమరర్ కుఱుమ్ - నిత్యశత్రులకును, అప్పాలాన్ - మేలైనమహిమగలవాడును, ఊళియాన్ - ప్రళయకాలమందుగూడ నుండువాడును, ఊళిపడైత్తాన్ - కాలము మొదలగు సకలపదార్థములనుసృజించువాడును, నిరైమేయ్‌త్తాన్ - గోసమూహములను మేపినవాడును, పాళి - బలముగల, అమ్ - సుందరమైన, తోళాల్ - భుజముచేత, వరై - గోవర్ధనగిరిని, ఎడుత్తాన్ - ఎత్తినవాడుసైనసర్వేశ్వరునియొక్క, పాచిఱ్ఱిళ్ - తిరువడికమ్మలను, ఎన్ నెఞ్జే - ఓనామనసా! మఱవాదు - మఱువకుండ, వాళ్ కణ్డాయ్ - నిత్యానుభవముజేయుము. వాళ్ - ఈయనుభవము నిత్యముగానుండుగాక.

తా॥ ఓమనసా! సకలచేతనాచేతనములను సృజించి వానియాపత్తులనుబోఁగొట్టి రక్షించువాఁడైన సర్వేశ్వరుని శ్రీపాదములను మఱువకుండ నాశ్రయించి యుజ్జీవింపుమాయని. ౮.

కణ్డేన్ కమలమలర్ ప్పాదమ్ కాణ్బార్ వినైగళ్*
విణ్డోయెఱ్ఱిన్ఱ నిన్ఱియాయినవెల్లామ్*
తొణ్డైశెయ్ దెన్ఱుమ్ తొఴుదువళియొఴుగ*
పణ్డైపరమన్ పణిత్త పణివగైయే. ౯.

అ॥ తొణ్డైశెయ్‌దు - (తనయిష్టమైన) భక్తిజేసి, ఎన్ఱుమ్ - ఎల్లప్పుడును, తొఴుదు - ఆశ్రయించి, వళియొఴుగ - అడేమార్గమునానడుచునట్లు, పణ్డై - ముందుగానే, పరమన్ - సర్వేశ్వరుడు, పణిత్త - పాదించిన, పణివగైయే - చరమశ్లోకార్థప్రకారముగా, కమలమలర్ - తామరసపుష్పమువంటి, పాదమ్ - తిరువడికమ్మలను, కణ్డేన్ - సేవించితిని. కాణ్బార్ - చూచినప్పుడే, వినైయాయినవెల్లామ్ - సకలదుఃఖములును, విణ్డోయెఱ్ఱిన్ఱ - విడిచిపోయినవి.

తా॥ తనయందు భక్తిచేసి తననాశ్రయించి యుజ్జీవించునట్లు ముందు తానేకృపజేసిన చరమశ్లోకార్థప్రకారముగా వానియనుగ్రహముచేత వానిశ్రీపాదములనుసేవించి సకలపాపములను బోఁగొట్టుకొంటివని. ౯.

వగైయాల్ మనమొన్ఱి మాధవనై నాళుమ్
పుగైయాల్ విళక్కాల్ పుదుమలరాల్ నీరాల్*
తిగైదోఱుమమరర్ గళ్ శెన్ఱి ఱైఞ్జినిన్ఱ*
తగైయాల్ శరణమ్ తమర్ గట్కార్ పఱ్ఱే. ౧౦

అ॥ వగైయాల్ - శాస్త్రోక్తప్రకారముగా, మనమ్ - మనస్సును, ఒన్ఱి - ఏకాగ్రముగాజేసి, మాధవనై - శ్రీయఃపతియైనతనను, నాళుమ్ - ప్రతిదినమును, పుదు - నవీనమైన, పుగైయాల్ - ధూపముచేతను, విళక్కాల్ - దీపముచేతను, మలరాల్ - పుష్పముచేతను, నీరాల్ - తీర్థముచేతను, తిగైతోఱుమ్ - ప్రతిదిక్కులయందును, అమరర్ గళ్ - దేవతలు, శెన్ఱు - సమీపింపఁగా ఇఱైఞ్జి - ఆశ్రయించునట్లు, నిన్ఱ - వేంచేసియున్న, తగైయాల్ - స్వభావముగలశ్రీయఃపతియొక్క, శరణమ్ - శ్రీపాదము, తమర్ గట్కు - భక్తులకు, ఓర్ - అద్వితీయమైన, పఱ్ఱు - ప్రాప్యము.

తా॥ ప్రయోజనాన్తరపరులకును స్వాధీనాన్తరపరులకును ప్రపన్నులకును శ్రీయఃపతియే పరమప్రాప్యమని. ౧౦,

పర్‌ణ్‌ణెన్రుపర్‌ణి పరమపరమ్బరనై *
మర్‌ణ్‌ణిన్రోళ్ మాలై వళ్ళదివళనాడన్ *
శొర్‌ణ్‌ణొడై యన్దాది మూరాయిరత్తుళిప్పత్తుమ్ *
కర్‌ణ్‌ణార్ కోర్‌ప్పర్‌ణ్‌ణాగుమ్ కణ్ణక్‌కళ్‌లిణైయే. ౧౧.

ఆ॥ పరమపరమ్బరనై - పరాత్పరుడును, మల్ - మల్లయుద్ధమందు, తిణ్ - బలిష్ఠమైన, తోళ్ - భుజములుగలవాడునైన, మాలై - సర్వేశ్వరుని, పర్‌ణ్‌ణెన్రు - ప్రాప్యమని, పర్‌ణ్‌ణి - ఆశ్రయించి, వళ్ళదివళనాడన్ - వళ్ళదినాడనెడిదేశమునకు స్వామియైననమ్మాళ్వార్లు, శొల్ - సాదించిన, తొడై - శబ్దసందర్భరూపమై, ఆన్దాది - ఆన్తాదియైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశుర ములలోనఁజేరిన, ఇప్పత్తుమ్ - ఈపదిపాశురములను, కర్‌ణ్‌ణార్‌క్కు - అభ్యసించినవారికి, కణ్ణక్‌కళ్‌లిణై - శ్రీకృష్ణునియొక్క శ్రీపాదములు, ఓర్‌ప్పర్‌ణ్‌ణాగుమ్ - అద్వితీయమైన ప్రాప్యముగా నుండును.

తా॥ సర్వేశ్వరుని ప్రాప్యప్రాపకములుగా నాశ్రయించిన నమ్మాళ్వార్లుప్రసాదించిన ఈ పదిపాశురముల నభ్యసించువారికి శ్రీకృష్ణునియొక్క తిరువడిగళే అత్యన్తసులభముగానుండును.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

జీయర్ తిరువడిగళే శరణమ్

---

౪ - వ, తిరువాయ్‌మొళి.

అవతారిక:— ఈతిరువాయ్‌మొళిలో, భక్తులకుజేయదగిన కృత్యమునుపదేశించుచున్నారు.

కణ్ణక్‌కళ్‌లిణై *ణణ్ణుమ్‌మనముడై యీర్ *
ఎణ్ణుమ్‌తిరునామమ్ *తిణ్ణమ్‌నారణమే. ౧.

అ॥ కణ్ణన్ - శ్రీకృష్ణునియొక్క, కళ్‌లిణై - శ్రీపాదద్వన్ద్వమును, ణణ్ణుమ్ - పొందదగిన, మనముడైయీర్ - మనస్సుగల భక్తులారా! ఎణ్ణుమ్ -(మీరు) అనుసంధింపదగిన, తిరునామమ్- తిరునామము, నారణమే - నారాయణ అనెడియిదియే. తిణ్ణమ్ - నిశ్చయము.

తా॥ భగవద్భక్తులనుసంధింపదగిన తిరునామము తిరువష్టాక్షరమేయని. ౧.

నారణనెమ్మాల్ *పారణర్‌క్కాళ్ *
వారణమ్‌తొలైత్త *కారణన్ తానే. ౨.

అ॥ ఎమ్మాన్ - నాస్వామియు, పారణర్‌క్కాళ్ - భూదేవికి వల్లభుడును, వారణమ్ - కువలయాపీడమును, తొలైత్త - చంపినవాడును, కారణన్ తానే - జగత్కారణుడుసైనవాడు, నారణన్ - శ్రీమన్నారాయణుడే.

తా॥ శ్రీమన్నారాయణుఁడే ఉభయవిభూతి యుక్తుడు, విరోధులను బోఁగొట్టువాఁడు సకలజగత్కారణుఁడని. ౨.

తానేయులగెల్లామ్*తానేపడైత్తిడన్దు*
తానేయుణ్ణుమిఱ్ఱన్దు*తానేయాళ్వానే. ౩.

ఆ॥ తానే - తానే, పడైత్తు - (లోకములను) సృజించి, ఇడన్దు - విడతీసి, తానే-తానే, ఉణ్ణు - మ్రింగి, ఉమిఱ్ఱన్దు - క్రక్కి, తానే - తానే, ఆళ్వాన్ - పరిపాలించువాఁడు, తానే - తానే, ఉలగెల్లామ్ - లోకములను శరీరియై నిర్వహించుచున్న శ్రీమన్నారాయణుఁడు.

తా॥ లోకమున కేవిధమైన యాపత్తును రాకుండరక్షించి నిర్వహించువాఁడును శ్రీమన్నారాయణుఁడేయని. ౩.

ఆళ్వానాఴ్ఱినీర్*కోళ్వాయరవణైయాఁ*
తాళ్వాయ్‌మలరిట్టు*నాళ్వాయ్‌నాడీరే. ౪.

ఆ॥ ఆఴ్ఱినీర్ - మహాసముద్రజలమందు, కోళ్ - బలమునున్న, వాయ్-(స్తోత్రముచేయ దగిన) ముఖములనున్నగల, అరవు అణైయాన్ - ఆదిశేషునిమీద బవ్వళించినవాఁడై, ఆళ్వాన్ - (జగత్తును) పరిపాలించువానియొక్క, తాళ్ వాయ్ - తిరువడికళ్ళయందు, మలర్ - పుష్పములను, ఇట్టు - సమర్పించి, నాళ్ వాయ్ - ప్రతిదినమును, నాడీర్ - ఆశ్రయించుడి.

తా॥ ప్రళయార్ణవమందు శేషశాయియై పవ్వళించియుండి లోకములను రక్షించిన శ్రీమన్నారాయణునియొక్క శ్రీపాదములను పుష్పాదులచే పూజించి యాశ్రయించుడియని. ౪.

నాడీర్‌నాడోఱుమ్*వాడామలర్‌కొణ్డు*
పాడీరవర్‌నామమ్*పేడీపెఱలామే. ౫.

ఆ॥ నాడోఱుమ్ - ప్రతిదినమును, వాడామలర్‌కొణ్డు - వాడని పుష్పమును సంపాదించుకొని, నాడీర్ - (వానిని) ఆశ్రయించుడి. అవర్ - ఆ శ్రీమన్నారాయణునియొక్క, నామమ్- తిరునామములను, పాడీర్ - గానముచేయుఁడు. వీడు-మోక్షమును, పెఱలామ్ - పొందవచ్చును.

తా॥ వాని తిరునామముల ననుసంధించుచు పుష్పాదులచే వాని శ్రీపాదముల నర్చించి యాశ్రయించినయెడల మోక్షమును బొందవచ్చునని. ౫.

మేయార్‌వేఙ్గడమ్*కాయామలర్‌వణ్ణర్*
పేయార్‌ములై యుణ్డ*వాయార్‌మాదవనే. ౬.

ఆ॥ కాయామలర్ - రెల్లుపుష్పమువంటి, వణ్ణర్ - కాన్తిగలవాఁడును, పేయార్ - పూతనయొక్క, ములై - స్తన్యమును, ఉణ్డ - ఆరగించిన, వాయార్ - నోఱుగలవాఁడుసైన, మాదవన్ - శ్రీయఃపతి, వేఙ్గడమ్ - తిరుమలయందు, మేయాన్ - నిత్యవాసముచేయుచున్నాఁడు.

తా॥ శ్యామవిగ్రహుఁడైన శ్రీయఃపతి మనమాశ్రయించున ట్లాశ్రితులభుఁడై వేంకటాద్రియందు వేంచేసియున్నాఁడని. ౬.

మాదవనై*ఓదవల్లీశేల్
తీదొన్దుమడైయుం*ఏదమిలారావే. ౭.

అ॥ మాదవన్ - (ఆనారాయణుండు) శ్రీదేవికి వల్లభుండు, ఎన్దైన్దు - అని నిరన్తరము గా, ఓదవల్లీశేల్ - అనుసంధింపగ స్థలైతిరిని, తీదొన్దుమ్ - ప్రాపంచిక పాపమొకటియును, అడైయా - చేరదు. (నశించును) ఏదమ్ - ఉత్తగవ పము, శారా - స్పృశించదు.

తా॥ ఓభక్తులారా! మీరుద్వయానుసంధానము జేసినచో మీరు పూర్వోత్తరపాపము లన్నియు నశించునని. ౭.

శారావేదఙ్గళ్*సీరార్ముగిల్వణ్ణర్*
పేరారోదువార్* ఆరామరరే. ౮.

అ॥ వేదఙ్గళ్ - వాపములు, శారా - చేరవు. సీరార్ - జలముచేబూర్ణమైన, ముగిల్ - మేఘమువంటి, వణ్ణర్ - కాన్తిగల శ్రీయఃపతియొక్క, పేర్ - తిరునామములను, ఓదువార్ ఆర్ - అనుసంధించువారెవరో వారి ఆరార్ - వారి దేహమ్మెత్తి యేవృత్తము గా గారించినప్పటికిన్ని, అమరర్ - నిత్యసూరులగుదురు.

తా॥ ఈమన్త్రార్థము ననుసంధించువారి దేహావసానమందు స్ఫుటీకృతమగు ఏకృత్యములు వాచరించినను ఈమన్త్ర ప్రభావముచే నిత్యసూరులగుదురని. ౮.

అమరర్ క్కరియానై*తమర్ గట్కెళియానై*
అమరత్తొళువార్ గట్కు*ఆమరావినైగళే. ౯.

అ॥ అమరర్ క్కు - బ్రహ్మాదులకు, అరియానై - పొందుటకశక్యుడును, తమర్ గట్కు - భక్తులకు, ఎళియానై - సులభుడునైనవానిని, ఆమర - అనన్యప్రయోజనులై యమరియుండి, తొళువార్ గట్కు - ఆశ్రయించువారికి, వినైగళ్ - ప్రతిబంధకములు, అణుగా - స్పృశించవు.

తా॥ ప్రయోజనాన్తరపరులకు దుర్లభుండైన శ్రీయఃపతిని యనన్యప్రయోజనులు సులభముగా నాశ్రయింపవచ్చునని. ౯.

వినైవల్లిరుళ్*మునైగిళ్వెరువుం*
తునైనన్మలర్*నినైమిన్ నెడియానే. ౧౦.

అ॥ వినై - కర్మములు, ఎల్ఇగళ్ - క్రూరమైన యజ్ఞాదులు, ఎన్నుమ్ - అని చెప్పబడు చున్న యివిమొదలైన నానానాదులయొక్క, మునైగళ్ - ఉపాహములు, వెరువిప్పుమ్ - భయపడి నశించును. తునై - జలమందున్న, నన్మలర్ - మంచిపుష్పములను, ఇట్టు - సమర్పించి, నెడియాన్ - గోప్పఉపకారశీలుండైన శ్రీయఃపతిని, నినైమిన్ - ధ్యానించుడి.

తా॥ కైజ్కర్య ప్రతిబంధకములైన యజ్ఞాదులన్ని యు నశించుటకై మంచిపుష్పాదులచే వానిచే యర్చించి యాశ్రయించుడియని. ౧౦.

నెడియానరుళ్*శూడుమ్*పడియాశైడపోగ*
నొడియాయిరత్తిప్పత్తు*అడియార్క్కుగళ్ సెయ్యే. ౧౧.

అ॥ నెడియాన్ - సర్వేశ్వరునియొక్క, అరుళ్ - కృపను, కూడుమ్ - ధరించడమును, పడియాన్ - స్వభావముగాగల, కడలోపక్ - సముద్రమువర్ణమొక్క, నొడి - శీఘ్రముగా, ఆయిరత్తు - వెయ్యిపాశురములలో, ఇప్పత్తు - ఈపదిపాశురములు, అడియార్‌కు - భక్తులకు, అరుళ్ - అనుగ్రహమునెడి, పేఱు - ఫలప్రాప్తిని (కలుగజేయును)

తా॥ ఈపదిపాశురముల ననుసంధించువారు సముద్రవర్ణమువలె భగవత్కృపా పాత్రులగుదురురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్

౬ - వ, తిరువాయ్‌మొళి.

అవతారిక:— ఈతిరువాయ్‌మొళిలో, తమనియమనప్రకారము సర్వేశ్వరుడు తమను పరమపదమునకు దీసికొనిపోవుటకు త్వరపడుచున్నాడనియు, తాముపొందినఫలముయొక్క గౌరవమునున్ను తమమనస్సుతో సాదించుచున్నారు.

అరుళ్ పెఱువారడియార్‌ద మ్మడియనేఱ్కు* ఆళియాన్
అరుళ్ తరువాన్మెగిన్నా నడునమదుపిదివగై యే*
ఇరుళ్ తరుమాఞాలత్తు ళినిప్పిఱియా వేణ్ణిల్ *
మరుళ్ తీర్నీమడనెఞ్చే వాట్టాఱ్ ఱానడివణ్ణే. ౧.

అ॥ అరుళ్ - (భగవత్) కృపను, పెఱువార్ - పొందరగిన, అడియార్‌తమ్ - భాగవతులకు, అడియనేఱ్కు - దాసుండనైనవానికి, ఆళి యాన్ - చక్రిగుఱుడు, అరుళ్ తరువాన్ - కృపజేయుటకై, అమైగిన్నాన్ - ఈద్యోగిచుచున్నాడు. అదు - అదియు, నమదుపిదివగై యే - మననియమనప్రకారమేచేయుచున్నాడు. ఇరుళ్ తరుమ్ - అజ్ఞానమునుగగజేయుచున్న, మా - గొప్ప, ఞాలత్తిల్ - భూలోకమందు, ఇని - ఇకమీదట, పిఱవి - జన్మమును, యాన్ - నేను, వేణ్ణిల్ - ఆశింపను. మడమ్ - చిట్టుడిలగల, నెఞ్చే - ఓమనసా! మరుళ్ - (తిరువాఱ్ విళనువిడిచి పరమపదమునకువెళ్ళనిదోడి) అజ్ఞానమును, కళై - విడువుము. నీ - నీవు, వాట్టాఱ్ ఱానీళ్ - తిరువాట్టాఱులోవేంచేసియున్న వానియొక్క, అడి - శ్రీపాదములను, పణిందు - ఆశ్రయింపుము.

తా॥ ఓమనసా! సర్వేశ్వరుడు నామనోరథప్రకారము గానే నన్ను స్వీకరింప సిద్ధమయి వాడు. ఇక నీయొక్క పట్టుదలవిడిచి ఈసంసారమందుతిరిగి జన్మించకుండ తిరువాట్టాఱులో వేంచేసియున్న వాని తిరువడికలు నాశ్రయింపుమని.

వాట్టాఱ్ ఱానడివణ్ణిల్ మాఞాలప్పిఱప్పుప్పా *
కేట్టాయేమడనెఞ్చే కేశవనెమ్బెరుమాన్ *
పాట్టాయపలపాడి ప్పఱవినై గళ్‌పఱ్ ఱుత్తు *
నాట్టారోడియల్వాళ్‌వీన్దు నారణనై నణ్ణినేమే. ౨.

అ॥ మాఞాలమ్ - గొప్పభూమియందు, పిఱప్పు - జన్మమును, అఱుప్పాఱ్ - పోఁగొట్టుటకై, వాట్టాన్ ఱాన్ - తిరువాట్టాఱులోవేంచేసియున్న వానియొక్క, ఆడి - శ్రీపాదమును, వణఙ్గి - ఆశ్రయించి, కేశవన్ - కేశవుఁడనెడి, ఎమ్పెరుమానై - నాస్వామిని, పలపాట్టాయ - అసేకపాశురరూపములైన తిరువాయ్‌మొళ్ళులచే, పాడి - స్తోత్రముజేసి, పఱ్ఱినైగళ్ - ఆవాదికర్మములను, పఱ్ఱు ఱుత్తు - సంహరించుటకొఱకు, నాట్టాళ్వాన్ - లోకకులపతి, ఇయల్వు - సహవాసమును, ఒఴిన్ద - విడిచి, నారణనై - శ్రీమన్నారాయణుని, నణ్ణినమ్ - పొందితిమి. మడమ్ - విధేయమైన, నెఞ్జే - ఓమనసా! కేట్టాయే - ఈమాటలను వింటివా.

తా॥ ఓమనసా! తనయనుభవమునకు విరోధియైన మనసంసారమునున్న ప్రాచీనపాపములనున్న పాపరులసహవాసమునున్న బోఁగొట్టి తనను స్తోత్రముజేసి యాశ్రయించునట్లు వాఁడు మనయందుఁజేసిన ఉపకారమును దలిపికొనుమూయుని. ౨.

నణ్ణినమ్‌నారాయణనై నామఞ్జళ్ పలశొల్లి*
మణ్ణులగిల్ వళమ్మిక్క వాట్టాన్ ఱాన్ వన్దిన్ఱు*
విణ్ణులగమ్‌తరువానాయ్ విరైగిన్ఱాన్ విదివగై శేయ్*
ఎణ్ణినవాఱాగా నిక్కురుమఞ్జళ్ నెఞ్జే. ౩.

అ॥ ఎన్ నెఞ్జే - ఓనామనసా! పలనామఞ్జళ్ - అసేకతిరునామములను, శొల్లి - చెప్పి, నారాయణనై - శ్రీమన్నారాయణుని, నణ్ణినమ్ - పొందితిమి. మణ్ణులగిల్ - భూలోకమందు, వళమ్మిక్క - గొప్పసంపత్తుగల, వాట్టాన్ ఱాన్ - తిరువాట్టాఱులోవేంచేసియున్న వాఁడు, వన్దు - వచ్చి, ఇన్ఱు - ఇప్పుడు, విణ్ణులగమ్ - పరమపదమును, విరైగిన్ఱాన్ - త్వరపడుచున్నాడు. ఇక్కురుమఞ్జళ్ - ఈకార్యములు, ఎణ్ణినవాఱాగా - తలంచినట్లుమాత్రమేకాదు.

తా॥ ఓమనసా! ఒక కార్యముకొఱకై యొకనిని యాశ్రయించినయెడల కార్యమయ్యేవఱకు వానిని యాశ్రయించవలసియుండును. అట్లుకాకుండ మనము సర్వేశ్వరుని యొకప్పుడాశ్రయించినప్పుడే వాఁడుమనకు పరమపదము నిచ్చుటకు సిద్ధమైయున్నాడని. ౩.

ఎన్నెఞ్జత్తుళ్ళిరు నిన్ఱిరున్దమిర్ నూలిడై మొయ్న్దు*
వన్నెఞ్జత్తిరణియనై మార్విడన్ద వాట్టాఱ్ ఱాన్*
మన్నెఞ్జప్పార్ దత్తు వ్వాణ్ణవర్ క్కాప్పుడై తోట్టాన్*
నన్నెఞ్జేనమ్బెరుమాన్ వమక్కురుళ్ తాన్ శెయ్వానే. ౪.

అ॥ నన్నెఞ్జే - ఓమంచిమనసా! వన్నెఞ్జత్తు - క్రూరహృదయుఁడైన, ఇరణియనై - హిరణ్యానురునియొక్క, మార్వు - వక్షస్థలమును, ఇడన్ద - చీల్చినవాఁడును, వాట్టాఱ్ ఱాన్ - తిరువాట్టాఱందు వేంచేసియున్న వాఁడును, మన్ - రాజులు, అఞ్జ - భయపడునట్లు, పారదత్తు - భారతయుదమందు, పాణ్డవర్ క్కా - పంచపాండవులకొఱకై, పుడై - ఆయుదమును, తోట్టాన్ - ఎత్తినవాఁడును, నమ్బెరుమాన్ - మనస్వామియుయైన సర్వేశ్వరుఁడు, ఎన్ నెఞ్జత్తు -

వాఙ్మనమయమైందు, ఊళిగళ్‌తొఱు - లోపలనుండి, ఇన్ఱు - ఈలోకమందు, ఇఱు - శ్లాఘ్యమై, తిమిర్ - ప్రాపిడరూపమై, నూల్ - శాస్త్రమైన, ఇవై - ఈతిరువాయ్‌మొళిని, మొళిన్ఱు - ప్రవర్తింపజేసి, నమక్కు - మనకొఱకు, అరుళ్ - కృపను, తాన్ శెయ్‌వానే - తానే చేయుచున్నాడు.

తా॥ ఆశ్రితులకొఱకై హిరణ్యాసురునిజంపియు, భారతియుద్ధమం దాయుధమెత్తనని చేసిన ప్రతిజ్ఞనుకూడవదలి సారథ్యమొత్తియు, నాహృదయమందుండి తిరువాయ్‌మొళిని ప్రవర్తింపజేసియు స్వస్థలమును రక్షించువాడు నాకొఱకు సకలాభీష్టములను బూర్తిజేయుననని. ౪.

వానేఱువణ్‌పొన్ వాట్టార్ తిరువడియే*
నానేఱుపెఱుగిన్ఱేన్ నమక్కెన్ఱుమ్ నన్‌మైయుమే*
తేనేఱుమిళర్ తిరుమాలిరుంశోలై మలైయే*
ఊనేఱుమ్ వాళ్‌వినై తీర్‌క్కుమ్ మందిరమిదువే. ౫.

అ॥ వాన్ ఏఱు - పరమపదమునుపొందుటకై, వళి - అర్చిరాదిమార్గమును, శొన్న - ఇచ్చిన, వాట్టార్ తిరువడి - తిరువాట్టాఱులందుచేసిన మిన్నువాడు (సాదించినవాడు), పణివదాయ్ - (చరమశ్లోకార్థమైన) శ్రీమూర్తిసకారము, నాన్ - నేను, ఏఱు పెఱుగిన్ఱేన్ - పొందదగినవాడనైతిని. నెఞ్చే - ఓమనసా! నిరైగిలై - నిరక్షరమును, నమ - పరిహసింపుము. తేన్ - తేనె, ఏఱు - ప్రవహించుచున్న, మలర్ - పుష్పములుగల, తుళాయ్ - తిరుత్తులాయి, తిమిర్ - ప్రకాశించుచున్న, పొడి - పరిమళముగల వక్షస్థలమునందు, శెఱుమ్ - నుండెడిదానా, పడై - గరుత్మంతుని, తాన్ - తాను, ఏతిత్తిరివాన్ - ఎక్కి సంచరించువాడునైన శ్రీయఃపతియొక్క, తాళిణై - శ్రీపాదద్వన్వము, ఎన్ తలైమేల్ - నాశిరస్సునుమోదశేయున్నది.

తా॥ ఓమనసా! సర్వేశ్వరుడు పరమపదమునకు మార్గమై యేఱ్పరచిన అర్చిరాదిమార్గముగా పరమపదమును బొందసిద్ధమైతిని. వాడతను నన్ను విముఖీకరించి నాశిరస్సునుమోద తన శ్రీపాదములనుంచెను. ఇంకనేనుకాముకుడను నీవుజయించితివని. ౫.

తలైమేలతాళిణైగళ్ తామరైక్కణ్ణన్మాక్*
నిలైపేరాన్నిఱ్ఱెప్పొళుదుమెమ్బెరుమాక్*
మలైమాడత్తిరవణైమేల్ వాట్టార్ క్కుమదమ్మిక్క*
కొలైయానైమరుప్పొశిత్తాక్ కురైకழల్‌గళ్ కుఱుగినమే. ౬.

అ॥ తాళిణైగళ్ - (వానియొక్క) శ్రీపాదద్వన్వములు, తలైమేల (నా) శిరస్సునుమోదనున్నవి. తామరైక్కణ్ - పద్మనేత్రుడైన, ఎన్నమ్మాన్ - నాస్వామి, ఎన్ నెఞ్చత్తు - నాహృదయమందుండి, ఎప్పొళుదుమ్ - ఎప్పుడుడును, నిలైపేరాన్ - చలించడు. మలై - పర్వతమువంటి, మాడమ్ - మేడలుగల, వాట్టాఱు - తిరువాట్టాఱందు, అరవణైమేలాన్ - ఆదిశేషునిమోదట బవ్వళించినవాడును, కుదమ్మిక్క - గొప్పముదముగల, కొలై - చంపుటకువచ్చిన, యానై - కువలయాపీడమునొక్క, మరుప్పు - దంతములను, ఒశిత్తాన్ - విఱిచినవాడునైన, ఎమ్బెరుమాన్ - స్వామియొక్క, కురై - కీర్తించుచున్న, కழల్‌గళ్ - శ్రీపాదములను, కుఱుగినమ్ - సమీపించితిమి.

తా॥ తిరువాట్టాఱులో వేంచేసియుండి నన్ను సర్వప్రకారముచేత విడువకుండ స్వీకరించుచున్న సర్వేశ్వరునియొక్క శ్రీపాదములను బొందితినని. ౬.

కుఱైకుళల్‌గళ్‌కుఱుగినమ్ నఱుంకొన్నిన్ఱకుడిగొండాన్ *
తిఱైకుళుఙ్గుకడల్‌పుడై శూழ్ తెన్నాట్టుం పిఱవియుమన్ని *
వఱైకుళుఙ్గుమణిమాడ వాట్టాఱ్ఱు ప్పూమలరడిమేల్ *
పిఱైకుళుఙ్గునఱుంతణ్ణళవమ్ మెయ్‌న్నిన్ఱకమழుమే. ౭.

ఆ॥ ఱుఱై - (ఆభరణములచే) శబ్దించుచున్న, కుழల్‌గళ్ - ఱులుపడికళ్ళను, కుఱుగినమ్ - సమీపించితిమి. నఱుంకొన్దన్ - మన (శ్రీకృష్ణుడు, కుడికొణ్డాన్ - (మామనస్సును) వాసస్థాన ముగా స్వీకరించెను. తిఱై - అలలయొక్క, కుழుఙ్గు - సమూహముగల, కడల్ - సముద్రము చే, పుడై - ప్రక్కలయందు, శూழ్ - చుట్టబడినదియు, తెన్ నాడు - దక్షిణదేశమునకు, తిలద మున్న - తిలకమువలెనున్నదియు, వఱై - పర్వతములయొక్క, కుழుఙ్గు - సమూహముపలెనున్న, మణిమాడమ్ - రత్నములుమైన గృహములుగలదియు నైన, వాట్టాఱ్ఱు ప్పూ - తిరువాట్టాఱులో వేంచేసియున్న వానియొక్క, మలర్ - పుష్పమువంటి, అడిమేల్ - శ్రీపాదములమీద సమర్పింప బడిన, పిఱైకుళుఙ్గు - మిక్కిలి పరిమళించుచున్న, నఱుం తుళవమ్ - మంచితిరుత్తులాయి, మెయ్ నిన్ఱ - నాశరీరముపండి, కమழుమే - పరిమళించుచున్నది.

తా॥ అతిసుందరమైన తిరువాట్టాఱులో వేంచేసియున్న సర్వేశ్వరుడు నామనస్సులో వేంచేసియున్నాడు దానికి నిదర్శనము, వానితిరువడికమ్ములమీదనున్న తిరుత్తులాయి నాశరీర మంతా పరిమళించుచున్నది. ౭.

మెయ్‌న్నిన్ఱకమழుమ్ తుళవ పిఱై యేఱుతిరుముడియాన్ *
కైన్నిన్ఱశెక్కరత్తాన్ కరుదుమిడమ్ పొరుదుపునల్ *
ఎన్నిన్ఱవరై పోలుమ్ తిరువురువవాట్టాఱ్ఱుక్కు *
ఎన్నన్ఱిన్ఱు శెయ్‌దేనా వెన్నెఞ్చిల్ తిగழ్‌వదువే. ౮.

ఆ॥ మెయ్‌నిన్ఱ - దివ్యవిగ్రహమంతటనుండి, కమழుమ్ - పరిమళించుచున్న, తుళవమ్ - తిరుత్తులాయియొక్క, పిఱై - పరిమళము, ఏఱు - వ్యాపించియున్న, తిరుముడియాన్ - కిరీటము గలవాడును, కరుదుమిడమ్ - సబ్కల్పించిన చోటికివెళ్ళి, పొరుదు - యుద్ధముజేసి, కైనిన్ఱ - (తిరిగివచ్చి) శ్రీహస్తమంటున్న, శెక్కరత్తాన్ - సుదర్శనముగలవాడును, పునల్ - (సముద్ర) జలముపలెనున్న, మై - కాటుకపలెనున్న, నిన్ఱవరై పోలుమ్ - నిలిచియున్న పర్వతముపలెనున్న, తిరువురువన - తిరుమేనుగలవాడునై, వాట్టాఱ్ఱుక్కు - తిరువాట్టాఱందు బవ్వళించినవానికి, ఎన్నన్ఱిన్ఱు - ఏయుపకారము, శెయ్‌దేనా - చేసినానని, ఎన్నెఞ్చిల్ - నామనస్సునందు, తిగழ్‌వదు - ఉజ్జ్వలుడై వేంచేసియుండుట?

తా॥తిరువాట్టాఱులో విలక్షణుడై వేంచేసియున్న మిక్కిలినులభుడైన సర్వేశ్వరునికి నే నే మియనుపకారముచేయగలిగితినప్పటికిన్ని నాహృదయమందత్యుజ్జ్వలుడై వేంచేసియున్నాడని.

తిగழ్‌న్ఱ తిరుమార్‌బిల్ తిరుమఙ్గైతనోడుమ్ *
తిగழ్‌న్ఱ తిరుమాలార్ శేర్‌విడమ్‌తణ్ వాట్టాఱు *

పుగ్‌ నిన్ర పుళ్ళూర్‌ది ప్పోరరక్కన్‌ నిలడ్రెదుత్తార్‌*
ఇగళ్‌ నిన్ర తెయ్యెన్నెజ్ఞ తెప్పొళి దుమ్‌పిరియానే. ౯.

అ॥ తిగళ్‌ నిన్ర - ప్రకాశించుచున్న, తిరుమార్బిల్‌ - వక్షస్థలమందు (వేంచేసియున్న), తిరుమన్దైతన్నోడుమ్‌ - పెరియపిరట్టిగోగూడ, తిగళ్‌ నిన్ర - ప్రకాశించుచున్న, తిరుమూలార్‌ - శ్రీయఃపతి, కోర్‌విడమ్‌ - నిత్యవాసముచేయుచున్న స్థానము, తన్‌ - చల్లనైన, వాట్టాఱు - తిరువాట్టాఱనెడి దివ్యదేశము, పుగళ్‌ నిన్ర - గొప్పకీర్తిగల, పుళ్‌ - గరుత్మంతుడు, ఊర్‌ది - (వానికి) వాహనము, పోర్‌ - యుద్ధమునకుచ్చిన, అరక్కర్‌ - రాక్షసులయొక్క, కులమ్‌ - వంశమును, కెడుత్తాన్‌ - నశింపచేసిన శ్రీయఃపతి, ఎన్‌ నెఞ్ఞుళ్‌ - నామనస్సునందు, ఇగళ్‌విన్ఱి - అనాదరములేక, ఎప్పొళుదుమ్‌ - ఎల్లప్పుడును, పిరియాన్‌ - ఎడబాయకనున్నాడు.

తా॥ శ్రీయఃపతియై, గరుడవాహనుడై, అనుగసంహారకుడై, ఇట్టిగొప్పవాడైన సర్వేశ్వరుడు నామనస్సునందెల్లప్పుడును మిక్కిలి వ్యామోహముగలవాడై వాసముచేయుచున్నాడవి

పిరియాదా రెచ్చియెన్ఱు పిఱప్పుఱుత్తాళరిక్కొణ్డార్‌*
అరియాగియిరణియనై యూగజ్కిణ్డానన్ఱి*
పెరియార్‌ క్కాట్చ్చిక్కాల్‌ పెఱ్ఱాదప్పణ్‌ పెరుమానాయ్‌*
వరివాళ్వాయరవణై మేల్‌ వాట్టాఱ్ఱు క్కాట్టినానే. ౧౦.

అ॥ పిరియాను - ఎడబాయక, ఆళ్‌శెయ్‌ - కైంకర్యముచేయుము, ఎన్ఱు - అనిచెప్పి, పిఱప్పు - జన్మమును, అఱుత్తు - చేపించి, ఆఱు-మిక్కిలి, ఆళ్‌కొణ్డాన్‌ - దాస్యపఱుచుకొనెను అన్ఱి - అప్పుడు, అరియాగి - నరసింహమై, ఇరణియనై - హిరణ్యానురునియొక్క, ఆగమ్‌ - శరీరమును, కీణ్డాన్‌ - చీల్చినవాడును, వరి - గీతలనున్న, వాళ్‌ - కాన్తినిన్న, వాయ్‌ - (అనేక) ముఖములనున్నగల, అరవణైమేల్‌ - తిరువనన్దాళ్వానెడి శయ్యమీద, వాట్టాఱ్ఱు క్కాన్‌ - తిరువాట్టాఱులో బవ్వళించియుండువాడుసైన సర్వేశ్వరుడు, పెరియార్‌క్కు - గొప్పవారికి, ఆట్పట్టక్కాల్‌ - దాసుడైనయెడల, పెఱ్ఱాద - పొందదగని, పణ్‌ - పురుషార్థమును, పెరుమాయు - పొందెడివిధమును, కాట్టినాన్‌ - చూపించెను.

తా॥ మహాపురుషులనుబొందినయెడల ఆశ్రితుల గుణాగుణములనుజూడక ఎంతగొప్పపురుషార్థమునుగూడ వారిచ్చెదరనియెడి ఈ ఱ్థమును తిరువాట్టాఱులో వేంచేసియున్న సర్వేశ్వరుడు నావిషయమై ప్రకాశింపజేసెనని. ౧౦.

తాక్కాట్టి త్తన్‌కనై కళల్‌గళ్‌ కిడుసరగమ్పుగలొళిత్తు*
వాట్టాఱ్ఱై మెరుమానై వళప్పుక్కురుగూర్‌ చ్చడగోపన్‌*
పాట్టాయ్‌తమిళ్‌ మాలై యాయిరత్తుళిప్పత్తుమ్‌
కేట్టు*ఆరార్‌ వానవర్‌గళ్‌ శెవిక్కినియ శెఞ్జొల్లే. ౧౧.

అ॥ తన్‌ - తనయొక్క, కనై - శబ్దించుచున్న, కళల్‌గళ్‌ - తిరువడికళ్ళను, కాట్టి - చూపించి, కిడుసరగమ్‌ - క్రూరసంసారమందు, పుగళ్‌ - ప్రవేశించడమును, ఒళిత్తు - పోగొ

ట్టినవాడును, వాట్టాఱు - తిరువాట్టాఱులోవేంచేసియున్నవాడుసైన, ఎమ్బెరుమానై - సర్వేశ్వరునివిషయమై, వళక్ - సమృద్ధమైన, కురుగూర్ - తిరునగరికిస్వామియైన, శడగోపన్ - నమ్మాళ్వార్లు, పాట్టాయ - పాశురరూపములుగాసాదించిన, తమిళ్ మాలై - ద్రావిడశబ్దసన్దర్భరూపములైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలోజేరిన, శెవిక్కినియ - శ్రోత్రమునకు మధురమైన, శెమ్‌శొల్ - కాపట్యములేని శ్రీమాత్రకైయైన, ఇప్పత్తుమ్ - ఈపదిపాశురములను, వానవర్ గళ్ - నిత్యసూరులు, కేట్ట - విని, ఆరార్ - (చాలునని) తృప్తిఁజెందరు.(వై వైనయాశపడుదురు).

తా॥ తిరువాట్టాఱులో వేంచేసియున్న సర్వేశ్వరునివిషయమై నమ్మాళ్వార్లుసాదించిన యీ పదిపాశురములనుఁగని నిత్యసూరులుగూడ మిక్కిలి యానన్దమునుబొందుదురని. ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్

జీయర్ తిరువడిగళే శరణమ్.

౭ - వ, తిరువాయ్‌మొళ్ళి.

అవతారిక :— ఈ తిరువాయ్‌మొళ్ళిలో, సర్వేశ్వరుఁడు తనును ఈ విగ్రహముతోఁగూడ పరమపదమునకు దీసికొనిపోవలయునని యభిమానింప, ఈహేయశరీరము నచ్చటికితీసికొని పోకూడదని యాళ్వార్లు యాచింపఁగా నప్పు డాప్రార్థన సఫలముగాజేసినాడని వానియొక్క ఆశ్రిత పారతన్త్ర్యమునుజూచి యాశ్చర్యపడుచున్నారు.

** శెళ్ళొఅ్ఱివిగాళుయిర్ కాత్తాఱ్చెయ్‌మ్మిన్ తిరుమూలిరుళ్ళోలై *
వళక్కళ్వ్ మామాయన్ మాయక్కనియాయ్‌వన్ *ఎన్
నెఞ్చుమువిరుమ్ కళన్దు నిన్ఱారతియూవణ్ణమ్ *ఎన్
నెఞ్చుమువిరుమ్మై యుణ్ణు తానేయాగినిఱైన్ఱానే. ౧.

అ॥ తిరుమూలిరుళ్ళోలై - తిరుమూలిరుళ్ళోలయునెడి దివ్యదేశమందు వేంచేసియుండువాఁడును, వళక్కళ్వన్ - వంచనచేత (భక్తులయొక్క సర్వస్వమునుగొని) అపహరించువాఁడును, మామాయన్ - గొప్పఆశ్చర్యకరమైన గుణములుగలవాఁడుసైన సర్వేశ్వరుఁడు, మాయక్కనియాయ్ - కృత్రిమకవియై, (తిరువాయ్‌మొళ్ళిని చెప్పించవలయునని వ్యాజముచేత), వన్ద - వచ్చి, ఎన్నెఞ్చుళ్ళుమ్ - నామనస్సునందును, ఉయిరుళ్ళుమ్ - ఆత్మయందును, కలన్ద - కలిసియుండి, నిన్ఱార్ - ప్రక్కలయందున్న శ్రీదేవి మొదలైనవారికిని, అఱియావణ్ణమ్ - తెలియకుండ, ఆనై - ఆ, ఎన్నెఞ్చుమ్ ఉయిరుమ్ - నామనస్సునును ఆత్మనును, ఉణ్ణు - అనుభవించి, తానేయాగి - తానే సాకల్యాభిమానియై, నిఱైన్ఱాన్ - పూర్ణుఁడయినాడు. శెమ్ - సున్దరమైన (స్వయంప్రయోజనమైన), శొల్ - శబ్దములచేత, కవిగాళ్ - కవిత్వముఁజెప్పదగినవారా! ఉయిర్ కాత్తు - (మీ) ఆత్మను (వానిచేతులోనగపడకుండ)రక్షించి,ఆక్కైయ్‌మ్మిన్ - కైఙ్కర్యముజేయుఁడి(కవిత్వముచెప్పుఁడు)

తా॥ ఓకవీశ్వరులారా! సర్వేశ్వరుఁడునాచేత తిరువాయ్‌మొళ్ళిని ప్రవర్తింపఁజేయవలయునని కపటముచేత నామనస్సులో ప్రవేశించి, ప్రక్కనున్నవారికిఁగూడ నిట్లుచేసినాడని తెలియు

కుండ నన్ను చక్కగాననుభవించి పరిపూర్ణుడయినాడు గాన మీరును వానియొక్క సౌశీల్యాది గుణములయం దనుపడకుండనుండి మంగళాశాసనము చేయుడని. ౧.

తానేయాగినిన్రాయ్ నల్లావులగుమ్‌యిరుమ్ తానేయాయ్*
తానేయూనెన్బానాగి నినై న్ఱ తానేతుదిత్తు*ఎనక్కు
తేనేపాలేకన్న లేయముదే తిరుమాలిరుఞ్జోలై*
కోనేయాగినిన్ఱోదిన్దా నెనైన్నముయ్‌యిరున్దే. ౨.

అ॥ ఎనైన్న - నాయొక్క, ఉయిర్ - ఆత్మను, ముయ్‌యిరుమ్ - సంపూర్ణముగా, ఉణ్డు - అనుభవించి, తానేయాగి - ప్రధానుడై, నిన్ఱిన్ద - పరిపూర్ణుడైనవాడును, ఎల్లావులగుమ్ - సకలలోకములకును, ఉయిరుమ్ - ప్రాణులకును, తానేయాయ్ - తానేనిర్వాహకుడయినవాడును, యూనెన్బాన్ - నేనుఅనెడిబుద్ధికివిషయమైన వస్తువును, తానేయాగి - తానేయయిన వాడును (నన్నుపకరణముగాగలవాడును) తనైన్న - తనను, తానే - తానే, తుదిత్తు-స్తోత్రము జేసికొనినవాడును, ఎనక్కు - నాకు, తేనే - తేనెవలెనున్ను, పాలే-పాలవలెనున్ను, కిన్నలే-ళర్కరవలెనున్ను, అముదే - అమృతమువలెనున్ను నిరతిశయభోగ్యుడుడైన సర్వేశ్వరుడు, తిరుమాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలకు, కోనేయాగి - స్వామియై, నిన్ఱోదిన్దాన్ - వేంచేసి యున్నాడు.

తా॥ సర్వేశ్వరుడు నన్నువిషయీకరించిన తరువాతనే సకలలోకాధీశుడై పూర్ణుడై, నాకు నిరతిశయభోగ్యభూతుడై, తిరుమాలిరుఞ్జోలలో కృతకృత్యుడై వేంచేసియున్నాడని. ౨.

ఎనైన్న ముయ్‌యిరున్డెన్ మాయవాక్కైయిదనుళ్ పుక్కు*
ఎనైన్న ముయ్‌యిరుమ్ తానేయాయ్ నిన్ఱ మాయవమ్మాన్ శేర్*
తెన్నన్ తిరుమాలిరుఞ్జోలై త్తిశైక్కైకూప్పిచ్చేర్న్దయాన్*
ఇన్నమ్మైవేనేగొలో ఎన్ఱోలచూళ్‌న్దిరువరుళే. ౩

అ॥ ఎనైన్న - నాయొక్క, ఉయిర్ - ఆత్మను, ముయ్‌యిరుమ్ఉణ్డు - సంపూర్ణముగానను భవించి, ఎన్ - నాయొక్క, మాయమ్ - అతిహేయమైన, ఆక్కైయిదనుళ్ - ఈశరీరమందు, పుక్కు - ప్రవేశించి, ఎనైన్న - నాయను, ముయ్‌యిరుమ్ - నావస్తువులన్నిటికిన్ని, తానే యాయ్ - తానేనిర్వాహకుడై, నిన్ఱ - ఉన్న, మాయమ్ - ఆశ్చర్యభూతుడైన, అమ్మాన్ - సర్వేశ్వరుడు, శేర్ - వాసముజేయుచున్నదియు, తెన్ - దక్షిణమందున్నదియు, నన్ - శ్లాఘ్యమైనదియునైన, తిరుమాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయనెడిదివ్యదేశమున్న, తిశై - దిక్కునకు, కైకూప్పి - అంజలిజేసి, శేర్న్దయాన్ - (పరమప్రాప్యముగా) పొందినవేను, ఇన్నమ్-వానినిపదలి మతియొకదేశమునకు, పోవేనేకొలో - పోయెదనా? అమ్మాన్ - సర్వేశ్వరునియొక్క, తిరువరుళ్ - దొడ్డగుణము, ఎన్ఱోల్ - ఏవిధమైయున్నది (అవధిలేకుండనున్నది).

తా॥ నాయందును నాశరీరమందును తక్కినసావస్తువులయందును మిక్కిలివ్యామోహము గలవాడై నాకుసకలవిధకైంకర్యములనిచ్చియు తృప్తిజెందనివాడైయున్న మహోదారుడైన

సర్వేశ్వరుడును, వాడుజేంచేసియున్న తిరుమాలిరుఞ్జోలయనెడి దివ్యదేశమును, ఆదియున్న దిక్కును నాకుపరమప్రాప్యమైయుండగానేను మతియొకదానిని యాశ్రయించనని. 3.

ఎన్లోలమ్మా్ర తిరువరుళ్‌గ ళులగుముయిరున్నాసేయాయ్*
నన్నైనెన్నుడలమ్‌కై విడా ళాలత్తూడేనడన్దుళక్కి*
తెన్లోళ్‌తిశైక్కు తిలదమాయ్‌నిన్ర తిరుమాలిఞ్జోలై*
నట్పిళ్‌కున్ర మ్‌కై విడా నణ్ణావశురర్ నలియవే. ౪.

ఆ॥ ఉలగుమ్ - లోకములకును, ఉయిరుమ్ - ప్రాణులకును, తానేయాయ్ - తానే స్వామియైయుండి, ఞాలత్తూడే - భూమియందంతట, నడన్దుళక్కి - సంచరించితిరిగి, వణ్ణా - ఆశపడని, అశురర్ - అనురులు, నలియు - నశించునట్లును, తెన్‌కోళ్ - దక్షిణమనెడి పేరుగల, తిశైక్కు - దిక్కుకు, తిలదమాయ్‌నిన్ర - తిలకమువలెనున్న, తిరుమాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయనెడి, నట్పిళ్‌కున్ర మ్ - మనకనుభవయోగ్యమైనపర్వతమును, కైవిడాన్ - వదలకనున్నాడు. నన్ను - ప్రాప్యమనితలంచి, ఎన్ ఉడలమ్ - నాశరీరమును, కైవిడాన్ - వదలకనున్నాడు. ఆమ్మాన్ - సర్వేశ్వరునియొక్క, తిరువరుళ్‌గళ్ - వ్యామోహము, ఎన్లోల్ - ఏమి నిరవధికమైయున్నది!

తా॥ సకలలోకనాథుడై పరిపూర్ణుడైన సర్వేశ్వరుడు నాయందు మిక్కిలి వ్యామోహముగలవాడై నన్ను పరిగ్రహించుటకై తిరుమాలిరుఞ్జోలను సాధనముగాజేసికొనియచ్చట గొప్ప ప్రీతితోవేంచేసియున్నాడని. ౪.

నణ్ణావశురర్ నలివెయ్‌ద నల్లవమరర్ పొలివెయ్‌ద*
ఎణ్ణాదనగళ్‌ణుమ్ నన్మునివరిన్బమ్‌తలై చ్చిఱప్ప*
పణ్ణార్ పాడలిగవిగళ్ యానాయ్ తన్నైత్తాన్ పాడి*
తెన్నాపెన్ను మెన్నమ్మా్ర తిరుమాలిరుఞ్జోలైయానే. ౫.

ఆ॥ నణ్ణా - (తనను) ఆశించని, అశురర్ - అనురులు, నలివెయ్‌ద - నశించినట్లును, నల్ల - అనుకూలులైన, అమరర్ - దేవతలు, పొలివెయ్‌ద - వృద్ధిబొందునట్లును, ఎణ్ణాదనగళ్ - (ఇతరులు) తలంచని (ఉభయవిభూతికంబెనధికములైన) సంపత్తులను, ఎణ్ణుమ్ - (సర్వేశ్వరునికీడగావలయునని) ఆశించుచున్న, నల్ - భక్తిమంతులైన, మునివర్ - ఋషులు, ఇన్బమ్ తలైచ్చి అప్ప - ఆనందభరితులగునట్లును, పణ్ ఆర్ - గానముచేపూర్ణములై, పాడల్ - పాశురరూపములై, ఇన్ - మధురములైన, కవిగళ్ - కవిత్వములను (తిరువాయ్‌మొళ్ళులను), యానాయ్ - నన్ను పకరణముగాగలవాడై, తన్నై - తనను, తాన్ - తానే, పాడి - స్తోత్రముజేసి, తిరుమాలిరుఞ్జోలైయాన్ - తిరుమాలిరుఞ్జోలలోవేంచేసియున్న, ఎన్నమ్మాన్ - నాస్వామి, తెన్నాపెన్ను మ్ - (ఆతిరువాయ్‌మొళ్ళులను) గానముజేయును.

తా॥ ప్రతికూలులు విని మండిపోవునట్లును అనుకూలును సన్తోషించునట్లును మధురమైన తిరువాయ్‌మొళ్ళిని నాచేతజేయించి దానియందు గొప్పప్రీతిగలవాడైయున్నాడని. ౫.

తిరుమాలిరుఞ్జోలై యానేయాగి చ్చెర్‌వు మూవులగుమ్*తన్
ఒరుమావయిల్ నీనుళ్వై తూర్‌త్తియూర్‌త్తలై యళిక్కుమ్*
తిరుమాలైన్నైయాళుమాల్ శివనుమ్పిరమనుమ్కాణాదు*
అరుమాలెయ్‌దియడిపరవ అరుళ్వై యాన్దవమ్మానే. ౬.

అ॥ శివనుమ్ - రుద్రుడును, పిరమనుమ్ - బ్రహ్మయు, కాణాదు - సేవించక, అరుమ్ - (ఇతరులకు) దుర్లభమైన (మిక్కిలియధికమైన), మాల్ - భక్తిని, ఎయ్‌ది - పొందినవారై, అడి - శ్రీపాదములను, పరవ - స్తోత్రముజేయుటగా, అరుళ్వైయాన్ద - వారివారి కభీష్టములనిచ్చిన, అమ్మాన్ - స్వామియు, చెర్‌వుమ్ - సమృద్ధమైన, మూవులగుమ్ - మూడులోకములనున్ను, తన్ - తనయొక్క, ఒరు - అద్వితీయమై, మా - చిన్నదైన, వయిల్ నీనుళ్వై - ఉదరమందు, వైత్తు - ఉంచి, ఊర్‌త్తియూర్‌త్తి - ప్రతికల్పములయందును, తలై - స్వయంప్రయోజనముగా, ఆళిక్కుమ్ - రక్షించువాడునైన, తిరుమాల్ - శ్రీమంతుడు, తిరుమాలిరుఞ్జోలైయానేయాగి - తిరుమాలిరుఞ్జోలలోవేంచేసియున్నవాడై, ఎన్నై - నన్ను, ఆళుమ్ - పరిపాలించుటయందు, మాల్ - వ్యామోహముగలవాడైయున్నాడు.

తా॥ బ్రహ్మరుద్రాదులు స్తోత్రముజేయుటగా వారియభీష్టమును బూరించియు ప్రళయకాలమందు సకలలోకములను తనయుదరమందుంచుకొని రక్షించియు తిరుమాలిరుఞ్జోలయందు వేంచేసియుండి నన్ను మిక్కిలి యాదరించుచున్నాడని. ౬.

అరుళ్వై యాయెన్నమ్మానే యెన్నుమ్ముక్కణమ్మానుమ్*
తెరుళ్కొళ్ పిరమనమ్మానుమ్ తేవర్‌కోనుమ్‌తేవరుమ్*
ఇరుళ్గళ్‌కడియుమ్మునివరు మేత్తుమమ్మాన్ తిరుమలై *
మరుళ్గళ్‌కడియుమ్మణిమలై తిరుమాలిరుఞ్జోలైమలైయే. ౭.

అ॥ ఎన్నమ్మానే - ఓనాస్వామీ ! అరుళ్వై - కృపజేయుము, ఎన్నుమ్ - అనిచెప్పుచున్న, ముక్కణమ్మానుమ్ - త్రినేత్రుడును, తెరుళ్‌కొళ్ - జ్ఞానాధికుడైన, పిరమనమ్మానుమ్ - బ్రహ్మదేవుడును, తేవర్‌కోనుమ్ - దేవేంద్రుడును, తేవరుమ్ - దేవతలును, ఇరుళ్‌గళ్ - అజ్ఞానాన్ధకారమును, కడియుమ్ - (నిర్మూలస్త్రములనుజేసి) పోగొట్టుచున్న, మునివరుమ్ - ఋషులును, ఏత్తుమ్ - స్తోత్రముజేయుచున్న, అమ్మాన్ - స్వామికివాసస్థానమైన, తిరుమలై - తిరుమలయని చెప్పబడుచున్నదియు, మరుళ్‌గళ్ - అవిద్యాదులను, కడియుమ్ - పోగొట్టుచున్నదియు, మణి - శ్లాఘ్యమైనదియునైన, మలై - పర్వతము, తిరుమాలిరుఞ్జోలైమలైయే - తిరుమాలిరుఞ్జోలయనెడి పర్వతమే.

తా॥ బ్రహ్మరుద్రేన్ద్రాదులందఱు శ్రీయఃపతియొక్కయనుగ్రహమునుగోరి స్తోత్రముజేయుచున్న సర్వేశ్వరుడు వేంచేసియున్న తిరుమాలిరుఞ్జోలయనెడిదివ్యదేశమే మనకు ప్రాప్యమని.

‡‡ తిరుమాలిరుఞ్జోలై మలై యే తిరుప్పుక్కడలేయెన్‌తలై యే*
తిరుమాల్ వైగున్దమే తణ్ తిరువేఙ్కడమేయెనదుడలే*

అరుమాయమాయం తొలైవదుయిరే మనమేవాక్కిఱందుమమే*
ఒరుమానొడియుమ్‌పిరియా నెన్నూళిముదల్వనొరువనే. ౮.

ఆ॥ తిరుమలిరుఞ్జోలై మలైయే - తిరుమలిరుఞ్జోలయను పెద్ద పర్వతమునున్ను, తిరుప్పాఱ్కడలే - క్షీరాబ్ధినిన్ని, ఎన్‌తలైయే - (వానితోపాటి) నాశరన్సనున్ను, తిరుమాల్ - శ్రీయఃపతియైన తాను వేంచేసియున్న, వైగున్దమే - పరమపదమునున్ను, తణ్ - చల్లనైన, తిరువేఙ్కడమే - వేంకటాచలమునున్ను, ఎనదుడలే - (వానితోపాటి) నాశరీరమునున్ను, ఆరు - (త్యజింపటకు) ఆశక్యమై, మా - గొప్పదైన, మాయత్తు - ప్రకృతితోఁగూడుకొనియున్న, ఎనదుఉయిరే - నాయాత్మనున్ను, మనమే - మనస్సునున్ను, వాక్కై - వాక్కునున్ను, కరుమమే - క్రియలనున్ను, ఒరుమానొడియుమ్ - ఒకశ్శణికదేశమును, పిరియాన్ - ఎడబాయకనున్నాడు. ఎన్నూళిముదల్వన్ - నన్నుబొందుటకై కాలముమొదలను సకలపదార్థములకుఁ గారణమైనవాఁడు, ఒరువనే - ఉన్నవిధము ఆశ్చర్యకరముగానున్నది.

తా॥ తిరుమలిరుఞ్జోల మొదలను దివ్యదేశములయందుఁ జేసిన యభినివేశము నిష్పాదు నాయవయవములయందుఁ జేసి యొకతృణముగూడ నన్ను వదలకయున్నాడు. ఇదియాశ్చర్యకరముగానున్నదని. ౮.

ఊళిముదల్వనొరువనేయెన్ను మొరువనులగెల్లామ్*
ఊళిదోఱుమ్‌తన్నుళ్ వైత్తుక్కాత్తుక్కెడుత్తుళుమ్*
ఆళివణ్ణనెన్నమ్మాన్ నన్దణ్‌తిరుమాలిరుఞ్జోలై*
వాళిమనమేకవిడా లుడలుమయిరుమ్మఱివోట్టే. ౯.

ఆ॥ ఊళి - కాలముమొదలను సకలపదార్థములకును, ముదల్వన్ ఒరువనే - కారణభూతుఁడైనయద్వితీయుఁడు, ఎన్నుమ్ - అనిచెప్పఁబడుచున్న, ఒరువన్ - అద్వితీయుఁడును, ఊళిదోఱుమ్ - ప్రతికల్పములయందును, ఉలగెల్లామ్ - లోకములనన్నింటిని, తన్నుళ్ - తన సఙ్కల్పముచేత, పడైత్తు - సృజించి, కాత్తు - రక్షించి, కెడుత్తు - సంహరించి, ఉణ్‌ఱుమ్ - తిరుగుచున్నవాఁడును, ఆళివణ్ణన్ - సముద్రమువలె గంభీరస్వభావుఁడును, ఎన్నమ్మాన్ - నాస్వామియునైన సర్వేశ్వరునియొక్క, అ - సుందరమై, తణ్ - చల్లనైన, తిరుమాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలను, మనమే - ఓమనసా! కైవిడాదే - విడువకుండ నాశ్రయించుమా. ఉడలుమ్ - శరీరమును, ఉరువుమ్ - ప్రాణాదులును, మఱ్ఱు - నశించునట్లు, ఒట్టు - సంమతించుము, వాళి - నీకుమంగళముగాక.

తా॥ ఓమనసా! మనయొక్క సకలసంపత్తుకును గారణమై, జగత్సృష్టి స్థితిసంహారకర్తయైన శ్రీయఃపతికి వాసస్థానమైన తిరుమలిరుఞ్జోలను నీవువదలకుండ నాశ్రయించుమాయని. ౯.

మఱ్ఱొట్టుమాయమాయై తిరుమాలిరుఞ్జోలై మేయ*
సఱ్ఱార్‌కోనేయానేనీయాగి యెన్నైనాయుళిత్తానే*
పొఱ్ఱామ్బలనుమ్‌సాతియైనుమ్ కరుమేన్ఱిరియుమ్‌మూబ్బదమ్*
ఇఱ్ఱిప్పోయిరేయ్‌పిరగిరుది మూనాఱ్ఱారమనఱ్ఱే. ౧౦.

ఆ॥ తిరుమాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయందు, మేయ - నిత్యవాసము జేయుచున్న వాఁడును, నఁబ్గళ్‌కోనే - మనకు స్వామియు, యూనేనీయాగి - నన్ను రక్షించవలయునని నాయభిప్రాయమును నీవేకలవాఁడై, ఎన్నై - నన్ను, అళిత్తానే - రక్షించినవాఁడుసైన ఓస్వామీ ! పొఁదు - వర్ధిల్లుచున్న, ఐమ్బులనుమ్ - శబ్దాదివిషయములనున్ను, పొఱియైన్దుమ్ - అయిదుజ్ఞానేన్ద్రియములనున్ను, కరుమేన్ద్రియుమ్ - కర్మేన్ద్రియములన్ను, ఐమ్బూదమ్ - పంచభూతములనున్ను, ఇడ్దు - ఈసంసారమందు, ఇవ్వుయిరేయ్ - ఈజీవాత్మతోఁగలిసియున్న, పిరగిరుది - ప్రకృతినిన్ను, మాన్ - మహత్తత్వమునున్ను, అహఙ్కారమ్ - అహఙ్కారతత్వమునున్ను, మనఁబ్గళ్ - మనస్సులనున్ను, ఈఱ్‌మూయై - (అయిన) నీయొక్క అత్యద్భుతమైన ప్రకృతి ప్రాకృతములను, మఱ్ఱవొట్టు - నశింపఁజేయుము.

తా॥ నన్ను రక్షించుటకై తిరుమాలిరుఞ్జోలయందు వేంచేసియున్న ఓస్వామీ ! నీయొక్క శరీరేన్ద్రియవిషయాదులనన్నిటిని నశింపఁజేసి నన్నురక్షించుగాయని. ౧౦.

** మానాఙ్గారమనఞ్జెడ ఐవర్ వన్‌కై యర్ మఱ్ఱ*
తానాఙ్గారమాయ్‌ప్పుక్కు త్తానేతానేయానాన్‌ఱై *
తేనాఙ్గారప్పొఴిల్ కురుగూర్ చ్చడగోపన్ శొల్లాయిరత్తుళ్*
మానాఙ్గారత్తిఱై పత్తుమ్ తిరుమాలిరుఞ్జోలైమలైక్కే. ౧౧.

ఆ॥ మానాఙ్గారమనమ్ - మహదహఙ్కారమనస్సులు, కెడ - నశించునట్లును, వన్‌కైయర్ - బలిష్ఠులైన, ఐవర్ - పంచేన్ద్రియములు, మఱ్ఱ - నశించునట్లును, తానఙ్గారమాయ్ - తానేయభిమానియై, పుక్కు - (నాయందు) ప్రవేశించి, తానేతానేయానాన్‌ఱై - నాకును నావస్తువులకును తానేయభిమానియైన సర్వేశ్వరునివిషయమై, తేనాఙ్గారమ్ - తుమ్మెదలయొక్క సన్తోషముగల (తుమ్మెదలుసన్తోషించుచున్న), పొఴిల్ - తోటలుగల, కురుగూర్ - కురుకాపురికి స్వామియైన, చడగోపన్ - నమ్మాళ్వార్లు, శొల్ - పాదించిన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలోఁజేరిన, తిరుమాలిరుఞ్జోలైమలైక్కే - తిరుమాలిరుఞ్జోలమలవిషయమైన, ఇవైపత్తుమ్ - ఈపదిపాశురములును, మానాఙ్గారత్తు - మహదహఙ్కారాదినిరసనార్థమై పాదింపబడినవి.

తా॥ నమ్మాళ్వార్లు తమయొక్క ప్రకృతిసంబంధములు నశించుటకై తిరుమాలిరుఞ్జోలవిషయమై యీతిరువాయ్‌మొళినిపాదించిరని ౧౧.

ఆళ్వార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

ఉ - వ, తిరువాయ్‌మొళి.

అవతారిక:— ఈతిరువాయ్‌మొళిలో, నాకు, నీయందద్వేషాభిముఖ్యాది పరమభక్తివిరోధకు నివృత్తులుగజేయుటకుఁ గారణమేమని యాళ్వార్లు సర్వేశ్వరుని యడుగగా, దానికేమియుఁగారణ ముచెప్పలేక సర్వేశ్వరుఁడుండెను; దానినిజాని నిర్హేతుకముగానన్నంగీకరించిపాడని వాని యొక్క కృపాగుణమందు మగ్నులై పాదించుచున్నారు.

‡‡ తిరుమాలిరుఞ్జోలై మలై యెన్నేనెన్న*
తిరుమాల్ వన్దెన్నెఞ్జుళిలై యప్పుగున్దాన్**
కురుమామణియున్దుపునల్ పొన్ని త్తెన్పాల్*
తిరుమాల్ శెన్రుశేర్విడమ్ తెక్ తిరుప్పేరే. ౧.

ఆ॥ తిరుమాలిరుఞ్జోలైమలైయెన్నేనెన్న - తిరుమాలిరుఞ్జోలైమలైయని చెప్పినప్పుడే, తిరుమాల్ - శ్రీకాంతుడు, వన్దు - వచ్చి, ఎన్నెఞ్జు - నామనస్సు నిలైయ - నిండునట్లు, పుగున్దాన్ - ప్రవేశించెను. తిరుమాల్ - శ్రీకాంతుడు, శెన్రు - వెళ్ళి, శేర్విడమ్ - వారుణీతీరమును, కురు - శ్లాఘ్యమై, మా - సుందరమైన, మణి - రత్నములను, ఉన్దు - త్రోయుచున్న, పునల్ - జలముగల, పొన్ని - కావేరియొక్క, తెన్పాల్ - దక్షిణతీరమందున్న, తెక్ తిరుప్పేర్ - తెక్క తిరుప్పేరనెడిదివ్యదేశము.

తా॥ నేను తిరుమాలిరుఞ్జోలయని చెప్పినప్పుడే సర్వేశ్వరుడు నిగతిశ శుభోగ్యమైన తిరుప్పేరనుపదలి నాహృదయమందుఁ బ్రవేశించెనని. ౧.

పేరేయున్దై గిన్ఱ పిరా నిన్దువన్దు*
పేరేనె న్నెన్నెఞ్చు నిలైయప్పుగున్దాన్*
కారేఴ్ కడలేఴ్ మలైయేఴులగుణ్డుమ్*
ఆరావయిఱ్ఱా నై యడఙ్గప్పిడిత్తేనే. ౨.

ఆ॥ పేరే - తిరుప్పేరయందు, ఉన్దై గిన్ఱ - నిత్యవాసముజేయుచున్న, పిరాన్ - సర్వేశ్వరుడు, ఇన్దువన్దు - ఇప్పుడువచ్చి, పేరేనెన్ను - ఇదకనిస్థానమును వదలనని చెప్పి, ఎన్నెఞ్చు - నామనస్సునందు, నిలైయ - పరిపూర్ణముగా, పుగున్దాన్ - ప్రవేశించెను. కారేఴ్ - సప్తమేఘములనున్న, కడలేఴ్ - సప్తసాగరములనున్న, మలైయేఴ్ - సప్తకులాచలములనున్నగల, ఉలగు - లోకములను, ఉణ్డుమ్ - మ్రింగియు, ఆరావయిఱ్ఱానై - పూర్ణముకానియందరము గలవానిని, ఆడఙ్గ - (వాఁడునాయందుఁ బ్రవేశించి) పూర్ణుఁడగునట్లు, పిడిత్తేన్ - ఆశ్రయించి యనుభవించితిని. (వానియొక్కకృపకు పూర్ణపాత్రమైతిని).

తా॥ తాను సర్వేశ్వరుఁడైయుండియు నిదివఱకు నన్నులక్ష్యించనందున యపూర్ణుఁడైయుండి యిప్పుడు నామనస్సులో ప్రవేశించి పూర్ణుఁడయినాఁడని. ౩.

విడిత్తేపిఱవికెడుత్తేపిణిశారేఴ్*
మడిత్తేమనై వాఴ్క్కైయుళ్ నిఱ్పదోర్ మాయైయై*
కొడికోపురమాడఙ్గళ్శూఴ్ తిరుప్పేరాన్*
అడిచ్చేర్వదెన క్కిదాయినవాఱే. ౩.

ఆ॥ కొడి - ధ్వజములుగల, కోపురమ్ - గోపురములచేతను, మాడఙ్గళ్ - మేడలచేతను, శూఴ్ - చుట్టబడిన, తిరుప్పేరాన్ - తిరుప్పేరయందు వేంచేసియున్న సర్వేశ్వరునియొక్క, అడి - శ్రీపాదములను, శేర్వదు - పొందుట, ఎనక్కు - నాకు, ఇదాయినవాఱు - నులభమైన

ప్రకారము (ఆశ్చర్యార్థము). (ఆదేమనగా), పిడిత్తేన్ - (నేనువానిని) ఆశ్రయించితిని; పిఱవి-సంసారమును, కెడుత్తేన్ - పోఁగొట్టితిని, పిణి - వ్యాధులను, శాకేన్ - పొందను మఱ్ఱై వాఱ్ఱై క్కాయుళ్ - సంసారమందు, నిఱ్పదు - నిలుపుటకుఁ గారణమైన, ఓర్ మూవైయై - గొప్పప్రకృతిని, ముడిత్తేన్ - నివర్తింపఁజేసితిని.

తా॥ నేనాశ్రయించి నాయొక్క సకలదుఃఖములను బోఁగొట్టు కొనునట్లు సర్వేశ్వరుని యొక్క తిరువడికళు నాకత్యన్తసులభమైనదసి. ౩.

ఎళిదాయినవా ఱెన్ఱెన్ కణ్ణళ్ కళిప్ప*
కళిదాగియశి న్తైయనాయ్ క్కళిక్కిన్ఱేన్*
కిళితావియశోదై గళ్ శూళ్ తిరుప్పేరాన్*
తెళిదాగియ శేవ్ విణ్ముట్రుత్తిరువానే. ౪.

ఆ॥ ఎళిదాయినవా ఱెన్ఱు - ఇట్లనులభమైనదికదాయని, ఎన్ కణ్ణళ్ - నాకేత్రములు, కళిప్ప - సన్తోషించఁగా, కళిదాగియ - సన్తోషముగల, శిన్తైయనాయ్ - మనస్సుగలవాఁడనై, కళిక్కిన్ఱేన్ - ఆనన్దించుచున్నాను. కిళితావియ - చిలుకలుసంచరించుచున్న, శోదైగళ్ - తోఁపులచే, శూళ్ - వ్యాప్తమైన, తిరుప్పేరాన్ - తిరుప్పేరయందు వేంచేసియున్న వాఁడు, తెళిదాగియ - ప్రకాశించుచున్న, శేవ్ విణ్ముట్రు - ఉత్తమమైనపరమపదమును, తరువాన్ - ఇచ్చును.

తా॥ నాకు పరమపదమునిచ్చుటకు స్థిరమైయున్న సర్వేశ్వరునియొక్క సౌశీల్యమునుఁజూచి నేనును నాకేత్రాదులను మిక్కిలి సన్తోషించితిమని. ౪

వానేతరువా నెనక్కాయెన్ఱొణ్ణాట్టి*
ఊనేయ్‌కురమ్బై యిదనుళ్ పుగున్దు*ఇన్ఱు
తానేతడుమూ ఱ్ఱవినై గళ్ తవిర్ త్తాన్*
తేనేయ్‌పొళిల్ తెన్ తిరుప్పేర్ నగరానే. ౫.

ఆ॥ తేనేయ్ - తేనెచేతఁబూర్ణమైన, పొళిల్ - తోటలుగల, తెన్ - సుందరమైన, తిరుప్పేర్ నగరాన్ - తిరుప్పేరయందు వేంచేసియున్న వాఁడు, ఎనక్కు - నాకు, వానేతరువా నాయ్ - పరమపదమునివ్వవలయునని సఙ్కల్పించి, ఎన్ఱొణ్ణాట్టి - నాతో, ఒట్ట - ప్రతిజ్ఞచేసి, ఊనేయ్ - మాంసమయమైన, కురమ్బై యిదనుళ్ - ఈ శరీరమందు, ఇన్ఱు - ఇప్పుడు, తానే - స్వయముగానే, పుగున్దు - ప్రవేశించి, తడుమూ ఱ్ఱమ్ - అల్లాడించుచున్న, వినైగళ్ - పుణ్యపాపములను, తవిర్ త్తాన్ - పోఁగొట్టెను.

తా॥ తిరుప్పేరయందు వేంచేసియున్న వాఁడు "నీకు శ్రీవైకుణ్ఠమిచ్చెదనని" నాముందఱ ప్రతిజ్ఞచేసి నావిరోధులనుగూడ బోఁగొట్టెనని. ౫.

తిరుప్పేర్ నగరాళ్ తిరుమాలిరుఞ్జోలై*
పొరుప్పేయుమ్ పెణ్ణైప్పిరా నిన్ఱువన్దు*
ఇరుప్పేనై న్తన్నెళ్ఞునిమై యప్పుగున్దాళ్*
విరుప్పేయ్ పెఱ్ఱముదముణ్డుకళిత్తేనే. ౬.

అ॥ తిరుప్పేర్‌నగరాన్ - తిరుప్పేరయనెడి దివ్యనగరమందు వాసముజేయువాడును, తిరుమాలిరుఞ్జోలై - తిరుమాలిరుఞ్జోలయనెడి, పొరుప్పై - పర్వతమందు, ఉగందిట్ట - వాసము జేయువాడుసైన, పిరాన్ - సర్వేశ్వరుడు, ఇన్నువన్దు - ఇప్పుడువచ్చి, ఇరుప్పైనెన్ఱు - (ఇచ్చట) వాసముజేసెదనని, (సబ్కల్పించి), ఎన్నెఞ్జు - నామనస్సులో, నిఱైయ - పూర్ణముగా, పుగున్దాన్ - ప్రవేశించెను. విరుప్పెయ్దియ - (వానియొక్క) ప్రీతినిబొంది, అముదముణ్డు - (గుణానుభవమనెడి) అమృతమునుభుజించి, కళిత్తేన్ - సన్తోషించితిని.

తా॥ తిరుప్పేర్, తిరుమాలిరుఞ్జోలమొదల గనేకదివ్యదేశములుండగా వానినివదలి నాహృదయముందుఁ బ్రవేశించిన సర్వేశ్వరుని సౌశీల్యమునుజూచి మిక్కిలి సన్తోషించుచున్నానని. ౬.

ఉణ్ణుకళిత్తే ఉయ్‌వ్వరైక్కుఱైమేలె
తొణ్ణుగళి తన్నితొళుమ్‌శొల్లుప్పెఱ్ఱేన్*
వణ్ణుకళిక్కుమ్బొళిల్‌శూళ్ తిరుప్పేరాన్*
కణ్ణుకళిప్ప కణ్ణుళ్‌నిన్ఱగలానే ౭.

అ॥ వణ్ణు - తుమ్మెదలు, కళిక్కుమ్ - ఆనన్దించుచున్న, పొళిల్ - తోటలచే, శూళ్ - చుట్టఁబడిన, తిరుప్పేరాన్ - తిరుప్పేరయందు నివసించువాడు, కణ్ణు-(నేను) సేవించి, కళిప్ప-సన్తోషించునట్లు, కణ్ణుళ్‌నిన్ఱు - నేత్రమందుండి, అగలాన్ - పోకుండనున్నాడు. ఉణ్ణు-అనుభవించి, కళిత్తేయుయ్క్ - సన్తోషించినానాఁ, ఉయ్‌వ్వర్ - ఇఁకమీఁద, ఎన్‌కుఱై - ఏమిలోఁతసంభవించును? మేలైత్తొణ్డు - మేలైనదాస్యము, ఉగళిత్తు-అధికమై, అన్ది-అంతమందు, తొళుమ్ - ఆశ్రయింప (చెప్ప) దగిన, శొల్లు-(నమఃఅనెడి) శబ్దమును, పెఱ్ఱేన్-(చెప్పుటకు) లభించితిని

తా॥ సర్వేశ్వరుఁడు నానేత్రమందుండి నేనసాదించఁగా ననుభవించిన నాకిఁకమీఁదనే కొఁతయులేదు. నేను కృతార్థుఁడనైతినని. ౭.

కణ్ణుళ్‌నిన్ఱగలాక్ కరుదిన్ఱన్‌పెరియన్*
ఎణ్ణిల్‌నుణ్‌పొరుళ్ శైయిశ్శువై తానే**
వణ్ణనన్మణిమాడఙ్గళ్‌శూళ్ తిరుప్పేరాన్*
తిణ్ణమెన్‌మనత్తు ప్పుగున్దాన్ శెఱిన్దిట్టే. ౮.

అ॥ కణ్ణుళ్‌నిన్ఱు - నేత్రమందుండి, అగలాన్ - కదలడు. కరుదిన్‌కణ్ - (నాకుపరమపద మివ్వవలయుననెడి) అభిప్రాయమందు, పెరియన్ - గొప్పవాడు, ఎణ్ణిన్ - (స్వయత్నముచే) తలంచినయెడల, నుణ్‌పొరుళ్ - అతినూత్నముగా, (అగోచరముగా) నుండును. తానే-స్వయము, ఏశైశెయిన్‌శువై - సప్తస్వరములయొక్క మాధుర్యమువలె భోగ్యభూతుఁడైయుండును. వణ్ణమ్ - నానావర్ణముగల, నన్‌మణి - శ్లాఘ్యమైనమణులచే నిర్మింపఁబడిన, మాడఙ్గళ్ - గృహములచే, శూళ్ - వ్యాప్తమైన, తిరుప్పేరాన్ - తిరుప్పేరయందు వేంచేసియుండువాడు, ఎన్‌మనత్తు - నాహృదయమందు, ఇన్ఱు - ఇప్పుడు, శెఱిన్దు - స్నేహముగలవాఁడై, పుగున్దాన్ - ప్రవేశించెను, తిణ్ణమ్ - నిశ్చయము.

శా॥ తిరుప్పేరయందు వేంచేసియున్న నిరతిశయభోగ్యుడైన శ్రీయఃపతి నాయందు గొప్ప వ్యామోహముగలవాడై నాహృదయమందేయున్నాడు. శ్రీ.

ఇన్నైనై న్నొరుళాక్కి త్తన్నై యెన్నుళ్ వైత్తా *
అన్నైనై న్నప్పుమ్‌పోగ వ్పుణర్ త్తదెన్ శెయ్‌వా *
కున్నైన్న త్తిగళ్ మాడఙ్గళ్ శూళ్ తిరుప్పేరా *
ఒన్నైనక్కరుళ్ శెయ్య వుణర్ త్తలుఱ్ఱేనే. శ్రీ.

ఆ॥ ఇన్ను - ఇప్పుడు, ఎన్నై న - నన్ను, పొరుళాక్కి - ఒకవస్తువుగాజేసి, తన్నై - తనను, ఎన్నుళ్ - నాయందు, వైత్తాన్ - ఉంచెను. అన్ను - మునుపు, ఎన్నై న - నన్ను, పుఱమ్పొగ - దూరముగాపోవునట్లు (ఉపేక్షించుటకు), పుణర్ త్తదు - సబ్బి-ల్పించినది, ఎన్ శెయ్యున్ - ఏమి చేయుటకైయుండును? కున్నైన్న - పర్వతములనిచెప్పదగిన, తిగళ్ - ప్రకాశించుచున్న, మాడఙ్గళ్ - మేడలచే, శూళ్ - వ్యాప్తమైన, తిరుప్పేరాన్ - తిరుప్పేరయందు వేంచేసియుండు వాడు, ఒన్ను - ఒకమాట, ఎనక్కు - నాకు, అరుళ్ శెయ్య - కృపజేయు (చెప్ప) వలయునని, ఉణర్ త్తల్ ఉఱ్ఱేన్ - తెలియజేయుటయం దుద్యోగించియున్నాను

శా॥ సర్వేశ్వరుడితకాలము నన్ను పేక్షించడమునకును ఇప్పుడు స్వీకరించడమునకును గారణమేమని వానిని యడుగవలయునని యున్నానని. శ్రీ.

ఉఱ్ఱే నైనుగన్దుపణిశెయ్ దునపాదమ్
పెఱ్ఱే *ఈదేయిన్నమ్ వేణ్డువదెన్దాయ్ *
కఱ్ఱార్ మత్తై వానర్‌గళ్ వాఴ్ తిరుప్పేరాఱ్కు *
అఱ్ఱార డియార్ దమ కల్లల్ నిల్లావే. ౧౦.

ఆ॥ ఉఱ్ఱేన్ - (నిన్ను) పొందితిని. ఉగన్దు - సన్తోషించి, పణిశెయ్దు - కైఙ్కర్యముజేసి, ఉనపాదమ్ - నీతిరువడికళ్ళను, పెఱ్ఱేన్ - అనుభవింప లభించితిని. ఎన్దాయ్ - ఓ నాస్వామీ! ఇన్నమ్ - ఇఁకమీఁదను, ఈదే - ఇదియే, వేణ్డువదు - కావలసినది. కఱ్ఱార్ - (గురుముఖతః) అధ్యయనము జేసినవారును, మత్తై - వేదములకు, వానర్‌గళ్ - నిర్వాహకులునైన శ్రీవైష్ణవులు, వాఴ్ - నిత్యవాసముజేయుచున్న, తిరుప్పేరాఱ్కు - తిరుప్పేరయందు వేంచేసియున్న వానికి, అఱ్ఱార్ - అనన్యశేషులైన, అడియార్ తమక్కు - భాగవతులకు, అల్లల్ - దుఃఖము, నిల్లా - నిలువదు (నశించును).

శా॥ (ఆళ్వార్లడిగినదానికి ప్రత్యుత్తరము చెప్పలేక మీకేమికావలయునని సర్వేశ్వరుడడుగగా) ప్రీతిపూర్వకముగా నీతిరువడికళ్ళయందు కైఙ్కర్యమునులభించితిని, ఇదియే నాకు స్థిరముగా నుండవలయునని. ౧౦.

‡‡ నిల్లావల్లల్ నీళ్వయల్ శూళ్ తిరుప్పేర్ మేల్ *
నల్లార్ పలర్ వాఴ్ కురుగూర్ చ్చడగోప *
శొల్లార్ తమి ఴ్ఞాయిరత్తుళ్ళివై పత్తుమ్
వల్లార్ *తొణ్డరాళ్వదు శూఴ్ పార్ విశుమ్బే. ౧౧.

అ॥ నల్లార్ - విలక్షణులైన, పలర్ - అనేకులు, వాళ్ - నిత్యవాసముచేయుచున్న, కురుగూర్ - కురుకాపురికిస్వామియైన, శడగోపన్ - నమ్మళ్వార్లయొక్క, శొల్‌ఆర్ - శ్రీసూక్తులచేబూర్ణమైన, తమిళ్ - ద్రావిడభాషమైన, ఆయిరత్తుళ్ - వెయ్యిపాశురములలోఁ జేరిన, నీళ్ - గొప్ప, వకుళ్ - పొలఁతులచే, కూళ్ - చుట్టఁబడిన, తిరుప్పేర్ మేల్ - తిరుప్పేర విషయమైన, ఇవైపత్తుమ్ - ఈపదిపాశురములను, వల్లార్ - అభ్యసించిన, తొండర్ - భక్తులకు, అల్లల్ - దుఃఖము, నిల్లా - విలువదు (వారు), ఆళ్వదు - పరిపాలింపఁదగినది, కూళ్ - వ్యాప్తమై (అపరిచ్ఛిన్నమై), పొన్ - తేజోమయమైన, విసుంబు - పరమపదము.

తా॥ తిరుప్పేరవిషయమై నమ్మళ్వార్లుసాదించిన యీపదిపాశురముల నభ్యసించువారు సంసారమునుపదలి పరమపదమును బొందుదురని. ౧౧.

అళ్వార్ తిరువడిగళే శరణమ్.

జీయర్ తిరువడిగళే శరణమ్.

౯ - వ, తిరువాయ్‌మొళి.

అవతారిక:—ఈతిరువాయ్‌మొళిలో, సర్వేశ్వరుఁడర్చిరాదిమార్గముమొదలగు వైభవములు ప్రకాశింప, వానిని యనుభవించి యన్యాపదేశముగా సాదించుచున్నారు.

‡‡ కూళ్ విసుమ్బణిముగిల్ తూరియమ్ ముళ్గక్కిన*
అళ్ కడలళై తిరై కైయెడుత్తాడిన*
ఏళ్ పొళిలుమ్ పళమ్ ఏన్దియ వెన్నప్పన్*
వాళ్ పుగళ్ నారణన్ తమరై క్కణ్డుగన్దే. ౧.

అ॥ ఎన్నప్పన్ - నాకు సకలవిధబంధువై, వాళ్ పుగళ్ - ఆనన్దకరమైన కల్యాణగుణములుగలవాఁడైన, నారణన్ - శ్రీమన్నారాయణునియొక్క, తమరై - భక్తులను, కణ్డు-చూచి, ఉగన్దు - సన్తోషించి, కూళ్ - అంతట వ్యాప్తమైన, విసుమ్బు - ఆకాశమందు, అణి - అలఁకారముగానున్న, ముగిల్ - మేఘములు, తూరియమ్ ముళ్గక్కిన - తూర్యఘోషమును జేసినవి. అళ్ కడల్ - అగాధమైన సముద్రములు, అలై తిరై - కొట్టుచున్న అలలనెడి, కైయెడుత్తు - చేతులనెత్తి, ఆడిన - నర్తనముజేసినవి. ఏళ్ పొళిలుమ్ - సప్తద్వీపములును, పళమ్ - ఉపహారములను, ఏన్దియ - ధరించినవి.

తా॥ మోక్షమునకువెళ్ళుచున్న శ్రీవైష్ణవులను జూచి సన్తోషముచే మేఘములు గర్జించినవి. సముద్రములయందలలు లేచినవి. భూమి తనయందున్న మంచివస్తువులను వారికి సమర్పించినవని. ౧.

నారణన్ తమరై క్కణ్డుగన్దు నన్నీర్ముగిల్*
వూరణపొఱ్కుడమ్ పూరి త్తుయర్ విణ్ణిల్*
నీరణికడల్గళ్ నిన్ఱార్ త్తన*నెడువరై
తోరణమ్నిరై తెఱ్ఱుమ్ తొళుదనరులగే. ౨.

అ॥ వారణమ్ - తమ్మై - భగవద్భక్తులను, కణ్ణు - చూచి, ఉగన్దు - సన్తోషించి, నల్ నీర్ముగిల్ - మంచిజలముగల మేఘములు, ఉయర్ - ఉన్నతమైన, విణ్ణిల్ - ఆకాశమందు, పూరణమ్ పొఱ్కుడమ్ - స్వర్ణమయమైన పూర్ణకుంభములుగా, పూరిత్తు - పూరించియుంచబడినవి. నీరణి - జలముచేనిండియున్న, కడల్గళ్ - సముద్రములు, నిన్దు - స్థిరముగానుండి, ఆర్త్తన - ఘోషించినవి. ఉలగు - లోకమందున్న వారు, సెమ్మైయాల్ - గొప్ప సౌన్దర్యములవలెనున్న, తోరణమ్ - తోరణములను, నిరైత్తు - (కట్టి) నిండించి, తొళుదనర్ - ఆశ్రయించితిరి.

తా॥ మోక్షమునకువెళ్ళుచున్న భాగవతులను జూచి మేఘములు సన్తోషించి పూర్ణకుంభములవలెనాయెను. సముద్రములు ఘోషించెను. లోకులు సుందరముగా తోరణములుగట్టి వారిని సేవించితిరని. ౩.

తొళుదనరులగర్గళ్ తూబనన్మలర్ మళై
పొళివనర్ *పూమియన్తి భక్తర్గట్కు మున్నే *
ఎళుమినెన్ఱి రుమరుళ్శెయ్ తనర్ మునివర్గళ్ *
వళియిదువైకుణ్డర్ క్కెన్ఱువన్దిశైత్తనరే. ౩.

